Ramabai Sarasvati, Pandita

పండిత రామభాయి చరిత్రము

Madras, 1910

Record no. 778

Ramabai Sarasvati, Pandita

Paṇḍita Rāmabhāyi Caritramu

Madras, 1910

Record no. 778

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

Ramabai Sarasvati, Pandita, 1858-1922.
పండిత రామభాయి చరిత్రము / పండిత రామభాయిచేత వ్రాయబదినది.-
Madras : Religious Tract and Book Society, 1910.
181 p., (11) leaves of plates :ports. ;18 cm.
Record no. 778

Ramabai Sarasvati, Pandita, 1858-1922.
Paṇḍita Rāmabhāyi Caritramu / Paṇḍita Rāmabhāyicēta Vrāyabadinadi.- Madras : Religious Tract and Book Society, 1910.
181 p., (11) leaves of plates :ports. ;18 cm.
Record no. 778

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

౧౬౮

జీవిత చరిత్ర

పండిత రామభాయి చరిత్రము

LIFE OF RAMABHAI

పండిత రామభాయి చరిత్రము

ఇది

అగ్రకుల హిందూస్త్రీ

పండిత రామభాయి చేత

వ్రాయఁబడినది

దీనిని

నా ప్రియతల్లి లక్ష్మీభాయి డోంగ్రియొక్క తెలివిని

ప్రోత్సాహమును కలిగించు నేర్పులు

నా ప్రాణమునకు వెలుగుగను మార్గదర్శిగనుండెను

గాన

చాలా భయభక్తితో

నా తల్లికి అంకితము చేసితిని

RELIGIOUS TRACT AND BOOK SOCIETY

MADRAS

1910

పండిత రామభాయి చరిత్రము.

ఇది

అగ్రకుల హిందూస్త్రీ

పండిత రామభాయి చేత

వ్రాయబడినది.

దీనిని

నా ప్రియతల్లి లక్ష్మీభాయి డోంగ్రి యొక్క తెలివిని

ప్రోత్సాహమును కలిగించు నేర్పులు

నా ప్రాణమునకు వెలుగుగను మార్గదర్శిగనుండెను

గాన

చాలా భయభక్తితో

నా తల్లికి అంకితము చేసితిని.

RELIGIOUS TRACT AND BOOK SOCIETY

MADRAS

1910

చిత్రపటానుక్రమణిక

పటసంఖ్య		పుటసంఖ్య
1.	అనంతశాస్త్రిగారును, ఆయన కుటుంబమును. కాళ్లకు వెండి కడియములు కలిగియుండి, అందరికంటెను చిన్నబిడ్డయగు నామెయే పండిత రామాబాయిగారు. ...	1
2.	విధవలను సంరక్షించుటకు, పండిత రామాబాయిగారు, తన పనిని ఆరంభించినపుడు...	17
3.	పండిత రామాబాయి, ఆమె కొమార్తె—1909 సం. ...	6[illegible]
4.	ముక్తి ఆశ్రయస్థానమందుండి విద్యాభివృద్ధి నొందిన బ్రాహ్మణ విధవలు	9[illegible]
5.	కరవు బాధనుండి సంరక్షింపబడినవారు	113
6.	సహాయము చేయు ప్రియులైన విధవలలో నొకరు. ...	1[illegible]
7.	ప్రస్తుతము ఉపాధ్యాయురాలై యున్న బ్రాహ్మణ విధవ.	145
8.	బడిపిల్లలను కాపాడు స్త్రీ ...	
9.	సంరక్షింపబడిన విధవ	177
10.	బైబిలుస్త్రీ పనిచేయుచున్న ఒక విధవ.	



1. అనంతశాస్త్రిగారును, ఆయన కుటుంబమును. కాళ్లకు వెండి కడియములు కలిగియుండి, అందరికంటెను చిన్నబిడ్డ యగు నామెయే పండిత రామాబాయిగారు.

విధవల విహితమైన

పండిత రామభాయి చరిత్రము.

I. అధ్యాయము.

ఎఱుగని మార్గములు.

వారెఱుగని మార్గమున గ్రుడ్డివారిని తీసికొని వచ్చెదను
వారెఱుగని త్రోవలలో వారిని నడిపింతును
వారియెదుట చీకటి వెలుగుగాను
వంకర త్రోవలను చక్కగాను చేయుదును
నేను వారిని విడువక యీ కార్యములను చేయుదును.

యెషయా 42: 16.

మేము ఆస్ట్రేలియాకు పోవలెనని కొలంబోకు బైలుదేరినప్పుడు నా తల్లి పలికిన కడపటిమాట లేవనగా—"నీవు రేచూరుకు చేరినప్పుడు నీ తల్లినిగూర్చి తలంచుకొని నా పనిచేయుట కాశపుట్టినదక్కడనేనని జ్ఞాపకముంచుకొనుము."

రేచూరు మహమ్మదీయుల దివ్యమైన గొప్ప పట్టణము. అదిప్పుడు నైజాము అధికారముక్రిందనున్నది. ఆ పట్టణపు పాడుపడిన కోటయు దాని పురాతన గోడలును బహు విశాలమైన

అగడ్తలచేత చుట్టబడియున్నవి. ఆ అగడ్తలు పూర్వము కృష్ణానదియొక్క యుదకముచేత నింపబడియుండునవి. దాని లెక్కలేని ద్వారములును కమానులును ఆ దేశముయొక్క యనేక భాగములకు పోవుటకు వీలు కలిగించుచుండినవి. ఇండియా తన స్వరాజులవల్ల పరిపాలింపబడిన పురాతనకాలమునుగూర్చి కొందరు బహు గొప్పగా జెప్పుకొందురు. దాదాపుగా దక్కనుయొక్క ప్రతిభాగమందును దక్షిణ యిండియాలోను పూర్వపు యుద్ధముల గురుతులు ఇప్పటికిని చూడగలము.

మేము గుర్రపుబండినెక్కి యా పట్టణముయొక్క వింతైన యిరుకుత్రోవగుండ చాలాదూరము పోయినవెనుక వెలుపలనున్న మైదానము చేరి బండి దిగితిమి. అప్పుడు బ్రాహ్మణశ్మశానమని తెలిసినచోటికి మిక్కిలి భయభక్తులతో నడచితిమి; ఎందుకన నిరువదియెనిమిది సంవత్సరములక్రిందట నొక చిన్నగుంపు ఒక శవమును దుఃఖముతోను జాగ్రతతోను మోసికొనివచ్చి కాష్ఠముమీదపెట్టిన చోటిదియని తెలిసికొంటిమి. ఆ గుంపునందు 16 సం॥ల యీడుగల పండిత రామభాయియు, ఆమె పెద్దన్నయు, మరియిద్దరు బ్రాహ్మణులునుండిరి. అప్పుడు వారు మోసికొనివచ్చిన పండిత రామభాయిగారి ప్రియతల్లియగు లక్ష్మిభాయినిగూర్చి కుమార్తె చెప్పినదేమన తెలివియు ప్రోత్సాహమునుగల నా తల్లియొక్క నేర్పు నా ప్రాణమునకు వెలుగుగను, మార్గదర్శిగను నుండెను. నా తల్లి తొమ్మిది సంవత్సరముల ప్రాయమప్పుడు తన కుటుంబముతోకూడ యాత్రచేయ ప్రయాణమై గోదావరినదియందు స్నానముచేయుచుండగా మంగుళూరినుండి యదేపనిమీద వచ్చి నదిలో స్నాన

ముచేయు గొప్ప మతోద్ధారకుడగు అనంతశాస్త్రిగారు కనబడగా నా తాత యాయన బ్రాహ్మణుడని తెలిసికొని యాయన నిదివరకెప్పుడైనను చూచి యెరుగకున్నను ఒక గంటసేపు మాట్లాడినవెనుక నా తల్లిని ఆయనకిచ్చెదనని హఠాత్తుగా వాగ్దానముచేసి మరుదినమే పెండ్లిచేసెను. అప్పుడామెను తొంబది యామడల దూరములోనున్న తన పట్టణమగు మంగుళూరికి తీసికొనిపోయెను. ఆయన మంచివాడును నమ్మకస్థుడునైయుండి గుడిలో పూజారిపని చేసెడివాడయినందున మతోద్ధారకుడను పేరుపొందెను. అనంతశాస్త్రి పదిసంవత్సరముల ప్రాయమున మొదటిసారి నొక చిన్నపిల్లను పెండ్లియాడి తన తల్లియింటికి తీసికొనివచ్చి తనకు వంటచేసిపెట్టునట్లు ఆమె స్వాధీనమందుంచెను. ఈయన విద్యనేర్చుకొనుట కాశగలవాడై పునహాలోనున్న రామచంద్రశాస్త్రియొక్క కీర్తి విని యాయనచెంతజేరెను. ఆ రామచంద్రశాస్త్రి యాదేశమేలుచున్న పేష్వారాజుయొక్క భార్యకు సంస్కృతము నేర్పించుచుండగ నాయనతో గలసి యామందిరమున కేగువాడు.

అప్పుడారాణి స్త్రీయయినను సంస్కృతపద్యములు వల్లించుటచూచి యాశ్చర్యపడెను. మరియు నీమందిరములోనున్న యీమెకే యింత విద్య రాగలిగిన నా భార్యకేల రాకూడదనుకొనెను. ఇరువదిమూడు సంవత్సరముల వయసుగలవాడగువరకు విద్యనేర్చుకొని యిల్లుసేరి తనలోని ప్రేరేపణచొప్పున తన భార్యకు విద్యనేర్పగోరెను గాని తన తల్లియు, భార్యయు, మరికొందరును దీని కొప్పలేదు. ముఖ్యముగా భార్యకిష్టములేనందున విద్యనేర్పుట నిష్ప్రయోజనమగునని తలంచెను. ఇట్లుండ

గొంతకాలమునకొక బిడ్డ బుట్టగానే యామె మరణించెను.
మరికొంతకాలమునకు లక్ష్మీభాయిని వివాహమాడి యీమెకు
సంస్కృతము నేర్పించుటకు బ్రయత్నింపగా నీమె తొమ్మిదేండ్ల
చిన్నదైనందున తల్లికిని మరికొందరికిని ఇష్టములేకపోయెను.
అయినను ఇల్లువిడచి పడమటికనమలకు బహుదూరమందున్న
మైదానములోని గంగమల యను యరణ్యమునకు భార్యతో
కూడ ప్రయాణమైపోయి యచ్చటనే తన నివాసము నేర్పరచు
కొనెను. రామభాయి చిన్నపిల్లగానున్నప్పుడు తల్లియగు లక్ష్మీ
భాయి యాయడవిలో తాము మొదటిరాత్రి గడిపినవిధము చెప్పి
నది యామె జ్ఞాపకములోనుండెను. వారాయడవిలోని యొక
లోయదగ్గరకు చేరినప్పు డొక పెద్దపులి గొప్ప శబ్దముచేసెను.
ఆమె యది విని మిక్కిలి దుఃఖముతోను భయముతోను నింప
బడి కంబడి కప్పుకొని యది తమ దగ్గరకు రాకుండునట్లు మంట
వేసికొనిరి. ఆయన యా రాత్రియంతయు నామె దగ్గరనే కాచు
కొని యుండెను; అంతలో తెల్లవారెను. పెద్దపులి యదృశ్యమా
యెను. వారడవిమృగములచేత జుట్టబడియుండినను లక్ష్మీభాయి
చిన్నపిల్లయయి భయపడుచుండినను ఆతంకములేక విద్య నేర్చు
కొనుచు దినదినము జ్ఞానమందును వయస్సునందును పెరుగుచుం
డెను. అక్కడ వారొక యిల్లు కట్టుకొని నివసించుచుండిన కొంత
కాలమునకొక కుమారుడును ఇద్దరు కుమార్తెలును పుట్టిరి.
వీరిరువురికి విద్య నేర్పించుటమాత్రమేకాక వారిని దర్శింపవచ్చిన
విద్యార్థులకును నేర్పించుచుండెను. ఎందుకన వీరు మిక్కిలి
ప్రసిద్ధికెక్కిన గురువులైయుండిరి. ఆయన బస కొండలందును,
మతాభిమానులు యాత్రచేయు స్థలమందును, పరిశుద్ధమని

యెంచబడు నదియొక్క పుట్టుకచోటను ఉండుటవలన అనే
కులు ఆయననెరిగినవారై యక్కడకు వచ్చెదరు. వారి
కనిష్ఠపుత్రిక రామభాయి 1858 సంవత్సరము ఏప్రిలు నెలలో
పుట్టెను. అప్పటికి తండ్రి ముసలివాడైనందున నామెకు విద్యనే
ర్పించుట కష్టమాయెను గనుక ఆమె తల్లి యామెకు సంస్కృ
తము నేర్పించెను.

ఈ సమయములో ననంతశాస్త్రియొక్క ముసలితండ్రియు
మారుదల్లియు వారియొద్ద నుండిరి గనుక వీరికిని మరికొందరు
విద్యార్థులకును, అక్కడికి వచ్చుచు పోవుచున్న యాత్రికుల
కును, తమ కుటుంబమునకును భోజనపానాదులవిషయ మామె
యొక్కతే కష్టపడవలసియున్నందున రామభాయికి విద్యచెప్పు
టకు తెల్లవారుజామునమాత్రమే సమయముండెను. తన తల్లికి
చాలా పనియుండినను తన్ను ప్రేమించి నేర్పించిన యారంభ
విద్యనుగూర్చి రామభాయి బహు కృతజ్ఞతతో మాటిమాటికి
జ్ఞాపకము చేసికొనుచుండెను. చిన్నబిడ్డయగు రామభాయి
నిద్రపోవుసమయమున తల్లి ముద్దుమాటలతో లేపును. అప్పు
డాచిన్నది తల్లివెంబడి తిరుగుచు పుస్తకములేకయే యామె నేర్పిం
చుదానిని ఆశతో నేర్చుకొనెను. ఇది హిందూకుటుంబమై
నందున పదమూడు సంవత్సరముల వయస్సుగల తన పెద్దకుమా
ర్తెను వారి కఠినమయిన చట్టప్రకారము ఏమియు చదువురాని
యొక బ్రాహ్మణునికిచ్చి పెండ్లిచేయగా కొన్నిదినములకు వారికి
గొప్ప దుఃఖము ప్రాప్తించెను. ఈయన మిక్కిలి ప్రసిద్ధికెక్కిన
గురువైనందునను, అక్కడికి వచ్చుచు పోవుచుండు యాత్రికుల
కును, విద్యనేర్చుకొను విద్యార్థులకును స్వంతముగా భోజన

మిచ్చుచు వచ్చినందునను, అప్పుడప్పుడు మతకర్మలు చేయుచుండినందునను తన కుమార్తెకు పెండ్లిచేయకమునుపే బహుగ అప్పులపాలాయెను. ఈ బాకి తీర్చివేయవలెనను తలపుతో తన తండ్రికి తానొక్కడైనందున తన గ్రామములో దొరికిన భూమిని, ఇంటిని, ఆస్తిని అంతయు బాకీకొరకు చెల్లించెను. అప్పుడు వారి దగ్గర నేమియు లేనందున అక్కడికి వచ్చుచున్న యాత్రికులకు భోజనముపెట్టుట కష్టమైనందున వారందరు యాత్రమీాద బైలుదేరి తొమ్మిది సంవత్సరముల యీడుగల రామభాయిని వెంటబెట్టుకొని యేడు సంవత్సరములు యాత్రమీాద గడిపిరి.

అయితే మరాటిభాషాపండితులగు వీరు భార్యబిడ్డల సమేతులై నిలకడైన బసలేక నొక యాత్రాస్థానమునుండి మరియొకదానికి తిరుగుచుండినను తన తల్లివలన ప్రతిదినము క్రమముగాను సమగ్రముగాను నేర్చుకొనుచుండెను.

ఈ సమయమందామె యిండియాదేశములో కలిగిన కరువునుగూర్చి పుస్తకమందు చెప్పుచున్నదేమనగా ఇరువదిరెండు సంవత్సరములక్రిందట కలిగిన బహు కష్టసమయములను గురించి తిరిగి యాలోచించుచున్నాను. చెన్నపురి రాజధానియందుండు ప్రతి స్థలమందును 1876–77 సంవత్సరములలో మిక్కిలి కరువు కలిగెనుగాని దానికిముందు మూడు సంవత్సరములనుండి కరువుగానుండెను. ఈ కాలమందామె యిరువది సంవత్సరములకు లోపుగానున్నందున మనుష్యుల కష్టములు గ్రహింపలేకపోయినను తన స్వకుటుంబముయొక్కయు కొందరి స్నేహితుల కుటుంబములయొక్కయు కష్టములను చూచుటవలన ఎట్లయినను మార్చబడని మానవస్వభావపు కఠినస్థితిని గ్రహించితిని.

అగ్రకులమందు బుట్టి ఘనమైన కుటుంబముగానుండి. యెన్నడైన నిట్టి కష్టములు పొందనందువలన ఆ కరువుసమయమందు బీదవారికంటె ఎక్కువ కష్టములపాలయితిమి. నా కుటుంబమును మరికొన్ని యితర కుటుంబములును ఈ కరువుకాలమునకు బలియైతిమి. నా అన్న యక్క నేను కలసి మా భోజనము సంపాదించుటకు స్వకాయకష్టము తప్ప లౌకికవిద్య లేదు. న్యాయముగను మతసంబంధరీతిగను బ్రతుకుటకు మాకు కావలసినంత విద్యయున్నను, కులగర్వముచేతను, విద్యాగర్వముచేతను, బ్రతుకుమాయయనుకొనుటచేతను స్వకాయకష్టము చేసి భోజనము సంపాదించి మా తలిదండ్రుల ప్రాణములు కాపాడపోతిమి.

మేము అజ్ఞానముచేత దేవతలను సంతోషపెట్టజూచి బ్రాహ్మణులకు బహుమానములిచ్చుటతో మా డబ్బంతయు వ్రయపర్చితిమి; ఎందుకనగా ఆ దేవతలు బంగారుమొహరీలు మామీాద కుమ్మరించినయెడ భాగ్యవంతులమగుదుమనుకొని యట్లు చేసితిమి. మమ్ము నిట్టి దుర్దశకు దెచ్చిన పాపశాపములను బోగొట్టుకొనుటకై యనేక పుణ్యస్థలములకు బోయి నానా దేవతలను పూజించి యక్కడి పుణ్యనదులందును కోనేరులందును స్నానముచేసితిమి. రాతితోను లోహములతోను చేయబడిన విగ్రహములయెదుట రాత్రింబగళ్లు సాష్టాంగపడి పూజించితిమి. మాకు భాగ్యము విద్య ఖ్యాతి దయచేయుమని మనవిజేయుటయే మా ప్రార్థన. ఇరువదియొకసంవత్సరము ప్రాయముగల నా యన్న యారోగ్యమును బలమును కలిగియుండినను పెక్కు నెలలుపవాసముండుటవలన తన దేహదార్ఢ్యమును కృశింపజేసి

కొనెను. అయిన నీ దేవతలను సంతోషపెట్టుటకై చేయబడిన యీ కష్టములన్నియు నిష్ఫలములాయెను. ఈ విగ్రహశిలలు ఎప్పటివలె గట్టిగానుండి మా ప్రార్థనల కెన్నడైనను ప్రత్యుత్తరమియ్యలేదు. "ప్రతి మనుష్యుడు తన తెలివినిబట్టి మూఢుడగును. పోతపోయు ప్రతివాడును తన విగ్రహములవలన అవమానపరచబడును. ఏలయనగా అతడు పోతపోసినది యబద్ధము. వాటిలో ప్రాణమేదియు నుండదు." (ఇర్మీయా 51: 17.) "గృహదేవతలు వ్యర్థముగా పలికిరి; ప్రశ్నచూచేవారు అబద్ధపు దర్శనము కని, వ్యర్థమైన స్వప్నములను తెలిపి, వ్యర్థముగా నోదార్చిరి" (జెఖర్యా 10: 2.) ఈ రెండు వచనములలో నున్న సంగతి యీ సమయములో నెరిగియుండిన నెంత మేలు!

మేము వేదాంతమెరుగుదుము. మరియు విగ్రహములు దేవతలు కావనియు వారికి ప్రతిగా నున్నవనియు నెరిగి పూజించితిమి. అయినను మా సకలవిద్యయు తెలివియు వ్యర్థమే. తెలివిగల బ్రాహ్మణులనేకులు చేయునట్లు మేమును విగ్రహములయెదుట సాష్టాంగపడితిమి. విగ్రహములు వింతైన దేవోక్తులతో మాతో మాట్లాడుట కాశించితిమి. మమ్మునుగూర్చి దేవతల యిష్టమేమో తెలిసికొనుటకై ఖగోళశాస్త్రజ్ఞునియొద్దకి పైకముతోను కానుకలతోను పోతిమి. ఇట్లు మా కాలమును డబ్బును బలమును వృథా వ్యయపర్చితిమి. మాయొద్ద డబ్బు లేనప్పుడు మా వెలగల బంగారునగలను రాగి యిత్తడివైన వంట పాత్రలను వెలగల పట్టుబట్టలను అమ్మి బ్రాహ్మణులకు దానమిచ్చితిమి. అప్పుడు మాయొద్దనున్న కొద్ది పైకముతో ముడిబియ్యము కొని కొద్దికొద్దిగా తినినను త్వరగా నవియు ముగి

సెను; అటువెనుక మరణమునకు పాత్రులమైతిమి. మాకెంతో దుఃఖము దిక్కులేనిస్థితి అవమానము ప్రాప్తించెను.

అప్పుడు మేమేమిచేయుదమా యని యాలోచించుకొని తర్కించుకొని యిట్టి స్థితిలో మన బంధువులదగ్గరకు పోవుటకంటె ఈ యడవిలోనే చనిపోవుట మంచిదని తీర్మానించుకొని యా రాత్రిలోనే వెంకటగిరి కొండమీద కట్టబడిన తిరుపతిలోని మా యిల్లువిడచి యడవికి పోయి యక్కడ చావ నిశ్చయించుకొంటిమి. పదకొండురోజులాయడవియందలి యాకులు, ఈతపండ్లు దిని నీళ్లు ద్రాగినందున దేహబలహీనతయు మనసాయాసమును కలిగెను. తుదకు ముసలివాడగు నా తండ్రి మిక్కిలి బలహీనుడాయెను గనుక ఆకలిబాధకు తాళలేక సమీపమందున్న నొక తటాకములో బడి ప్రాణమువిడచి బాధ దప్పించుకొన నిశ్చయించుకొనెను. మేమీ కోనేటియందు పడి చావవచ్చును లేక విడిబడి యెక్కడికైనబోయి యేదో యొక సదుపాయము చేసికొని బ్రతుకవచ్చునని సలహానిచ్చెను. అప్పుడు వారందరాకోనేటిలో బడి చచ్చుట మంచిదనుకొనిరి. కోనేరులందుగాని పుణ్యనదులందుగాని పడి చచ్చుట యాత్మహత్యకాదని హిందువుల నమ్మికయైనందున మేమిట్లు చనిపోవుట యుక్తమని తలంచితిమి. నా తండ్రి మొట్టమొదట పడి చావగోరి మమ్ము నొక్కొక్కరిని బిలచి యాదరణగల తన కడపటిమాటలను చెప్పెను. నేనందరికన్న చిన్నదానను గనుక ఆకరున నా వంతు వచ్చినప్పుడాయన చెప్పినమాటలు నేనెన్నడును మరచిపోను. ఆయన మందదృష్టిగలవాడైనందున నా ముఖము బాగా చూడలేక నన్ను గట్టిగా కౌగలించుకొని ముఖమును చెక్కిళ్లను దువ్వుచు తాను నన్నెట్లు

ప్రేమించినదిని సరియైనది చేయుటకు తానెట్లు నేర్పినది
యెల్లప్పుడు జ్ఞాపకముంచుకొని నీతిమార్గము విడువకుమని కన్నీ
ళ్లతోను వణకుతోను పలికెను. నేను బ్రతికిన నా జీవితమంత
యు దేవుని సేవించి ఘనమైన బ్రతుకు బ్రతుకమనుటయే తన
కడవరిమాటలు. ఆయన నిజదేవుని నెరుగకున్నను ఎరుగని
దేవుని సంపూర్ణమనసుతో ప్రేమించినందున తన బిడ్డ దేవుని
సేవింపవలెనని యాశించెను; ఆమె జీవితదినములన్నియు దేవు
నికి ప్రియబిడ్డగా బ్రతుకుటకు జ్ఞాపకముంచుకొన్నెను.

నా తండ్రి దుఃఖముచేత నెక్కువ మాటలాడలేకపోయెను.
నా కొరకై నా తండ్రిచేసిన ప్రార్థనలు సందేహములేకుండ
దేవుడు విన్నాడు. మోక్షమందున్న కృపగల తండ్రిని నా తండ్రి
యెరుగకున్నను నేను పాపిని అయోగ్యురాలినియైనను చీకటి
లోనుండి నన్ను తన గొప్పరక్షణ వెలుగులోకి తీసికొని వచ్చు
టకు శక్తిగలవాడు. నా ప్రియతండ్రి యిప్పుడున్న నేను
చెప్పవలసినదేమనగా "ప్రియమైన తండ్రీ, అవును. నా జీవిత
కాలమంతయు దేవుని సేవింతును." అప్పుడు నేనేమియు చెప్ప
లేదు. ఎందుకనగా ఆయన చెప్పినది నేను గ్రహింపలేదు
బోధపడలేదు గనుక చీకాకుపడి తగిన ప్రత్యుత్తరమియ్య
లేదు. అప్పుడాయన మమ్మునందరిని తన దగ్గరనుండి పంపివేసి
మరణమునుగూర్చి తలంచుటకును దానికొరకు సిద్ధపడుటకును
ఒక గంటకాలము తీసికొనెను. పాపముగల బిడ్డలను లోతైన
పాపపుగుంటలో పలుమారు పడకుండ రక్షించిన కృపగల
దేవుడు చీకాకుపడిన మమ్మునుకూడ నేడు రక్షించెను. ఎలాగ
నగా మా ప్రియతండ్రియొక్క ఘోరమైన యాత్మహత్యకు

మేము సాక్షులమై యుండకుండునట్లు రక్షించెను. ఈ హత్యను
మేము కన్నులార చూడకుండునట్లు మా యన్న హృదయమం
దొక ఘనమైన తలంపు దేవుడనుగ్రహించెను. ఆయన తన
కులగర్వమునువిడచి తలిదండ్రులను బ్రతికించుటకై స్వకాయ
కష్టము చేతుననుకొని తండ్రిని విడువక కొండమోడుననున్న
యూరికి తానే మోసికొనిపోదునని తెలిసి కోనేటిలో పడ
కుండ బ్రతిమాలుకొనెను. ఆసారి ఆయన పడనందున ఆనంద
భరితులమై యడవినుండి బయలుదేర సిద్ధపడితిమి. అయినను
మమ్మును పెద్దపులిగాని, పెనుబాముగాని, మరి యే దుష్టమృగ
మైనను భక్షించినయెడల బాగుండునని యాశించితిమి. నడువ
శక్తిలేకున్నను భిక్షమడుగుటకుగాని పనిచేసి జీవించుటకుగాని
యొప్పనంతటి గర్వముతో నిండుకొనియుంటిమి. మా శక్తి
చొప్పున అడవిని దాట నిశ్చయించుకొంటిమి.

అడవి దాటి యా పర్వతపు మొదలునున్న యూరు చేరు
టకు సుమారు రెండురోజులు పట్టెను. ఈసారి నా తండ్రి యధికా
యాసము నొందెను. అరణ్యములో పస్తుపడుటవల్లను ప్రయా
సములపాలగుటవల్లను కలిగిన బలహీనత మరణమునకు నడి
పించెను. చాలా ప్రయాసతో నా యూరు చేరి దేవాలయము
జొచ్చితిమిగాని యక్కడి పూజారులుండనియ్యలేదు. మావంటి
బలహీనులకును దిక్కులేనివారికిని దయచూపించువారుకానం
దున గుడివిడచి యూరికి వెలుపలనున్న పాడుదేవాలయమునకు
బోవలసివచ్చెను. అక్కడ నాలుగుదినములుంటిమి. అప్పుడొక
బ్రాహ్మణపడుచువాడు మా దిక్కులేనిస్థితిని జూచి యన్నము
పెట్టెను.

మేమాయూరుచేరినరోజున మా తండ్రికి జ్వరమువచ్చెను. ఈ కడవరి కాయలాయొక్క మొదటిదినమున చక్కెరను నీళ్లను ఇమ్మని యడిగెను. చక్కెరలేనందున వట్టి నీళ్లనుమాత్రమిచ్చితిమి. మరియు ముడిబియ్యపన్నము తినలేకపోయెను. కొంచెము స్మారకముతప్పి మూడవనాటియుదయమున మరణించెను.

మునుపు మాయందు దయగలిగి భోజనముపెట్టిన బ్రాహ్మణపడుచువాడు మాకు కొంత సహాయమిచ్చెనుగాని విశేషసహాయమియ్యలేకపోయెను; ఎందుకనగా మేము బ్రాహ్మణులమగుదుమో కామో యని సంశయించెను. మరియు ఆయనకులస్థులు కులమునుండి వెలివేయుదురేమోయని నా యన్నతోకూడ నా తండ్రిశవమును మోసికొనిపోవుటకు ఒప్పుకొనలేదు. అయినను ఆయన తన పైకమిచ్చి సమాధి త్రవ్వించెను. పాతిపెట్టబోవునప్పుడు కొంతదూరము మా వెంబడి వచ్చెను. నా తండ్రి చనిపోకముందు సన్యాసులలో చేరినందున వారి చట్టప్రకారము పాతిపెట్టబడవలసివచ్చెను. ఈ శవమును మోసికొనిపోవుట కెవరులేనందున నా యన్న యొక పంచెలో కట్టుకొని రెండుమైళ్ల దూరమందున్న సమాధిస్థలమునకు మోసికొనిపోయెను. మేము చాలా దుఃఖముతో నదీతీరమువరకు నడచి యప్పుడప్పుడు కొంచెము సహాయము చేసితిమి. ఆ యూరికి చాలాదూరమున మనుష్యులులేని స్థలములో నాయనను పాతిపెట్టి దుఃఖముతోను క్రుంగిన హృదయముతోను పాడుదేవాలయము చేరితిమి. నాటిరాత్రి నా తల్లికిని జ్వరముతగిలి యిక చాలాకాలము బ్రతుకనని చెప్పెను. అయితే మాకు పని

దొరకనందునను భోజనములేనందునను ఆ స్థలము విడచిపోవలసివచ్చెను. రోగపడిన తల్లితోకూడ కొంతదూరము నడచిన వెనుక కొందరు పుణ్యాత్ములు మాకు కొంచెము భోజనముపెట్టి రేచూరువరకు పొగబండిమీద పోవుటకు పైకముకూడ నిచ్చిరి. నా తల్లి కాయలాపడినందున మరియెక్కడికిని పోవుటకు వీలులేక యక్కడనే కొన్నిదినములుంటిమి. రేచూరులో మేముండిన కాలమంతయు నిరాశతోను పస్తుతోను జీవించితిమి. నా యన్న పనిచేయలేనంతటి బలహీనుడాయెను. భిక్షమడుగుటకు ప్రాణమొప్పదు. అప్పుడప్పుడు కొందరు కరుణాహృదయులు మాకు కొంత భోజనముపెట్టిరి. నా తల్లి జ్వరమువల్లను మేము ఆకలిచేతను ఎక్కువ బలహీనపడి బాధనొందితిమి. ఆమెకు సహాయమిచ్చుటకు మాకు చాల ఆశయుండినను మా దిక్కుమాలిన స్థితివల్ల నేమియు చేయలేకపోతిమి. అప్పుడప్పుడామె తెలివితప్పి తబ్బిబ్బులుగా మాట్లాడుచు ఆమె తినునది కొంచెమైనను నానావిధ భోజనమిమ్మని యడిగినందున అదికూడ ఇచ్చుటకు మాకు లేకపోయెను.

ఒక దినము ఆకలిమంటకు తాళలేక పొరుగింటికి పోయి యొక రొట్టె నడుగుమని చెప్పెను. అప్పుడు నేను చాల అయిష్టముతో నచ్చటికి పోతిని. అప్పుడామె చాల దయగా మాట్లాడినను రొట్టెను తిరిపెమడుగుట కిష్టములేకపోయెను. ఆమెకు నా మనస్సు చూపింపకూడదని గట్టిపట్టుతో నుంటినిగాని నా దుఃఖము పట్టగూడకున్నందున కన్నులనుండి నీళ్లు వచ్చుటకు బదులుగా ముక్కులనుండి వచ్చినందున నా ముఖము చూచి నా సంగతి తెలిసికొని నాకు భోజనములేదని గ్రహించి భోజనము

కావలెనా యని యడుగగా నాకొక చిన్న రొట్టె కావలెనని చెప్పితిని; ఆమె యిచ్చినప్పుడు కృతజ్ఞత చెల్లింప మనసుండెనుగాని చెప్పుటకు చేతగాక తత్క్షణమే నా తల్లియొద్దకి పరుగెత్తి యా రొట్టె నామెకిచ్చితిని. బలహీనతచేత నా తల్లి తినలేకపోయెను. ఆ రోజు జ్వరము హెచ్చి స్మారకముతప్పి కొన్ని రోజులలోపల చనిపోయెను. ఇద్దరు బ్రాహ్మణులు నా తల్లిని ఆ యూరికి మూడు మైళ్ల దూరములోనున్న శ్మశానమునకు మోసికొనిపోయిరి.

తరువాత మాకు సంభవించినవానినన్నిటి చెప్పలేనుగాని నా పెద్దక్కకూడ ఆకలిచేతను కాయలాచేతను పస్తుపడి చనిపోయెను. నా అక్క చావకమునుపు కొన్ని నెలలు నా యన్నయు నేనును భోజనముకొరకును పనికొరకును వెదకితిమిగాని కొద్దిగామాత్రము పొందితిమి. నా యన్నయు నేనును దుఃఖకరమైన యాత్రమీద బైలుదేరి యిండియాదేశపు టుత్తర సరిహద్దు వరకు బోయి తిరిగి తూర్పుననున్న కలకత్తాకు వచ్చితిమి. అక్కడ కొంత పని దొరికినను దేశదిమ్మరులుగా దిరిగితిమి. కొన్ని రోజుల వరకు భోజనములేక పలుమారుంటిమి. నా యన్న పనిచేసినప్పుడు నెలకు దాదాపు నాలుగు రూపాయలు దొరుకుచుండెను. అప్పుడు గింజలు కొని నానబెట్టుకొని యుప్పువేసుకొని తింటిమి ఎందుకన నది గొప్ప పట్టణమైనందున కట్టెలు ప్రియము. వంటజేసికొనుటకు వీలులేదు. మేము ఎండలో గొడుగులేకను కాళ్లకు చెప్పులులేకను తిరిగితిమి. చలికాలమందు కప్పుకొనుటకు కంబళ్లుగాని లావుబట్టలుగాని లేకయే రాత్రులందు చెట్లక్రిందను వంతెనలక్రిందను పండుకొంటిమి. పంజాబుదేశములో పారుచున్న జీలము నదీతీరమున చెట్లయినను వంతెన

లైనను లేవు గనుక అట్టిచోట్ల సమాధులవలె రెండు గుహాలు త్రవ్వుకొని వాటియందు పండుకొని గాలిదెబ్బ తగులకుండ తల తప్ప మా దేహమంతను ఇసుక కప్పుకొంటిమి. అప్పుడప్పుడు చాల ఆకలిగా నున్నప్పుడు మా వట్టికడుపులకు ఆకటినొప్పి కలుగకుండునట్లు అడవిపండ్లును, గట్టి విత్తనములుగల పండ్లను పైతోలుతోకూడ తింటిమి.

మేము బలముగల పడుచువారమైనందున నా తలిదండ్రులకంటెను అక్కకంటెను చాల కష్టములను భరించి నాలుగు సంవత్సరములు బాధనొందితిమి. మోక్షమందున్న కృపగల తండ్రి నా తలిదండ్రులను కృపతోను దయతోను రాబోవు కష్టములు చూడకుండ లోకములోనుండి వారిని తీసికొనినందునను, వారు ప్రేమించిన పిల్లలు దగ్గర నున్నందునను నాకు కృతజ్ఞత కలదుగాని వారి బ్రతుకుయొక్క చివరిదినములందు కలిగిన బాధనుగూర్చి తలంచిన దుఃఖముచేత నా హృదయము పగిలిపోవుచున్నది.

పండిత రామభాయి తన తలిదండ్రులయొక్క తెలివిగల నేర్పులను ఎప్పుడైనను మరువలేదు. నా తలిదండ్రులు చనిపోయినతరువాత నా యన్నయు నేనును ఇండియాదేశ స్త్రీలకొరకు ఎక్కువ ప్రసంగములు చేసితిమి. కలకత్తాకు చేరినప్పుడు సంస్కృతమునం దామెకుగల గొప్ప అనుభవములును విద్యాపటుత్వమును చూచి జనులాశ్చర్యపడిరి. అక్కడి పండితులందరు సభచేరి పండిత రామభాయిని పిలిచి పరీక్షించిన పిదప నామెయొక్క విద్యాప్రభావమును చూచి సరస్వతియను పేరుబెట్టిరి.

పండిత రామభాయియొక్క ప్రసంగములవల్ల ఆమెను గూర్చి 1880 సం॥ సీమదేశమునకు తెలిసినది. ఇండియాదేశములోని ఒకరు సీమదేశములోనున్న తన స్నేహితునికి వ్రాసిన దేమంటే: — బంగాళదేశములోనున్న ఒక బ్రాహ్మణస్త్రీ తన అన్నతోకూడ తిరుగుచు అంతటను అంగీకరించబడి స్త్రీలు తమ దాస్యమునుండి విడుదలపొందుటకును విద్యనేర్పబడుటకును ప్రసంగములు చేయుచున్నదనియు; స్త్రీనోటినుండి సంస్కృతము విన్నందులకై జనులు మిక్కిలి ఆనందించిరనియు, ఆమె వాక్చాతుర్యమును చూచి సరస్వతియనే దేవత వారిని దర్శింపవచ్చిన దనియు, ఆమె యిరువది రెండు సంవత్సరముల యీడుగలిగి దేహము పీలగాను, పసిమివర్ణముగాను, చామనచాయగాను పిల్లికన్నులవంటి కన్నులుగలదై యున్నదనియు వ్రాసిరి.

పండిత రామభాయికి వయస్సువచ్చినను యింకా చదువు చుండినందున ఆమె తలిదండ్రులు తమ పెద్దకుమార్తెయొక్క పెండ్లివిషయమై తలంచక విడచిరి. వారు చనిపోయినవెనుక స్వంతగా నేర్పరచుకొనవలెనుగాన ఇరువదిరెండు సంవత్సరము లగుదాక యేర్పాటుచేసికొనలేదు.

ఈ సంవత్సరమందే ఆమె అన్నగారు కొద్దిరోజులు కాయలాపడి చనిపోయిరి. ఆయన కరువుబాధచేతను పలుమారు వుపవాసముండుటవలన దేహబలపటుత్వములుడిగి ఈ కాయలాను భరింపలేకపోయెను. ఆయన తన చివరదినములందు పండిత రామభాయి విషయమై ఆమె యీలోకమందు ఒంటరిగా నుండుటవల్ల నేమిసంభవించునో యని తలంచిన తలంపులు ఆమెకు తెలిసినప్పుడామె వ్రాసినదేమనగా: — “నీకొరకు



2. విధవలను సంరక్షించుటకు, పండిత రామాబాయిగారు, తన పనిని ఆరంభించినపుడు.

గాని నాకొరకుగాని దేవునితప్ప మరియెవనిని లక్ష్యపెట్టుట లేదు." అందుకాయన "ఆహా దేవుడు మనను లక్షించిన నాకు భయము లేదు" అనెను. మరియు నేను ఒంటరిగానుండినను దేవుడు నా సమీపమున నున్నట్లు అగుపడెను. ఆయన సన్నిధి నాతో నున్నట్లు గ్రహించితిని. ఆరు నెలలైన తరువాత శ్రీహట్టను కలకత్తాలోని సర్వకళాశాలలో తీరిన బిపిన్ బిహారి మేధావి; ఎమ్. ఎ; బి. ఎల్. అను నొక బంగాళీయుని పెండ్లియాడితిని. మేమిరువురము హిందూమతమందుగాని క్రైస్తవమతమందుగాని నమ్ముచువారము కాము గనుక సర్కారువారియెదుట లౌకికమైన పెండ్లి చేసికొంటిమి. ఈ పెండ్లి జరిగిన పందొమ్మిది నెలలకు మా సంతోషకరమయిన బ్రతుకునుండి నా ప్రియుపెనిమిటి వాంతిభ్రాంతివల్ల చనిపోయెను. ఈ గొప్ప దుఃఖమువల్ల దేవుని సమీపమునకు వచ్చుటకు మార్గమాయెను. నేనాయనయొద్దకు పోవలసియుంటే నాకు నేర్పి తన దగ్గరకు రప్పించునని నా మనస్సునందు లోతుగా నాటబడియుండెను. నా భర్త మరణించుటకు కొన్ని నెలలకుముందే యొక కుమార్తె యీ సంతోషకర కుటుంబమందు పుట్టియుండెను. ఆమె పుట్టకమునుపే మేమామె కొకపేరును సిద్ధపరచి మిక్కిలి యాశతో నిరీక్షించినందున ఆమె తలిదండ్రులామెకు మనోరమ (హృదయానందము) అను పేరుపెట్టిరి.

విధవయైన రామభాయి మునుపటివలె నిప్పుడును ప్రసంగములుచేసినది. ఈ కాలమందున్న పరువు చెడిపోయిన వాడుకలప్రకారముకాక పూర్వకాలమందలి నేర్పులప్రకారము హిందూస్త్రీల మంచి స్థితికొరకు సహాయమిచ్చుట ఆమె

ముఖ్యపనియైయుండెను. విద్యావిషయమై పాటుపడు బ్రిటిషు వారును, డాక్టరు డబ్లియు. డబ్లియు. హంటరు దొరగారును ఆమె యొక్క వీరావేశమును గొప్ప యాతురతను చూచి మెచ్చుకొనిరి. ఆమె నడతనుగూర్చియు పనినిగూర్చియు మెచ్చుకొనినవారిలో నొకరగు డాక్టరు హంటరు ఎడింబర్గులో చేసిన ప్రసంగమంతయు ఆమెను గూర్చినదే. పండిత రామభాయి తన దేశస్థులకొరకు చేయుచున్న పనినిగూర్చి సీమలోనున్న పెద్ద సభవారు విని వారందరు ఏకమనిషివలె చప్పట్లుకొట్టిరి. హిందూదేశజనులను గుణపర్చుకొరకు ఆమె చేయు పని ఇక్కడమాత్రమేకాక సీమదేశమందును ఆమె పేరు ప్రసిద్ధికెక్కినట్లు చేసినది.

ఈ దేశస్త్రీల పరువు హీనస్థితిని చక్కపర్చుటకు పునహా నందొక సభను స్థాపించి స్త్రీలకు విద్యనేర్పించుటకును బాల్య వివాహములు నిలుపుటకును ప్రయత్నించుటయే ఆ సభయొక్క ముఖ్యాభిప్రాయము. తరువాత బొంబాయిరాజధానిలోనున్న ప్రతిపట్టణమును దర్శించి తన ప్రసంగములచేత జనులను ప్రేరేపించినది. ఆమె యింక ఈ పనిని చక్కగా నడిపించుటకు చాల నేర్పు నగత్యమని యెంచెను. దేవుడు తనను సన్మార్గమందు నడిపించుచున్నాడని తెలిసికొని దేవుని మరి సమీపించుటకు ఆశపడుచు మనోవిశ్రాంతిలేక దేవుని కనుగొనుటకు నిరీక్షించుచుండెను. సీమదేశమునకుబోను బహుగా ఆశించెను. ఆమె స్త్రీయైయుండి యంతటి గొప్ప సముద్రమును దాటి పోవుట యామె తన జనులను లక్ష్యపెట్టనట్టుండినను దేవుని యందు బలమైన యాశవుండకుంటె దీని చేయనేచేయదు. అబ్రాహామునకు వచ్చినలాటి శబ్దము ఆమెకును వచ్చినది. ఆమె తన

చిన్న పిల్లతోకూడ నెట్లు అంతదూరము పోతినో యిప్పుడు తలంచినయెడల చిత్రముగానున్నది. ఆమె యెక్కడికి పోవుచున్నానో యబ్రాహామునకు వలె ఆమెకుకూడ తెలియకపోయెను. ఆమె యిండియాను విడువక మునుపు స్త్రీలకొరకు "నీతిగ్రంథము" నొకటి రచించి యవి యమ్ముటవల్ల వచ్చిన పైకమును ప్రయాణమున కుపయోగించుకొని సీమదేశమునకు పోయెను. సీమదేశము చేరినప్పుడు "వాంటెజి"లోని "మరియ గృహజనులు" అనువారు నన్ను దయతో నంగీకరించిరని యామె చెప్పియున్నది. ఆమె యక్కడనుండగా క్రైస్తవమతమునందు సత్యమున్నదని చూచితిని. మరియు నేనెరిగిన మతక్రమములన్నిటికంటె నీ మత సిద్ధాంతములు సత్యములను లోతుగా నేర్పించుచున్నదనియు ఆజ్ఞలుమాత్రమే కాదుగాని సంపూర్ణమాదిరిని వెంబడించుట యందు దైవశక్తి కృపలు నియ్యబడినదనియు నామె గ్రహించినట్టు కనబడుచున్నది. ఆమె తన యదార్థ స్వభావప్రకారము ఈ మతమునందు సత్యమున్నదని తెలిసికొనినతోడనే రూఢిగా నమ్మి యామె తన చిన్న బిడ్డతోకూడ ఇంగ్లండుసభలో 1883 సంవత్సరము సెప్టంబరునెల ఇరువదితొమ్మిదవ తేదిన బాప్తిస్మము పొందెను. తరువాత యుపాధ్యాయునిపని చేసెను. మొదటి సంవత్సరము అక్కడనేయుండి యింగ్లీషుభాష నేర్చుకొనెను. మరుసటి సంవత్సరము చిల్టన్హేము పట్టణమునకు పోయి స్త్రీల కాలేజి యందు సంస్కృతము నేర్పించెను. ఆమె తన తీరుబడిసమయములో లెక్కలను, సృష్టిశాస్త్రమును ఇంగ్లీషుపాండిత్యమును నేర్చుకొనెను. ఆమె యక్కడవుండిన సమయము మిక్కిలి శ్రేష్ఠమైనదిగానుండెను. అక్కడనున్న స్త్రీలతో స్నేహము చేయుటవల్ల

నాగరికతయు నిర్మలగుణములును హెచ్చింపబడుటకు అనుకూలముగానుండెను. ఆమె నేర్చుకొనునవి గట్టిగా నేర్చుకొన్న ఇండియాలోని సర్కారువారివల్ల నొక యుద్యోగము పొందగలనని నమ్మెను. ఇట్లు తలంచుచుండగా జోషియా దొరసాని వైద్య పనియందు నేను గెలువగలనని తలంచి 1886 సంవత్సరము మార్చినెల పదునొకండవ తేదిన ఫిలదెల్ఫియాపట్టణమునకు రమ్మని యమెరికాదేశమునుండి పిలుపు రాగా ఆమె పోయినట్టు కనబడుచున్నది.

చాలకాలమునుండి యమెరికాదేశమును చూడవలెనని నిరీక్షించినను ఈమె స్వదేశస్థులు అక్కడ నున్నందువల్లను అక్కడికి పోవ నాశించితిని. మంచిసమయము కానందున అక్కడికి పోవుటకు విశేష మనస్సు లేకుండినను హిందూదేశస్థురాలు అక్కడ గెలియునని చూచుటకు ఏలాగైనను పోవ తీర్మానించుకొని 1886 సంవత్సరము ఫెబ్రువరి నెలలో తన చిన్నకూతురుతోకూడ ఆ గొప్ప సముద్రమును దాటి యమెరికా చేరెను. అయినను ఆమె కొద్దికాలములో మరల ఇంగ్లండుకు వచ్చి తన విద్యను ముగింపగోరెను గాని యమెరికాదేశములోనున్న కాలేజీలలోని బుద్ధికుశలతలను ఆమె స్వయముగా పరీక్షించిచూచి తిరిగి పోక నిలిచెను. ఒక యెండాకాలమందు ఆమె యిట్లని వ్రాసెను. "పడమటిదేశస్త్రీలపనిని చాల లోతుగా నాలోచించినాను. నాకు చాలా సంతోషమైనది. మరియు వారు ఎల్లప్పుడు ఒకరి మేలుకొరకు మరియొకరు ఆలోచించుచుందురు. నా స్వదేశస్త్రీలకు ఈ ఆశ్చర్యమైన సంగతి తెలియచేసినయెడ వారుకూడ ఇతరులకొరకు కష్టపడగలరని నిరీక్షించుచున్నాను."

ఈ దేశమందు బాలికలు బాలురవలె సర్కారువారి యుద్యోగములలో నుండుటను చూచి సర్కారువారి పెద్ద కాలేజియందున్న హైస్కూలుకొరకు కష్టపడవలెనన్న యాశను వదలి నా స్వదేశ స్త్రీలకొరకు కష్టపడవలెనన్న యాశ తిరిగి పుట్టెను. తాను ఫిలదెల్ఫియాలోనుండిన కాలమందు హన్నాహాలోవాల్ అను మిశమ్మగారితో స్నేహముచేసెను. ఈమె కిండర్గార్టన్ నేర్పించునది. ఈమె నేర్పించు ప్రతి బడిని దర్శింపబోవునప్పుడు పండిత రామభాయిని వెంటబెట్టుకొనిపోయి దాని విధములను రీతులను నేర్పించునది. ఫ్రోబెల్ అను నాయన నేర్పించినదానియందు హిందూదేశ విధవలకు నేర్పించుటకు గొప్ప వీలున్నదని చూచినప్పుడు పండిత రామభాయిలోని యాసక్తి హెచ్చి తత్క్షణమే కిండర్గార్టను పుస్తకములను కొని యిండియా భాషలలో నచ్చువేయించి 1886 సంవత్సరము సెప్టెంబరు నెలలో కిండరుగార్టను పరీక్షలో కృతార్థురాలాయెను. ఆమె ప్రసంగములు చేయుచున్నను ఒక సంవత్సరములోపల ఆ కిండరుగార్టను పనులన్నియు నేర్చుకొనినది. అమెరికాదేశ పుస్తకములను, వాటియందున్న రూపములను, నీతిగల సంగతులను, శ్రేష్ఠమైన కాగితములను చూచి వాటిని మరాటిభాషలోకి భాషాంతరింప తీర్మానించుకొని ప్రయిమరీ పుస్తకము మొదలుకొని యారవ తరగతి వరకుండు పుస్తకములను అమెరికాదేశ పుస్తకముల ననుసరించి వ్రాసినది. ఆ పుస్తకములనుగూర్చిన యాసక్తి హెచ్చి వాటియందుండు రూపములనే పెట్టగోరెను. అయితే ఎక్కువ వెలయగునని చూచి భరింపలేక చాలించుకొనెను. "అగ్రకుల హిం

దూస్త్రీ" యను పేర నొక గ్రంథము వ్రాయగా అమెరికా దేశస్థులు చాల ప్రేమతో కొనిరి. ఈ గ్రంథముయొక్క పీఠిక వ్రాసిన డీన్. రేచెల్. ఎల్. బోడిలె, ఎం. ఎ., ఎం. డి. అను నామె దాని నచ్చువేయింపబోవుచు నింక వ్రాయదలంచిన యాఖరి వచనము లేవైన కలవా యని పండిత రామభాయి నడిగినందుకు ఆమె "నజరేతులోనుండి నరజాతియొక్క విమోచకుడు వచ్చినాడు; గొప్ప మతోద్ధారకులు బహు తరుచుగా లోకమువల్ల నిరాకరింపబడినవానివల్ల లేచిరి" అని చెప్పిరి. ఇండియాలోని చిన్నపిల్లల విద్యకొరకు నాకు సహాయము నియ్యుడి. ఎందుకనగా ద్వేషింపబడిన యీ నీచస్త్రీలకు దేవుని గొప్ప దయవల్ల విద్య తెలివి వచ్చినయెడల ఇండియాదేశభారము వారిమీద నున్నదని నమ్ముదురు. ఈ మనవి యమెరికాదేశస్థులు విని యతి వేగముగా ప్రత్యుత్తరమిచ్చిరి. ఇందుకొరకు బోస్టనుపట్టణమందొక సభచేరి పండిత రామభాయి విధవలకొరకు కట్టింపబోవు నింటికొరకును వారి ఖర్చులకొరకును పది సంవత్సరములవరకు పైకము పంపుతామని నిర్ణయించుకొనిరి. అప్పుడామె చాల నిరీక్షణతో సాన్ ఫ్రాన్సిస్కోకు పోయి యోడనెక్కి తన ప్రియమైన యిండియాకు 1888 సంవత్సరమున తిరిగి వచ్చెను. తరువాత నిరీక్షణ నెరవేర్చబడినదని తెలిసికొంటిని.

II. అధ్యాయము.

పసితనము.

"కుమార్తె కుమారునితో సమానము" అని మనుశాస్త్రము 9: 30-లో నొక చట్టముండినను పూర్వోత్తర సందర్భమువల్ల తన కుమారునిద్వార పొందు ఫలితములనుబట్టి సమానత్వము తెలియబడుచున్నది; మగపిల్లలయొక్క యొక్కువను గూర్చి పూర్వికచట్టము స్థిరపర్చినది దీనికి భేదమైనది కాదు. హిందువు లాశించు దీవెనలలో కుమారునికొరకు ఎక్కువ యాశపడుదురు. ఏలయన కుటుంబములో కుమారుడు పుట్టుటచేత తండ్రికి విడుదల కలుగునట.

"కుమారునిద్వార లోకమును జయించును; మనుమనిద్వార అమరత్వమును పొందును; అయితే మునిమనుమనిద్వార సూర్యలోకమును సంపాదించును." మను. 9: 137.

"మగపిల్లలు లేనివానికి మోక్షమందు స్థలములేదు." వశిష్ఠ. 17: 2.

ఒకనికి కుమారులు లేనిపక్షమున కుమార్తెనైనను కోరవలెను, ఏలయన ఆమె కుమారుడు తన తాతకు కుమారునిగానుండి తన తాత రక్షణపొంద మార్గము కలిగించును.

"ఈ లోకమందు కొడుకు కొడుకునకును, కూతురు కొడుకునకును ఏభేదములేదు; ఏలయన రాబోవు లోకమందు మనుమనివలె కూతురుకొడుకును అతని రక్షించును." మను. 9: 139.

ఇండియాయొక్క దక్షిణ పడమర ప్రాంతములందు నొక స్త్రీ పెద్దలకును గురువులకును నమస్కారముచేసినప్పుడు వారు “నీకు ఎనమండ్రుగురు కుమారులుకలిగి నీ పెనిమిటికంటె నీవు ముందుగా చనిపోదువుగాక” యని దీవింతురు. దేవతాపూజ చేయునప్పుడు ఎప్పుడైనను కుమార్తెకొరకు ప్రార్థింపరు. తండ్రులు కుమార్తెలకొరకు బహు అరుదుగా నాశింతురు. ఏలయన వారితరుల సొత్తుగా భావింతురు; ఇంతేకాక తలిదండ్రులు ముసలివారైనప్పుడు వారివల్ల తమకు సహాయము కలుగదని యెంతురు. సంతానాభివృద్ధికొరకు లోకమందు కుమార్తెలు కలుగుట యగత్యమైనను మగవారికంటె తక్కువ సంఖ్యగలవారై యుండగోరుదురు. ఒకనికి అందరు కుమార్తెలే కలిగి కుమారుడొక్కడైనను పుట్టనియెడల పదకొండు సంవత్సరములయిపోయిన తరువాత మరియొక స్త్రీని పెండ్లిచేసికొనవచ్చునని మనువు సెలవిచ్చియున్నాడు.

ఇండియాదేశమందుగాక మరియేదేశమందైనను ప్రసవ సమయమందు తల్లులు ఎక్కువ చింత వ్యాకులతల నొందరు. ఆమె తన పెనిమిటిప్రేమ సంపాదించుకొనుటకు అనేక విషయములందు మగపిల్లలను కనుటగాక వేరుకాదు. బీదలైన కుటుంబములందును భాగ్యవంతుల కుటుంబములందును ఈ చట్టమే కలదు. కుమార్తెలనుమాత్రమే కనినందువలనగాని కేవలము కనకుండబోయినందునగాని తమ భర్తలయొక్క ప్రేమను పోగొట్టుకొని దుఃఖములోను క్రుంగిన హృదయములోను పడియుండు స్త్రీలసంగతు లనేకములు వినబడును. నేను చిన్నపిల్లనైయున్నప్పుడు చూచిన యొక దుఃఖకరమైన కుటుంబమునుగూర్చి నేను

మరువజాలను. నేను పదమూడు సంవత్సరముల యీడుగల పిల్లనైయున్నప్పుడు నా తల్లి నా యక్కతోకూడ రాజు నగరిలోని అంతఃపుర స్త్రీలను దర్శింప రమ్మనినందున వెళ్లితిమి. ఆ రాజుకు నలుగురు భార్యలు, వారిలో ముగ్గురికి పిల్లలులేరు. ఒకామెకు ఇద్దరు కుమారులున్నందున ఆమె తన మగనికి ఇష్టురాలై సంతోషముఖప్రకాశతగలదై యుండెను. సమాధానమును తృప్తియు అగుపడు రాజు పడకగదికిని, బిడ్డలాడుకొను గదికిని తీసికొనిపోయి చూపిరి. అయితే పిల్లలులేని భార్యల గదులకు వీటికి ఎంతో భేదము కలదు. వారి ముఖములు దుఃఖముతోను విచారముతోను నిండియుండెను. వారి దౌర్భాగ్యస్థితినిబట్టి వారి మగడు వారిని ప్రేమించనందున వారు ఈ లోకములో నిరీక్షణలేని స్థితిలో బడియుండిరి.

కలకత్తాలోనున్న నా స్నేహితురాలొకతె నాతో యిట్లనెను. నా పెనిమిటి మొట్టమొదట నీవు ఆడపిల్లను కంటే నీ ముఖము చూడనని హెచ్చరించెను. దేవుని దయవల్ల ఆమెకు మొదటను తరువాతను కుమారులే పుట్టిరి; అందువల్ల ఆమె పెనిమిటి ఆమెయందు బహు దయగానుండెను. అదే కుటుంబమందున్న నా స్నేహితురాలి మఱదలికి మొదటిసారి కుమార్తె పుట్టెను. అయితే ఆమె తన భర్త దయను సంపాదించుకొనుటకు యెల్లప్పుడు ఆశించెను. నేనాయింటికి పోవునప్పుడెల్లా రాబోయే కాన్పు నాకు యేమి పిల్లయని నన్నడుగుచుండునది. అయ్యో పాపము! ఆమె స్థితి యెంతో దౌర్భాగ్యమైనది. నీవు మరియొకసారి కుమార్తెను కనినయెడల నీకు బదులుగా మరియొకతెను పెండ్లియాడి నీకు ముతకబట్టలు కట్ట

బెట్టి కడుపార కూడుబెట్టననియు, ముత్తయిదసొమ్ములుమాత్ర
మేయిచ్చి తక్కినవి తీసికొందుననియు చెప్పెను. మరియు తన
యింటిలోని దాసిదాసులకు లోబడియుండవలెనని భయపె
ట్టెను. ఆడపిల్ల పుట్టగానే మాకు గ్రహచారము చుట్టుకొన్న
దని పలుమారు పలుకుదురు. మూఢవిశ్వాసముగల తల్లులు
దాని తొలగించుకొనుటకై ఆడపిల్లకు బదులుగా మగపిల్లను
మార్పుచేయుటకు యత్నింతురు. స్వకుమారులులేని తల్లులు
జపమాలలు దీసికొని ప్రార్థింతురు; వారి భక్తికొరకని యేర్పర్చ
బడిన కూరగాయలు గడ్డలు ఆశతోను క్రమముగను మ్రింగు
దురు. చెట్లను, కుమారులనిచ్చు దేవతలను భయభక్తితో పూ
జింతురు. మూడునాలుగు నెలల గర్భిణిగా నున్నప్పుడు ఆ
పిండము మగపిల్లవాడగుటకు విపరీత ఆచారములు జరిగింతురు.

ఏలాగయినను హిందువుల యిండ్లలో ఆడపిల్లలు పుట్టుట
దురదుష్టముమాత్రమేకాక ప్రకృతిధర్మమునై యున్నది. ఒకరు
లేక కొందరు కుమారులు పుట్టినతరువాత కుమార్తెలు పుట్టితే
సంతోషముతో నొప్పుకొందురు. అట్టి సమయములందు తల్లి
కూతురు కనుట కాశించును. అప్పుడు యెక్కువ దయతోను
జాగ్రతతోను కాపాడుదురు. క్రూరవాడుకలచేత వారి ప్రేమ
తగ్గినను కుమారులు మొదట పుట్టినయెడల నిజప్రేమ తిరిగి
కలుగును. చెడ్డవాడుకలచేత తలిదండ్రుల నైజప్రేమ సాధా
రణ వాడుకలయొక్క దొంగభయములను స్వకార్య దురంధ
రత్వమును అప్పుడప్పుడు జయించుచున్నది. ప్రేమగల స్త్రీ
తన భర్తయొక్క కోపమును సహించుటచేత స్వసుఖమును
స్వల్పముగానెంచి తన చిన్నకూతురును మహా ప్రేమతో జూ

చును. ఒక స్త్రీయందట్టి శూరత్వముండుట బహుగా సన్మా
నింపదగినది. ఆ వాడుక అంత గొప్ప చీకటిగలదిగా నుండి
నందున మన మూరకుండకూడదు. క్రూరవాడుకలచేతను దురభి
మానములచేతను చుట్టబడియుండు ఒక యింటిలో ఆడపిల్ల పుట్టిన
యెడల ధైర్యములేని తల్లికి ఆ కూతురుండుటవల్ల యెక్కువ
శ్రమ కలిగించును. దీనినిగూర్చి వారికి మిక్కిలి ఆగ్రహము
కలదని చూపించుటకు ముక్కును ప్రతి ప్రక్కకు విరుచుదురు.
ఏమి ఎరుగని ఆ పసిబాల కొంతకాలమువరకైనను తనచుట్టు
జరుగుచుండువాటిని యెరుగక సంతోషించుచుండును. ఆడ
పిల్లను కనినందున తన భర్తయొక్కయు బంధువులయొక్కయు
దయను పోగొట్టుకొనిన తల్లి పగదీర్చుకొనుటకై చిన్న బిడ్డ
యొక్క అక్కరలను యిష్టములను నెరవేర్చలేకయున్నది. ఈ
క్రూరాన్యాయమును యిట్లు సహింపవలసిన కారణము ఆ
బిడ్డకు తెలియకపోయినను తల్లికి కలుగు దురవస్థను క్రమక్ర
మముగా తెలిసికొన నారంభించును.

ఒక కుమారుడు పుట్టి చనిపోయినప్పుడును లేక ఒక ఆడ
పిల్ల పుట్టిన తరువాత చనిపోయినను కుమారుని మరణమునకు
యీ ఆడపిల్లయే కారణమని తలిదండ్రులును యిరుగుపొరుగు
వారును తలంచెదరు. ఆ పిల్లను చెడ్డపేరుపెట్టి పిలిచి అమ
ర్యాదగా చూచి, కొట్టి, శపించి, హింసపర్చి అందరు ద్వేషిం
తురు. కొందరు తలిదండ్రులు యీ పిల్ల తమ దుఃఖమునకు
ఓదార్పుగా పుట్టెనని తలంచక తాము పోగొట్టుకొనిన ప్రియ
కుమారునికొరకు ఎల్లప్పుడు దుఃఖింతురు. అయ్యో పాపము!
యేమి యెరుగని నిష్కపటియైన ఆ ఆడపిల్లతో, దుర్మార్గురాలా,

నా ప్రియకుమారునికి బదులుగా నీవేల చావకపోతివి? నీవు పుట్టినందున కుమారుడు పోయెను. నీవు చచ్చి నా కొడుకుంటే మాకెంత మేలు యందురు. కొందరు తలిదండ్రులు తమ బిడ్డలను యిట్టి మాటలనుచున్న సమయముననే ననేకసారులు అక్కడికి వెళ్లి చూడగా ఆ బిడ్డలు తమ తలిదండ్రుల ముఖములను దుఃఖముతోను ఆశ్చర్యముతోను చూచుచు, వారి అన్నలకు యే హానినైనను చేయకపోయినను యిట్టి కఠిననింద తమ తలలమీద పెట్టుచున్నారని తెలియకయే నిలతురు. ఒక కుటుంబమందు కుమారుడు బ్రతికియుండగా తలిదండ్రులును యిరుగుపొరుగువారును ఆయనకు చేయు బుజ్జగింపులు, ప్రియమాటలు, స్తోత్రములు, దీవెనలు, బహుమానములు, సౌఖ్యకరస్థితిని చూచిన నౌకరులు సహా వారు చనిపోయినప్పుడు తలిదండ్రుల దుఃఖములో పాలుపుచ్చుకొందురు. ఆడపిల్లకు ప్రతి సంవత్సరము తన అన్నయొక్క సౌఖ్యమందు పాలుపొందుటకు హక్కు లేదని తెలియజేతురు. ఆమె ఎవరును యిష్టపడకను పిలువకను కుటుంబములో పుట్టిన పిల్లనుగా భావింతురు. అనేక విషయములందు మగపిల్లలు బహు గొప్పవారుగా నెంచుకొందురు. వారి గుణములనుగూర్చియు, వారి చెల్లెండ్ర గుణములనుగూర్చియు వారు విని చూచుదానికంటె ఎక్కువ గుణములు వారికి లేనేలేవు. క్రమక్రమముగా వారును ఆడపిల్లలను స్త్రీలను ద్వేషింతురు. మగపిల్లవాడు పెద్దదైన తన అక్క యేమి చేయవచ్చునో యేమి చేయకూడదో చెప్పుచూ నీవు ఆడపిల్లవు నేను మగపిల్లవాడనని జ్ఞాపకముంచుకొమ్మని గట్టిగా చెప్పుట కొత్త సంగతికాదు. అట్టివాటికి వారు విధేయులు కావలెను గనుక

వారు కోపముతో మూతి ముడుచుకొని చురుకుదనము లేని స్థితిలోనుందురు. కోపస్వభావముగల కొందరాడపిల్లలు ఆగ్రహచిత్తులై తమ పసితనపుమాటలతో నేను త్వరలో వివాహమాడి యిక్కడనుండి వెళ్లినవెనుక మిమ్మును దర్శింపరమ్మని పలుమారు వేడుకొనినను మేము రామని అన్నలతోను వదినలతోను చెప్పుదురు. వీరు చిన్నపిల్లలు గనుక తమకు చేయబడిన అన్యాయమును త్వరలో మరచిపోయి నవ్వి, కేకలువేసి, ఆటలాడుచుందురు. వారినిగూర్చి నింద మాటలాడిన సమయమున దప్ప తక్కిన సమయములందు సాధారణముగా సంతోషముగానుందురు. కొన్ని జపములు, అందరెరిగిన పాటలుతప్ప విద్యను కొంచెము నేర్చుకొనిన ఆడపిల్లలనుగాని బొత్తిగా నేర్చుకొనని వారినిగాని వారి స్వయిష్టమునకు విడుతురు. వారు తమ యిష్టమువచ్చినట్లు ఆటలాడుదురు. వారు ఆరు లేక ఏడు సంవత్సరముల యీడుగలవారైనప్పుడు తల్లికి యింటిపనియందు సహాయముచేయుదురు లేక పసిపిల్లలను జాగ్రతచేయుదురు.

కులవాడుకల క్రూరత్వమునుగూర్చి యింతకుమునుపే చెప్పియున్నాను. దీనిని చదువు తెలివిమంతులు హిందువుల యిండ్లలో ఆడపిల్లలయెడల చూపు అమర్యాదకు యిదే కారణమై యుండవచ్చునని యూహింపగలరు. ఆడపిల్ల పుట్టిన నిమిషము మొదలుకొని ఆమెకు యిక రాబోవు స్థితిగతులనుగూర్చి తలిదండ్రులు యెల్లప్పుడు మనోవ్యసనముగలవారై బాధపడుచుందురు. హిందువుల పండుగలకంటెను, ఆచార ఖర్చులకంటెను వివాహఖర్చు యెంతో ఎక్కువైనదైయున్నది. కులస్థుల కుటుంబములోని ఆడపిల్ల పెండ్లికి అధమపక్షము ఏడువందల

రూపాయలైనను పట్టును. అనేకమంది తండ్రులు యీ ఖర్చును భరింపలేరు. ఎందుకనగా యిండియాలో క్షామము అధికమై యుండును. ఒక కుటుంబములో యిద్దరు కుమార్తెలుంటే వారిబాధ చెప్పతరముగాదు. ఈ తొందరలుకాక తన తలిదండ్రులను అన్నదమ్ములను, వారి కుటుంబములను, బంధువులైన విధవలను సయితము పోషింపవలెను. ఇంతేకాక గురువులకును సన్యాసులకును కట్నము లియ్యవలెను. దీనినిబట్టి చాలామంది ఆడపిల్లలుగల తండ్రియెడల మనము పరితపింపవలెను. వారి మతప్రకారము ప్రతి ఆడపిల్ల పెండ్లిచేసుకొనవలెను. ఆలాగు చేసుకొననియెడల తండ్రికది క్షమింపబడని పాపమును కులస్థులవలన బహిరంగమైన ఎగతాళిపాలయి తుదకు తండ్రిని కులమునుండి వెలివేయుదురు. అయితే యింతేకాదు నిర్ణయకాలములో నా పిల్లకు పెండ్లిచేయవలెను. వారి కులస్థునికే యియ్యవలెను, తనకంటె కలిగినవానికైనను తనతో సమానస్థునికైనను యియ్యవలెను.

ఉత్తర యిండియాలోని బ్రాహ్మణులు వందల సంవత్సరములనుండి వారివారి తరగతులను వియ్యమందుటయందు కాపాడినారు. ఎట్లనగా అనేకమంది భార్యలను వివాహమాడుటనే వాడుకను అవలంభించుటవలననే. అగ్రకులస్థుడైన బ్రాహ్మణుడు పది, యిరువది, యాబది, నూరుమంది స్త్రీలను పెండ్లియాడును. కొందరు బ్రాహ్మణులు దీనినే ఒక వృత్తిగాచేసికొని జీవింతురు. దేశముయొక్క పైభాగములకు దిగువభాగములకు సంచారముచేయుచు పిల్లలను పెండ్లియాడుచు వారి తలిదండ్రులయొద్దనుండి బహుమానములందుచు పెండ్లికుమా

ర్తెలకు సలాముచెప్పి యిల్లు చేరి తిరిగి యెప్పుడైనను రారు. ఈ ఘనమైన బ్రాహ్మణుడు అనేకమంది భార్యలను పోషింపవలసిన అక్కరలేదు. ఎందుకనగా ఆ పిల్ల తలిదండ్రులయొద్ద నొక ఒడంబడికె తీసికొనును, ఏమనగా మరణపర్యంతము మేమే పోషింతుము. ఆమె వివాహమాడిన కన్యకయై మా యింట నుండును. ఇట్టి వివాహములందు వారికి చాలా మేలు కలదు. ఎక్కువడబ్బు ఖర్చులేదు. ఆమె తన తలిదండ్రుల యింటిలో సేవకునికి బదులుగా పనిచేయుచుండును. మరియు పెండ్లి చేయబడినందున తండ్రి యితరుల ఎగతాళిని తప్పించుకొనును. మరియొకటి యేమనగా తన కుమార్తెకు అగ్రకులస్థుడైన బ్రాహ్మణుడు భర్తగా దొరికినందుకు పరలోకమందు తనకు దేవతాస్థలము దొరుకునని తండ్రి సంతోషించును.

ఇట్టి వాడుక క్షత్రియులమధ్య లేదు. బ్రాహ్మణుడు కానివాడు మతచట్టప్రకారము బిక్షమడుగుటగాని యితరులయొద్దనుండి బహుమానములు పొందతగడు. అయితే తన స్నేహితులయొద్దనుండి బహుమానములు బ్రాహ్మణులు కానివారు పొంద బాధ్యులు. అందువల్ల ఎక్కువమంది భార్యలనుగాని పిల్లలనుగాని పోషింపలేరు. కులభ్యంతరముచేత శిశుహత్య స్థాపించిరి. తండ్రులే యీ క్రూరకృత్యము జరిగించిరి లేక తండ్రియాజ్ఞచేత తల్లులుకూడ చేయుట అగత్యమాయెను.

రాజపుతానాలోని సాధారణవాడుక యేమనగా, ప్రసవకాలమందు తండ్రితోకూడ సంతోషించుటకై ఇరుగుపొరుగువారు స్నేహితులు కూడివచ్చియుందురు. కుమారుడు పుట్టిన

యెడల కిన్నెరలు వాయించి పాటలుపాడి ఫలహారములు పంచు దురు. అయితే ఈమారైు పుట్టినచో తండ్రి తన కుటుంబ ములోకి యెవరు పుట్టలేదని నెమ్మదిగా చెప్పినప్పుడు స్నేహి తులు నెమ్మదిగాను దౌర్భాగ్యముఖములతో నింటికి పోదురు. తండ్రి ఎందరు ఆడపిల్లలను పెంచగలడో తీర్మానించుకొనిన తరువాత ఆడపిల్ల పుట్టినయెడల అప్పుడే గొంతు పిసికి చంప తీర్మానించుకొనును. తలిదండ్రులే బిడ్డను చంపవలెనని తీర్మా నించుకొని సమయముకొరకు కనిపెట్టుచుండగా అట్టి బిడ్డను ఎవరు రక్షింపగలరు? ఏడ్చుచున్న బిడ్డను ముగించుటకు ఒక నల్లమందుమాత్ర చాలును. గొంతులో ఒక చీలను త్రోసి యుంచుటవల్ల బిడ్డ త్వరలో చనిపోవును. కులాచారమనే వేది కమీద యీ నిరపరాధులైన బిడ్డలను సమర్పించుటకు లెక్క లేని మార్గములు కలవు. చాలామంది ఆడపిల్లలను దొంగిలు దురు. కొందరు చాలా పైకమిచ్చి కొందురు. కొందరిని తలిదం డ్రులు గురువులకమ్ముదురు లేక ఉచితముగా నిచ్చివేతురు. హిందూమతము శిశుహత్యను జరిగింపమని చెప్పకున్నను చా లామంది జరిగించినను సాధారణముగా వారు యే విధమైన శిక్షను పొందకపోవుచున్నారు.

1802 సంవత్సరమందు బ్రిటిషు దొరతనమువారు ఈ భయంకరవాడుకను నిలుపుటకై ఒక గట్టిచట్టము నేర్పరచిరి. 1863 సంవత్సరమున మేజరు లడ్లో అను దొరగారు బహు శ్రమచేసి హిందూరాజులును ఆ చట్టమునకు లోబడుటకై ఇట్లు తీర్మానించిరి; ఎట్లనగా, తండ్రి తన ఆడపిల్లయొక్క వివాహ విషయమందు ఎక్కువడబ్బు నుపయోగింపకూడదు. అట్లు

ఖర్చుచేయుట కెవరైనను బలవంతపెట్టకూడదు. దూబరిదిండి తనముండకూడదు. వివాహకార్యము వీలైనంతమట్టుకు తక్కువ ఖర్చుతో జరిగించవలెను. ఈలాగు చట్టమేర్పడినను కులస్థులు తమ మేలును చూచుకొనక యనేక సంవత్సరములవరకు తమ వాడుకలప్రకారము చేయుచుండిరి. ఏలాగైనను వివాహమం దలి అన్యాయమైన వ్యర్థవ్యయము సర్కారువారి చట్టములవల్ల భయపడి నిలిపిరి.

1870 సంవత్సరమున ఎత్తిన జనాభా లెక్కయందొక నమ్మతగని విపరీతమైన సంగతి కలదు; అదేమనగా అమృతసార్ అను పెద్దపట్టణమందు సంవత్సరానికి మున్నూరుమంది యాడ పిల్లలను ఎలుగుబంట్లు పట్టుకొని పోవుచున్నవనిరి. ఈ పట్టణము ఇంగ్లీషువారి యధికారముక్రింద నున్నది. 1868 సంవత్సర మున హార్బర్టు దొరగారు ఈ సంగతిని చక్కగాను కష్టముల తోను విచారణచేసి సర్కారువారు శిశుహత్యను నిలుపుదల చేయలేదని తీర్మానించిరి. 1880 సంవత్సరమున సర్కారువారు విని తమ లెక్కలను చూచుకొని మగపిల్లలకంటె స్త్రీలు అయిదు లక్షలు తక్కువయున్నారని చూచిరి. ఇతరదేశమందీలాటి భేదము లేనేలేదు. అయితే ఇక్కడ నున్నందున కారణము వెతుకవలయును. ప్రథమకారణము శిశుహత్య. రెండవకార ణము స్త్రీలరోగములకు తగిన మందులు లేకపోవుట, తెలివిగల మంత్రసానులు లేకపోవుట, మందులను వాడుటనుగూర్చియు దేహస్వభావములనుగూర్చియు గ్రహింపగల వైద్యులు లేక పోవుట.

III. అధ్యాయము.

వివాహదశ.

హిందూదేశములోని యొక బాలికయొక్క బాల్యకాల మెంత వరకో వివాహకాలారంభ మెప్పుడో చెప్పుట కష్టతరము. నా దేశములోని పురాతన వాడుకలన్నిటిలో తక్కువ వయస్సుగల పిల్లను పెండ్లాడుట మొదటిది కాదుగాని క్రీస్తుశకమునకు మునుపు 500 సంవత్సరములనుండి యుండియుండెను. మను చట్టప్రకారము 8 సంవత్సరములకు ముందుగాగాని 12 సంవత్సరములకు లోపుగాగాని పెండ్లిచేయకూడదని తీర్మానించెను. 30 సంవత్సరముల యీడుగల మగవానికి 12 సంవత్సరముల బాలికను పెండ్లిచేయవచ్చును. 24 సంవత్సరములుగల యొకనికి 8 సంవత్సరముల పిల్లను పెండ్లిచేయుట యకూలము. మను. 10: 94. బాలికకు ఎంత త్వరగా పెండ్లిచేసిన తలిదండ్రుల కంత పుణ్యము. అనగా పరలోకమందు బహు భాగ్యము దొరుకునని వారి నమ్మిక. చట్టప్రకాగము ఎనిమిది విధములుగా పెండ్లిచేయవచ్చును. ఒక విధమేమనగా, పెండ్లికుమారుడును పెండ్లికుమార్తెయు నొకరియెడల నొకరు నమ్మకము గలిగియుందుమని వాగ్దానముచేసినయెడల సాక్ష్యము చెప్పుటకు మూడవవాడుండవలసిన యక్కరలేదుగాని చట్టప్రకారమిది పెండ్లియే. అయితే ఈ చట్టప్రకారము 8 మొదలు 12 సంవత్సరములోగా కులస్థుల పిల్లలందరు పెండ్లిలేకుండిరని చూడగలము. పూర్వీకులకు పెండ్లి మతసంబంధమైనదై యుండవలసినదనే యక్కరలేనట్లగుపడుచున్నది. కులస్థులందరు ఇష్టముంటే మగవారు మాత్రమే

కాక స్త్రీలుకూడ వారి భర్తలను ఏర్పర్చుకొనవచ్చును. ఈ రీతిగ పెండ్లి జరిగింపవచ్చును. ఇంగ్లాండు అమెరికాదేశములందు స్త్రీలు తమ పెనిమిట్లను ఏర్పర్చుకొందురు. అయితే పెండ్లిని గూర్చి మొదట ఎవరైన నడిగినయెడల సిగ్గుపడుదురు. పురుషులును స్త్రీలును సిగ్గుపడుదురు. అయినను ఇండియాదేశమందున్న పూర్వీకులు మనుచట్టప్రకారము ఘనముగా స్త్రీలు పురుషులను పెండ్లికడుగవచ్చుననుటను ఆశ్చర్యముతో చదువగలము. స్వయంవరము అనగా భార్య తన భర్తను ఏర్పర్చుకొనుట. ఈ యాచారము పదకొండవ శతాబ్దమువరకు నిలచియుండెను. ఇప్పటికి సహా కొన్ని ప్రాంతములందు స్త్రీలు అప్పుడప్పుడు తమ భర్తల నేర్పర్చుకొందురు.

బొంబాయి రాజధానిలోని యొక బ్రాహ్మణస్త్రీ యొక బ్రాహ్మణుని నేర్పర్చుకొని యీ విధముగా పెండ్లియాడెను. ఈ బ్రాహ్మణుని మొదటిభార్య యింక సజీవురాలైయుండెను. తన రెండవభార్య తక్కువకులస్థురాలైనందున బహిరంగముగా నామె తన భార్యయని యొప్పుకొనకూడదు. అయినను హిందూమత చట్టప్రకారము ఆమె యాచారములందు దూరముగానున్నను ఒకే కులస్థురాలైయుంటే ఆమె భార్యయై బహిరంగముగా తిరుగవచ్చును. 12-వ శతాబ్దమందు మహమ్మదీయుల యేలుబడిలో శిశువివాహము ఇండియాయంతటను వ్యాపించినది. తల్లిపాలు ఇంక త్రాగుచుండు పసిబాలలకు పెండ్లిండ్లయినవి. బ్రాహ్మణకులస్థులు 5 నుండి 11 సంవత్సరములవరకు సాధారణముగా పెండ్లి జరిగింతురు. పసిబాలికలైన యాడపిల్లలు తమకొరకు మగలను వెదుకలేరు గనుక వారికి బదులుగా వారి తలిదండ్రులు

లేక వారిని పోషించువారు వెదకుదురు. ఉత్తర యిండియాలోని కొందరు తలిదండ్రులు తమ బాలురకొరకును బాలికలకొరకును కోడండ్రను, అల్లుండ్రను వెదకబోవుట యవమానమును నీచమునైన కార్యమని యెంచి తమ యింటికి వచ్చుచుండు మంగలవాని నేర్పర్చమందురు. వాడు వెళ్లి యేర్పర్చును. ఒక పడుచువానికి 24 సంవత్సరముల యీడుండిన పెండ్లాడవచ్చునని మనుధర్మశాస్త్రమందుండగా సాధారణవాడుక దానిని రద్దుపరుచుచున్నది. పది పన్నెండు సంవత్సరముల యీడుగల బాలురు ఏడు ఎనిమిది సంవత్సరముల యీడుగల బాలికలను పెండ్లాడుదురు. కలిగిన కుటుంబములోని బాలుడు 17, 18 సంవత్సరముల తరువాత పెండ్లిలేక యుండడు. అగ్రకులస్థుడైనను బీదవాడైనయెడల తగిన సమయమున పెండ్లాడుటకు శక్తిలేకపోవును, అయినను వారిలోకూడ 20, 25 సంవత్సరములవరకు పెండ్లిలేకుండుట లజ్జాకరము. బాలికలు మాత్రమే కాక బాలురును తమ భర్తలను ఏర్పర్చుకొనుటకు ఎంతమాత్రము అధికారములేదు. అయినను మొదటిభార్య చనిపోయిన రెండవభార్యను స్వేచ్ఛాప్రకారము ఏర్పర్చుకొనవచ్చును.

పురాతనచట్టము లేర్పరచినవారు ఆడపిల్లలు కేవలము చిన్నవారైయున్నప్పుడే పెండ్లియాడవలసినది చెప్పినను వారికి కనికరము లేదనుకొనకూడదు. తగిన మనువు దొరికితేనే తప్ప తమ పిల్లలను తలిదండ్రులుగాని వారి పోషకులుగాని యియ్యరాదని తెలిపిరి.

"పిల్లకు తగిన వయస్సురాకపోయినను తండ్రి ఘనమైనట్టియు రూపవంతుడైనట్టియు కులస్థుడైనవానికిచ్చి పెండ్లి చేయవచ్చును." మను. 9: 88.

"తగిన వయస్సువచ్చినను మంచిగుణములులేని పెనిమిటికిచ్చుటకంటె మరణమువరకు తండ్రి యింట నుండుట మేలు." మను. 9: 89.

అయ్యో పాపము! క్రూరవాడుకలచేత మనుచట్టములు సయితము వ్యర్థమైనవి. మగవారికి బలవంతముగా పెండ్లిచేయ నగత్యములేదుగాని కన్యకను పెండ్లిచేయనియెడల ఆమెకును ఆమె కుటుంబమునకును శ్రమ. చట్టములందెక్కడను వ్రాయబడకున్నను వివాహమాడని స్త్రీకి మోక్షమే లేదని చాలామంది నమ్మిక. ఈ కారణములచేత 7, 8 సంవత్సరముల వయస్సుగల యాడపిల్లనుగూర్చి తలిదండ్రులు మిక్కిలి విచారముగలవారై యుందురు. కులస్థులైయుండియు కొద్దిమందిమాత్రమే దరిద్రులకు తమ కుమార్తెలను పెండ్లికిత్తురు. ధనము లోకములోని యితరస్థలములందువలె ఇండియాలోను గర్వమును ఘనమును కలిగించుచున్నది. అయిననేమి కులముయెదుట ధనము సహా యేమిలేనిదిగానున్నది. తక్కువకులస్థుడొకడు కోటీశ్వరుడైయున్నను హెచ్చుకులస్థులు తమ బిడ్డను పెండ్లికియ్యనే యియ్యరు. ఒకనికి ధనముండినయెడల అది విద్య, సౌందర్యము, ఘనముకంటె గొప్పది. తలిదండ్రులు తమ యల్లుండ్లు కలిగిన కుటుంబములోని బిడ్డలైయుండ జూతురు. బాల్యమందే వివాహముచేయవలెను గనుక తమ యల్లుడు విద్య, బుద్ధి, కుటుంబమును పోషించుశక్తులు, ఘనమైన సుగుణములు గలిగినవాడగునో కాదో తెలిసికొనుట కష్టము. అందువల్ల అన్నవస్త్రాదులకు తక్కువలేక క్షేమముగా బ్రతుకగల కుటుంబమునుమాత్రమే చూతురు. తమ కూతురు ఆమె మగనితో సంతోషముగానుండిన

చాలునని చెప్పుదురుగాని యదిచాలదు. తలిదండ్రులు వారి పని వారు జరిగించి యీ లోకములో మంచిపేరు పొందిన చాలుననియు రాబోవు లోకమందు వారి పిల్లగతినిగూర్చి వారి మనస్సులు ఎక్కువ తొందరపడవందురు. ధనికుడైన పిల్లవానికి తమ పిల్ల నియ్యవలెనని చూచినయెడల వానికిని వాని కుటుంబమునకును ఎక్కువ ధనమియ్యవలెను. ఇంతియేకాక పిల్ల కుటుంబము వారు పెండ్లికుమారుడు విష్ణుస్వరూపియని బహు వినయముతో అతని ముందు నడుచుకొనవలెను. బీదతలిదండ్రులు తమ బిడ్డలను భాగ్యవంతుల కుటుంబముల కియ్యజాలరు. ఇయ్యవలెనని కోరిన 8, 9 సంవత్సరముల పిల్లను 60, 70 సంవత్సరముల వానికిగాని కేవలము ముసలివానికిగాని యియ్యవలెను.

కలిగిన కుటుంబమునకు తమ బిడ్డనియ్యజూచు తలిదండ్రులు మొట్టమొదట భార్యభర్తల జాతకమునుగూర్చి మిక్కిలి జాగ్రతతో విచారింతురు. ఎందుకనగా తమ కుమార్తె విధవయగునేమోనని మిక్కిలి భయముతోను వణుకుతోను చూతురు. కుమార్తె జాతకమందు ఆమె పెనిమిటి దీర్ఘకాలము జీవించుననియుండిన అందరికి సంతోషము. అయినను ఆమెకంటె ముందుగా ఆయన చనిపోవుననియుండిన చెడ్డజాతకముగల మరియొక పెండ్లికుమారుని నేర్పర్చుకొందురు. అప్పుడు వారిద్దరి గ్రహములు ఒకదానితో నొకటి పోట్లాడినవెనుక మగవానిగ్రహము బలముగలదై యాడపిల్లగ్రహమును జయించినయెడల సరిలేనియెడల ఆ యుద్ధమందు వారిద్దరు ఏకకాలమందు చనిపోయిన సతిపతులు ఒకేసారి చనిపోదురని నిరీక్షించుదురు. నా స్నేహితురాలి చెల్లెలికొరకు తగినగ్రహము దొరకకమునుపు మున్నూరు

గ్రహములను విచారణచేసిరి. చాలాసారులు సుగుణములుగల మంచి పెనిమిట్లు నిరాకరింపబడిరి. మంచి గ్రహముగల చెడ్డపెనిమిటికి బదులుగా మంచి గుణముగల పెనిమిటిని అంగీకరింపక చెడ్డగుణముగల పెనిమిటినే యంగీకరింతురు గనుక దీవెనలకు బదులు దౌర్భాగ్యమే ప్రాప్తించును.

తలిదండ్రులు తమ కుమార్తెలను అరుదుగా పరులకిత్తురు. వారి మంచి పేరునుగాని వారి పరస్పర సంబంధమునుగాని విచారింపకనే యిచ్చెదరు. అతడు తన కులము, వంశము, ఏ యిండ్లవారైనది నోటితో చెప్పిన చాలును. ఇట్లు జరిగిన యొక ఘనమైన పెండ్లినిగూర్చి నేనెరుగుదును. ఒకడు తన కుటుంబముతో యాత్రపోయెను. అతనితో తొమ్మిది సంవత్సరముల యీడుగల పిల్లయొకతెయు ఏడు సంవత్సరముల యీడుగల మరియొక యాడపిల్లయు నుండిరి. ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసికొందమని వారొకయూరిలో దిగిరి. ఒకనాడాయన యా పట్టణమునకు సమీపమందున్న గోదావరినదిలో స్నానముచేయుచుండెను. అప్పుడొక సొగసైన బ్రాహ్మణుడు నదిలో స్నానముచేయ వచ్చుచుండుట చూచెను. ప్రాతఃకాల సంధ్యావందనములు ముగిసినవెనుక ఆ బ్రాహ్మణపడుచువాడు ఎవరో యెక్కడనుండి వచ్చిరో విచారించెను; అతని కులము, వంశము, నివాసస్థలము ఆలు చనిపోయినవాడనే విషయములను తెలిసికొని తొమ్మిది యేండ్ల యీడుగల తన కుమార్తె నిచ్చెదనని వాగ్దానముచేసెను. అన్ని సంగతులు గంట, గంటన్నరలో ముగిసెను; మరునాడు వివాహము ముగిసెను, ఆ యాడపిల్ల యొక కొత్త మనిషిచేతి కియ్యబడెను; అతడు నన్నూరుమైళ్ల దూరమందున్న తన యింటికి

తీసికొనిపోయెను. మరుదినమున తండ్రి తన కుమార్తెలేకుండ మనోవ్యాకులతలేకుండ యాత్రమీాద బైలుదేరెను. దైవాధీనమువల్ల ఆ పిల్లకు మంచి దయగల పెనిమిటి దొరికెను, ఆ పిల్ల తలిదండ్రులు నిరీక్షించినదానికంటె ఎక్కువ జాగ్రతలోను ప్రియముగాను కాపాడబడి చూడబడెను. అయిన తండ్రి యాపిల్లనుగూర్చి యంత చులకనగా నెంచినదానికి అతడు దూషింపబడదగియున్నాడు. వివాహము చేయబడవలసినదినములు సమీాపించినప్పుడు తల్లి తన కుమార్తెను అతిప్రేమతో చూచును; కొన్నిరోజులలో ఆ పిల్ల తన ప్రేమనుండి విడువబడునని యెరిగి బహు గారాబముతో ప్రేమించును. తన కుమార్తె యామె యత్తగారి యిల్లు చేరినప్పుడు ఆ అత్తగారితో ఈపిల్ల తల్లి యమ్మా యీపిల్లను నీ స్వంత పిల్లనువలె చూచుకొమ్మని బ్రతిమాలుచు దుఃఖముతో మనవులుచేయుచు కన్నీరు విడచుచుండును. అప్పుడు అత్తగారి హృదయము కరిగి నా స్వంత కుమార్తెవలె చూతునని వాగ్దానముచేయును. పెండ్లిదినమున ఆ పిల్ల తలిదండ్రులు పిల్లవానికి తమ పిల్ల నప్పగింతురు. పిమ్మట బంధువులయెదుటను స్నేహితుల యెదుటను మంత్రములు చదివి యగ్నిసాక్షిగా వారిని భార్య భర్తలని పిలుతురు. వివాహాచారము ముగిసినవెనుక ఈ బంధము వీడేదికాదు.

"అమ్మినను, వివాహమును నిరాకరించినను పెనిమిటినుండి భార్య విడుదలపొందలేదు; ఎందుకనగా పూర్వమునుండి దీని సృష్టికర్త నియమించెనని అందరెరుగుదురు."
మను. 9: 46.

కులస్త్రీకిమాత్రమే వేదవాక్యములతో వివాహసంస్కారము జరిగింతురు. మరియు ఆ వేదవాక్యములు పెండ్లికుమారునిపేరట జరిగింతురు. ఎందుకనగా ప్రతి సంస్కారమును వేదములతో కలసియున్నది. అటుతరువాత ఆ పిల్ల పెండ్లికుమారునిసొత్తుమాత్రమేకాక యతని దగ్గిరబంధువులందరిసొత్తునైయుండును.

"పెండ్లికుమార్తె పెండ్లికుమారుని నొక్కనికి మాత్రమే కాక వాని యింటివారందరికి నియ్యబడియున్నది."
అపాస్థంబ. 2: 10, 27, 3.

పెండ్లికుమార్తె యిప్పుడు పెండ్లికుమారుని వంశమునకు సంబంధించినది. ఆమె అతని వంశపుపేరు తీసికొనును. ఇండియాలోని కొన్ని భాగములందు ఆమెకు తన తలిదండ్రులు పెట్టినపేరుచేత పిలువబడుటకు పెండ్లికుమారుని బంధువులు ఒప్పుకొనరు; కాబట్టి యామె మనిషిగా లెక్కింపబడదు. ఆమె తన స్వంతమునకు నేమియు లేనిదిగానుండును.

"నది సముద్రముతో నేకీభవించునట్లు చట్టప్రకారము పెండ్లాడిన స్త్రీ తన మగని గుణములను పొందవలెను."
మను. 9: 22.

నీకు పెండ్లికావలెనా యని యొక హిందూబాలికను తమాషాగా నడిగిన ఆ పిల్లకేమి తెలియకుండినను నిర్దోషమైన మనస్సుతో ఔను అని చెప్పును. వారి యక్కలు, వదినెలు, తమతో ఆడుకొను బాలికలు పెండ్లాడుటను వారు పలుమారు చూచియున్నారు. అట్టి తరుణములను వారు చాలకాలము వరకు బహు సంతోషముతో జ్ఞాపకముంచుకొందురు. బీద

కుటుంబికులు సయితము అట్టి కాలమందు అందరు సంతోషింప జూతురు; పిల్లలు అందరికంటె ఎక్కువగా సంతోషింతురు. సొగసైన బట్టలు, శ్రేష్ఠమైన యలంకారములు, సంగీతము, పాటలు, టపాసులు మొదలగునవి కాల్చుట, తమాషాలు, తినుటకు ఇతరులకిచ్చుటకు పండ్లు ఫలహారములు, సొగసైన పువ్వులుకలిగి దీపములతో నిల్లు అలంకరింపబడియుండును. పిల్లలకివిగాక మిక్కిలి సంతోషకరమైనవి మరియేవి? వీటన్నిటితోకూడ ఒక యేనుగను తెచ్చి పెండ్లికొడుకును పెండ్లికూతురుని వాటిమీద కూర్చుండబెట్టి యీ తమాషాలన్నిచేయుచు నూరేగింతురు. పిల్లలకిది బహు గొప్ప తమాషాకాదా? ఒక బాలిక "ఆహా నేను ఏనుగుమీద నెక్కుదును" అనును. అంతేకాదు "నా యింటివారందరు నాకొరకు కాచుకొని నన్నుగూర్చి యెక్కువగా తలంతురు; ప్రతివారు నన్ను సంతోషపెట్ట తలంతు"రనును. ఆహా యిది యెంతటి తమాషా! అమెరికా దేశమందొకసారి నాలుగు సంవత్సరముల యీడుగల చిన్నదితన తల్లితో "అమ్మా నాకు చాలా జలుబుచేసి జబ్బుపడిన నాకిష్టమ"నెను. తల్లి యాశ్చర్యముతో "నా ముద్దులబిడ్డా యెందుకు" అని యడిగెను. అందుకాచిన్నది "ఎందుకనగా నా భోజనమును పడకమీదనుండి తినుటకును ప్రతివారు నన్ను దయతో చూచుటను ఆశించుచున్నా"ననెను. అప్పుడప్పుడు చాలమంది పిల్లలు ఈలాగుననే మాట్లాడుదురు. ఈ మాట విని నవ్వితిని. అట్లయితే హిందూబాలికలు ఏమియు గ్రహింపకయే పెండ్లి తమాషాకొరకైనదనుకొని నాకు పెండ్లికావలెనని చెప్పినందుకు మనము ఆశ్చర్యపడకూడదు. పెండ్లితమాషా ముగిసిన

వెనుక జరుగబడవలసినపని యెంతమాత్రము ఆ పిల్లకు బోధపడలేదు. స్వంతయింటిని, తల్లిని, చిన్న పిల్లలను, ఆటలను, సంతోషములను, సుఖముగానుండు దినములను యావత్తు విడచి భార్యయొక్క భారమును వహింపవలెనని యెరుగదు. తన యింటిలోనివారు కోపపడినప్పుడు తప్ప తక్కినప్పుడెల్ల తమాషాకొరకే పెండ్లి కోరును. ఎందుకనగా వారు బాల్యమందుండినందుననే ప్రేమలేక యుండును. హిందూస్త్రీ బ్రతుకులో బాల్యము ముఖ్య సంతోషకరకాలము. ఆ పిల్ల తన యిష్టము ప్రకారము లోపలను వెలుపలను తిరుగుటకును సెలవు కలిగియుండును; కులముగాని మరియే వాడుకలుగాని బాధింపవు. పాఠములు చదువమనిగాని కుట్టుపనిచేయుమనిగాని బలవంతపర్చువారు లేరు; తలిదండ్రులు, సహోదరులు, అక్కచెల్లెండ్రు, పినతండ్రులు, వదినెలు, ఆమెమీద దయ చూపింతురు. అప్పుడు అకస్మికముగా పెండ్లియని చెప్పి యామె మెడమీద జీవితకాలమువరకుండు కాడి పెట్టుదురు.

పెండ్లి ముగియగానే పెండ్లికుమారుడాపిల్లను ఇంటికి తీసికొనిపోయి తన తల్లి కప్పగించును. ఆమెకుగాక మరి యెవరికైనను ఆ పిల్లమీద అధికారములేదు. ఆ కోడలు తన యత్తకు సంపూర్ణముగా లోబడవలెను. ఇండియా యంతటిలో "పెండ్లి" అనగానే విడిపించుకొనలేని స్థిరమైన యాచారమని జ్ఞాపకముంచుకొనవలెను. వారిరువురి సంసారసంబంధమైన బంధత్వము మతప్రకారముగా జరిగింతురు. పిల్లకు యుక్తవయస్సు వచ్చినవెనుక మతప్రకారముగాను ఆచారములప్రకారముగాను జరిగింతురు. బంగాళాదేశములో ఈ చట్టమునుగూర్చి కొంత భేద

మున్నది. మరియు మనుష్యుని దేహబలమందును మనోబల
మందును శక్తిహీనులైరని బయలుపరచబడినది. కొన్నిసారులు
పిల్లలు తమ తలిదండ్రుల యిండ్లయొద్ద నుండనిచ్చెదరు. ఇట్టిది
యెక్కడనో యొకటి జరుగును. ఉత్తర యిండియాలో భర్తయిం
టికి పదమూడు పదునాలుగు సంవత్సరములవరకు పంపించరు
గనుక ఆ పిల్ల బ్రతుకు ఎక్కువ సంతోషకరమైనది. తూర్పుదేశ
వాడుకలు ఇండియాలో బహు లోతుగా నాటబడినవి. అప్పుడ
ప్పుడు నాలుగు సంతానములవరకు ఒక యింటిలోనే యుందురు.
ఇల్లు లోపలిభాగము వెలుపలిభాగమని రెండు ప్రధానభాగ
ములుగా భాగింపబడియుండును. వాటికి బహు కొద్ది కిటికీలుం
డును. ఇల్లు చీకటిగానేయుండును. పురుషులుండునది వెలుగు
గలిగి సౌఖ్యకరముగానుండును. పెద్ద పట్టణములోని యిండ్ల
కంటె నాటుపురములోని యిండ్లు మంచివిగా నుండును. ఇంటి
లోని వెనుకభాగము చీకటిగలదై యుండును. అక్కడికి బాలిక
యగు భార్య వచ్చినవెనుక నెల్లప్పుడు అక్కడనే యుండ
వలెను. ఆమె భర్తయొక్క నూతనమైన యింటికి పెద్దగానుండు
టకు ప్రవేశింపకూడదుగాని మామ యింటిలోకి వెళ్లి యందరి
కంటె తక్కువైనదిగాను తక్కువ యంతస్తుగలదిగానుండవలెను.
ఈ నూతనమైన యింటిలో ప్రవేశించుట పెండ్లికూతురుయొక్క
ధైర్యమును భంగిపచ్చుటకేగాని మరి దేనికికాదు. బిగ్గరగా
మాట్లాడకూడదు, నవ్వకూడదు. ఒక ప్రశ్నయడిగితేనే తప్ప
మామ యెదుటగాని బావలయెదుటగాని మరియే పెద్దవారి
యెదుటగాని మాట్లాడకూడదు. ఉత్తర యిండియాలో స్త్రీలు
ముఖముల వలవేయుదురు గనుక మగవారు తమ గదిలోకి అక

స్మికముగా వచ్చిన వారిని గౌరవపరచునట్లు ముఖములను కప్పు
కొని మరియొక గదిలోకి వెళ్లుదురు. దక్షిణ యిండియాలోని
స్త్రీలు ముఖములు కప్పుకొనరు గనుక వారు ప్రవేశించి వెళ్లిపోవు
వరకు తాముండు స్థలములోనే నిలచియుండుట ద్వార తమ
మర్యాదను చూపింతురు.

అత్త తన కుమారుని రాబోవు మేలునిమిత్తము ఆ పిల్లకు
ప్రతి విధమైన యింటిపనిని బాగా నేర్పించును. తొమ్మిది
పది సంవత్సరముల యీడుగల యీ పిల్లలు తాము చేయు పని
నిమిత్తము ఒక మంచిమాటయినను అత్త చెప్పకపోయినను దిన
మంత పనిచేయుచుండుట వారికి బహు కష్టతరముగా నుం
డును. ఆమె చేయు ప్రతి చిన్నతప్పుకు తప్పకుండ గద్దింపులోం
దును. పని బాగచేసిన మానముగానుందురు. ఆమె దుర్నీతిగా
చేయకుండునట్లు మంచిపని చేసినారని యొక మాటయైనను
చెప్పరు. పొరబాటులు చేసిన, గద్దింతురు, తిట్టుదురు. అప్పు
డు ఆ చిన్నది దాగి యొంటరిగా నేడ్చి యతి వ్యాకు
లపడును. అయ్యో పాపము! అట్టి సమయములందు తల్లిని
ఆమె ప్రియవాక్కులను జ్ఞాపకమునకు వచ్చును. అత్తగారలను
గూర్చి నేనొక మంచిమాట చెప్పగలను. వారిలో పెక్కుమంది
తమ కోడండ్రను స్వంత కుమార్తెలవలె ప్రేమింతురు. బహు
దయతో చూతురుగాని వారి యవివేకమువల్ల కొన్నిసారులు
కోపగింతురు, కఠినమాటలాడుదురు. అయిన కొందరు అత్తలు
అధికమయిన అన్యాయము కలిగించి బాధపరచి కఠినహృద
యులై క్రూరత్వముతో చెడ్డమాటలాడుచు బంధువులయెదుట
లేనిపోని నిందలు మోపికొట్టును. ఇంకను ఆమె చేసినది చాలక

కుమారునితో చెప్పి గద్దించునట్లు చేయును. అట్టి భార్యలను తమ మగలు అన్యాయముగా కొట్టుచుండుటను అనేకపర్యాయములు చూచితిని. మన కగుపడురీతిగా పెండ్లి సతిపతుల సమ్మతిము లేకయే జరిగింపబడును. తరువాత పెండ్లికుమార్తె తనకు తగిన వయస్సువచ్చినవెనుక చేయు రెండవ పెండ్లివరకును తన మగనితో మాట్లాడకూడదు, పరిచయముకలిగియుండకూడదు, గనుక వారు బహు అరుదుగా కలసి మాట్లాడుకొందురు. ఇతరులు చూచుసమయముస బొత్తిగా మాట్లాడకూడదు. వారిరువురు ప్రేమను కలిగించు సంభాషణను చేయరు గనుక వారొకానొకప్పుడు తలంచకుండ కోపపడుదురు. అందుకై మగడు తన తల్లితో చెప్పి భార్యను అన్యాయముగా గద్దించి కొట్టించును. నా తల్లియింటిలోనుండుట నాకిష్టముగాని నా పెనిమిటియింట నుండ నిష్టములేదని యొకస్త్రీ పలుకగా ఆమె పెనిమిటి యామాట విని పదమూడు సంవత్సరముల యీడుగల ఆ పిల్లను బహుగా కొట్టెను.

ఏలాగయినను ఇండియాలోనే అనేకజనులు సంతోషకరమైన ప్రియ సతిపతులున్నారు. మగనికి ప్రేమయుండిన భార్యకు ఏమి తక్కువలేదు, తొందరలేదు. వారి యన్యోన్య ప్రేమ తమ సంసారసంబంధమందు ప్రకాశించుచుండుటనుబట్టి యామెకు స్వేచ్ఛతనుగూర్చి యేమియు తెలియకున్నను చెరసాలలో నుండినను ఆమెకు తృప్తి కలదు. మగవారు ప్రతి సాయంకాలము వారి స్నేహితులైన మగవారితో మాట్లాడుచు ఇంటి ముందర కూర్చుండియుందురు, స్నేహితులయిండ్లకు పోదురు. పిల్లలు స్వేచ్ఛగా తిరుగుదురు, తల్లిదగ్గరయుందురు బయటపోయి

తండ్రియొద్దనుందురు. అయినను నూతనముగా తనకు పుట్టిన బిడ్డలు తనయొద్దకు వచ్చినప్పుడు తండ్రి యితరులయెదుట వారిని ప్రేమించడు. తండ్రి తన పిల్లలతో విశేషముగాను ధారాళముగాను మాట్లాడకుండుట యణకువయని యెంతురు. మగవారు భోంచేసినవెనుక స్త్రీలు భోంచేయుదురు. మగడు విడిపించినది భార్య తినుటకు హక్కు కలదు.

IV. అధ్యాయము.

మతమందును సంఘములందును స్త్రీ యంతస్థు.

హిందూమతము ఆజ్ఞాపించునదేమనగా:—

"స్త్రీల మేలు కోరిన తండ్రులు, సహోదరులు, పెనిమిట్లు, మరదులు వారిని గౌరవపరచి యలంకరింపవలెను." మను. 3: 55.

"స్త్రీలను ఘనపరచిన దేవతలు సంతోషింతురు; అయినను వారిని ఘనపరచకుంటే దేవతావరములు దొరకవు." మను. 3: 56.

"ఒక కుటుంబమందలి స్త్రీలు దుఃఖించిన కుటుంబము త్వరలో నశించును; అయినను అందరు సంతోషించిన ఆ యింటికి శిరి కలుగును." మను. 3: 57.

"స్త్రీలు చక్కగా ఘనపరచబడని కుటుంబములలో వారు శపించినయెడల మంత్రశాపమువల్లనైనట్లు బొత్తిగా నాశనమగును." మను. 3: 58.

"తమ మేలును వెదకు పురుషులు తమ స్త్రీలకు పండుగ పబ్బములందు నగలు బట్టలు తీపిగల వస్తువులునిచ్చి యెల్లప్పుడు ఘనపర్చవలెను." మను. 3: 59.

"మగడు భార్యతోను, భార్య మగనితోను సంతోష ముగ్గానుండు కుటుంబములో సౌఖ్యము సదాకాల ముండును." మను. 3: 60.

"అందమైన భార్య తన మగని నాకర్షించుకొనును; మగడు సంతోషింపని భార్యకు పిల్లలు కలుగరు." మను. 3: 61.

"భార్య చక్కనిదయ్యేనేని యిల్లంతయు చక్కనిదగును; ఆమె సొగసులేనిదయ్యేనేని యిల్లంతయు చీకటిగల దిగానుండును." మను. 3: 62.

ఈ యాజ్ఞలు గొప్ప భావముగలవి. మన దేశీయులు మన యార్యులకాలమునుండి స్త్రీలను కొంతమట్టుకు ప్రేమించినారు, ప్రేమించుచున్నారు. తల్లులయెడల నితర దేశములలో నెవరును చూపింపని ఘనత చూపించుచున్నారు. స్త్రీ మిక్కిలి నీచముగా చూడబడినను తల్లిని కుమారులు ఎక్కువగా ఘనపరుచుదురు. "నీ తల్లి నీకు దేవతగా నుండుగాక" అనునది హిందూవేద మందలి గొప్ప యాజ్ఞ.

గురువు తన విద్యార్థికి వేదములను నేర్పించిన వెనుక ఈ క్రింది సంగతులను నేర్పించును:—

సత్యము చెప్పుము.

నీ పనిచేయుము.

వేదములను చదువుట నిర్లక్ష్యపెట్టకుము.

నీ గురువుకు సరియైన బహుమానము నిచ్చిన వెనుక పెండ్లాడకుండకుము.

సత్యమునుండి తొలగకుము.

పనినుండి తొలగకుము.

ప్రయోజనకరమైనదానినిగూర్చి యజాగ్రతగా నుండకుము.

వేదములను నేర్చుకొనుటను నేర్పించుటను విడువకుము.

దేవతలకు తండ్రులకు చెల్లింపవలసిన కర్మలను చేయకుండకుము.

నీ తల్లి నీకు దేవతగా నుండుగాక.

నీ తండ్రి నీకు దేవతగా నుండుగాక.

నీ గురువు నీకు దేవతగా నుండుగాక.

నీ అతిథులు నీకు దేవతలుగా నుందురుగాక.

నిష్కళంకమైన పనులుగాక మరేవియు ఘనపర్చబడకుండుగాక.

మేము చేయు ప్రతి సత్కార్యము ఇతరులుకాక నీవే చేయుదువుగాక.

తైత్తిరీయ ఉపనిషత్తు. వాలి. 1. 9: 1, 2.

కుమారులుండు తల్లి కుటుంబమునకు రాణి. ఆమె కుమారులవల్లను కోడండ్రవల్లను సాధారణముగా కుటుంబమునకు తలగా నెంచబడును. ఇవి స్త్రీలనుగూర్చి చట్టమందు చెప్పబడిన మంచి మాటలు. అయినను స్త్రీలనుగూర్చి చెడుగా చెప్పబడిన మాటలును కలవు. స్త్రీలనుగూర్చి మనువు యేమి వ్రాసియున్నదిని హిందువులందరివల్ల చక్కగా చదువబడును.

"పురుషులను మోసపరచుట స్త్రీల స్వభావము; కాబట్టి జ్ఞానులకు స్త్రీలమధ్య క్షేమము లేదు."

"లోకములో స్త్రీలు మూఢులను మాత్రమేగాక జ్ఞానులను సయితము పాపములో పడద్రోసి కోపాశలకు దాసులనుగా చేయుదురు." మను. 2: 213, 214.

"స్త్రీలు పురుషుల సొగసునుగాని వయస్సునుగాని చూడరు; వాడు సురూపియైనను కురూపియైనను మగవాడైతే చాలుననుకొందురు."

"స్త్రీలు ఎంతటి కాపుదలలోనుంచి జాగ్రతగా కాపాడినను మగవారియందు వారికుండు ఆశచేతను, గొప్ప కోపముచేతను, నిర్దయానైజముచేతను తమ మగలకు నమ్మకములేనివారగుదురు."

"సృష్టికర్త స్త్రీకి ఉంచివుండు స్వభావమును గుర్తెరిగి ప్రతి పురుషుడు తన శక్తికొలది కడు జాగ్రతతో కాపాడ ప్రయత్నింపవలసినది."

"మనువు స్త్రీలను సృష్టించునప్పుడు వారియందు శయనాశ, స్వసౌఖ్యాశ, దురాశ, అలంకారము, కోపము, కపటము, క్రూరత్వము, దుష్క్రియ అను గుణములు నాటెను."

"స్త్రీలకు వేదవాక్య సయితమైన సంస్కారములేదని చట్టము తీర్మానించియున్నది; బలహీనులును, వేద వాక్య జ్ఞానరహితులునైన స్త్రీలు అనృతమంత అపరిశుద్ధులని స్థిరమైన చట్టము కలదు." మను. 9: 14—18.

"స్త్రీలనుగూర్చి మనువుయొక్క అభిప్రాయమిదే. మనుష్యులందరు దాదాపుగా మనుచట్టమందు నమ్మికగలవారై తమ స్వంత తల్లులను సయితము" అనృతమంత అపరిశుద్ధులని ఎంతురు.

"స్త్రీల స్వభావమును పరిపూర్ణముగా తెలియజేయుటకై వేదములందనేక వాక్యములు కలవు; వారి పాప నివారణకొరకైన వాక్యములను వినుడి."

"నా తల్లి తప్పిపోయి అపనమ్మకస్థురాలై దురాశగలదైన నా తండ్రి నన్నా స్వభావమునుండి కాపాడుగాక; ఇది వేదవాక్యము." మను. 9: 19, 20.

సాధారణముగా స్త్రీల స్వభావలక్షణములనుగూర్చి యింతటి యపనమ్మికయు, నీచమనస్సును కలిగియున్నందున ఇండియాలో స్త్రీలను ఇండ్లలో నుంచువాడుక యేర్పడుటకు కారణమాయెను. ఈ దుర్వాడుక బహుగా వ్యాపించి మహమ్మదీయులు ఏలు కాలమున బహు క్రూరముగానుండి క్రీ. ము. 6-వ శతాబ్దమువరకు నిలచియుండినది. చట్టప్రకారము మగవారు తమ స్త్రీలను స్వేచ్ఛగా విడిపించకూడదు.

"స్త్రీలను వారి కుటుంబములోని మగవారు కాపాడవలెను. వారికి దురాశకలిగినను మగవారి యధికారముక్రింద నుండవలెను."

"స్త్రీని చిన్నతనమందు ఆమె తండ్రి కాపాడును. పడుచుతనమందు మగడు కాపాడును, ముసలితనమందు ఆమె కొడుకులు కాపాడుదురు; స్త్రీకి ఎప్పుడైనను స్వేచ్ఛతలేదు." మను. 9: 2, 3.

"స్త్రీ ఎంత చిన్నదిగా అగుపడినను దురాశలనుండి కాపాడవలెను; ఎందుకనగా వారిని కాపాడకున్న రెండు కుటుంబములకు దుఃఖము కలుగును."

"ప్రతి కులములోను బలహీనులైన పెనిమిట్లు సయితము వారి భార్యలను కాపాడవలెను." మను. 9: 5, 6.

"బలవంతముగా ఎవడైనను స్త్రీలను సంపూర్ణముగా కాపాడలేడు; గాని యీ దిగువవచ్చు నుపాయములచేత కాపాడవచ్చును."

"మగడు తన భార్య ధనమును సేకరించుట, ఖర్చుచేయుట, ఇంటిలో ప్రతిది శుభ్రముగానుంచుట, మతసంబంధమైన కర్మలు జరిగించుట, భోజనము సిద్ధపర్చుట, ఇంటిలోని సామానులు కాపాడుట అను పనులు చేయింపవలెను." మను. 9: 10, 11.

లోకుల కన్నులయెదుట స్త్రీలను నీచపరచు నూటనొకడు మనువైయున్నాడని సంస్కృత గ్రంథములను ఆది భాషలో జాగ్రతగాను నిష్పక్షపాతముగాను చదువువారు గ్రహింపక మానరు. ఆమె చెడిపోకుండుటకు ఇంటిపని చాలా చేయించుట మంచి యుపాయమని యెంచిరేగాని చదివేపని ఆమెకు యీయరైరి. పరిశుద్ధ గ్రంథములను చదువకూడదనియు వాటిలోనుండి యొక మాటైనను పలుకకూడదు. ఆమె నీచస్వభావమును అల్పాశగల మనస్సును తృప్తిపరచుటకు ఆభరణములు, రుచిగల పదార్థములు, వట్టి సలాములుమాత్రమే ఆమెకిచ్చు ఘనములు. ఆమె యీ దేశస్థుల ప్రియతల్లియును, నమ్మకమైన భార్యయు, దయగల సహోదరియు,

ప్రేమించు కుమార్తెయుగా నుండినను స్వేచ్ఛగానుండుటకు ఎంతమాత్రము తగినది కాదుగాని "అనృతమంత అపరిశుద్ధురాలు" గానున్నది. ఆమెను ఎప్పుడైనను నమ్మకూడదు. ఏదో యొక ముఖ్యమైన సంగతి ఆమెకు చెప్పకూడదు. సంస్కృత భాషయందుగల గ్రంథములలో నేను చదివినవాటిలో ఎక్కడనైనను స్త్రీనిగూర్చి యింత అసహ్యమైన రీతిలో వ్రాయబడినవి చదువలేదని యథార్థముగను న్యాయముగను చెప్పగలను. ఆ గ్రంథములందు ఇక్కడక్కడ స్త్రీలనుగూర్చి దయగల మాటలే నిజముగా కలవుగాని వారిని అపరాధులనియు దుర్మార్గక్రియలు చేయువారని తీర్చినతరువాత ఆ మాటలు ఎగతాళిగా నున్నట్లున్నవి. ఇతర గ్రంథములందును అట్టి దయగల మాటలు స్త్రీలనుగూర్చి వ్రాయబడియున్నవి. హిందువుల ప్రథమబోధినుల నుండియు సామితెలనుండియు ఎత్తి చెప్పునవేవనగా:—

ప్ర. క్రూరమైనదేది?

ఉ. పాము హృదయము.

ప్ర. దీనికన్న క్రూరమైనదేది?

ఉ. స్త్రీ హృదయము.

ప్ర. అన్నిటికన్న క్రూరమైనదేది?

ఉ. సంతానమును సంపదయులేని విధవ హృదయము.

ఒక హిందూ పండితుడు వ్రాసిన నీతిబోధగల గ్రంథమందుగల సంగతులేవనగా:—

ప్ర. నరకపు ముఖ్యద్వారమేది?

ఉ. స్త్రీ.

ప్ర. ద్రాక్షారసమువలె మోసపర్చునదేది?

ఉ. స్త్రీ.

ప్ర. జ్ఞానులలో జ్ఞాని యెవరు?

ఉ. క్రూరదయ్యములవంటి స్త్రీలతో మోసపర్చబడని మగవాడు.

ప్ర. మగవానికి సంకెళ్లు ఎవరు?

ఉ. స్త్రీ.

ప్ర. నమ్మజాలనిది యేది?

ఉ. స్త్రీ.

ప్ర. తేనెవలె కనబడు విషమేది?

ఉ. స్త్రీ.

సామెతలు.

"స్త్రీల నమ్మరాదు."

"ఆడదాని యాలోచన నరకమునకు నడిపించును."

"స్త్రీ సందేహపు సుడిగుండము, కపటపుటిల్లు, దుష్క్రియల సంపూర్తి, మోక్షమునకభ్యంతరము, నరక ద్వారము."

స్త్రీ స్వభావమునుగూర్చి జనుల నమ్మికయేమో చక్కగా వివరించినందున ఇప్పుడు స్త్రీ మతమునుగూర్చి వ్రాయుచున్నాను. సత్యము, ఓర్పు, దయ, ధైర్యము, నీతి, పవిత్రత యను సుగుణములు స్త్రీ పురుషులకు సమానములు. అయితే హిందువుల చట్టప్రకారము మతవిషయమందు స్త్రీ పురుషులకు ప్రత్యేకయేర్పాటులు కలవు. మగవారి మతమునకు స్వంతపనులు, ఆధిక్యతలు, ఘనతలు కలవు. స్త్రీల మతమునకును కొన్ని విచిత్రమైన వాడుకలు కలవు. దీనిని కొన్ని మాటలతో చెప్పవలెనంటే ఇట్లు చెప్పవలెను:—పెనిమిటిని దేవునిగా చూడవలెను, ఆయన ద్వారా రక్షణ కలుగునని నిరీక్షింపవలెను, ప్రతి విషయమందు ఆయనకు లోబడవలెను, స్వేచ్ఛత నాశింపవద్దు, చట్టమునకును, వాడుకలకును విరోధముగా నేమియు ఆశింపకుము.

మనువు స్త్రీ విధులను ఇట్లు వివరించుచున్నాడు:—

"బాలికవల్లగాని, పడుచుస్త్రీవల్లగాని, ముసలిస్త్రీవలనగాని తన స్వంతయింటిలోనైనను స్వతంత్రించి యేమియు చేయకూడదు."

"ఒక స్త్రీ చిన్నతనమందు తండ్రికి లోబడవలెను, పడుచుతనమందు మగనికి లోబడవలెను, పెనిమిటి చనిపోయినవెనుక కుమారులకు లోబడవలెను, ఎప్పుడైనను ఆమెకు స్వేచ్ఛలేదు."

"ఆమె తండ్రి, మగడు, కుమారులను విడచి ప్రత్యేకముగా నుండ ప్రయత్నింపకూడదు, అట్లు చేసినయెడల ఆమె తన తండ్రి కుటుంబమునకును తన పెనిమిటి కుటుంబమునకును అవమానము కలిగించును."

"ఎల్లప్పుడు సంతోషముగను, ఇంటి పనులందు చురుకుదనమును, సామానులను కాపాడి శుభ్రముగా నుంచుటయందు జాగ్రతయును, ఖర్చుచేయుటయందు మితముగను ఉండవలెను."

"తండ్రి యెవనికిచ్చునో వానికిని లేక తండ్రి సెలవుమీద తన అన్న యెవరికిచ్చునో వానికిని తాను జీవించినంత కాలము లోబడవలెను. ఆయన చనిపోయిన అతని పేరుకు అవమానము తేకూడదు."

"భార్య అదృష్టవంతురాలగుటకు పెండ్లి సమయములందు దీవెనవాక్యములును సృష్టికర్తకు బలులును అర్పింపబడును. అయితే తండ్రి లేక పోషకుడు ఆమెకు మగని మాట్లాడినందున ఆ స్త్రీమీద మగనికి సర్వాధికారము కలదు."

"దైవసాక్షిగా ఆమెను పెండ్లాడిన పెనిమిటి సమయమందు అసమయమందు, ఈ లోకమందు పరలోకమందు ఎల్లప్పుడు సంతోషమును కలిగింపవలెను."

"పెనిమిటి అపవిత్రుడై, తన ఆశలు మరియొక స్త్రీతో తీర్చికొనుచు సుగుణరహితుడై యుండినను నమ్మకస్థురాలగు భార్య ఆయనను దేవునిగా పూజింపుచుండవలెను."

"పురుషుడు లేక స్త్రీయే స్వంతముగా నొక కర్మనుగాని, ఒప్పందమునుగాని, ఉపవాసమునుగాని జరిగింపకూడదు; భార్య తన మగనికి లోబడిన అందుకొరకై ఆమె పరలోకమందు హెచ్చింపబడును."

"మరణానంతరమున మగనితో నివశింపగోరు నమ్మకమైన భార్య ఆయన చేయి పట్టుకొనినందుకు ఆయన జీవించి యుండినను చనిపోయినను ఆయనకు అయిష్టమైన కార్యమేదియు చేయకూడదు." మను. 5: 147—156.

"తన పెనిమిటియెడల తాను జరిగింపవలసిన పనులు చేయనియెడల ఆమెకు ఈ లోకమం దవమానము మరణమైనవెనుక నక్క గర్భమందు ప్రవేశించి తన పాపముకొరకు రోగములచేత బాధింపబడును."

"స్త్రీ తన తలంపులందు, మాటలందు, క్రియలందు తన ప్రభువునకు అవమానము తేనియెడల మరణానంతరమున మగనితో స్వర్గమందుండి పతివ్రత యనే పేరు పొందును."

"అట్టి నడతకు ప్రతిఫలముగా నొక స్త్రీ తన తలంపులను, మాటలను, క్రియలను వశపర్చుకొనగలదైతే ఈ లోకమందామెకు తగిన ఘనతయు పరలోకమందు పెనిమిటియొద్ద స్థలమును దొరుకును." మను. 5: 164—166.

భర్త ధర్మములు.

"తన భార్య, తాను, తన బిడ్డలు ఈ ముగ్గురుగలవాడే సంపూర్ణ మనుష్యుడు; వేదములలో చెప్పబడిన దీనిని పండితులైన బ్రాహ్మణులు చూచి "పెనిమిటి భార్య ఒకటిగా నున్నార"ని నియమించిరి." మను. 9: 45.

"భర్తకుగల ఆస్థిలో భార్యయు నొకటిగా నెంచబడినది, ఆమె ఆవులు, ఆడు గుర్రములు, ఆడు ఒంటెలు, దాసీలు, బర్రెలు, మేకలు, గొర్రెలు వీటితో సమానముగా నెంచబడినది." (మను. 9: 48—51 చూడుము.)

భార్య తన పెనిమిటియెడల పగ చూపించినయెడల శిక్షాస్థానాలు:—

"పెనిమిటి తనను ద్వేషించు భార్యతో నొక సంవత్సరము వరకు ఉండవచ్చును; తరువాత తన సొమ్మంతయు తీసికొని వెళ్లగొట్టవచ్చును."

"మగడు వ్యభిచారిగను, త్రాగుబోతుగను, రోగిష్టిగను ఉండిన అతని భార్య అతనియెడల అమర్యాదగా నడుచుకొంటే, మూడు నెలలు ఆమెను త్రోసివేసి ఆమె సొమ్మును తీసికొనవలెను." మను. 9: 77, 78.

"ఒక స్త్రీ త్రాగి, దుర్మార్గురాలై, తిరుగబడినదై, రోగముగలదై, పోకిరిదై, చెడిపోతే ఎప్పుడైనను మరియొక భార్యను తీసికొనవచ్చును."

"గొడ్రాలును ఎనిమిదవయేట విడనాడవలెను. పిల్లలు కను నామెను పదియవయేటను, ఆడపిల్లలను కను నామెను పదకొండవయేటను, జగడగొండిని తత్క్షణమే విడనాడవలెను." మను. 9: 80, 81.

"మరియొక భార్యను ఉంచుకొనినందుకు మొదటిభార్య కోపపడిన ఆమెను బంధింపవలెను లేక తన తండ్రి యింటికి పంపవలెను." మను. 9: 83.

"ఒక పిల్లను క్రమప్రకారము అంగీకరించుకొనినను, ఆమెలో కళంకముండినను, రోగముండినను, మోసపర్చి యిచ్చినను, ఆమెను విడువవచ్చును." మను. 9: 72.

అయితే స్త్రీలకొరకు ఈలాటి సెలవులేదు. అతడు సుగుణరహితుడైనను, వ్యభిచారియైనను, దురాశగలవాడైనను, తాగుబోతైనను, రోగియైనను అతనియొద్దనే యుండి అతనిని దేవునిగా నెంచి పూజింపవలెను. పై వాక్యములను నిష్పక్షపాతమైన మనస్సుతో చదివినయెడల హిందూచట్టములందు స్త్రీలకు ఎట్టి అన్యాయమైన తీర్పు నిచ్చియున్నారో చూడగలము. పూర్వకాలమందీవాడుకలు ప్రజలచేత జరిగింపబడినవి; మగడు తన భార్యమీద సర్వాధికారము కలిగియుండును. ఒక చిన్నమాటయైనను చెప్పకుండా వెంటనే ఆయన చిత్తమునకు లోబడవలెను. ఇప్పుడు బ్రిటిషువారి క్రైస్తవపాలనక్రింద సయితము స్త్రీలకు ముందటికంటె యేమియు మంచిస్థితి కలుగలేదు. పూర్వకాలమందువలె నిప్పుడు మగడు తన భార్యను ఎక్కడగుపడిన అక్కడ పట్టుకొని తన యింటికి లాగలేదుగాని ఆమెమీద తనకు గల అధికారము లేశమైనను తగ్గుటలేదు. ఆయనకు లోబడక ఆయన సొమ్ములు సొత్తులు ఇయ్యనియెడల న్యాయస్థానమునకు దీసి యిప్పించుకొనుటకు బద్ధుడగుచున్నాడు. నాదగ్గర బంధువురాలొకతె తన బాల్యమందే వివాహమున కియ్యబడెను. ఆ పిల్లవాడును తన యింటిలోనే యుండి విద్య నేర్చుకొనుటకు పిల్లవాని తలిదండ్రు లొప్పుకొనిరి. అయితే వివాహకార్యము ముగిసినవెంటనే వారీయొప్పందమును మరచి పిల్లవాని యింటికి తీసికొనిపోయిరి. వాడచ్చట సుద్దమొద్దయిపోయెను. అయితే ఆ పిల్ల తెలివిగల తన తండ్రియొక్క ప్రోత్సాహమువల్ల మంచి చురుకైన పిల్లయై అభివృద్ధిలోకివచ్చెను. పదమూడు సంవత్సరములైన తరువాత ఆయన పెండ్లికుమార్తెకొ

రకు వచ్చెను. అయితే ఆ పిల్ల తలిదండ్రులు న్యాయమైన జీవనముచేయుటకు బుద్ధిబలములు లేనట్టియు, తన భార్యను బ్రతికింపలేనట్టియు, యేలలేనట్టియు ఈ బిక్షుగానికి ఇచ్చుటకు ఇష్టములేకుండిరి. భార్య సయితము వానితోవెళ్ల నిష్టములేకుండెను, ఎందుకనగా అతడు పరాయిమనిషిగా నగుపడెను; ఇట్టి సందర్భములందు వానిని ఆమె ప్రేమింపకను ఘనపరచకను ఉండెను. కొందరు మనుష్యులు చేరి మగడు ఎంత పనికిరాని వాడైనను భార్య వానియింటికి వెళ్లవలసియుండగా ఎందుకు వెళ్లదని పలికి కొంత పైకమును కూర్చి ఇంగ్లీషువారి న్యాయస్థానమున ఆమెమీద నేరము స్థాపించిరి. హిందూ చట్టప్రకారము నేరము ఆమెమీద స్థాపింపబడి మగవానిపక్షమున తీర్పుతీర్చిరి. కారణమేమనగా, ఇంగ్లీషువారీదేశమును జయించినవెనుక హిందూమతప్రకారమైన వాడుకలను, చట్టములను మేము మార్చక వాటిచొప్పున తీర్పు జరిగింతుమని యొప్పుకొనినందున ఆలాగు జరిగించిరి. ఆ భార్య వానితో పోవలసివచ్చెను. అయితే ఆమె దైవానుకూలముగా వాంతిభ్రాంతివల్ల ఈ దుఃఖకరమైన లోకమును విడిచెను. ఈ దేశమందు కలుగు వాంతిభ్రాంతి, మశూచికము మొదలగు తెగులులు జనానుకూలమైనట్టియు, మతానుకూలమైనట్టియు, రాజ్యానుకూలమైనట్టియు చట్టములవల్ల హింసింపబడువారికి అంత ప్రియమైనవి కావు. కొందరు స్త్రీలు స్వహత్యచేసికొనుటద్వారా తమ బాధలనుండి నివృత్తినొందుదురు. ఇండియాదేశములోని బ్రిటిషువారి న్యాయస్థానమందున భార్యభర్తల విషయమైన నేరములు బహు అరుదుగా

వచ్చును; ఎందుకనగా స్త్రీలు సకల బాధలను రహస్యముగా భరింతురు.

హిందూప్రజ బహుగా కలవరపడినది రామభాయి విషయములోనే; ఈ కులములో నిట్లు జరుగుట వెయ్యింటిలో నొకటి. ఆమెయందుగల ఆధిక్యత యేమనగా ఆమె విద్యగలది. తండ్రివల్ల ప్రేమింపబడి కాపాడబడినది. ఇట్టి సర్వజనసమ్మతమైనట్టియు మతసంబంధమైనట్టియు కార్యములను చక్కగా నెదిరించుటకు బాగా నేర్పబడియుండినది. అయినను తండ్రి చనిపోయినవెనుక ఆమెను పెండ్లాడిన ఆయన బొంబాయి కచ్చేరిలో ఆమెమీద ఫిర్యాదుచేసెను. ఆమె చాలా ధైర్యముతో మాట్లాడినది. తన యిష్టములేకుండ జరిగింపబడిన యీ పెండ్లి సరియైనదని యొప్పుకొననని చెప్పెను. ఇది పెండ్లికాదనెను. ఈ సంగతిని మొదట తీర్మానించిన న్యాయాధిపతి ఆమె యిష్టములేకుండ బలవంతముగా పంపలేనని తీర్మానించెను. ప్రజలీ తీర్మానమును వినిన తత్క్షణమే కోపగించి సహాయములేని యీమెకును యీమె స్నేహితులకును విరోధముగా మాట్లాడ నారంభించిరి. నీవీవిషయము గట్టిపట్టు గలిగియుండుమని ఆమె మగనితో చెప్పి దిట్టపరచి హిందూ చట్టప్రకారము ఆ స్త్రీని తనపెనిమిటియొద్దకు బలవంతముగా పంపవలయుననియు లేనియెడల బ్రిటీషు సర్కారువారికి విరోధముగా బహిరంగముగా మా కోపము చూపుదుమనియు పలికిరి. దాదాజి అను ఈ మగనికి చాలా పైకమిచ్చిరి. హైకోర్టులో ఫిర్యాదు చేయమనిరి. ఈ న్యాయాధిపతి తిరిగి క్రిందికోర్టుకు పంపినప్పుడు దీనికి హిందూచట్టప్రకారము తీర్మానమియ్యవలెనని చెప్పగా నీతిగలవారందరికి

గొప్ప యాశ్చర్యము కలిగినది. ఈ తీర్మానమునుగురించి రత్నబాయి తనంతటతానే నాకు నొప్పి కలిగించే జాబు వ్రాసినది:—

బొంబాయి, మార్చి 18 తేది, 1887.

"నాలుగువేల సంవత్సరములక్రిందట అనాగరికకాలమందు జరిగించిన క్రూర చట్టప్రకారము ఈ కాలమందు విద్యయు నాగరికతయుగల న్యాయాధిపతులు జరిగింప నుద్యుక్తులైయున్నారు. నేనీ యెరుగని మనిషితో కాపురముచేయుమని చెప్పుట మాత్రమేకాక వ్యాజ్యమునకైన ఖర్చులు కట్టియియ్యుమని తీర్మానించిరి. ఈ విపరీతమైన తీర్మానమునుగురించి తలంచుము. అందరికి సమాన న్యాయము కలిగించుచున్నామని చెప్పు నిష్పక్షపాతమైన బ్రిటిషు అధికారముక్రింద మేము బ్రతుకుటలేదా? విక్టోరియా రాణియను స్త్రీ మన యధికారిణియై యుండలేదా? నా ప్రియురాలా, యీ జాబు నీకు చేరినను నేను చెరసాలలో నుందును. ఎందుకనగా వారిచ్చు తీర్మానప్రకారము నేను చేయను, చేయలేను."

"హిందూ చట్టప్రకారముగాని బ్రిటిషువారి చట్టప్రకారముగాని ఇండియాలోని స్త్రీలకు నిరీక్షణలేదు. నా వ్యాజ్యము క్రూరమైన విధముగా తీర్మానింపబడినందుకు స్త్రీలకు యికమీదట మంచిస్థితి కలుగునని కొందరు అభిప్రాయపడిరి. అయిన ఆలాగుండదని. భయపడుచున్నాను. ఈ క్రూరమైన అత్తలీచట్టమేర్పడినందుకు బహుగా బలపర్చబడిరి. ఎందుకంటే నానావిధ కారణములచేత వారి కుమారులు తమ భార్యలను తీసికొనుట లేదుగాని వారిని బలవంతముగానైనను రప్పించుటకై మనవిచే

యుదురు; ఎందుకనగా బ్రిటిషు అధికారులు హిందూ చట్టప్రకారము చేయుదుమని వాగ్దత్తమిచ్చిరి."

ఇదివరకు వారి పనినిగూర్చి వినినందున బొంబాయి కోర్టులోని తీర్మానమును వినునప్పుడు నాకు ఆశ్చర్యములేదు. బలమైన హిందూ చట్టమును శక్తిగ బ్రిటిషు అధికారమును నూట యిరువది తొమ్మిదిలక్షుల మగవారును ముప్పదిమూడుకోట్ల హిందూ దేవతలును కలిసికొని ఆమెను నలగగొట్టి బొత్తిగా లేకుండ చేయగోరినను ఈ రత్నబాయి ఎవరి సహాయములేకుండ ధైర్యముతో వీరందరికి విరోధముగా నిలిచినందుకు నాకు మిక్కిలి ఆశ్చర్యము కలిగెను. ఇంగ్లీషు గవర్నమెంటువారు ఈ సహాయములేని స్త్రీకి సహాయ మియ్యనందుకు వారిని నిందింపలేము. ఇండియా ప్రజలతో చేయబడిన వాగ్దానప్రకారము మాత్రమే వారు చేయవలెను. దేవునిని మామోనాను సేవింపలేమని యేసు చెప్పిన మాటలు ఎంత సత్యములు. సహాయములేని యీ స్త్రీకి బ్రిటిషువారు సహాయమిచ్చి దేవుని సేవించినయెడల మామోనాకు బహు కోపము కలుగును. నూరులక్షులకంటె ఎక్కువ మంది స్త్రీల సౌఖ్యమును హక్కును అర్పింపబడినను బ్రిటిషువారి యేలుబడికి విజయముండవలెనని కోరుచున్నాము. ఈ మధ్య కాలమందు నీతిగల రాజ్యముకొరకు ఓర్పుతో కనిపెట్టుదము. దానియందు బలహీనులు, దిక్కుమాలినవారు, సహాయములేని వారు సంతోషింతురు. ఎందుకంటె గొప్ప న్యాయాధిపతి తానే "వారి కన్నులనుండి ప్రతి బాష్పబిందువును తుడిచివేయును."

V. అధ్యాయము.

వైధవ్యదశ

కులస్త్రీల బ్రతుకునందు మిక్కిలి దౌర్భాగ్యకాలమును గురించి చూతము. పూర్వ జన్మమందున స్త్రీ ఏదో ఒక ఘోర పాపము చేసినందున యీ జన్మమందు విధవగా నాయెనని ఇండియాలోనివారందరు నమ్మెదరు. ఒక స్త్రీ పుట్టకమునుపు ఆమె చేసిన పాపము గొప్పదైనయెడల అనేక సంవత్సరములును చిన్నదైనయెడల కొద్ది సంవత్సరములును శిక్ష నొందును. మగనికి అవిధేయురాలై మర్యాద చూపకుండుట లేక తన మగనిని ఆరంభ కాలమందే మరణింపజేయుట వైధవ్యస్థితితో ఆమె నీ ప్రస్తుత కాలమందు శిక్షించుటకు మూలకారణములు.

కుమాళ్లుగల తల్లి విధవరాలైతే ఆమెను సాధారణముగా దౌర్భాగ్యురాలినిగా నెంచరు. ఆమె పాపిష్ఠురాలినిగా నెంచినను ఆమె కుమాళ్ల తల్లి గనుక నిందించరు, అవమానపరచరు. వేలకొలది శోధనలను హింసలను ధైర్యముతో భరించుచు మహా పతివ్రతయైన ముసలి విధవను జనులు బహుగా గౌరవపరచుదురు. ఆమె ముఖమునకు కాదుగాని ముసలితనమునకే ఘనత చెల్లింతురు. ఆడపిల్లలుగల తల్లిని అలక్ష్యముగా జూతురు. ఆమె పెనిమిటి బ్రతికియుండగా ఆడపిల్లలకు పెండ్లికానియెడల ఆమెను బహు క్రూరముగా నెల్లకాలము జూతురు. పిల్లయగు విధవ లేక పిల్లలులేని పడుచు విధవమీద జనులందరి తిట్లు నిందలుపడును; అవి పరలోక న్యాయాధిపతి శిక్ష విధించినంత గొప్పవిగా నుండును.



8. పండిత రామాబాయి, ఆమె కొమార్తె—1909 సం.

మను చట్టము లేక ముందును యాజకత్వము స్థాపింపబడక ముందును వేదములందు విధవలకు పునర్వివాహముచేయుట వాడుకయైయుండెను. దాని చరిత్రను స్పష్టముగా వ్రాయుదును:—వివాహములనుగూర్చి బాలికలు గ్రహింపకమునుపే అనేకమంది బాలికలు విధవలైరి. వారి పెనిమిట్లు కుమాళ్లు లేక చనిపోయినందున వారు స్వర్గములో ప్రవేశించి నిత్యత్వమందు సంతోషింప హక్కులేనివారైయున్నారు. ఎందుకంటే "బ్రతికియున్న కుమారుని ముఖము అతడు చూచిన తన అప్పులను అతనిమీద వేసి స్వర్గపాత్రుడగును." వేదములో వ్రాయబడినదేమనగా—"కుమాళ్లుగలవారు నివసించుటకు అనంతలోకములు కలవుగాని మగపిల్లలు లేనివానికి పరలోకములో చోటులేదు." మన శత్రువులమీద పలుకగల శాపమేమనగా "వారికి పిల్లలు పుట్టకుందురుగాక." ఈ పదుచు పెనిమిట్లకు పరలోకములో సౌఖ్యస్థితి దొరుకుటను పూర్వీకు లొక క్రొత్త వాడుకను స్థాపించిరి. ఏలాగనగా యూదులవలె ఆర్యులను హిందువులు చనిపోయినవానికి సంతానము కలుగ ప్రయత్నపడిరి. పెనిమిటి అన్నదమ్ములలో నొకనిగాని బంధువులలో నొకనిగాని యేర్పఱచుకొని చనిపోయినవానికి సంతానము కలిగింపవలెను. సంతానము కలిగినమీదట వారిరువురికి సంసర్గముండకూడదు; వుంటే వానిని న్యాయవిరుద్ధుడనియు పాపియనియు తీర్చుదురు. ఆమె చనిపోయిన మనిషి భార్యగను ఆమె పిల్లలు మరణముపొందినవాని సంతానముగనే ఎన్నబడుదురు. "మగపిల్లలులేని మనిషికి పరలోకమందు స్థలములేదని" వేదములలో వ్రాయబడినను ఈ వాడుక క్రమక్రమముగా నిలుపబడినది.

మను చట్టమందు విధవపనులు యిట్లు వివరింపబడినవి:—

"విధవ తన దేహమును నిష్కళంకమైన పువ్వులు, గడ్డలు, ఫలములు తినుటవల్ల కృశింపచేసికొనవలెను. ఆమె తన పెనిమిటి చనిపోయిన తరువాత పరపురుషుని పేరును పలుకకూడదు."

"విధవ యేకపతిగల స్త్రీలకొరకేర్పరపబడిన పథములనన్నిటిని గైకొనుచు తన మరణపర్యంతము కష్టములను సహించుచు, తన్నుతాను లోపరుచుకొనుచు పతివ్రతగా జీవించుచురావలెను" (మను 5: 157, 158).

"గుణవతియగు భార్యకు రెండవ పెనిమిటి యుండవచ్చునని యెక్కడను వ్రాయబడలేదు" (మను 5: 162).

"గుణవతియగు భార్య తన మగడు చనిపోయినవెనుక ఇతరులతో పాపముచేయకుంటే పరలోకము దొరుకును" (మను 5: 160).

"అట్టి ఘనతను పొందబోవు స్త్రీ తన తలంపులను, మాటలను, క్రియలను అణచుకొనినయెడల ఈ లోకమందు ఎక్కువ ఘనతను, పరలోకమందు పెనిమిటి దగ్గెర నొక స్థలమును దొరుకును" (మను 5: 166).

పురుషులతోకూడ విధవలు చనిపోవుట. గురువులాశించి యీ చట్టములు ఋగ్వేదమందు వ్రాయబడనియెడల విధవలు చేయరని తలంచి దేవుడు చేయమన్నట్లు చెప్పిన విధవలు నమ్మి చేయుదురని యెంచి వీటిని ఋగ్వేదములో మోసముగా వ్రాసిరి.

ఈ చట్టము ఎట్లు వ్రాయబడినదనగా:—

"ఓం! స్త్రీలు విధవలుగా నుండకుండునట్లు వారు కాటుక పెట్టుకొని, నేయి చేతిలో పట్టుకొని అగ్నిలోకి దుముకుదురుగాక! బిడ్డలు లేకను మగడు లేకను మరణము లేనివారివలె సొమ్ములను ధరించుకొని నీళ్లు ప్రధానముగాగల నిప్పునందు దిగుదురుగాక."

మను చట్టముకంటెను మరి యే యాజ్ఞల నిచ్చువానికంటెను గొప్పదిని మీరగూడనిదినైన యాజ్ఞ యిక్కడ కలదు. పెనిమిటి పోయిన దివ్యస్థితిని పొందుటకు విధవలకు మిక్కిలి యాశ కలదు. ఎందుకనగా విధవలు తమ పెనిమిట్లను బాగా ప్రేమింతురని తలంచి గురువులు మోక్షమందు వారికి కలుగు సౌఖ్యములను బహుమతులనుగూర్చి విశేషముగా మాట్లాడుటవల్ల వారు తమ మగలతో చనిపోవుట కొప్పుకొనిరి. ఈ పనివల్ల ఆమె మోక్షమొందుటమాత్రమే గాక యీ బలి ఆమెకును ఆమె పెనిమిటికిని రక్షణ కలిగించుననియు; ఇదిమాత్రమేగాక ఆమె పిల్లల యేడవ సంతానమువరకు రక్షణ కలుగునని చెప్పుదురు. వారెన్ని పాపములు చేసినను భూలోకమందభివృద్ధిని పరలోకమందు ముఖ్యస్థితి కలుగును. ఆమెకొరకును ఆమె పిల్లలకొరకును ఇట్టి గొప్ప ఫలితము కలిగినయెడల లోకస్థులందరు చేయుదురు. ఆమె పెనిమిటి చనిపోయినవెనుక బ్రదికియుంటే ఆమెకు మిక్కిలి నీచమైన దౌర్భాగ్యస్థితి కలుగునని ఎరుగును. ఇట్టి నీచమైన స్థితిని భరించుటకంటె అగ్నిలో నొక్క నిమిషము భరించుట మేలనుకొందురు. దేవతలకును మనుష్యులకును సంతోషము కలుగునట్లు విధవలు సాధారణముగా తమ్మును తాము బహు

ఆనందముతో నర్పించుకొందురు. హిందువుల నమ్మికప్రకారము పెనిమిటిదగ్గిరనుండు స్థలముగాక స్త్రీనిమిత్తము పరలోకమందేచోటులేదని జ్ఞాపకముంచుకొనవలెను. పెనిమిటిలేని స్థలము నరకము. దేవునికివలె పెనిమిటికి ప్రతినిమిషము లోబడవలెను. లేనియెడల మోక్షములేదని ప్రతి స్త్రీ జ్ఞాపకముంచుకొనవలెను.

ఈ దిగువ చట్టములు అపత్నీకునికొరకైనవి:—

"దైవచట్టములను బాగా నేర్చుకొనిన ద్విజుడు తన స్వంత కులస్థురాలై తనకు బాగా లోబడిన స్త్రీ చనిపోయినయెడల ఆమెను అగ్నిహోత్రమనే ఆచారముకొరకు వాడుకొనిన వైదీకాగ్నితోను అగ్నిసంబంధమైన సామానుతోను ఆమెను కాల్చవచ్చును."

"తనకంటె ముందు చనిపోయిన భార్యకు ప్రేతకర్మలు జరిగించినవెంటనే తిరుగా వివాహమాడవచ్చును. ఆమెతో తన యింటిలోనే నివసింపవచ్చును" (మను 5: 167—169).

మను చట్టము లేర్పడిన తరువాత చనిపోయిన పెనిమిటి ఒలికిమీద విధవ బలియిచ్చువాడుక గురువులు స్వంతముగను కొత్తగను కల్పించిరి. ఇది మనుచట్టములలో లేదు. మరియు నిది మనువుకంటె ముందు జీవించియుండిన అపస్తంబ, అశ్వలాయన అను బడులలో నేర్పబడిన చట్టములందును లేవు. విష్ణుపురాణములోని చట్టములందు సయితము "పెనిమిటి చనిపోయినవెనుక విధవ పతివ్రతగా నుండవలెను లేక పెనిమిటి కాష్ఠమెక్కవలెను" (విష్ణు. 25: 2).

ఎక్కువ పుణ్యముగల సహగమనపు ఘోరవాడుకను ఎందుకు ఆరంభమందు స్థాపించిరో హేతువు ఎక్కడనైనను కనుబడలేదు. వేదములకు తరువాత గొప్ప ప్రమాణ గ్రంథమైన మనుచట్టములందుకూడ ఈ వాడుకలనుగూర్చి యేమియు వ్రాయలేదు.

సహగమనమనే ఆచారము ఎట్టిదనగా:—

"విధవ స్నానముచేసి, ప్రకాశమానమైన కొత్తబట్టలు కట్టుకొని కుశగడ్డి యెడమచేతిలో పట్టుకొని, కుడిచేతిలోని నీళ్లు పీల్చి తిలలు చల్లినవెనుక తూర్పుప్రక్కకు తిరిగి చెప్పవలసినదేమనగా "ఓం! నేడు నేనును ఫలాని ఆయనయు ఫలాని కుటుంబికులము అరుంధతిని ఎదురుకొనుటకును స్వర్గమందుండుటకును అగ్నిలో చనిపోదును. నా పెనిమిటి తలవెండ్రుకలకంటె ఎక్కువ సంవత్సరములు స్వర్గమందుందునుగాక; నేను ఆయనతో మోక్షసౌఖ్యమొంది సంతోషించుటకై నా తలిదండ్రులయొక్కయు నా ప్రభువుయొక్కయు కుటుంబికులు దీవింపబడుదురు గాక; నేను అప్సరసుల స్తోత్రమువల్ల ఇంద్రుని పదునాలుగు రాజ్యములగుండా పోగలను; నా పెనిమిటి బ్రాహ్మణునొకని చంపినను లేక న్యాయచట్టములను మీరినను, తన స్నేహితుని చంపినను, నా ప్రభుని పాపక్షమాపణకొరకు చనిపోవుచున్నాను. నేను నా పెనిమిటి కాష్ఠమెక్కి సూర్యుడు, చంద్రుడు, గాలి, అగ్ని, ఆకాశము, భూమి, నీళ్లు, నా స్వంత ఆత్మ అను నెనిమిది రాజ్యములను కాపాడు మిమ్మును పిలుచుచున్నాను. మరణరాజగు యమధర్మరాజును, పగలు, రాత్రి, కనుచీకటి మీరందరు నేను నా ప్రియునికొరకు ఈ కాష్ఠము

మీాద చనిపోవుచున్నానని సాక్షులైయున్నారు." ఆమె సహగమన దినము పెండ్లిదినమునకంటె గొప్ప సంతోషకరమైనది. రోగిష్టులును దుఃఖించువారును ఆమెను తాకవలెననియు, చెరలోనుండువారు ఆమెను చూచినంతమాత్రాన వారికి విడుదల కలుగుననియు నిరీక్షించెదరు. ఆమె యెక్కిన గుర్రము ఆమె నక్కడికి ఎక్కించుకొని వచ్చినందులకై అది యెప్పుడైనను పని చేయకూడదు."

విధవలు తమ స్వయిష్టప్రకారము చనిపోదురు. అనేక విషయములందు నిస్సందేహముగా నిది నిజమే. కొందరు స్త్రీలు తమ పెనిమిట్లను మరణముకంటె అతివిస్తారముగా ప్రేమించినందున వారికొరకు చనిపోదురు. మరికొందరు ఈ లోకములో తమకు సౌఖ్యమున్నదని కాదుగాని పరలోకములో సౌఖ్యమున్నదని సంపూర్ణహృదయములతో నమ్మినందున చచ్చిరి. ఎందుకనగా ఇట్లు చనిపోయినవారికి జ్ఞాపకార్థముగా నొక స్తంభమును నిలిపి దానిమీాద దేవతల పేరును ఆమె పేరును వ్రాయుదురు. విధవలకు కలుగు దౌర్భాగ్యస్థితులను, పాపములను పెక్కుశోధనలను తప్పించుకొనుటకై మరికొందరు తమ మగలతో మరణింతురు. మంచి యుద్దేశముతో చేతుమని కొందరు చెప్పినను అగ్ని బలిపీఠమును చూచినప్పుడు భయపడి అగ్ని నాలుకల కాక తగులగానే ఆ దురవస్థనుండి తప్పించుకొన జూతురుగాని వీలుకాకపోవును. ఈ భయభక్తిగల ప్రమాణమును నిచ్చినందున దానిని మీారకూడదు. గురువులును అనేకమంది బ్రాహ్మణులును అక్కడ నిలచి బలవంతముగా ఆమెను అగ్నిలోకి నెట్టుదురు. బంగాళాదేశమందీవాడుక బహు బలవంత

ముగా జరిగించినందుకు లెక్కలేని దుఃఖకరసంగతులు జరిగినవి. బ్రిటిషుదొరతనమువారు చాలా సంవత్సరము లక్కడ ఏలుచుండినను ఈ సహగమనము రహస్యముగా జరిగించిరి. వారిట్లు చేయకూడదని క్రైస్తవమిషనెరీలు చెప్పినను క్రైస్తవులకును సర్కారువారికిని సంబంధము లేదనిరి. ప్రస్తుత శకారంభమువరకు యీ వాడుక నిరభ్యంతరముగా జరిగించిరి. అప్పుడు ఒక హిందువుడు రాజారాం మోహనరాయ గురువులు చెప్పినట్లు ఈ ఆచారము వేదములలో లేదు గనుక చేయకూడదనెను. ఇందును గూర్చి చాలా గ్రంథములు వ్రాసి యిది యెంత దుర్మార్గమైనదో తెలిపిరి. కొందరు గొప్ప స్నేహితుల సహాయముద్వారా సర్కారువారు దీనిని కొట్టివేయునట్లు చేయించిరి. అప్పుడు ఇండియాకు గవర్నరుజనరలుగానుండిన లార్డు విల్లియం బెంటింక్ 1829 సంవత్సరమున బ్రిటిషురాజ్యమున నీ సహగమనము జరిగింపకూడదనియు దాని జరిగించువారికి గొప్ప శిక్ష కలుగుననియు బహు ధైర్యముతో నీ యాజ్ఞను స్థాపించెను. అయినను 1844 సంవత్సరమువరకు మతవైరాగ్యముగల హిందువుల మనస్సులకిది వట్టిదిగనే తోచినది.

వేదములనుండి యెత్తి వ్రాయబడిన వాక్యములను తప్పుగా భాషాంతరించిరి. దానిలోని యొక భాగమును అబద్ధముగా కల్పించి వ్రాసిరి. బ్రాహ్మణులందరు వేదముల నెరిగినయెడల దీనిని సులభముగా వారికి చూపవచ్చును. మొదట వ్రాయబడిన వేదముల సంస్కృతమునకును యిప్పుడు వ్రాయబడిన సంస్కృతమునకును చాలా భేదము కలదు. మార్పు భాషయందుండినందున గురువులు కల్పించిన అబద్ధమెవరికి నగుపడ

లేదు. అనేకులు చిన్న పొరబాటయినను లేకుండ వేదములను కంఠపాఠముగ చెప్పగలరుగాని కొద్దిమందిమాత్రమే దాని భావము చెప్పగలరు. మ్యాక్సు ముల్లరు దొరగారు "ఈ మొదటి శకముయొక్క వాడుకప్రకారము చేయలేదని యీ ఋగ్వేదము చూపించుచున్నద" నెను. ఋగ్వేదములోని పద్యములప్రకారము విధవ తన మగని పాడెతోకూడ శ్మశానభూమికి పోవలెను. ఆమె అక్కడ నున్నప్పుడు గురువు ఋగ్వేదములో నొక వచనము చదివి నీవు నీ మగని యిక్కడ విడచి సజీవులభూమికి తిరిగి పొమ్మని చెప్పును. ఈ వచనమునకు ముందున్న వచనమును బ్రాహ్మణులు మార్చి తాము స్థాపించిన క్రూరాచారమునకు తగినట్లు చేసిరి. ఋగ్వేదము యావత్తు చదివిన మరి యెక్కడనైనను వీరు చెప్పినట్లు లేదు. అందరు ఒకే అర్థమును చెప్పుదురు. ఇదియుగాక మాకు వ్యాఖ్యానములును ఆచారములనుగూర్చి వ్రాయబడిన గ్రంథములును కలవు. వీటిలో దేనిలోనైనను వచనమందుగాని భావమందుగాని భేదముగా చెప్పబడలేదు. ఆ శ్మశానభూమికి హాజరగు నితర స్త్రీలు నూనె నెయ్యి పోయవలసినందుకుగాను ఆ వచనము చెప్పబడినది.

విధవలుకాని స్త్రీలకు మంచి పురుషులుండినయెడల నూనె నెయ్యితో వత్తురుగాక. కన్నీరులేకను, దుఃఖములేకను సొగసైన నగలు ధరించుకొనిన తల్లులుగానుండు విధవలుకాని స్త్రీలు మొట్టమొదట బలిపీఠముయొద్దికి పోవలెను. ఒక చిన్నమాట మార్పుచేసినందుకు అది తప్పు అర్థమైనది. సంస్కృతమెరిగిన వారు దీనిని సులభముగా గ్రహింపగలరు. అయినను గురువులీతప్పు నుండనిచ్చినందున వారు ఎంతమాత్రము క్షమింపబడ

కూడదు. వారు చేసిన యీ తప్పువల్ల రెండువేల సంవత్సరములనుండి చావకూడని విధవలందరు చనిపోయిరి. ఈ సహగమనమనే యాచారము నిలిపివేయబడినందుకు అనేకులకు సంతోషము. హిందూవిధవలు ఈ ఘోరకృత్యమునుండి తప్పించుకొనిరిగాని దాని నిజస్థితినిగూర్చి కొంచెమే యెరిగిరి.

పశ్చిమోత్తర పరగణాలలో తప్ప ఇండియాయందంతటను మగడు చనిపోయినవెనుక కఠినశిక్షలు కలిగించిరి. వారు తమ బాల్యదశనుండి యనుభవించుచువచ్చిన యలంకారములు అలంకరించుకొనక మగడు చనిపోయినవెంటనే బంగారు వెండి నగలును సొగసైన బట్టలును తమ మీదనుండి తీసివేయవలెను. తాము వాటిని ఎంతగా ప్రేమించినను అది వారికి శిక్షగా వాటిని తీసివేయవలెను. సర్వజనసమ్మతమైన వాడుకలు యిప్పుడైనను నిలుపరు. దక్కనులోని బ్రాహ్మణవిధవలు తమ శిరస్సులను పక్షమున కొకసారి గొరిగించుకొనవలెను. తక్కువకులస్థులును ఈ వాడుకను అవలంబించి దీనిని హెచ్చుకులస్థులవలె చేయుచున్నామని గర్వింతురు. తనకు స్వాభావికముగా పెరిగిన మృదువైన వెండ్రుకలను ప్రేమింపని స్త్రీ యెవరు? అట్లుండగా నొక హిందూస్త్రీ తన సుందరమైన కోమలవెండ్రుకలు పోగొట్టుకొనుట మరణముకంటె చెడ్డదని తలంచును. తాము ప్రేమించిన ప్రతిదానిని ఎందుకు ఇంత క్రూరముగా తీసివేయుచున్నారో గ్రహింపలేని పదునాలుగు పదిహేను సంవత్సరముల యీడుగల బాలికలు దుఃఖముఖములతోను, అతివ్యాకులతతో కుళ్లికుళ్లి యేడ్చినందున కన్నులు ఎర్రగానై వాచియుండుట యనేకసారులు చూచుచున్నాము. సిగ్గును చావును కలిగించు ముఖములతో

తమ్మును తాము చీకటిండ్లలో దాచుకొనుటకు వారి కెక్కువ యిష్టము.

విధవ తెల్లని లేక యెఱ్ఱని ముతకబట్ట యొకటి ధరించుకొనవలెను. దినమున కొకపూటమాత్రమే భుజింపవలెను. సంతోషకరదినములందును పండుగదినములందును ఆమె యితరులతోకూడ సంతోషింపకూడదు. అలాగు ఆమె తన శరీరమును క్రమక్రమముగా కృశించునట్లు చేసికొనవలెను. ఉదయమున నెవరిని చూడకముందు విధవ ముఖము చూచినచో దురదృష్టమని యెంచబడును. ఒకడు ప్రయాణమై బైలుదేరినప్పుడు ఒక విధవ తనకు దారిలో తటస్థమైనయెడల ప్రయాణము చాలించుకొనును. విధవ "అమంగళమైనది" యని పిలువబడును. భోగముది లంజలకు పెట్టు పేళ్లచేత పిలుతురు. ఆమె పెనిమిటి బంధువులును పొరుగింటివారును ఆ బీద విధవకు నీచమైన చెడ్డపేళ్లు పెట్టి పిలుచుటకు ఎల్లప్పుడు సిద్ధముగా నుందురు. ప్రతి సమయమందామెను తిట్టుదురు. అత్త తన కుమారుని మరణదుఃఖము నుండి శాంతినొందుటకై తన విధవయగు కోడలి తిట్టెడు తిట్లు విన్న మానవజన్మమెత్తినవారి కెవరికైనను కోపమురాక మానదు. విధవకు ప్రతివిధ కష్టములు సంభవించినవి. విధవను దూషింపక కరుణించువారు కలరుగాని అది బహు యరుదు. ఇవి మాత్రమే కాక వీటితోకూడ ఆమె యెల్లప్పుడు అనుమానస్థురాలుగా చూడబడును. ఎందుకనగా ఏదో యొక అనీతికార్యము జరిగించుటవల్ల కుటుంబమున కప్రతిష్ఠ తెచ్చునేమోయని యొక ఖైదీని కనిపెట్టినట్లు కనిపెట్టుదురు. ఏ పురుషుడును ఆమెను ఆశింపకుండునట్లు బోడిచేసి మంచిబట్టలు ధరింపనియ్యక నగలు వేసికొననియ్యక వుంచుదురు. ఆమె కామస్వభావము నణచుటకై రోజుకొకపూట అన్నము పెట్టుదురు. పండుగరోజులలో శిక్షగా నుపవాసముంచుదురు. ఆమె తన యిష్టమువచ్చినట్లు పూర్వస్నేహితులతో సంభాషింపనియ్యక యొక యింటిలో దాచియుంచుదురు. ఆమె పెదనాయన, తండ్రి, అన్నలు, పెదనాయన కుమారులు మాత్రమే ఆమెతో మాట్లాడనిత్తురు. కాబట్టి ఆమె బ్రతుకు కొంచెమైనను విద్యాశక్తి, నిరీక్షణ లేనిదానివలెను, ప్రతివిధ సంతోషమునకు ఇతరులతోడి సంబంధమునకు దూరస్థురాలైయుండుట ఆమెకును, ఆమెను ప్రేమింపనైయున్న యితరులకును శాపముగానున్నది. ఆమె విషయము పరితపించువారు బహు కొద్దిమంది. ఆమె పెనిమిటి బంధువులు పైకము లేకగాని యిష్టము లేకగాని ఆమెను చూడకపోయినప్పుడు ఆమె తన స్వంత బంధువులయొద్ద కాపురముచేయవచ్చును. వారు ఆమెతో కొంత పరితపింతురుగాని తలిదండ్రుల ప్రేమకంటె వాడుకయు మతసంబంధమైన విశ్వాసమును వారిని ఎక్కువ బంధింపగలిగియున్నవి. వారుకూడా తమ కూతురు తమ కులమునకు అవమానము తెచ్చునేమోయని భయపడుదురు. ఆమె మనస్సును హృదయమును తృప్తిపరచునట్లు పనిలేకుండుటయు ఆమెనుగూర్చి పలికెడు అన్యాయపు మాటలను సందేహాము ఎల్లప్పుడు సహింపలేక యొకప్పుడు చెరనుండి పారిపోవునట్లు ఇంటినుండి తప్పించుకొనిపోవుట వింతకాదు. అయినను అక్కడనుండి తప్పించుకొనినను ఎక్కడికి పోగలదు? తక్కువ కులస్థులలోని ఘనమైన కుటుంబికులును ఆమెను పనికి పిలువరు. జీవనోపాదినిమిత్తము ఏ పనియు చేయలేదు. కట్టుకొనిన బట్టమా

త్రమే కలదు. ఆకలిగొనిన కడుపును, నలిగిన హృదయమును కలదు. ఏ ప్రక్కను చూచినను నిరీక్ష లేదు. ఆమె ముందు రెండు మార్గములు కలవు. స్వహత్య, దానికంటె చెడ్డది అపకీర్తి సిగ్గునుగల బ్రతుకును సహించుట. వేలకొలది పడుచువిధవలను ఇట్టి వాడుకకు నడిపించినది యివియే. ఒక స్త్రీ తన జీవితకాలమంతయు అట్టి దౌర్భాగ్యస్థితియందుండి యీ ప్రార్థనను వ్రాసినది. ఇవి నా మాటలకంటె ఆ విధవయొక్కయు ఆమె సహోదరియొక్కయు స్థితిని చక్కగా తెలుపగలవు. ఇది బాల్యమునుండి యిట్టి దురవస్థను సహించిన ఆమెవల్ల వ్రాయబడినది:—

"ఓ ప్రభువా, నా ప్రార్థన వినుము. మమ్ము నెవరైన రక్షింతురేమోనని నిరీక్షించుచు అన్ని ప్రక్కల చూచినను దుఃఖముతో అంగలార్చు మా దౌర్భాగ్యస్థితిని చూచి యెవరైనను లక్ష్యపెట్టుటలేదు కన్నులెత్తి మా స్థితి విచారణచేయుటకు ఎవరైనను పూనుకొనలేదు. మేము అంతటా వెదకితిమిగాని మా మొరను వినగలిగినవాడవు నీవు ఒకడవుమాత్రమే. మా శక్తిహీనతను, మా అవమానమును, మా అమర్యాదను నీవెరుగుదువు. ఓ ప్రభువా, మా స్థితి విచారించుము. అనేక శతాబ్దములనుండి అజ్ఞానాంధకారము మా మనస్సులమీదను ఆత్మమీదను కమ్మియున్నది. అది గొప్ప దుమారమువలె లేచి మమ్ము చుట్టుకొనినవి; మేము బూజుపట్టిన పాత యింటిలోని ఖైదీలవలె నున్నాము. వాడుకయనే మట్టిలో బూడి పాతిపెట్టబడినవారివలెనుండి దానిలోనుండి బయటికి రాలేనివారివలె నున్నాము. చెరకు రసముకొరకు నలగగొట్టబడి విడువబడిన యెండు పిప్పివలె గాయపరచబడి నలగగొట్టబడియున్నాము. సర్వజ్ఞానియగు దేవా, మా ప్రార్థన వినుము. మా పాపములు క్షమింపుము, నీవుండు లోకమును కొంచెమైనను చూచుటకై ఈ స్థితినుండి తప్పించుకొనే బలము మాకు దయచేయుము. ఓ తండ్రీ, ఈ చెరనుండి మా కెప్పుడు విడుదల కలుగును? ఏ పాపముచేసినందున ఈ చెరయందుండ పుట్టించబడితిమి? నీ న్యాయపీఠమునుండి న్యాయము పారుచున్నదిగాని మాయొద్దికి రాలేదు; దీనియందు దౌర్భాగ్యముగల మా జీవితకాలమందు అన్యాయమే మా సమీపమునకు వచ్చుచున్నది. ప్రార్థన నాలకించువాడా, నీకు విరోధముగా మేము పాపముచేసితిమి క్షమింపుము, అయితే మేము పాపమనగా నేమిటో గ్రహింపలేనంతటి అజ్ఞానులము. ఓ గొప్ప ప్రభువా, మేము త్రాగుబోతులు, పిచ్చివారు, బలహీనులు, పశువులు అనువాటితో లెక్కింపబడితిమి. వాటిమీద పాపభారములేనట్లు మా మీదను పాపభారముండదు. తమ బ్రదుకు దినములంతయు చెరలో నుండువారు మాకంటె సంతోషముగా నున్నారు. ఎందుకనగా వారు నీ లోకమునుగూర్చి కొంత యెరుగుదురు. వారు చెరలో పుట్టలేదు, అయితే మేము ఒక దినమైనను కలలోనైనను నీ లోకమును చూడలేదు. మాకు నామకార్థముగా కలదు. లోకమును చూడక లోకమును సృజించిన నిన్ను ఎరుగలేము. నీ క్రియలు చూచువారు నిన్ను గ్రహింప నేర్చుకొనగలరు, అయితే మూయబడియున్న మేము నిన్ను గ్రహించుట యసాధ్యము. ఇంటి నాలుగు గోడలనుమాత్రమే చూచుచున్నాము. వాటిని లోకమనిగాని, ఇండియాయనిగాని పిలువగలమా? ఈ చెరలో పుట్టి చచ్చితిమి, చచ్చుచు

న్నాము. ఈ లోకపు తండ్రీ, నీవు మమ్మును సృష్టింపలేదా? ఏదో యొక దేవత మమ్ము సృష్టించెను కాబోలు? మగవారినిమాత్రమే లక్షింతువా? స్త్రీలమైన మమ్మును లక్షింపవా? మగవారని, ఆడవారని యెందుకు సృష్టించినావు? సర్వశక్తుడా! ఈ లోకసౌఖ్యములో మేమును కొంత యనుభవించునట్లు మమ్ము నిట్లుగాక మరియొకవిధముగా సృష్టింపగల శక్తి లేదా! ఈ లోకస్థులును అణచబడినవారి మొరలను విందురు. బలిగా నర్పింపబడిన విధవల సమూహమును చూచి నీ న్యాయమను తలుపును మూసికొనగలవా? సమీపింపగూడని సర్వశక్తిగల దేవా, కృపాసముద్రుడా, మమ్మును జ్ఞాపకముంచుకొనుము. ఓ ప్రభువా, మేమీ కష్టస్థితిని భరింపలేనందుకు మమ్మును రక్షింపుము. మాలో ననేకులు స్వహత్యచేసికొనిరి. మేము సయితము మమ్మును మేము చంపుకొనుచున్నాము. కృపగల దేవా, మా ప్రార్థనయేమనగా, ఇండియాదేశ స్త్రీలమీదనుండు ఈ శాపమును తీసివేయుము. మేము ఇంక బహుకాలము వ్యర్థముగా బ్రదుకకుండుటకును మా ప్రాణములు ఈ లోకమును ఎరుగుటకును మీ కృపవల్ల మమ్ము రక్షించి మగవారి హృదయములలో మమ్మునుగూర్చిన పరితాపము సృష్టించుము."

దేవేంద్రనాద్ దాసు అనునాయన యొక్క వార్తాపత్రికయందు ఇట్లు వ్రాసెను. దానిని నేను మీకు తెలుపుచున్నాను. "తలిదండ్రులులేని విధవ తన జీవితకాలమంతయు తన మామయింటిలో నుండవలెను. అప్పుడామెకు ఎంతమాత్రము సౌఖ్యములేదు. చనిపోయిన ఆమె పెనిమిటి బంధువులందరామెను నిర్దయ చూపులతోను అన్యాయపు గద్దింపుల

తోను చూతురు. ఆమె దాసివలె పనిచేయవలెను. అత్తగారివల్లను, ఆడబిడ్డలవల్లను కలుగు కోపము, ద్వేషము, సిగ్గు ఆమె చేయు కష్టమునకు జీతముగానిత్తురు. కుటుంబమునకేదో యొక తొందరవచ్చిన ఆ విధవను శపింతురు. హిందువుల చట్టప్రకారము తండ్రి ఆస్తి విధవకు రాదు. పెనిమిటి యియ్యగోరినను చట్టప్రకారము ఆమెకు రాదు. ఆ విధవకు కుమారుడుంటే వానికి తండ్రియాస్తి వచ్చును. ఆమెకు సంతానములేనియెడల ఆమె వారసుని పోషింపవలెను. అతనికి తగిన వయస్సు వచ్చినప్పుడు ఆమె పెనిమిటి ఆస్తి అతనికి వచ్చును. అతడు ఇచ్చుదానివల్ల నామె జీవింపవలెను. మరణసమయమందు సహా ఆమె తన అవమానస్థితినుండి విముక్తి పొందుటలేదు. ఆమె చనిపోయిన నొక తెల్లని ముతకగుడ్డ కట్టబెట్టి ఔమర్యాదతో సమాధిచేయుదురు. భార్య చనిపోయిన ఆమె కట్టుకొనిన బట్టతోనే ఆమెను కాల్చివేయుదురు."

"సర్కారువారు సహగమనమును నిలిపివేసిరేగాని మా యిండ్లలో నేమి జరుగుచున్నది సర్కారువారికిగాని దూతలకుగాని తెలియదు. హిందువులు దానిని లక్ష్యపెట్టక మంచిదందురు. ఈ మాట లోకవిధవ నాతో చెప్పెను. ఈ మాటలు సత్యమైనవని నేనుకూడ చెప్పగలను. ఎందుకంటే నేను హిందువును. హిందువులలోని విధవయొక్క నొప్పిగల బాధనుగూర్చి కొద్దిమందికే తెలియునని నేనెరుగుదును. వారి స్వకుమార్తెలను అక్కచెల్లెండ్రను బలిగాచేసిన హిందూవాడుకయొక్క ఘోరతను కీడును కొద్దిమంది యింకా తెలిసికొన నాశించుట లేదు. మరి కొద్దిమంది యింకా అది మంచిదనియు

అనుకూలమైనదనియు చెప్పుచున్నారు. వారి స్వంత బాధను గూర్చి హిందూ విధవలకుమాత్రమే తెలియును. ఆ విధవలు చెప్పినట్లు దూతలకు సహా తెలియదు. వాటినిగూర్చి గ్రహించుట సందేహములేకుండా అసాధ్యమైనదే. ఉపవాసముండి తన స్వంత దేహమును బాధించుకొనుటయు, స్వంత బంధువులు స్నేహితులుచేయు సకలావమానములు, అమర్యాదలు, తిట్లు తలంచితే ఒక విధవయొక్క బ్రతుకు ఎంత కష్టమో గ్రహింపవచ్చును. దౌర్భాగ్యస్థితికంటె మరణము వేలరెట్లు మంచిది. పూర్వకాలమందనేక విధవలు ఇందుచేతనే వారి పెనిమిట్లు చనిపోయిన శ్మశానభూమిలో నిస్సందేహముగా చనిపోయిరి." దేవేంద్రనాద్ దాసు, "పందొమ్మిదవ శతాబ్దము." సెప్టంబరు 1886.

విధవలు తిరిగి పెండ్లాడినచో వారి తొందరలన్నియు పోవునని కొందరనుకొనుచున్నారు. యుక్తవయస్సు వచ్చినవెనుక పెండ్లాడగోరు పసిపిల్లలైన విధవలకిది నిజముగా మంచిదిగాని దీనివలన వారి తొందరలన్నియు పోవని జ్ఞాపకముంచుకొనవలెను. మొట్టమొదట, వితంతువివాహము అగ్రకులస్థులలో అంగీకారమగుటకు బహుకాలము పట్టును. జనుల హృదయములలో లోతుగా నాటబడియున్న యీ పూర్వపువాడుక త్వరగా తీసివేయ సాధ్యపడదు. తరువాత, తిరిగి పెండ్లాడుటకు విధవ యాశించినను ఆమెను పెండ్లాడుటకు ధైర్యముతో వచ్చువారనేకులు లేరు. వాడుకలకు విరోధముగా మాట్లాడుట యొకటి చేయుట మరియొకటి. గొప్ప కులస్థుల విధవలకు పెండ్లిచేయవచ్చునని స్థాపించి యిప్పటికి నేబది సంవత్సరములైనవి. అయితే ఆలాగు చేసిన

వారు. బహు కొద్దిమందిమాత్రమే. విద్యయు పరువును గల గొప్పవారిని కొందరి నెరుగుదును. వారు తమ భార్యలు చనిపోయిన తిరుగా పెండ్లాడుదుమనియు, అట్టి తరుణమున విధవలను పెండ్లాడుదుమనియు ఒప్పందపడిరిగాని వారి భార్యలు చావగానే ప్రమాణమును మరచి పడుచులను పెండ్లాడిరి. వారి ప్రజలు వారాలాగుచేసితే వారిని కులమునుండి వెలివేతుమనుటవలనను, వారి స్నేహితులు బంధువులు కన్నీళ్లతో వారిని బ్రతిమాలుటవల్లను, ఇతరులు విధవలను వివాహమాడుదుమనే తలంపు తమలోనుండి తీసివేసికొంటే వారికి తమ బిడ్డలను పైకమును ఇత్తుమని ప్రమాణముచేయుటవల్లను వారు విడచిరి. ఈ శోధనలను రక్తమాంసములు ఎదిరింపగలవా? కొందరు తమ యుద్దేశప్రకారము చేయవలెననినయెడల మతహింసలు చాలా పొందవలెను. వారు విధవలను పెండ్లాడినయెడల స్నేహితులు బంధువులు వారిని వెలివేయుదురు. వారు రోగిష్టులైనయెడలగాని యేదో యొక విధమైవ బాధకలిగినయెడలగాని జీవనోపాయము పోగొట్టుకొనినయెడల హిందూమత వైరాగ్యముగలవారెవరైనను సహాయము చేయరుగాని యెగతాళిచేసి ద్వేషింతురు. మనస్సాక్షిప్రకారముచేసి లోకుల నిందలకు తమ్మును తాము అర్పించుకొనినవారెందరీలోకములో నున్నారు? చాలా సంవత్సరములనుండి స్థాపింపబడిన వాడుకల నతిక్రమించి జనుల హింసలను సహించినందుకు వారి బ్రదుకు ఎంత భారమైనది? కొన్ని సంవత్సరముల క్రిందట కొచ్చిలోని యొక అగ్రకులస్థుడు విధవను పెండ్లాడ తెగించెను. అయితే తాను పెండ్లాడినవెంటనే తాను భరింపలేనంతటి హింసలు కలిగినందున ఆ దుర్మార్గుడు

కొంతసేపటికి స్వహత్యచేసికొనెను. ఇందువల్ల వితంతువివాహము యింకా స్థాపింపబడలేదు. దానివల్ల విధవలకేసహాయము లేదు. దిక్కులేనట్టియు, శక్తిలేనట్టియు అగ్రకులస్థురాలగు విధవ యొక్క సహగమనమును తీసివేయుటకు సహాయమిచ్చువారెవరు? ఆమె పూర్వమెట్లున్నదో యిప్పుడును అలాగున్నది. ఆమెకు సహాయము చేయువారు లేరు.

VI. అధ్యాయము.

జనులనుబట్టి స్త్రీల స్థితిగతులు ఎరుగుట.

స్త్రీలను సంపూర్ణపరాధీనత అజ్ఞానతగల స్థితిలోనుంచ ప్రయాసపడినవారు హిందూజనాంగముయొక్క ప్రస్తుత అవమానతకు ఏమి సంబంధములేదని గట్టిగా చెప్పుదురు. స్త్రీలను విద్యాహీనులుగాను దిక్కుమాలిన స్థితిలోను వుంచినందుకే యీ స్థితి కలిగినదని నేను నూరుమందికి జవాబియ్యగలను. అవి యింతకుముందే నాగరికతయనే వెలుగులో నగుపడుచు కఠిన పరీక్షులలోపడి యింకా తక్కువైయున్నవని అగుపడుచున్నవి. అన్నిటికిపైగా, అనేకదేశములలోని ఘనస్త్రీలమాదిరి చూపించినను అవి అన్నియు బూడిదెలో కలసిపోయినవి. అయినను ఈ దేశవాడుకలు విద్యాహీనులను ధైర్యహీనులను మరణమువరకు అల్లాడించుచున్నవి. దేవుని నిర్ణయకాలమందు ఈ పిశాచములన్నియు ఇండియానుండి నిత్యము వెళ్లగొట్టబడునని నిరీక్షింతుముగాక; ఇంతలో దీనినిగూర్చి లోతుగా నాలో

చించుట మనపని, మరియు ఇండియా కుమార్తెలకొరకు మాత్రమేకాక కుమారులకొరకును ఆ సంతోషకరదినమును త్వరపరచుటకు మనము నమ్మకముగా ప్రయత్నింపవలెను. మగవారికి ఏమియు తక్కువలేదని బలముతోను మిక్కిలి ఘనముతోను వాదించినప్పటికిని వారి స్వస్థితి రుజువుగానున్నది.

దేవుడు స్త్రీ పురుషులను మానవశరీరముతో సృజించినందున ఒకరికి కలిగిన హానిని మరియొకరు ఒప్పుకొనినను ఒప్పుకొనకపోయినను పొంది తీరవలసినదే. వృక్షకోటికిని జీవకోటికిని ప్రకృతిధర్మము ఒక్కటే; స్వేచ్ఛగా పెరుగుటకై కొన్ని చట్టములకు లోబడవలెను, లేనియెడల దేవుడుద్దేశింపని స్థితి వారికి కలుగును. అంతఃపురములోని స్త్రీలకుమాత్రమే యీ చట్టమున కపవాదముండవలెను. ఇంటిలోని నాలుగు గోడలమధ్య నివశించి ఆరోగ్యకరమైన నూతనగాలిని ఊపిరించుటకుగాని శరీరానుకూలమైన యెండతగులనిచ్చుటగాని తమ జీవితకాలమందెన్నడు పొందనందున ప్రతి తరమువారును బలహీనులై వారి సహజమయిన యెత్తు తగ్గించబడి విరోధమును పిచ్చిభ్రమలును గల మాటలతో వారి హృదయము లణచబడి వారి మనస్సులు విద్యాజ్ఞానమనే కరువుచేత మొత్తబడి లోకమునుచూడ సెలవు లేకపోయిరి. నూటికి తొంబదిమంది స్త్రీలు తమ స్వంత యింటి పనులనుగూర్చి తలంచుచుందురుగాని యిరుగుపొరుగువారిని లక్ష్యపెట్టరు, సహాయముచేయరు. మరియు వారి దేశమేలును గురించి కేవలము లక్ష్యపెట్టరు. చెప్పినను వారికి ఆశలేదు. ఈ చెరయందుండు స్త్రీలు తమకంటె తెలివిగల పిల్లలను ఎట్లు పెంచగలరు? చెట్టును భూసారమునుబట్టి ఫలముండును. కాబట్టి యింది

యాలో మనచుట్టు నుండువారిని చూచితే ఘనమైనపేరు పొందుటకు తగని జనాంగము కలదు.

తల్లిగుణములు ఆమెకు పుట్టిన బిడ్డయందుండునను సంగతి యిండియాదేశములో బహు స్పష్టమైయున్నది. తల్లియొక్క బలము అణపబడి, మనోశరీరములు తన బ్రదుకు దినములన్నియు ఒకేవిధమైన పనులు ఎక్కువ చురుకుదనములేక చేయుచుండుటవల్ల బలహీనపడును, గనుక పుట్టబోవు బిడ్డ వీటినుండి తప్పించుకొనలేదు. హిందూస్థానములోని జనులు చిన్నబిడ్డలైయున్నప్పుడు నిజమైన స్వదేశాభిమానమును తమ తల్లిపాలనుండి త్రాగలేరు. ఎందుకనగా తల్లులు తమ దేశముయొక్క పూర్వ ప్రస్తుత స్థితిగతుల నెరుగరుగాన ఆ శక్తిని వారిలో పుట్టింపలేదు. ఇరుగుపొరుగువారియందు తప్పులు కనుగొనుట, తమ బంధువులయెడల మాటలద్వారాను కార్యములద్వారాను విరసభావమును చూపుట, తన స్వంతమునకుగాని కుటుంబ విషయములందుగాని స్వమేలు కోరుట వీటినిమాత్రమే యొక బిడ్డ తన తల్లియొద్ద నేర్చుకొను సంగతులు. చిన్నతనమునుండి యేడు లేక యెనిమిది సంవత్సరములవాడగువరకు నేర్చుకొనును.

ఒక శతాబ్దముకంటె మరియొక శతాబ్దమందు బలహీనతరము బయలుదేరుటకు కారణము పిల్లలు కలిగియుండవలసిన మనోశారీరబలములు చక్కగా పుట్టింప శక్తిలేని తరమందుగల లోపముగాక మరియేమిటి? తండ్రికి స్వేచ్ఛ ఆరోగ్యముగల మనోశరీరములుండవచ్చును. అయితే తల్లికి ఆలాగు లేదు. ఆమెకుగల బలహీనత మాంద్యము తన కుమారునికి తప్పని సొత్తువలె వచ్చును. అనేక సంవత్సరములనుండి హిందూ చట్టప్ర

కారము స్త్రీలను నీచముగా ఎంచినందున వారు ఆ దాసత్వమే తమ కనుకూలమైనదని ప్రేమింపజూతురు. ఎవరిమీదనైనను తమ భారము నుంచుటకు ఆశింతురు. కాబట్టి తమ బిడ్డలును తమమీద తాము ఆనుకొనుటకు ఆశింపక యితర రాజ్యము మీద ఆనుకొని వారికి దాసులైయుండ యత్నింతురు. స్త్రీలను అంతఃపురమందుంచినందునను, ఇతరులమీద వారు తమ భారమును పెట్టినందునను చదువులేని స్థితిలో నుంచినందునను వారి బిడ్డలైన హిందూజనాంగముయొక్క మనస్సు, శరీరము క్రమక్రమముగాను కృశించి సరియైన మందు తీసికొననియెడల దౌర్భాగ్యస్థితిలో దీర్ఘకాలముండి మరణించు విషపుపండ్లు పుట్టించును. మరియు స్త్రీలు అజ్ఞానులైనందున వారి మేలుకొరకై వారి పురుషులు వారి నాడుకలందు కొంచెము మార్పు చేయవలయునని కోరినయెడల వారే ఒప్పుకొనరు. తమ పెనిమిట్లుగాని కుమారులుగాని వారి జ్ఞానాభివృద్ధికొరకుగాని వ్యాపారవిషయమైగాని సముద్రమును దాటవలసివచ్చితే మూఢపట్టుగల స్త్రీలు వాటికి ఒప్పుకొనరు. ఒక తల్లి తాను చేయవలసిన విధులను చక్కగా ఎరుగకుండుట మాత్రమేగాక శిశువును ఎట్లు కాపాడవలెనో నేర్పింపవలెనో యారోగ్య ధర్మశాస్త్రసంబంధమైన చట్టములను బొత్తుగా నెరుగదు. ఆమెతల్లియయినను ఇంకా ఆమె బాలిక వయస్సులోనే కలదని మన మెరుగవలెను. ఆమెకు పదునాలుగు, పదునేను, పదియారు సంవత్సరముల యీడుగల చిన్నదిగాన ఒక శిశువును కాపాడ నెరుగునని తలంచకూడదు. ఇట్టి స్త్రీయొక్క ప్రథమబిడ్డ లేక రెండవబిడ్డ సాధారణముగా చనిపోవును. వారు బ్రదికితే బలహీనులును

రోగులునైన బిడ్డలుగ నుందురు. అట్టి బిడ్డలు ఏడు లేక యెనిమిది సంవత్సరముల ఈడుగలవారగువరకు వారినిగూర్చి యెవరును జాగ్రత తీసికొనరు. వారి బ్రదుకును నడతను ఆరంభింపవలసిన ముఖ్యసమయమందు జ్ఞానముగల తల్లిగాక మరి యెవరు శ్రద్ధతీసికొనవలెను?

ఇంతవరకు అమెరికాదేశస్థులకు నా దేశస్త్రీలస్థితిని చెప్పితిని. అయితే ఇప్పుడు వారి ముఖ్య అక్కరలనుగురించి చెప్పగోరుచున్నాను. చాలా సంవత్సరములనుండి దీనిగూర్చి లోతుగా పరీక్షించి ఆలోచించి చూడగా ఘనమును గొప్ప కులమునుగల స్త్రీలకు మూడు ముఖ్యాక్కరలు కలవని నమ్ముచున్నాను. (1) స్వనమ్మిక. (2) విద్య. (3) స్వదేశోపాధ్యాయినులు.

I. స్వనమ్మిక.—దైవచట్టప్రకారము స్త్రీలు పుట్టినది మొదలు చనిపోవువరకు పురుషులను ఆశ్రయించి యుండునట్టి స్థితియందు సృజింపబడుట స్వనమ్మిక కలిగి జీవించుట అసాధ్యమైనదిగా జేయుచున్నది. స్వనమ్మిక లేనియెడల మనుష్యులు ఎల్లప్పుడు ఇతరులమీద ఆనుకొని జీవించు దౌర్భాగ్య జీవులైయుందురు. ఆ స్త్రీకి ధైర్యమెంతమాత్రము లేదు. ధైర్యము పొందుటయు అసాధ్యము. ఎందుకనగా ఆమె యొకరిమీద ఆనుకొనుటవల్ల దౌర్భాగ్యస్థితిగలదాయెను. ఇండియాలోని ఘనముగల స్త్రీల స్థితికంటె సామాన్యులస్థితి మంచిది. ఎందుకనగా సామాన్యులు బయట వెళ్లి భోజనము సంపాదించుకొందురు. కులముగల స్త్రీలు కేవలము బీదవారైనను బయటకు పోనియ్యరు. వారిని పోషించువారు లేనియెడల వారేమి చేయ

వలెనో వారికెంతమాత్రము తెలియదు. వారియందు స్వనమ్మిక స్వకృషి బాల్యమునుండి అణపబడినందున వారు జంకును సోమరితనమును కలిగినవారై శ్రమలకు కష్టములకు నిలువలేక పోవుచున్నారు. వీరంతట వీరే స్వంతముగా నిలుతురని యెంతమాత్రము నిరీక్షింపలేము. నా దేశస్త్రీలకు ధైర్యము పుట్టించుటకు కష్టపడుట మీ భారముగాదా?

II. విద్య.—1883 సంవత్సరమున విద్యావిషయమును గూర్చి తెలియజేయు పుస్తకమును 1880-81 సంవత్సరముల జనసంఖ్యను చూచినయెడల ఇండియాలోని స్త్రీలలో విద్య యెంత కొరతగ నున్నది తెలిసికొనగలము. 99,700,000 మంది స్త్రీలును బాలికలును బ్రిటిషు రాజ్యాధికారముక్రింద కలరు. వీరిలో 99,500,000 మంది స్త్రీలును బాలికలును విద్యాహీనులు. తక్కిన 200,000 మంది చదువనుగాని వ్రాయనుగాని యెరిగియున్నారు. అయినను వారు విద్యగలవారని లెక్కింప వీలులేదు. ఎందుకనగా వారు సాధారణముగా ఏడు మొదలు తొమ్మిది సంవత్సరముల యీడుగలవారైయున్నప్పుడే చదువుకొనుటకు బడికివెళ్లు కాలము. ఆ కొద్దికాలములో వారు రెండవ లేక మూడవపాఠ పుస్తకము చదువుటకును, అంకగణితమందు సంకలన వ్యవకలన గుణకార భాగహారములవరకును ఎరిగియుందురు. చదువగలిగిన యిన్నూరువేలమందియు సర్కారుబడులలోను, మిషను బడులలోను, స్వంతబడులలోను చదివినవారే. ఇండియాలోని స్త్రీలకు విద్య నేర్పకూడదని జనులు బహు పట్టుపట్టియుండగా ఇంతమంది నేర్చుకొనినారను సంగతియాశ్చర్యము. తొమ్మిది పది సంవత్సరముల పిల్లలు పెండ్లికాకముందు బడియం

దుంచబడినను వారు చదువవలెననియున్నను చదువలేకయున్నారు. వారు తమ మగని యింటిలో మగని యెదుటగాని యితరుల యెదుటగాని కాగితమునైనను పుస్తకమునైనను పట్టుకొనుట సిగ్గుగా నెంతురు. హెచ్చు కులస్థులలో స్త్రీ చదివినను కలము చేత బట్టుకొనినను మగడు చనిపోవునను నమ్మిక సాధారణమైయున్నది. విద్యనుగూర్చి ఆకలిదప్పులు కలుగుటకంటె వైదవ్యత సంభవించునేమోనని భయపడుదురు. అదియుగాక యీ చిన్న భార్యలు స్వంతముగా చదువుకొనుటకు సమయముండదు. ఎవరైనను చదువుకొన సాహసించి సమయము సంపాదించుకొంటే తన మగనిసంబంధికులెవరైన చూతురేమోనని భయపడుచుండును. ఇంటివారందరు అంతట తిరుగుచుందురుగనుక ఆమెకు ప్రత్యేక స్థలము లేదు. అందరి ముందర ఆమె చదువుచుంటే వారు ఎగతాళిచేయుదురు; పెద్దవారు తిట్టుదురు. ఆమె పెనిమిటి సెలవిచ్చితేనేగాని యామె చదువుటకు వీలులేదు. ఇట్లు సెలవిచ్చు పెనిమిట్లు కొద్దిగా కలరు. మన బడులు పిల్లలకొరకు అప్రయోజనమైనవి కావు. నా బడిలో ప్రైమరీవరకు కలదు. ఉపాధ్యాయులు అట్టి బడులకు పంపబడు బాలికలకు వినోదకరమును, మనసానందమును కలిగించునట్లు నేర్పింప శక్తిలేనివారు. ఈ ప్రైమరీ బడులలో రెండు మూడు తరగతులవరకు చదివిన బాలికలు బడినుండి నిలుపబడినవెంటనే మరచిపోదురు. కొద్దిగా విద్య నేర్చుకొనినందుకు దాని వృద్ధిచేసికొనుటకు వారి యింటిలో పుస్తకములుగాని వార్తాపత్రికలుగాని లేనందున వారు త్వరలో చదువ మరచి చదువలేని స్త్రీలవలె నుందురు. స్త్రీలు ఈ వాడుకలవల్లను అజ్ఞానము

వలనను పామరులై తమ స్వదేశాభిమానము ఎరుగక, లోకమువల్ల ఘనపరచబడక నిరీక్షణలేని స్థితి వారికి కలిగినందున వారు తమ పెనిమిట్లను చీకటిగల గుహకు లాగుచున్నారు.

III. స్వదేశోపాధ్యాయినులు.—ఇండియాదేశపు స్త్రీలను అభివృద్ధినొందించుటకు జనానా మిషనెరీలుగా అమెరికా యింగ్లండు దేశస్త్రీలు తమ శక్తియైనంతమట్టుకు కష్టపడుచున్నారు. అందువల్ల వీరికి ఘనము, వందనములు, కృతజ్ఞతాస్తోత్రములు కలుగుగాక. ఈ దేశముయొక్క సీతోష్ణస్థితియు భాషయు వీరికి కష్టమైనదిగానున్నను వారు ఇండియాలో ప్రవేశించిన వెంటనే యీ కష్టమైన పనిని చేయుచున్నారు. వీరి సంఖ్య 97 లక్షలు. హిందూ మహమ్మదీయస్త్రీలును పిల్లలును బడులలోను తమ యిండ్లయందును విద్యనేర్చుకొనుచున్నారనే వర్తమానము అమెరికా యింగ్లండులోనివారు వినినప్పుడు సంతోషించుచున్నారుగాని హిందూదేశములోని స్త్రీల లెక్క చూచినప్పుడు చదువుచుండువారు బహు కొద్దియని అగుపడుచున్నది. కులములును స్త్రీలు ప్రత్యేకింపబడియుండుటయు ప్రధాన సిద్ధాంతముగాయుండు దేశమందు ఆ దేశ మగవారుగాని పరదేశ స్త్రీలుగాని కష్టపడినను చాలామట్టుకు నిష్ప్రయోజనమేనని గ్రహింపగలము. జనంగాభివృద్ధికి ఆ జనాంగపు జనులు ప్రయత్నించితే కలుగునేగాని వెలుపలి ప్రయత్నములవల్ల కలుగదని మానవచరిత్రవల్ల కనుగొనుచున్నాము.

VII. అధ్యాయము.

పిలుపు.

పై అధ్యాయములందు నా దేశస్త్రీల దుఃఖకర చరిత్రము సంక్షిప్తముగా వివరించితిని. మరియు మా ముఖ్యావసరతలును బయలుపరచితిని. హిందూదేశ స్త్రీలమైన మేము జ్ఞానము కొరకు ఆకలిదప్పులు గలిగియున్నాము. దేవుని కృపవల్ల విద్యయే మమ్మును మా హీనస్థితినుండి లేపుటకు శక్తిగలది. మాకు ఇప్పుడు మిక్కిలి ముఖ్యమైన అక్కర యేమనగా మా స్వదేశీయోపాధ్యాయినులే. ఏలాగు ఈ ఉపాధ్యాయినులు దొరకగలరు? నేను చాలాదినములనుండి యాలోచించుచున్నందున జవాబియ్యగలను. ఇండియా దేశస్థులలో హెచ్చుకులస్థులు తెలివిగలవారని యెన్నబడుచున్నారు. వారు సుమారు రెండువేల సంవత్సరములనుండి నాగరికతయు జ్ఞానమును గలవారని యెంచబడుచున్నారు. ఈ కులస్త్రీలు పూర్వముమాత్రమే కాక యిప్పుడును విద్యలేని అజ్ఞానులుగా నుంచబడియున్నారు, అయినను పురుషులు తమ తండ్రులనుండి పొందుచున్నారు. వారిని బడికి పంపి విద్యనేర్పించితే తగినవారు కాగలరు. దీనిని నేను ఊహించి చెప్పుటలేదుగాని చక్కగా చూచిన సంగతియే. ఏలాగనగా చంద్రముఖిబోస్, ఎం. ఏ., గారు కలకత్తాలోని బెతూన్ పాఠశాలకు పైవిచారణకర్తగా నేర్పరుపబడినది. కాదంబిని బి. గంగులి, బి. ఏ., ఎం. బి., మొదలగువారు కలకత్తా సర్వకళాశాలలలో కృతార్థులైరి. పెన్సిల్‌వేనియాలోని స్త్రీల వైద్యశాలాధికారులు డాక్టరు ఆనందిబాయిజోషినిగురించి మంచి

సాక్ష్యమియ్యగలరు. ఆమె మరికొంతకాలము జీవించియుంటే నాగరికతగల దేశములలోని స్త్రీలతో హిందూదేశస్త్రీ సమానురాలని లోకమునకు తెలిపియుండును.

1881 సంవత్సరము ఎత్తిన జనాభాలెక్క ప్రకారము ఇండియా దేశములో ఇరువది తొమ్మిదికోట్ల తొమ్మిదిలక్షల ముప్పది వేల ఆరువందల యిరువదియారుగురు విధవలుండిరని తెలియవచ్చుచున్నది. పందొమ్మిది సంవత్సరముల ఈడుగల విధవలు ఆరులక్షల అరువదితొమ్మిదివేల నూరుమంది గలరు.

9	సంవత్సరములకు	లోపలనుండు	విధవలు.	78,976
10–14	,,	,,	,,	207,388
15–19	,,	,,	,,	382,736
				669,100

ప్రధానము చేసికొనిన మగలు చనిపోయిన తొమ్మిది పది లేక పదమూడు సంవత్సరముల యీడుగల ఆడపిల్లలు కన్యకా విధవలుగా నుందురు. వారు అగ్రకులస్థుల కుటుంబికులైతే వారి జీవితకాలమంతయు ఒంటరిగా నుండవలెను. ఇప్పుడు బంధువులనుండి స్వతంత్రముగానుండ నిచ్ఛయించునట్టియు తమంతట తామే న్యాయమైన జీవనము సంపాదించుటకు కోరునట్టియు పడుచువిధవలకు తగిన విద్యాశాలలుంటే విద్యయు కుట్టుపనియు నేర్చుకొని వారి జీవితకాలమంతయు విధవలై యుండక ఘోర పాపములను తప్పించుకొని యుపాధ్యాయినులైయుందురు. వారు తమ స్వమేలునుమాత్రమే వెదుకక మా దేశస్త్రీలకొరకే గొప్ప పనులు చేయవచ్చును. అయితే అయ్యో పాపము! కులస్థుల

విధవలు ఆశ్రయమొందుటకును విద్యనేర్చుకొనుటకును ఇండియాలో ఎక్కడనైనను ఒక బడిలేదు. 1866 సంవత్సరమున మేరి కార్పెంటరు అను గొప్ప మిశమ్మగారు ఇండియాకు విజయముచేసి యేదో యొక విధమున స్త్రీలస్థితి నభివృద్ధినొందింపవలయునని తలంచిరి. తన తలంపు నెరవేర్చబడుటకు హిందువుల అంతఃపుర స్త్రీలకొరకు హిందూ యుపాధ్యాయినులగత్యమని కనుగొనిరి. బ్రిటిషు దొరతనమువారు ఉపాధ్యాయినులను తర్బీతుచేయు పాఠశాలలను స్థాపింపవలయుననియు, వారు చాలాకాలము బడికి వెళ్లునట్లు విద్యార్థులకు వేతనము లిచ్చునట్లును సలహానిచ్చిరి. బ్రిటిషు దొరతనమువారు ఆమె మనవిని అంగీకరించి ఆమె ఇంగ్లండుకు రాగానే యిండియాలో స్త్రీలకొరకనేకబడులు స్థాపించి ఆమె పేరు జ్ఞాపకార్థముగా కొందరికి సొమ్ము నిచ్చిరి. ప్రతి కులమందలి విధవయు యీ బడికి పోవచ్చునను సెలవున్నదని చూచి ఆ బడులకు పోయి వాటిని దర్శించితిని. వీటివలన చాలా ప్రయోజనము కలిగెనుగాని వాటిని స్థాపింపమని కోరిన ఆమె నిరీక్షించిన ప్రకారముగా లేవు. ఎందుకనగా వారిలో కొంతమట్టుకు కులచట్టముల నుంచుకొనను వీలులేకపోయినందునను కొంతమట్టుకు బడికి హాజరయ్యే సదుపాయములు చాలకపోవుటయునై యుండెను. ఒక కులస్థుల పిల్ల బడికిపోవలెనని కోరితే సాధారణముగా బంధువులేమియు సహాయమియ్యరు, గనుక ఆమె పైకము, సహాయము, స్నేహితులు లేక ఒంటరిగా లోకములో విడువబడును. అప్పుడు యిట్టి ఉపాధ్యాయినులను తర్బీతుచేయు పాఠశాలకు దైవకృపవల్ల చేరితే వారికి దొరికిన డబ్బు వారి భోజనముకొరకు చాలదు. సాలుకు నలుబదినుండి ఎనుబది రూపాయలవరకు దొరికితే అది చాలదు గనుక చాలామంది విధవలు రారు. అయినను విద్యార్థి దాని పొందుటకుముందు పరీక్ష గెలువవలెను. ఇదివరకు బడికెన్నడును పోని బ్రాహ్మణ విధవలు పరీక్షలెట్లు గెలువగలరు?

ఇండియాదేశమంతా లెక్కచూచిన విధవలకొరకు స్థాపింపబడిన బడులు ఆరుమాత్రమే కలవు. ఇవియుగాక విదేశమిషను బడులు కొన్ని కలవు. వీటియందు వారు విశ్రాంతిని విద్యను పొందగలరు, ఒక స్త్రీ మతవైరాగ్యముగలిగిన అగ్రకులస్థురాలయితే పరమతమును పరదేశస్థులునగు వారియందు నివశించుట కిష్టపడదు. దీనికి కొన్ని అపవాదము లుండవచ్చునుగాని సాధారణముగా అగ్రకులస్థురాలు వీరిచెంత జేరుటకంటె మరణమే మంచిదనుకొనును. దీనికి ముఖ్యహేతువులేమనగా, పరదేశ స్త్రీలయొద్ద చేరితే కులము చెడిపోవును. వారి బైబిల్ చదువవలసివచ్చును. హిందూమతమును తక్కువగానెంచి క్రైస్తవమతములోకి బలవంతముగా దిగవలసివచ్చునని వారు తలంచి భయపడుచుండిరి. ఏ మతమందైనను స్థిరనమ్మికగల స్త్రీ యితరులకామతము తప్పుగా తోచినను సరియని తోచినను అన్నవస్త్రాలకు తన మనస్సాక్షిని చెరుపుకొనదు. చాలా సంవత్సరముల నుండి తాము ఘనపరచుచున్న స్వమతమునందు తమకుగల గట్టి నమ్మకమును లోకసౌఖ్యముకొరకు పోగొట్టుకొనరు. ఇంటియందు తమకు కలుగు దౌర్భాగ్యస్థితినుండి తప్పించుకొనవలెనని కోరితే ఏదో ఒక పుణ్యనదిలో పడి చనిపోగలదు. దానివల్ల ఆమె తన దౌర్భాగ్యస్థితిని మాత్రమేకాక తన పాపములకు పరిహారమునుపొంది పరలోకప్రాప్తురాలగునని తలంచును. అయి

తే తన పూర్వికుల మతమును విడుచుటవల్ల తమకు నిత్య శిక్ష ప్రాప్తించునని నమ్మును.

ఆలాగైతే ఇట్టి హెచ్చు కుల విధవలకు సహాయముచేయుటకుగాని విద్య నేర్పించుటకుగాని వేరేమార్గమేదియు లేదా? ఆమె మార్గమందుగల యీ ఆతంకములను తొలగించేది లేదా? ఔను! ఒక మార్గమున్నది. స్త్రీలందరికిని విధవలకును సహాయముచేయుటకు నేను తలంచిన శ్రేష్ఠమైనట్టియు ఉపయోగకరమైనట్టియు ఉపాయములను ఈ దిగువ వ్రాయుచున్నాను.

I. అగ్రకులపడుచు విధవలకొరకే బడులు స్థాపింపవలయును. వారు తమ కులము పోగొట్టుకొననక్కరలేదనియు ప్రతివారు తమ స్వమతమందు మరి గట్టిగా నమ్ముకొనవచ్చుననియు భోజనపానాదుల విషయము వారివారి కులవాడుకల చొప్పున జరిగించుకొనవచ్చుననియు సెలవియ్యవలెను; అప్పుడు చాలామంది విధవలు వత్తురు.

II. ఘనమైనట్టియు స్వతంత్రత గలిగినట్టియు నానావిధ పనులు అనగా ఉపాధ్యాయినులుగను ఇండ్లను ఏలే రీతులను, కాయలాపడువారిని పరామర్శించు రీతులను, ఇండ్లను చక్కగా నుంచుకొను రీతులను, కుట్టుపని మొదలగు చేపనులయందును నేర్పరులగునట్లు నేర్పింపవలెను.

III. ఇట్టి స్థలములు శక్తిగలిగిన హిందువులగు స్త్రీ పురుషులపాలనక్రింద నుంచవలయును. విధవల యభివృద్ధిని సౌఖ్యమును కోరి వారికి యిల్లు సంతోషకరమగుదానిగా చేయునట్లు కష్టపడుదుమని బహిరంగముగా వాగ్దానముచేసి అట్టి తరుణమును కోరువారికి సహాయముచేయవలెను.

IV. యూరోపాస్త్రీలను సహాయకురాండ్రగను ఉపాధ్యాయినులుగను ఉంచవలెను. అందువల్ల పూర్వ ప్రాగ్దేశీయుల నాగరికతయు విద్యయు వారికి కలుగును.

V. ఇట్టి స్థలములందు చరిత్రము, తర్కశాస్త్రము, వైద్యశాస్త్రము, శిల్పము, సంగీతము, మతగ్రంథములుగల యొక పుస్తకభాండారముండవలెను. మరియు అక్కడ ప్రసంగించునప్పుడు ఏ మతమునుగూర్చిగాని పరిశుద్ధ వాడుకలనుగూర్చిగాని అమర్యాదగా మాట్లాడకూడదని యొక చట్టమేర్పడియుండి ప్రసంగికులు ముందుగా నెరిగియుండవలెను. ప్రసంగికులు ముఖ్యముగా ఆరోగ్యధర్మశాస్త్రము, ప్రపంచచరిత్రము, పరదేశప్రయాణములు మొదలగు అనేక సంగతులు ప్రసంగింపవలెను. అనేక సంవత్సరములు అజ్ఞానపు చెరసాలలోనుండి దేవుని సుందర లోకజ్ఞానమేమియు లేనివారి కన్నులు చెవులు విప్పబడునట్లు చేయుటయే ఉపన్యసించువారి ముఖ్యోద్దేశమై యుండవలెను.

నేను తిరిగి నా దేశమునకు వెళ్లినవెనుక అట్టి యింటిని స్థాపింపవలెననే గట్టి నమ్మకము నా మనస్సులో కలదు. ఈ ప్రయత్నమందు నాకు ఎక్కువభారము శోధనలు తప్పిపోవుటకు కూడా కలుగునేమో, కలుగునని నాకు బాగా తెలియును. అయినను ఎవరో యొకరు దీని ఆరంభింపవలయును. నా దేశస్త్రీలను ప్రేమించుచున్న నా దేవునియందు నమ్మి నేను ప్రయత్నముచేయ గోరుచున్నాను. నేను బాగా చేయలేకపోయినను చేయగల స్త్రీలను దేవుడు లేపునని నా పూర్ణనమ్మిక. నా దేశస్థులలో దాదాపుగా అందరు స్త్రీవిద్యనుగూర్చి దూషించువారు గనుక నాకు మాటల సహాయముగాని ద్రవ్య సహాయముగాని వారియొద్ద

నుండి యెంతమాత్రము రాదు. దీనిగూర్చి అగ్రకుల పురుషులతో నాలోచించుట ప్రస్తుతమునకు ప్రయోజనములేదు; వారు మౌనముగానుందురు లేక ఎగతాళిచేయుదురు. వారిలో కొంతమంది ఒప్పుకొందురు, సహాయమిత్తురు; అయితే వారికి మొట్టమొదట దానివల్ల రానైయున్న లాభమును ఫలితమును వారు చూడవలెను. స్త్రీలద్వారా సర్వజనానుకూలమైన యభివృద్ధికలుగునని వారు గ్రహించునట్లు చేయుటకు అద్భుతములు చేయుట అగత్యము. ఇక పదిసంవత్సరములలో అట్టి అద్భుతమును దేవుడిండియాలో కలిగించునని నా నమ్మకము. ఇట్లుంటే పరదేశ పైకమువల్లకాక స్వదేశ పైకముద్వారానే యిట్టి పనులు జరిగించగలము. ఇండియాలో మతసంబంధమైనట్టియు జనానుకూలమైనట్టియు వాడుకలను దిద్దుబాటుచేయుటకు ప్రయాసపడుచుండు కొద్దిమంది హిందువులు సందేహము లేకుండ నాకు సహాయము చేయుదురుగాని వారు తమ స్వంతములోనుండి యిచ్చునదిగాక వేరేవిధముగా ఇప్పింపలేరు.

విద్యార్థులు సొమ్ము పొందునట్టియు ఉపాధ్యాయులు తగిన జీతములను పొందునట్టియు బడిని స్థాపించి చాలా సంవత్సరములవరకు నిలచియుండునంతటి రీతిలో స్థాపింపవలెనంటె పైకమగత్యము. కాబట్టి పదిసంవత్సరములవరకు మీ శక్తికొలది ధారాళముగా ద్రవ్యసహాయము యియ్యదగిన భక్తిగల స్త్రీ పురుషులను బ్రతిమాలుచున్నాను. బ్రాహ్మణ విధవలకు ఇట్టి విద్యగల బడిని స్థాపించి యుచితముగా సహాయమిచ్చుటకు ఈ సౌఖ్యమైన దేశమందు మహా సంతోషముతో నివాసముచేయు వారికి ముఖ్యముగా ఇది దైవపనియని గట్టిగా నమ్ముచున్నాను.

*



4. ముక్తి ఆశ్రయస్థానమం దుండి విద్యాభివృద్ధి నొందిన బ్రాహ్మణ విధవలు.

నేనీ మనవిని బహు ధైర్యముతో చేయగలను, ఎందుకనగా పదిమంది అన్యులకు ప్రభువైన యేసుక్రీస్తు సువార్త ప్రకటించుటకు పది లక్షలకొలది రూపాయలనున్ను ఘనమైన మిషనెరీలనున్ను ఇచ్చుట అనుకూలమని తలంచువారికి హిందువుల అంతఃపుర తలుపులు తీయుట మొట్టమొదట అగత్యమైన పని యని చెప్పుదురని నాకు బాగుగా తెలియును. మహా ప్రకాశమానమైన యితర దేశస్థితిని గ్రహించుటకును, నానావిధ అపాయములుగల హిందువులలోని హింసలను భరించుటకును విద్యగల కులస్త్రీలు అంతఃపురములందు ఉపాధ్యాయినులుగా నుండవలెను.

అమెరికాలోని తలిదండ్రులారా, నా మనవి నాలకించుడి. మీ యిండ్లలోని బాలికలను చూచునప్పుడు వారికి నానాటికి విద్య లభించుచున్నదనియు, వారికి సౌఖ్యమైన బ్రతుకు వారి జీవితకాలమంతయు కలుగునని నమ్మునప్పుడును, ఇండియా దేశములో అదేవయస్సుగల చిన్నపిల్లలకుగల దౌర్భాగ్యమును, క్రూరత్వమునుగూర్చి తలంచుడి. బాధించువారిచేతులనుండి చిన్నపిల్లలగు భార్యలను, విధవలను విడిపించుటకు మీ సహాయము ఉచితముగా నిత్తుమని చెప్పుడి. ఇండియాలోని అంతఃపురములందలి యెత్తయిన రాతి ప్రహరి గోడలోపల దినదినము పదిలక్షల చిన్నపిల్లలు అన్యాయమైన బాధను భరించుచు ప్రలాపించుచున్నారు. నిరీక్షణలేనిస్థితిలో వేలకొలది చిన్నపిల్లలును విధవలును చనిపోవుచున్నారు. వారికి మంచి మార్గము చూపించెడువారెవరులేక నశించిరి. మరియు వేలకొలది చిన్నపిల్లలు పాప సిగ్గుల భారముక్రింద నణపబడియున్నారు.

దీని చదువువారలారా, వీటినిగూర్చి ఆలోచించుడి. చిన్న పిల్లలు నరకసంబంధమైన దౌర్భాగ్యమును జీవితకాలమంతయు దాసత్వములోను ఉందురని యెరిగి వాటినుండి వారు తప్పింపబడుటకు సహాయమిత్తురుగదా? స్నేహితులారా, పరోపకారబుద్ధిగలవారలారా, విద్యావంతులారా, మిమ్మునందరిని వేడుకొనుచున్నాను. ఇండియాదేశ పిల్లల యేడ్పు హీనస్వరముగలదైనను మీ చెవులు దిమ్మపట్టునట్టు వారి యేడ్పు తగులుగాక. అవి మీ హృదయములను గ్రుచ్చనియ్యవలెనని మిక్కిలి ధైర్యముతో వేడుచున్నాను. దయారసముగల హృదయులపేరటను, మీ పరిశుద్ధ ప్రుత్తరవాదిత్వముమీదను, నరజాతికి సహాయము చేయు మీ పనులపేరటను మాత్రమేగాక అన్నిటికిపైగా ముఖ్యముగా దేవుని పరిశుద్ధనామముపేరటను నేను బ్రతిమాలుచున్నాను. మీ సహాయములను త్వరగా దయచేయుడని జనాంగము, జాతి, ప్రమాణభేదములేని క్రైస్తవదేశమందలి స్త్రీ పురుషులను బ్రతిమాలుచున్నాను.

క డ మ క థ

పండిత రామభాయి కుమార్తెయగు మనోరమభాయిచే వ్రాయబడినది.

VIII. అధ్యాయము.

నిరీక్షణలు నెరవేర్పునొందుట.

"యెహోవా నీ హృదయ ప్రార్థనలు నీకు నెరవేర్చును."

కీర్తన 37: 4.

1889 సంవత్సరము మార్చినెలలోని యొక సాయంతనవేళలో బొంబాయిలోని విల్సను కాలేజి వెనుకనుండు నొక వీధియందు జనులు గుంపులు గుంపులుగా కూడివచ్చియుండిరి. అయిదు గంటలప్పుడు మరికొంతమంది విస్తారబండ్లతో శారదా సౌధమను బంగళాకు కూడివచ్చియుండిరి. ఆ పేరుకు "జ్ఞానపు ఇల్లు" అని అర్థము. వారందరు స్నేహితుల నంగీకరించుకొను గది చేరినప్పుడు పత్రికలు వారు కూర్చుండు కుర్చీలందు పెట్టి యుంచబడెను. అప్పుడు వారు వీటిని తీసికొని చదువుకొని మిక్కిలి ఆశతో కనిపెట్టుచుండిరి. ఏడు సంవత్సరములైనతరువాత పండిత రామభాయి స్వదేశమునకు తిరిగి వచ్చెను. అమెరికాదేశములోని కనికర హృదయులైన చాలామంది చేరి ఆమె చేయబోవుపనిని పదిసంవత్సరములు సాగించుటకు తగిన సహాయము చేయుదుమని వాగ్దానమిచ్చియుండిరి గనుక ఆమె యొక యిల్లు సంపాదించుకొని తన పనిని ఆరంభించు దినమున ఆ యింటిని ప్రతిష్ఠించుకొరకు తన స్వదేశ స్నేహితులను పిలచెను.

ఆ యిల్లు జనులచేత క్రిక్కిరిసియుండగా కాశింభాయి యను నొక అగ్రకులస్త్రీ యా కూటమునకు అగ్రాసనాధిపత్యము వహించిరి. ఇందునుగూర్చి యొక మహారాష్ట్ర పత్రికయందు ఇట్లు చెప్పబడియున్నది. "ఇట్టి ముఖ్యసమయములందు ఒక హిందూస్త్రీ అగ్రాసనాధిపతిగానుండుట యిది మొదటిసారి." ఇది మిక్కిలి అనుకూలమైనది. ఈ సభయందు పండిత రామభాయి ఒక మనోహరమైన ప్రసంగమును వినిపించెను. దానియందు ఆమె ప్రయాణములను, తనవంటి తన దేశస్త్రీలకొరకు తాను చేసిన ప్రయత్నములును, ఇట్టి యింటిని సంపాదించుటయొక్కయుద్దేశమును, ఈ పని జరిగింపబడు సదుపాయములును వివ

రింపబడినవి. ఆమె యుపన్యాసమందలి కొన్నిసంగతు లీక్రింద వ్రాయుచున్నాను:—"ప్రకటన పత్రికలుగాని జనుల సాధారణ మాటలుగాని యెట్లున్నను మనదేశ స్త్రీలస్థితి హృదయమును పగులగొట్టుననుటకు ఏ సందేహములేదు. మన జనుల క్షేమమును చక్కగా గ్రహింపగలిగినది మనముగాక మరి యెవరు? మనమేగదా, పరదేశస్థులు దీని నెరుగలేరు. బ్రిటిషు పార్లమెంటులో మన హిందూదేశ ప్రతినిధి లేకపోవుటవల్ల మన దేశస్థితిగతు లెరుగకున్నారు. మన దౌర్భాగ్యస్థితిని గమనించువారు లేరు. వారి సభయందు మన దేశస్త్రీల దౌర్భాగ్యస్థితిని గూర్చి తెలియపరచుటకు స్త్రీలకు సెలవియ్యరు. పార్లమెంటువారు ఒక హిందూస్త్రీని మాట్లాడనియ్యనట్లు హిందూపురుషులును తమ స్త్రీలను మాట్లాడనియ్యరు" అటువెనుక ఆమె తన స్వదేశ పురుషుల సహాయమును సదుపాయములను కోరుకొని వారికి మనవిచేసెను. కూటము ముగింపబడెను. స్నేహితులందరు తమ యిండ్లకు పోయిరి. పండిత రామభాయియు, ఆమె కుమార్తెయు, మరియొక విధవయు ఆ యింటిలో నిలచిరి. ఆ విధవమాత్రము పగలు బడికి వచ్చెదననెను. అప్పుడు ఇద్దరికి నేర్పింప నారంభించితిని. ఆ విధవకు త్వరగా నేర్చుకొనెడి శక్తిలేకపోయెను, గనుక విద్యార్థియు యుపాధ్యాయియు ఎక్కువ పట్టుదలయు ఓర్పును కలిగియుండవలసివచ్చెను. ఆమె తన యింటిలో విశేష శ్రమను భరింపవలసివచ్చెను గనుక అనేక సారులు స్వహత్య చేసికొన నుద్దేశించెను.

నాలుగు సంవత్సరములైన తరువాత ఆ విధవ పునహాలోని యొక యుపాధ్యాయుని వివాహమాడెను. ఇప్పుడామె

సంతోషకర తల్లియై విధవలకొరకు మరియొక యింటిని కనుగొని పనిని స్వంతముగా జరిగించుచున్నది. మూడు మాసములైన తరువాత ఇరువది యిద్దరు విధవలు ఆ బడిలో చేరిరి. కొద్దికాలములో వారియందు కలిగిన మార్పు బహు ఆశ్చర్యము. పండిత రామభాయి వ్రాసినదేమనగా:—ఎక్కువ తొందర కలిగించు విధవలందు సయితము ఇప్పుడు మంచి మార్పు కలిగినదని చూడగలను. వారిమీద నొక భారమున్నదని గ్రహించుట కారంభమాయెను. రాత్రులలో పండుకొనకముందు అందరు నా గదికి వచ్చి మేమందరము కలసి కీర్తనలు పాడి సంతోషించువారము. హిందువులు స్త్రీలను పాడనియ్యరు. ఇంటిమనిషిగాని భార్యగాని పాడితే అది మంచిది కాదందురు. మేము పాడునప్పుడు వినోదకరమైన కీర్తనలుగాని, మాధుర్యమైన కథలుగాని, నవ్వుపుట్టించు విషయములుగాని లేవు. అయినను కీర్తనలు పాడి సంతోషించువారము. మా బడిలో మా స్వయిష్ట ప్రకారము చేయువారము. వాడుకకు మేము లోబడము. ఇది ఘనతగల పనియని బయలుపర్చుదుము.

ఈ క్రింది విషయమును మా స్వంతమునకు వ్రాయుచున్నాము. "ఒక తండ్రి పదమూడు సంవత్సరముల యీడుగల తన బాలవిధవను బడికి తీసికొనివచ్చెను. ఈమె పసిపిల్లగానున్నప్పుడే పెండ్లికియ్యబడి అత్తగారియింటికి తీసికొనిపోబడెను. చిన్నపిల్లగా నుండునప్పుడు పొందు సంతోషము ఆమెకు బొత్తుగా తెలియలేదు. ఆమె పెనిమిటి చనిపోయినవెనుక ఆమెను ఎంతో క్రూరముగా హింసించిరి. పూర్వ జన్మమందు ఆమె చేసిన యేదో ఒక పాపమువల్ల తన మగని చంపెనని నిందించి

పస్తుపెట్టి, కొట్టి, దూలమునకు వ్రేలాడదీసి ముసలిరూపు నొందించిరి. తండ్రి యీ బాధ తన కన్నులార చూడలేక రామభాయియొద్దకి తీసికొనివచ్చెను. ఆమె ముఖవికాసము మాసెను. వీపు వంగియుండెను. రామభాయి ఆమెను చూచి మహా పరితాపపడి ఆమెను తీసికొనెను. అక్కడి విధవలును ఆమెయెడల కనికరహృదయులైరి. వారు ఆమెముందు కీర్తనలు పాడి ఆటలాడి ఆమె తన దౌర్భాగ్యస్థితిని మరచుటకు ప్రయత్నించిరి. త్వరలో శరీర దార్ఢ్యమునొంది, ముఖము కళగానుండి తాను విడుదలయు సంతోషమును గలదాననై యున్నానని యెరుగుచుండెను. ఆమె తెలివితేటలు శక్తి సామర్థ్యముగల విధవయైనట్లు అగుపడెను. ఈమె చాలా సంవత్సరములు శారదా సౌధమందుండి విద్య నేర్చుకొని బొంబాయి రాజధానిలోని పరీక్షలను గెలచి హిందూదేశపు ఒక కాలేజిలో బీ. యే. పరీక్షకొరకు చదువుచున్నది.

గంగభాయి యనునామె చరిత్రయు ఇంత వ్యసనకరమైనది. ఈమె పదునైదు సంవత్సరముల యీడుగల విధవ. చదువను వ్రాయను ఎరుగని బాలిక. ఆమె బావమరది ఆమె సొమ్ముల నపహరించి తన పెనిమిటికి కలిగియుండిన స్థిరాస్థిని సయితము అన్యాయముగా తీసికొనెను. ఆమె పట్టుబట్టలను తీసి సిగ్గుపరచుటకై ముతకవస్త్రములు కట్టబెట్టిరి. తల గొరిగించి అన్ని విధములైన అవమానపు మాటలాడిరి. ఆమె పని కొరకును భోజనముకొరకును బ్రతిమిలాడి చేసితే సరిలేకుండా పస్తుండవలెను. పని చేయలేకవుండెను. ఆమెకు భోజనమునకు బదులుగా మైలనిచ్చిరి. ఆమె చేయు సకల మనవులకు ప్రతిగా

నొప్పించే ఎగతాళిమాటలు పలుకబడినవి. ఈ బాధ సహింపలేక మూడుసారులు స్వహత్య చేసికొనబోయెనుగాని మరియొక జన్మమందు తిరిగి విధవగా పుట్టుదునేమోనని భయపడెను. ఆమె బంధువులు ఆమెను శపించినను రామభాయియొక్క బడినిగురించి విని అక్కడికి వచ్చెరు. వారందరు ఏకగ్రీవముగా తిరిగి తమయొద్దకి రానియ్యమనియు, కులము బొత్తుగా చెడిపోవుననియు, మతములో నిన్ను తిరిగి చేర్చుకొనమనియు, తెగులు బాధలు నీమీదికి రప్పింతుమనియు భయంకరముగా ఆమెను బెదిరించినను భయపడక వచ్చెను. ఆమె వచ్చి మిక్కిలి సంతోషించెను. రాత్రింబగళ్లు ఆమె ముఖ్యప్రార్థన యేమనగా, నేను మరియొక జన్మమందు స్త్రీగా పుట్టక పక్షినై పుట్టనిమ్మని వేడుకొనుచుండెను.

ఈ బడియొక్క ఆరంభమునుండి రామభాయియొక్క గదిలో ప్రార్థనలు జరిగించుదురు. విద్యార్థులలో నెవరైనను స్వేచ్ఛగా రావచ్చునని తన గదితలుపు ఎల్లప్పుడు తెరచియుంచుదును. బైబిలును బడిలో బలవంతముగా చదివించలేదు. హామ్లిన్ మిశమ్మగారు ఆ ప్రార్థనాగదిని దర్శించినప్పుడు ఆమె చూచిన యొక సంగతినిగూర్చి యిచ్చిన సాక్ష్యము అనేక ఆత్మలను తాకెను. అది యేమనగా:—“ఒక యుదయమున రామభాయి గదికి పోయి యుండగా ఆమెయు ఆమె కుమార్తెయుమాత్రము ప్రార్థించుచుండిరి. అప్పుడు ఎనిమిదిమంది స్త్రీలు ఒకరివెంబడి యొకరు మెల్లిగా వచ్చిరి. రామభాయి మోకాళ్లూని ప్రార్థించునప్పుడు వారుకూడ మోకాళ్లమీద నిలచియుండిరి. ఆమె వారందరికొరకు మిక్కిలి అత్యాశక్తితో ప్రార్థించెను. ప్రార్థ

నలు ముగిసినవెనుక ఆ స్త్రీలు ఆ దినపనినిగూర్చి మాట్లాడిన పిదప ప్రతివారిని ముద్దాడెను." పండిత రామభాయి చెప్పిన దేమనగా "ఇది నా రహస్య ప్రార్థనాగది. దీనిలోకి ఏ బాలికయు రావలసినదని బలవంతపర్చబడుటలేదుగాని ప్రతివారు ఒకరివెంబడి యొకరు తమ స్వయిష్టప్రకారము వచ్చువారు. మొట్టమొదట నేను మనోరమ యున్నామని విని తలుపుగుండా తొంగిచూచిరి. తరువాత ఒకరివెంబడి యొకరు సమీపింప సాహసించిరి. అప్పుడప్పుడు ఒకరు కూర్చుందురు. అయితే నేను మోకాళ్లూనగానే అందరు లేచిపోదురు; ఇప్పుడు అందరు నిలిచి యుందురు." ఆండ్రూసు అను దొరసాని పండిత రామభాయినిగూర్చి యిట్లు వ్రాసెను. "రామభాయి యుదయము మూడు గంటలకు లేచి తన స్వంతపనిని చేసికొనును. ఒక గంటసేపు ఉత్తరములు వ్రాయు పనిచేసి యయిదు గంటలకు బాలికల పనికొరకు సిద్ధముగానుండును. హామ్లిన్ మిశమ్మగారు ఒక దినమున ఆమె గదికొక యుదయమున గంటకు కొంత ముందుగా వెళ్లెను. అప్పుడామె బల్లయొద్ద నుండెను. మరాటిబైబిల్ ఆమె చేతిలోనుండెను. ఆమె ముందు ఒక విధవ మోకాళ్లూని బహుగా వెక్కి వెక్కి యేడ్చుచుండెను. గతరాత్రి ఆ విధవ రామభాయికి అవిధేయురాలైనందున ముద్దుపెట్టలేదు. అది ఆమె హృదయమును పగులగొట్టెను. హిందువులు తమ బిడ్డలకు బాల్యమందు ముద్దుబెట్టుదురుగాని పెద్దవారైన తరువాత ముద్దుపెట్టరు. హిందూ విధవలయొక్క దౌర్భాగ్యస్థితిని చూచి వారిని సంతోషపరచుటకై ముద్దుబెట్టు అలవాటుచేసెను. నేను మొదట నా కుమార్తెకుమాత్రము ముద్దుబెట్టితిని.

వారిముఖము లది చూచి దుఃఖముఖులైయుండిరి. నేను వారికి కూడా ముద్దులు పెట్టినప్పుడు వారి ముఖములు సంతోషముగా నుండెను.

ఇవి జరిగిన కొద్దికాలమునకు బొంబాయి పట్టణమందు మిషనెరిగానున్న రెవ. డబ్లియు. హాస్లాము దొరగారు రచించిన "మరణములోనుండి జీవములోకి" యను గ్రంథమును పండిత రామభాయి చదివెను. ఆమె క్రైస్తవమతము నిజమైనదని యొప్పుకొని యుండెనుగాని దాని సత్యమందలి తృప్తి సమాధానములు ఇప్పుడు కనుగొనెను. ఈ పుస్తకములోని సంగతులు చదివినవెనుక ఆయన తాను ఆశించుచున్న ఆశీర్వాదమును పొందెనని గ్రహించి తానును దాని వెదకుటకు వెంటనే తీర్మానించుకొనెను. ఈ కాలమందామె పొందిన ఆశీర్వాదమునుగూర్చి తన స్నేహితులకిట్లు సాక్ష్యమిచ్చెను. నేను హిందూ క్రైస్తవమతసత్యములను వెదకినప్పుడు ఈ రెంటిలో క్రైస్తవమతము శ్రేష్ఠమైనదని గ్రహించి ఆ మతములో ప్రవేశించితిని. నేను ఇంగ్లాండుసభలోకి ముంచబడితిని. అపొస్తలుల విశ్వాసప్రమాణమందును ఇతర క్రైస్తవ సిద్ధాంతములన్నియు నమ్మియుంటిని. నా మనస్సు విశ్రాంతి నొందెను, దేవునియందు నమ్మితిని, క్రీస్తుయందు విశ్వసించితిని, ఆయన నామమందు ప్రార్థించితిని. నేను క్రైస్తవమతమందలి యే అవాంతరమతమందును నేను నమ్మలేదు. నరజాతియొక్క రక్షకుడైన యేసుక్రీస్తుయందు విశ్వసించితిని గనుక క్రైస్తవురాలినని పిలువబడుట మాత్రమే నాకు కావలసియుండెను. నేను నా సాధారణ వాడుకచొప్పున ప్రార్థనచేసితినిగాని "ప్రభువైన యేసుక్రీస్తుయందు నమ్ముము

అప్పుడు నీవు రక్షింపబడుదువు" అను అగత్యతను నేను చూడ లేదు. రక్షణయను దానిని రాబోవుకాలమందు దొరకబోవునదని నమ్మియుంటిని. ఈ దేశమందు నూతనముగా నమ్ము అనేకులు అట్లు అనుకొనుచున్నారు. ఈ నమ్మకమునుగూర్చి నాకు చాలా సందేహమును అపనమ్మకమును కలదు. అనేక అవాంతర మతములును, అభిప్రాయములును, ఆత్మీయవిషయములు అంత గా అగుపడకుండుటయు మతమునుగూర్చి తేలికగా మాట్లాడు టవలనను నాకు సందేహాపనమ్మకములు కలిగెను. హిందూ మతములోని తొందరలు క్రైస్తవమతములోను కలుగుచున్నవని భయపడితిని. అయినను దేవుడే నన్ను నడిపించుచున్నాడని యెంచి సందేహించలేదు. నా నమ్మకముయొక్క పునాది మనుష్యుల ఉద్దేశమందు ఉంచకూడదని తీర్మానించుకొని దేవుని వాక్యమునుమాత్రమే చదువుకొనుచు దైవకృపయందు నమ్మి యుంటిని.

కొన్ని సంవత్సరములైనపిమ్మట నా నమ్మకము బుద్ధిపూర్వ కమైనదని గ్రహించి దానియందు నిత్యజీవములేదని భయపడి తిని. మరణమైనవెనుక రక్షణ కలుగునని నమ్మితిని గనుక నా ఆత్మ "మరణములోనుండి జీవములోకి" దాటలేదని గ్రహిం చితిని. నేను ఎంతటి భయంకరస్థితిలోనున్నది రాబోవు కాల మందుగాక యిప్పుడే రక్షణపొందుట యెంతటి అగత్యమో దే వుడు చూపించెను. చాలాకాలము పశ్చాత్తాపపడితిని; మనో నెమ్మది లేక బలహీనపడితిని. అనేకరాత్రులు నిద్రపట్టదా యెను. పరిశుద్ధాత్మ ఈలాగు నన్ను పట్టుకొని అప్పుడే అక్కడనే రక్షణ పొందువరకు విశ్రాంతి నొందనియ్యలేదు. కాబట్టి నేను

యేసుక్రీస్తుపేరట నా పాపములు క్షమించుమని దేవుని బహు ఆసక్తితో ప్రార్థించితిని. ఆయనద్వారా నాకు రక్షణ దొరకిన దనే నిశ్చయము కలిగింపమని వేడితిని. నేను దేవుని వాగ్దత్త ములను నమ్మి ఆయన మాటమీద దీని చేసినప్పుడు నా పాప భారము దొరలిపోయెను; నేను క్షమింపబడినట్లును పాపశక్తి నుండి విడిపింపబడినట్లును గ్రహించితిని. "మనము దేవుని పిల్లలమైయున్నామని ఆ యాత్మ తానే మన ఆత్మతో సాక్ష్యము చెప్పుచున్నది" (రోమా 8: 16). అటువెనుక నాకు చాలా సంతో షము కలిగెను, యేసుక్రీస్తుద్వారా నాకు రక్షణ కలుగలేదనే అపనమ్మిక కించిత్తయినను లేకపోయెను. "అయితే ఆయనను అంగీకరించినవారెందరో (మనిషేగాని వస్తువుకాదు; మతము కాదుగాని జీవముగల మనిషే) వారికి దేవుని పిల్లలగుటకు అధి కారము దయచేసెను" (యోహాను 1: 12). "అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" (యోహాను 17: 3). పాతనిబంధనయందు దేవుడు తండ్రిగా బయలుపడలేదుగాని సృష్టికర్తగను, సర్వశక్తిగలవా డుగను, న్యాయాధిపతిగను, యెహోవాగాను బయలుపడెను. నూతననిబంధనలో తండ్రిని బయలుపరచుట యేసుకు అప్పగింప బడెను. మనుష్యులు దేవునిగూర్చి మాటలాడుదురుగాని కు మారుడు ఆయనను బయలుపరచితేనేగాని గ్రహింపలేరు (మత్తయి 11: 27). "జ్ఞానులకును వివేకులకును వీటిని మరుగు చేసి బాలురకు బయలుపరచినారని నిన్ను స్తుతించుచున్నాను" (మత్తయి 11: 25). ఇందునుబట్టియే "మీరు త్రిప్పుకొని పిల్ల వంటివారైతేనేగాని ఆకాశరాజ్యములో ప్రవేశించలేరు"

(మత్తయి 18: 3.) అనెను. "కుమారునియందు విశ్వాసముంచువానికి నిత్యజీవము కలదు." యోహాను 3: 36. నాకు నిత్యజీవము కలదని యెరుగుదును. ఎందుకనగా దేవుని నెరుగుదును. ఆత్మ నా హృదయములో "అబ్బా తండ్రీ" యని (రోమే 8: 15.) మొరబెట్టుచున్నది.

1890 సంవత్సరము నవంబరు నెలలో నా స్నేహితులనేకులు నా బడి దక్కనుకు ముఖ్యపట్టణమును, బ్రాహ్మణ మతమునకు మధ్యస్థానమును, కులస్థులయిన విధవరాండ్రనేకులు గల పునహాకు మార్చుకొనుమని కోరినందున ఆలాగు చేసితిని. అది బొంబాయికి ఆగ్నేయదిక్కున నూట యిరువదిమైళ్ల దూరమందున కలదు. అక్కడి శీతోష్ణస్థితి ఆరోగ్యకరమైనది. భూములును భోజనమును చౌకగా చిక్కు స్థలము. ఆ పట్టణములో స్థలము కొని పండిత రామభాయి తన జనముకొరకు శారదా సౌధమును కట్టెను. చాలా అభ్యంతరములు కలిగినవి. అధైర్యపడునంతటి తొందర లనేకములు కలిగినవి.

క్రమక్రమముగా కష్టపడి జయముపొందు పండిత రామభాయికి విద్యగలవారు బాలవిధవలయెడల ఉండిన ద్వేషమును, విరోధమును, క్రౌర్యమును చూపిన యొక సందర్భమును గూర్చి తెలియచెప్పెదను. తూర్పుదేశపు రాజొకడు ఆమె యొద్దకు వచ్చి నీ పితరుల మతమును నిరాకరించుట యేలయని అడిగెను. బాలవిధవలు సంతోషించుట చూచినందువల్ల రాజు యొక్క కోపము అధికమాయెను. "ఇది విధవలకొరకు బడియా? అని ఆయనగారు తిరస్కారముగాను సిగ్గుకలుగునట్లు పలికినప్పుడు అనేకులకు ఇట్టి మనస్సే కలిగియున్నట్లు తలంచి

తిమి. విధవలు సౌఖ్యమును విద్యను ఆశించుటకు వారికేమి హక్కుకలదు? సేవింపవలసిన పెనిమిటిగాని కుమారులుగాని లేని విధవలు వీధిలోని కుక్కలతోను కాకులతోను సమానమైనవి వాటివలె బ్రతుకవలెగదా. పుడిసెడు అన్నము రొట్టెలమూడు తిని సులభముగా బ్రదుకవచ్చును" అని రాజుగారనిరి.

విద్యగలవారియందు ఇరువది సంవత్సరముల క్రిందనున్న ద్వేష మిప్పుడులేదు. అమెరికానుండి పండిత రామభాయి తిరిగి వచ్చిన వెనుక బ్రాహ్మణమతమును విడచి క్రైస్తవమతమునుగూర్చి లోతుగా విచారణచేయు కూటములోనివారు నాకెక్కువ సహాయము చేసిరి. తొందరలు కలిగినప్పుడు నాకు ఓదార్పుగల మాటలు చెప్పిరి. అయితే క్రైస్తవమతమందు పేరుకు మాత్రమేకాక నిజముగా సంపూర్ణ స్వతంత్రతగలదని తెలివిగలవారు గ్రహించినప్పుడును తుదకొక విధవరాండ్రకు బాప్తిస్మము ఇయ్యగా చూచి వారు అతికోపముగలవారై నా కూటమును విడిచిరి. పండిత రామభాయి "నా హిందూస్నేహితులు ఈ బాలికలను క్రైస్తవులనుగా జేయుచున్నా"రని తలంచిరి. నేను నా బైబిలు చదివి ప్రార్థించునప్పుడు తలుపువేసికొనుమని చెప్పిరి. అందుకు నేను ఆలాగు కాదు. వారు తమ మతమును అవలంబించురీతిని నా క్రైస్తవమతమును నేనవలంబించుటకు నాకు హక్కుకలదంటిని. దినమందలి యిరువది నాలుగు గంటలలో మూయబడని తలుపు నేనెందుకు మూయబడవలెను? హిందూస్నేహితులు దానివల్ల అభ్యంతరపరచబడి నా బడిని పడగొట్టి దానికి బదులుగా మరియొకదానిని స్థాపింపజూచిరిగాని నాబడి యిసుకమీదగాక నిత్యమైన బండమీద

పునాదివేయబడినది గనుక ఇప్పటివరకు అది అక్కడనే కలదు. అంతమువరకు ఆలాగుండునని నమ్ముచున్నాను. ఎన్ని అభ్యంతరములు కలిగినను నిలచియున్నది. వరదలు వడిగా ఆ యింటిమీద కొట్టినను అది చక్కగా కట్టబడియున్నందున దానిని కదలింపలేకపోయెను (లూకా 6: 48).

IX. అధ్యాయము.

తుఫానులు.

"యెహోవా నా పక్షమున కార్యము సఫలముచేయును."
కీర్తన 138: 8.


"శారదా సౌధమునకు నాశనగతి సంభవించెను!" అను నీ మాట నొక గొప్ప వార్తాపత్రికయందు ఆశ్చర్యకరముగా కాన్పించెను. ఇది అసత్యవాక్యము. శారదా సౌధము పూర్వముకంటె యిప్పుడు బాగా బ్రతుకుచున్నది. అయినను ఈ యింటికి గొప్ప బాధలు చాలా కలిగినవి. ప్రతి బాధయు చావుదెబ్బగా అగుపడెను. ఏలాగైనను ఈ క్రూరమైన యుద్దేశములచేత పండిత రామభాయికి హాని కలుగలేదు. "యెహోవాయందు నిలచియున్నాను" అని నమ్మి సంపూర్ణ నెమ్మదియందుండెను. దానియందు నిలచి దేవుడు తన పిల్లలకు ఇచ్చు సమాధాన నెమ్మదులను గ్రహించెను. నీచమైన మాటలును అబద్ధనేరములునుగల వార్తాపత్రికలు తఫాలామనిషి తనకిచ్చినప్పుడు వాటిని చదువుకొనుటకు తనకు సమయముకలుగువరకు వాటి నొక గంపలోనుంచి పెట్టెను."

ఈ తొందరలు కలుగుటకు కొన్ని నెలలుముందు క్రైస్తవమతమునుగూర్చి విచారించుటకు తనయొద్దకు వచ్చియున్న నొక హిందూ పెద్దమనిషితో పండిత రామభాయి యిట్లనెను. ఏదో యొక గొప్ప తొందర నామీదికి రానైయున్నదని దేవుడు చూపించుచున్నాడు. ఈలాగు నా మనస్సు కలతపడినది యిది మొదటిసారి కాదు. నేను ఎక్కువ కృపకొరకు ప్రార్థించుటకు దేవుడీ వృత్తాంతము నాకు పంపినాడని తలంచుచున్నాను. ఈ తొందరలన్నిటిని తెలిపిన దేవుడే యీ వాగ్దత్తమునుకూడ నిచ్చినాడనుకొనుచున్నాను (1 కొరిం. 10: 13). "మనుష్యుడు భరించతగిన శోధనగాక మరియేదియు మీకు సంభవించలేదు. దేవుడు నమ్మతగినవాడే. ఆయన మీరు సహించగలదానికంటె ఎక్కువగా మిమ్మును శోధింపబడనియ్యడు. అంతేకాదు సహించేశక్తి మీకు కలుగుటకు ఆయన శోధనతో మీరు తప్పించుకొనేమార్గమును చేసును." పండిత రామభాయియొక్క కూటమునకు కొంతమంది హిందూస్త్రీపురుషులు ప్రతిసంవత్సరము కూడివచ్చి ఆమె పనినిగూర్చి విని ఆమెకు ఏలాగు సహాయము చేయవలయునో యది ఆలోచించుదురు. ఈ తొందరలనుగూర్చి పండిత రామభాయి వ్రాసినదేమనగా ఈ ఆకరి తొందరయొక్క హేతువు చాలా దుఃఖకరమైనదిని ఆశ్చర్యమైనదినై యున్నదని చెప్పెను.

భోజనపానాదులను సిద్ధపరచు స్త్రీ మా స్నేహితురాలనియు మా పనియందు ఆశగలదైనట్లగుపడెనుగాని ఆమె మాకు విరోధముగా చాలా పనిచేసెను. ఆమె మాయొద్దనుండు పిల్లల మనస్సులు చెడగొట్టుటకు ప్రయత్నముచేసినప్పుడు ఆమెకు

పనినుండి సెలవిచ్చితిమి. ఆమె తనతో తన బంధువురాలి నొక విధవను తీసికొనిపోయెను. ఆమె బజారుకు పోయి మా శత్రువులైనవారియెదుట మా పనులనుగూర్చి చాలా అబద్ధములు కల్పించి లేనిపోని సంగతులు చెప్పినందున మా కనేకులు విరోధులైరి. భయంకరమైన మాటల తుఫానులు మా పైకి లేచెను. మా స్వదేశములో స్వజనుల యెదుటనుండినను పరదేశములో పరజనులైన శత్రులయొద్ద నున్నట్లుంటిమి. మేము మా స్వదేశమందు సహాయములేనివారివలె నుంటిమి. అయినను మా బలహీనత దేవునియెదుట బలమైన పిలుపువలె నాయెను. దేవుడు మా ప్రక్కన యుండెను. నాకొరకు నీ కృప చాలునని యెంచి బలహీనుల కాయన బలమియ్యగలడని నమ్మితిమి. అంధకారమైన చీకటివలె తొందరలు కలిగెను. దీనియందు వెలుగు ఎంత మాత్రము కనుబడలేదు. అయినను ఈ అంధకారమైన మబ్బులకు అవల వెలుగుకాడ కనబడనారంభించెను. మా శత్రులు నెమ్మదిగా మమ్మును కనిపెట్టనారంభించిరి. అయితే వారు నెమ్మదిగానుండుట రాబోవు తుఫానునెదుట నిమ్మళించునో లేదో దేవునికిమాత్రమే తెలియును.

1893 సంవత్సరమున ఆమె మళ్లీ వ్రాసినదేమనగా, విధవరాండ్రకు విద్య కలుగచేయుటయును, ఇతర స్త్రీలకు సహాయమిచ్చుటయును నాకు ఆశలేకపోయెను. మా బడిని విరోధించుట కొంత మానుతోనిరిగాని యింక నేరములు మోపుచుండిరి. ఇంతియు కాక వారు మాకు హానిచేయ ప్రయత్నించిరి. విధవరాండ్రకు విద్య నేర్పుట పాపమని తలంచి "దేవునికి బడి అర్పించుచున్నారు అని తలంచిరి. ఇందునుగూర్చి మేము ఎరిగిన చాలా సంగతులు విన



౫. కరవు బాధనొంది పరుండియున్నవారు.

రింతును, గార్డ్రి అను నాయనను దూలములు కొనుటకై బొంబాయికి పంపితిమి. ఆయన పండిత రామభాయిగారి నెరిగిన స్నేహితుడైన వర్తకునియొద్దకు వెళ్లి కొనెను. ఆయన ఈమె విషయమై కొంత తక్కువధరకు ఇయ్య మనస్సు కలిగియుండెను, గనుక గార్డ్రిగారింతకుముందే పైకమంతయు చెల్లించియుండినను ఆ దూలములు పండిత రామభాయిగారికని తెలిసినవెంటనే బిల్లంతయు చెల్లించియుండినను పదియంతలు వెంటనే తగ్గించెను. కొంతమందికి బహు కొద్ది పైకముండినను దానిని ఇచ్చిరి. క్రొత్తగావచ్చిన విధవల పిల్లలకు భోజనముపెట్టినందుకు ఒక విధవకు మూడు రూపాయలు జీతము ఆమె తన మొదటినెల జీతము చెన్నరాజధానిలో కరువువల్ల బాధనొందుచున్నవారి కియ్యవుని వేడుకొనెను. ఒక బ్రాహ్మణవిధవ పండిత రామభాయియొద్దకు రాకముందు తన చెప్పులను చేతితో తాకనంతటి గర్వముగలదైయుండెను. ఆమె తోటను శుభ్రముగా కాపాడినందుకు తనకు వచ్చు మొదటినెల జీతము ఆ కరువుగల జనులకియ్య సమ్మతించెను. పిల్లలు కరువులోనుండువారికి పైకము సంపాదించి పంపుటకు శక్తిలేకపోయినను తమ భోజనమును తగ్గించుకొని పంపనైయుండిరి. మనుష్యులకోసము దేవుని ఎట్లు స్తోత్రింపచేయగలదో యీ క్రిందివాటివల్ల తెలిసికొనగలము. పండిత రామభాయి తన పనినారంభించినది మొదలు దానిగూర్చి వార్తాపత్రికలద్వార ఇతరులకు తెలియజేయుటకు పైకము చాలనందునను పెద్ద పట్టణములోనుండు వారికిగాక యితరులకు బహు కొద్దిగా తెలిసినందున ఆమె బడిని గూర్చి యేమియు అగుపడుట లేదు. అయినను ఆమెను గూర్చియు

ఆమె బడినిగూర్చియు పత్రికలు నింపబడియుండినవి. ఇండియా దేశమంతటనుండు మగవారు పండిత రామభాయినిగూర్చి విరోధముగా మాట్లాడినప్పుడు విధవలు వినిరి. ఆమె విధవల స్నేహితురాలని అవమానకరముగా చెప్పినది విధవలు విని సంతోషించిరి. పండిత రామభాయి విధవల కొరకబడి స్థాపించినదని నప్పుడు ఇతరులు కోపగించుకొనిరిగాని విధవలు దాని విని సంతోషించిరి. మాకొరకట్టి స్థలముంటే అక్కడికే పోవుటకు నాకు ఆశవున్నదని అనుకొనువారు.

ప్రతిదినము ఎక్కువమంది ప్రార్థనకు వచ్చినందుకు పండిత రామభాయి మిక్కిలి సంతోషించునది. యుక్తవయస్సుగల పిల్లలు ప్రభువుయందు నమ్మి బాప్తిస్మమొందిరి. మరికొందరు బాప్తిస్మము కోరిరిగాని వారి బంధువు లిష్టపడనందున వారికియ్యలేదు. మరికొంతమంది పండిత రామభాయి పైకములేకుండ ఇంత గొప్పపని జరిగించుటను వార్తాపత్రికలలోని తొందరల నన్నియు తప్పించుకొని దేవునివల్ల క్షేమముగా కాపాడబడుటను చూచి గ్రహించి క్రైస్తవమతమందు సత్యమున్నదని యొప్పుకొని నమ్మిరి. పండిత రామభాయి సయితము కొత్తపాఠములు దేవునియొద్దనుండి నేర్చుకొనుచుండెను. 1895 సంవత్సరమందు ఆమె వ్రాసిన పత్రికలందు ఆమె స్వంతతలంపులు బయలుపడుచున్నవి. పోయిన సంవత్సరము నేను అమెండస్మిత్ చరిత్రము చదివితిని. ఆమె అమెరికాలోని యొక దాసురాలు, తరువాత ఆమెకు విడుదల కలిగినది. ఆమె యేసునందు నమ్మినప్పుడు ఆమె గొప్ప శబ్దముతోను సంతోషముతో కేకవేసి నాకు రెండుసార్లు విడుదల కలిగినది; ఒకసారి శరీరదాసత్వమునుండియు మరి

యొకసారి పాపదాసత్వమునుండియు నని చెప్పెను. దేవుని స్తోత్రించుటకు నాకు హక్కువున్నది. మనుష్యుల యుద్దేశము లనే దాసత్వమునుండియు పాపదాస్యమునుండియు విడిపించబడితినని సాక్ష్యమిచ్చెను. నేనామె చరిత్రను చదివినప్పుడు ఆమె ఆత్మీయతలంపులు గ్రహించి నాకును ఈలాగు పరిశుద్ధాత్మరావలెనని తీర్మానించుకొంటిని. ఈ గొప్పదీవెన పొందుటకు నాయెదుటనున్న అభ్యంతరములను తీసివేసి మార్గము చూపించుమని దేవుని గట్టిగా అడిగితిని. గెల్సన్ గ్రగ్సన్ దొరగారు బొంబాయి పట్టణమందు ఈ విషయమునుగురించి కొన్ని ప్రసంగములు చేయునని యొక వార్తాపత్రికలో చదివి నేనుకూడ పోవలెనని తలంచితినిగాని బడి విడచిపోవుట చిన్నపని కాదు. ఆ దొరగారినిగూర్చి యింతకుముందు వినకపోయినను ఆయన ప్రసంగములు వినవలెనని గట్టిగా ఆశించితిని. ఈ సంగతి దేవుని కప్పగించి నేను నెమ్మదిగానుంటిని. బొంబాయిలోని ఒక స్త్రీ మరణదశలోనుండగా ఆమె కుమార్తె నన్ను బొంబాయికి రమ్మని పిలచినందున ఇది దేవుని పిలుపనుకొని నా ప్రార్థనకు ప్రతి జవాబని ఎంచిపోయి ఆయనగారి ప్రథమ ప్రసంగము వింటిని. మొదటి ప్రసంగముయొక్క మూలవాక్యము "నేను క్రీస్తుతో శిలువవేయబడియున్నాను" అనునది. నేనక్కడ మూడు దినములుండి ఆయన ప్రసంగము వింటిని. అవి నేను తెలుసుకొనవలెననియున్న విషయములే. ఏప్రిలు నెలలో ఆయన ప్రసంగము తిరిగి వింటిని. ఆయన పరిశుద్ధాత్మ నంగీకరించి నింపబడిన మనిషివలె ప్రసంగించెను. అప్పుడొక స్నేహితురాలు పరిశుద్ధాత్మ నాకు కావలెను అని మాట్లాడగా నది

దొరగారితో చెప్పెను. ఆయనను చాలా ప్రశ్నలడిగితిని. బైబిలువాక్యములతో నాకు ప్రత్యుత్తరములిచ్చెను. నేను పరిశుద్ధాత్మను పొందవలెనని ప్రార్థనచేసితిని. అయితే మరు నాటి సాయంకాలము పరిశుద్ధాత్మ నామీద వ్రాలెనని గ్రహించితిని. అప్పటినుండి నాకు చాలా మేలు కలిగెను. అందుకై దేవునికి కృతజ్ఞతగలదాననైయున్నాను.

నేను ఆఖరికూటమందు చాలా సంతోషించితిని. నాతో కూడ పదునైదుమంది పిల్లలు వచ్చిరి. వారు "యేసు నన్ను రక్షించెనని" ఒక కీర్తన పాడిరి. ఆ దినమందు వారు ఐహికబాధలను తొందరలను విడిచి దేవునియందు నమ్మి నిత్య జీవము పొందినందుకును దేవుడు వారిని నాకిచ్చినందుకును కృతజ్ఞతగలదాననై సంతోషించితిని. వీరు నా ఆత్మీయప్రకారమైన పిల్లలు. ఒకసారి పెందలకడ లేచి అడవియందలి సుందర స్థలమునకు పోతిమి. సూర్యుడు దానియందు ప్రకాశించుచుండెను. అప్పుడు నీతి సూర్యునిగురించి తలంచి నా జనులు తమ అంధకార హృదయములమీద పరలోకమహిమ ప్రకాశింపవలెనని యాశించితిని. ఆ సమయమందు నా హృదయము సంతోష సమాధానములతో నిండియుండెను. ఈ పదునైదుమంది రక్షింపబడినందుకు సంతోషించితిని. మరుసంవత్సరము వీరిని రెండంతలుగా చేయుమని ప్రార్థించితిని. అనగా 225 మంది కావలెనని నా కోరికయైయుండెను. అయినను ప్రతిది దీనికి విరోధముగా కనుబడెను. మొదట నా బడిలో 49 మంది యుండిరి. వీరిలో కొందరు సెలవుకాలమందు సెలవుపొందిరి. అప్పుడు నేను సందేహించి యంతమంది పిల్లలు నా బడిలోనుండుట అసాధ్యమా యని దేవుని నడిగితిని. అప్పుడు దేవుడు దీనిగూర్చి తేటగా తెలియపరచెను. ఇర్మీయా 32: 27. "ఇదిగో నేను సమస్తమైనవారికి దేవుడనైన యెహోవాను; నాకు అసాధ్యమైన దేదైన నున్నదా," ఇది దేవుని నమ్మనివారికిచ్చు గద్దింపుగానుండినను నా పనులకొరకై దేవుడు చేయబోవు గొప్ప వాగ్దానమును తెలుపునదైయుండెను. వీటిని నా దిన చర్యపుస్తకములో వ్రాసియుంచితిని. ఆ తేది తిరిగి రాక ముందే దేవుడీతలంపు నాలో పుట్టించెను. అప్పుడు పండిత రామభాయి తిరిగి పూనాకు పోయినప్పుడు దేవుడు తనలో పుట్టించిన తలంపులు వారికి తెలిపెను. ఇందునుగూర్చి ఆశగల వారు ప్రతి వుదయమున నా పడకగదికి రావలెనని చెప్పెను. అట్లు ఆరునెలలవరకు ప్రార్థనలు జరిగించితిమి. దేవుని కృపాసనముయెదుట వాగ్దానము వెనుక వాగ్దానము నుంచుచు ప్రార్థించితిమి. అట్టి యొక ప్రార్థన సభయందు ఉపాధ్యాయులును విద్యార్థులును దేవుని గొప్పవాటిని అడుగుటకు నేర్చుకొనిరి. దేవుడు ప్రార్థనలకు జవాబులును వాగ్దత్తములకు నెరవేర్పులును కలిగించినందుకు వందనములు చెల్లించితిమి.

X. అధ్యాయము.

కరువుకాలము.

"కాబట్టి మీరు విస్తారముగా తిని తృప్తిపొంది మీ కొరకు ఇంత వింతగా జరిగించిన మీ దేవుడైన యెహోవా

నామమును స్తుతింతురుగాక. మరియు నా జనులు ఎన్నటికిని సిగ్గుపొందరు." యోవేలు 2: 26.

"యెహోవా మిమ్మును మీ పిల్లలను బహుగా విస్తరింపజేయును." కీర్తన 115: 14. పండిత రామభాయి పనికి దేవుడు 1892 సంవత్సరములో ననుగ్రహించిన వాగ్దాన మిదియే. దీనిని ఆమె యెరుగకున్నను ఈ వాగ్దానము ఆమెకియ్యబడెనని గ్రహించి నమ్మెను. దీని తరువాతి అధ్యాయములందు యీ వాగ్దత్తము ఎంత నిశ్చయముగా నెరవేర్పు నొందినదిని పండిత రామభాయియొక్క పెద్ద కుటుంబమునకుగల యక్కరలన్నియు ఎట్లు అనుగ్రహించినదిని దీని చదువువారు చూడగలరు. 1896 సంవత్సరాంతమున ఈ పనికంటె గొప్పపనికి దేవుడు తనను పిలచినట్లు నమ్మెను. 1897 సంవత్సరములో ఆమె వ్రాసిన మాటలు మిక్కిలి మంచివి.

"మధ్య హిందూస్థానములోని జనులకు కలిగిన కరువును గూర్చి నాలుగు నెలల క్రిందట వింటిమి. వారినిగూర్చి దుఃఖించితిని. నీవు ఇక్కడనే యుంటే మంచిది. నీ సమీపమందున్న పనులు మొట్టమొదట చేయవలెనని యొక ఐహికతలంపు కలిగెను. నీకు పైకములేదు బలము చాలదు. అక్కడివారికి సహాయమిచ్చేపని నీది కాదనెను. నీ చేతులలో చాలా పని యిక్కడనే కలదు. వేలకొలదిమంది యక్కడ చనిపోవుచుండుట నిజమే గాని ద్రవ్యములేని బలహీన విధవలైన నీవు వారికొరకేమి చేయగలవు? వారికి సహాయమిచ్చుటకు రాజ్యాధికారులు దయారసహృదయులై ద్రవ్యమియ్య కష్టపడుచున్నారు. నీవు ఇకనేమి చేయగలవు? అను ప్రశ్నలు నన్ను శోధించుచుండెను. అయినను నాలోని యాత్మ వీటిని నాలో ఆర్పివేయ నుద్దేశించుగాని దేవుడు మరి యెక్కువ శబ్దముతో పలికెను. "ఐగుప్తు దేశమందు నీవు దాసుడవైయున్నావు, నీ దేవుడైన యెహోవా నిన్ను విమోచనచేసెను" అని జ్ఞాపకమునకు వచ్చెను. ఈ పనికొరకు ఈ రాజ్యమునకు నిన్ను పిలిచినానని నీకు తెలియదా యను వాక్యములచేత దేవుడు నాతో మాట్లాడెను. అప్పుడు నేనూరకుండలేక మధ్య ఇండియాలోనికి వెళ్లి యొక నెల రోజులుంటిని. పునహాలోని అనాధశాలలోని పిల్లల బడికొరకు పిల్లలను తెప్పించగలననుకొని రాజపుతానాలోని డ్రైనర్ దొరసానమ్మగారు నాతోకూడ కొంతదూరము వచ్చెను. మొట్టమొదట సాహగ్పురర్ అను పట్టణమునకు పోయి పని ఆరంభించితిమి. సర్కారువారి సెలవులేక చిన్నపిల్లలను మా బడికి తీసికొనకూడదనిరి. అందువలన మొట్టమొదట వైద్యశాలలోని అధికారినిని దిక్కుమాలినవారిని కాపాడుటకై కట్టబడిన యింటి పెద్దను చూచి వారి సెలవుపొందుట అగత్యమైయుండెను. చాలా పెందలకడ లేచి ఆసుపత్రికి వెళ్లినను వైద్యులింకా రానందున అక్కడ ముగ్గురు మనుష్యులు ఆకలిచేత సొక్కి చిక్కియుండుట చూచితిమి. వారి ఘోరస్థితి యీ దినమువరకు నేను మరువజాలకయున్నాను. వీరి తలిదండ్రులు కొద్దికాలము క్రిందటనే చనిపోయి యుండిరి. వీరిలోని పెద్దపిల్లకు ఏడు సంవత్సరములు, రెండవ కుమారునికి అయిదు సంవత్సరములు, మూడవ కుమారునికి మూడు సంవత్సరములు; ఆ యాడపిల్లమీద కొన్ని చినిగిన పాతబట్టలుండెను, గాని మగపిల్లలిద్దరికి బట్టలే లేవు. వారి ముఖములు ముసలివాని ముఖములవలె నుండెను. మరణ

ముఖములు కలిగియుండిరి. చిక్కిపోయినందున వారి కిట్టి వికార రూపములు కలిగినవి. వారి రూపమును చూచి వారి కష్ట శ్రమలను గ్రహింపగలిగియున్నాము. వారు భోజనము కొరకు ఏడ్చుచుండిరిగాని మాయొద్ద లేనందున వారికియ్యలేక పోతిమి. చిన్నపిల్లవానికి కండ్లు కలగియుండెను. కన్నులు తెరవ లేకపోయెను. విరోచనములగుచుండెను గనుక ఏడ్చుచుండెను. ఒక బండి తన వీపుమీద పారినందున నొప్పియు బలహీనతయు కలిగియుండెను. ఎవరును ఆయనను పరామర్శింపలేదు. అతడు ఏడ్చుచుండెను గాని కన్నులనుండి నీళ్లు రాలేదు. ఆ పిల్లలు ఆ వైద్యశాల యెదుటనుండినప్పుడు వారి నెనరును కనికరించలేదు. సర్కారువారియొద్దనుండి సెలవుపొందువరకు వారినెవరును తాకకూడదని విని భయపడితిమి. వారిని చూచినప్పుడు నాకు కలిగిన దుఃఖము మాటలతో చెప్ప వీలులేకుండెను. నేను అనాథశాలకు వెళ్లినప్పుడు ఎవరును నాకు కనుపడలేదుగాని చుట్టునుండు ఆవరణము వెలుపటితోపులో కాయలావలన చిక్కిపోయి చలిచేత దగ్గర దగ్గర కుప్పలు కుప్పలుగా పండుకొని యుండిరి. చాలామంది రోగముచేత బాధపడుచు ఆ మైలస్థల మందు పండుకొనియుండిరి. కొంతమందికి చినిగిపోయిన మైల బట్టలుండెను. కొందరికి బొత్తుగా లేవు. ముసలివారు పడుచు వారు, స్త్రీలు పిల్లలు అందరు కాయలాపడిరి. కొంతమందికి కుష్ఠ రోగము, మరికొందరి చెప్పజాలని కాయలాలు కలిగియుండిరి. దుర్మార్గులైన పురుషులు దుర్నీతిగల స్త్రీలు, పవిత్రమైన పిల్లలు యౌవనస్థులుండిరి. వారు రాత్రులందు చెట్లకింద పరుండుచు

పేలాలపిండి తినుచుండిరి. తలిదండ్రులులేని పిల్లలు స్వంతముగా వంటచేసికొనలేక యితరుల చేతికియ్యగా వారు కొంత తినుచుండిరి.

పేదవారియొక్క దయగల హృదయములు చెడెను. చిన్న పిల్లలందు దయచూపింపరైరి. తలిదండ్రులు తమ స్వంతబిడ్డల భోజనము తినిరి. తల్లులకంటె పిల్లలు చాలా చిక్కిపోయి యుండినను పిల్లల అన్నము చింతలేక తినిరి. ఆ తలిదండ్రులు తమ పిల్లలను ఒక రూపాయకుగాని కొన్ని అణాలకుగాని అమ్మి కొని బ్రతుకుచుండిరి. ఈ అనాథశాలకు వచ్చిన దిక్కులేని పిల్లలు పందులంత మురికిగానుండిరి. చిన్నపిల్లలైనను పెద్దవారైన స్త్రీలైనను దిగంబరులుగానుండిరి. కొందరికి చినిగినబట్టలు కలిగియుండినను వారి బట్టలగుండా వారి చిక్కిపోయిన శరీరము లగుపడుచుండెను. మరణమునకు సిద్ధపడిన స్థితిలోనున్న వీరి ఘోరమైన స్థితిని నేనెప్పుడును మరువలేను. ఇక్కడ సయితము సైతాను తన నిత్యమైన పనిని జరిగించుచున్నాడు. ఆడ పిల్లలు అక్కడ నుండుట మిక్కిలి అపాయకరముగానుండెను. చావనైయున్న యనేకులను కాపాడుటకై రాజ్యాధికారులు తమ శక్తికొలది ప్రయత్నములు చేయుచున్నారు. కొద్దిమంది వల్ల అక్కడ చాలాపని జరుగుచున్నది. వారు లేనిసమయమున అక్కడ యేమి జరుగునో వారికి తెలియదు. దుర్మార్గులైన పురుషులు పడుచు స్త్రీలకొరకును ఆడపిల్లలకొరకును అంతటా వెదకుచు భోజనమునుగాని మిఠాయినిగాని యిచ్చి సౌఖ్యమైన స్థలములకు తీసికొనిపోదుమని చెప్పి బలవంతముగా తీసికొని పోదురు. పనికొరకును భోజనముకొరకును వారిని వెదకుటకు

పోయినప్పుడు బిడ్డలుగల విధవలును, విడువబడిన భార్యలును అనేకులు మోసపరచబడియుందురు. అధికారుల క్రిందికి రాక ముందు వారి కిట్టి యన్యాయము కలుగుచుండెను. దేవుని శిక్షకు దుర్మార్గులు భయపడరు. కరువు కాయిలా యీ రెంటి ఘోరస్థితికి సహా దుర్మార్గులు మిక్కిలి పాపిష్ఠులై యుండిరి. జనులు తమ కుటుంబములను విడిచి భోజనవిషయము ఇక్కడక్కడ తిరుగవలసి వచ్చినందున దుర్మార్గులు వారికొరకు కని పెట్టియుండి వారిని మోసముచేయుచుండిరి.

నాయొద్ద పనిచేయుచుండు నొకడొకనాడు వీధిలో పోవుచుండగా పన్నెండు సంవత్సరముల యీడుగల యొకడు దోవ ప్రక్కను కూర్చుండి నాయొద్దకు వచ్చుటకు నీకు మనస్సుగలదా యని యడిగెను. అందుకాపిల్ల, నా యక్క వస్తే నేను వస్తానని. ఇంతలో వాని యక్క వచ్చెను. అప్పుడామె మా తండ్రి మూడువారముల క్రిందట చనిపోయెను. దిక్కులేనివారమై యున్నాము. ఎట్లు బ్రతుకవలెనో తెలియదు. చిన్నపిల్లలను చేర్చుకొను ఒక యిల్లు కలదట, అక్కడొక స్త్రీ అందరిని చేర్చుకొనుచున్నదట. ఆమె యెక్కడ కలదని యడిగెను. నన్ను గూర్చి వారడుగుచున్నారని తెలిసికొని వారిని నాయొద్దకు తీసికొనివచ్చెను. వారు నాయొద్ద ఉండగోరి పదునాలుగు సంవత్సరముల యీడుగల ఆడపిల్ల కన్నీళ్లతో నన్నుచూచి యిట్టి దయగల బడిని మేముకూడ వెదకుచున్నాము. అయితే మమ్మును చెడిపోనియ్యకూడదని దుఃఖముతో వేడుకొనెను. ఎందుకనగా వారి తండ్రి చనిపోయినవెనుక దుర్మార్గులు కొందరు మోసము చేయ యత్నించియుండిరి. వీరు మాతో మాట్లాడుచుండగా

ఆరుగురు దుష్టులు దగ్గర నిలచియుండి వారిని భయపెట్ట యత్నించిరి. ఘోరమరణమందున్న వీరి ప్రాణములను దేవుడు తప్పించి కాపాడెను గనుక వారు నాయొద్ద క్షేమముగా నున్నారు. అట్టి సహాయము వారికి దొరుకనియెడల నేడు వారెట్లుందురో యెన్నాళ్లు దుర్మార్గులనుండి తప్పించుకొనగలరు? సర్కారువారి అధికారముక్రింద నుండి యుండనియెడల వారికీక్షేమము దొరకదు. ఇట్టివారిని దేవుడు కాపాడి సహాయమిచ్చుగాక.

వారి స్థితిని చూచినప్పుడు 22 సం॥ల క్రిందట నాకు కలిగిన దౌర్భాగ్యస్థితి నాకు జ్ఞాపకమునకు వచ్చెను. మేము అట్టి స్థలములకు వచ్చినప్పుడు దేవుడు మమ్ము నక్కడికి పోనియ్యనందుకు ఆయనకు స్తోత్రము. 20 సం॥ల వయస్సుగల నా ప్రియ అక్కను, 18 సం॥ల వయస్సుగల నన్నును తొందరగా మోసపరచియుందురు. కరువువల్లను ఆకలిచేతను పస్తుపడియుండి చావ సిద్ధమైయున్న ఆడపిల్లలలో చాలామంది సైతానును ఎదిరించలేరు. నేరములేని పిల్లలమై యుండునట్లు దేవుడు మమ్మును కాపాడినందుకు ఆయనకు స్తోత్రము. జీవితకాలమంతయు ఒళ్లు చెడిపోయిన చాలామంది చిన్నపిల్లలను చూచుట చాలా దుఃఖకరమైన సంగతి. కొంతమంది చిన్నపిల్లలు పిశాచములవలె తిరుగుచు తమ మంచిపేరును పోగొట్టుకొనిరి. వారియందు ఎంతో అబద్ధములు, దొంగతనములు, మైలమాటలు కలవు. వారిని చూచినప్పుడెల్లా దేవునితో "ఓ దేవుడా నా జనమును నాశనమునుంచి రక్షించుము. సహాయము దయచేయుము. నా జనులు పాపములందు మునిగిపోవుచున్నారు. వారిని రక్షించుమని" మహావ్యాకులకరమైన ప్రార్థన దేవునికి చెప్పితిని.

ఇండియా దేశములోయుండు పాపములన్నియు తుడుచుటకై గొప్ప ప్రవాహము మాత్రము అగత్యమనుకొంటిని. మా తండ్రి యొక్క కనికరమును దీర్ఘశాంతమునుగూర్చి తలంచి మిక్కిలి యాశ్చర్యపడుచున్నాను. అక్కడనే మూడువందల చిన్న పిల్లలను రక్షించవచ్చుననే తలంపు దేవుడు నా హృదయములో లోతుగా నాటెను. యాబైమందికి భోజనమిచ్చుటకు అమెరికా దేశమునుంచివచ్చిన పైకము ఎక్కువయ్యెను. ఈ మూడు వందలమందిని ఎట్లు పోషించగలవని చాలామంది స్నేహితులు నన్నడిగిరి. నాకు తెలియదుగాని నాయొక్క అక్కరలనుగూర్చి దేవునికి తెలుసును. యోవేలు 2: 2—6-లో వ్రాయబడి యున్నది.

1887 సం॥ మేనెలలో పండిత రామభాయి వ్రాసిన జాబులో మధ్య ఇండియాకు రెండవసారి పోవడమునుగూర్చి యున్నది. ఆరంభమందు ఆమెకు కొన్నిరూపాయలు మాత్రముండినను ఆమె మొదటి ప్రయాణముకొరకు దేవుడు దయతో చాలినంత డబ్బు పంపించెను. ఆశ్చర్యమైనరీతిగా నన్నెరుగనివారు సహాయమిచ్చిరి. మిషనెరివారు మాత్రముకాక, సీమ దేశస్థులును సహాయమిచ్చిరి. కీర్త. 81: 10 చదువండి. అవి నా కొరకు నెరవేర్చబడినవి. రెండవ ప్రయాణమందుకూడా దేవుడు కాపాడి ప్రతి యక్కరకు కావలసిన సహాయము దయచేసి చాలామంది చిన్న పిల్లలను రక్షించెను. ఆమె వ్రాసినదేమనగా—మేము ఎడ్లబండిమీద ప్రయాణముచేయుచు మధ్య రాత్రిలో అడవిలోని యొక దోవదగ్గర విశ్రాంతికై యొక ఘంట ఆగితిమి. అప్పుడు ఆకలిగొనిన యొక తోడేలు మా బండి

దగ్గరకు వచ్చెను. ఆ సమయములో ఇద్దరు పిల్లలు మాయొద్దకు వచ్చిరి. వారిలో నొక పిల్లకు 8 సంవత్సరములు, మరియొక పిల్లకు 9 సంవత్సరముల వయస్సుండెను. వారిని కాపాడు మనుష్యులు ఎవ్వరులేరు, వారి తల్లిదండ్రులు చనిపోయిరి. వారిలో నొక పిల్లది బ్రాహ్మణకులము, మరియొక పిల్లది చామర్ వారి కులము. వారు ఆకలిచేత బాధపడుచు భోజనము వెతుకుచుండిరి. నాతోకూడా వచ్చుటకు వారికి ఆశయుండెను. వారికి భోజనము నిచ్చుటకు కృపగల పరలోకపు తండ్రి నన్ను ఆ చోటుకు పంపకపోయినట్టయిన ఆ తోడేలు వారిని తినివేసియుండును. అయితే ఆ సమయమునకు దేవుడు నన్ను ఆ అడవిచోటికి పంపినందువల్ల మరణమునుంచి వారిని రక్షించినందులకు నా దేవునికి నింక వందనములు, నాకు ఆనందము. రెండు రాత్రిళ్లును రెండు పగలులును ఎడ్లబండియందు కూర్చుండి కష్టముగల ప్రయాణముచేసి హిన్‌నదికి చేరితిమి. ఇది జబ్బల్‌నుంచి యిరువదిమూడు మైళ్లు యుండెను.

అక్కడనే నేను దిగి స్నానముచేసి మా దగ్గరయున్న భోజనము తిని నదిలోని చల్లనినీళ్లు త్రాగి విశ్రాంతిపొందితిమి. తుదకు నాయొద్దయున్న చిక్కిపోయిన చిన్నపిల్ల ఆమెకిచ్చిన భాగమును తిని తృప్తిపొందక యక్కడ దగ్గరయున్న పొలములోనికి పోయి కొంచెము గింజలను తినెను. ఆమె వెంబడి యింక చాలామంది పోయి తినవలెననుకొనుచుండిరి. అప్పుడు వారు వాటిని దొంగిలించుచున్నారని నేను చూచి ఆ మొదటి పిల్లను గద్దించి, ఆ పొలముయొక్క యజమానుని యొద్దకు పోయి క్షమాపణ అడగవలయునని చెప్పితిని. ఆమె ఆ

లాగు క్షమాపణ అడిగినదిగాని మాయొద్దకు వచ్చి కోపపడి నా దగ్గర నుండకుండ వెళ్లిపోయెను. మరియొక మనిషి ఆమెకొరకు త్వరగా పోయి యామెను మళ్లీ మాయొద్దకు తీసికొనివచ్చెను. అప్పుడు నేను ఆమెతో నీవు రహస్యముగా వెళ్లనక్కరలేదు. నీకు సెలవు ఇవ్వబడినది. ఎందుకనగా దొంగతనము చేయువారిని నాయొద్ద యెంతమాత్రముండనివ్వను. స్త్రీలుగాని చిన్నపిల్లలుగాని దొంగపని చేసినయెడల ఆ మంచి మనసులేనివారిని వెలపటికి వెళ్లగొట్టుతాననెను. అందుకు ఆమె నాకు ఇష్టము లేదు పోతాననెనుగాని ఆమె యేడ్చి నన్ను క్షమాపణ అడిగెనుగాని నా మంచి కుటుంబములో నుండుటకు తగిన పిల్లకాదేమో యనుకొని నిన్ను చేర్చుకొనలేనంటిని. ఆమెకు ఇంక కోపముగల ముఖమున్నందునను అటువంటి కృతజ్ఞతలేని పిల్లను వారి మధ్య నుండకుండునట్లు మా దగ్గరనుంచి పంపితిని. ఆ సాయంత్రము అయిదు ఘంటలకు మళ్లీ ప్రయాణము మీద పోయియుండెను. ఏడు ఎద్దులబండ్లు మాయొద్ద నుండెను. అడవిప్రదేశమును చూచేటందుకుగాను నా బండిని ఆఖరున ఉంచితిని. నేను పొరపాటుచేసితిని, అయితే ఇప్పుడు నీ క్షమాపణ కోరుచున్నాను అని కొన్నిమాటలు నాతో ఆ తప్పుచేసిన పిల్ల చెప్పెను. ఆమె నిజముగా హృదయముతో మాట్లాడదనుకొని నేను ఆ పిల్లను వద్దని చెప్పితిని. అందుకు ఆ పిల్ల అమ్మా నీవు బండిమీద కూర్చుండనియ్యనియెడల నీ వెంబడి నడిచియయినా వస్తానని చెప్పెను. అందుకు నేను ఆ మాట నిజమో అబద్ధమో తెలిసికొనుటకు సరే నడిచిరావచ్చునని చెప్పితిని. అప్పుడు ఆ పిల్ల కొన్ని అడు

గులు నడిచి బలము చాలదని చూచి యొక రాతిమీద మౌనముగా కూర్చుండి లేవకుండెను. నేను నా బండిని తోలు మనిషితో తిన్నగా పొమ్మని చెప్పితిని. ఎందుకంటే ఆ పిల్ల యేలాగయినను లేచి ఆశతో నా వెంబడి వచ్చునని నిరీక్షించి యాలాగు చెప్పితిని. ఎంతసేపు నిదానించినప్పటికి ఆమె లేవక, అట్లానే కూర్చుండియుండెను. కొంతమంది బాటసారులు ఆ పిల్లదగ్గర నిలిచి మాట్లాడిరిగాని ఆమె లేవకపోయినందున వారు ఆమెను లక్ష్యపెట్టక విడిచిపోయిరి.

కఠినచిత్తురాలనైన సామాన్యురాలనై యుండినందున ఆమెను ప్రేమించుటలేదని ఆమె అనుకొనెను కాబోలు. నా యొద్దకు వచ్చుటకు ఆమెకు ఇష్టములేదేమో. చీకటి సమీపమైయుండి ఆకాశమందు చాలా మబ్బులుగా నున్నందున వర్షము కురియునని నమ్మియుంటిమి. ఆ దౌర్భాగ్యస్థితియందు సహాయములేక దిక్కులేని యీ చిన్నపిల్లను అక్కడ నుంచుటయెట్లు? ఆ దుఃఖకరమైన స్థితిని తలపోసి యింక రవంత దూరమైనను పోనని చెప్పి బండి నిలిపితిని. నా హృదయము మండి నాకొరకు దయగల గొప్ప దేవుడు చూపించిన గొప్ప ప్రేమను గూర్చి ఆలోచనచేసితిని. పరమతండ్రికి విరోధముగాచేసి యెన్నోసార్లు నా స్వంత యిష్టప్రకారము చేసినను—కృపగల పరమ తండ్రి మళ్లీ నన్ను పిలిచి క్షమించెను.

"మంచిదికాని మార్గమున తిరుగబడి తన ఆలోచనలో నడుచుచుండువారివైపు దినమంతయు నా చేతులు చాపితిని." యెషయా 65: 2.

యిశ్రాయేలీయులనుగూర్చి యెట్లు నిజమున్నదో ఆలాగే నన్ను గూర్చి నిజముగానున్నది.

"వెనుకకు జారిన కుమారీ!" నీ లోవయందు అనగా ప్రవహించు నీ లోవయందు నీవు అతిశయపడనేల? అని యెన్నోసార్లు నా ప్రియమైన తండ్రి నాకు వినిపించెను. యిర్మీయా 49: 4.

ఆ యడవి స్థలమందు దేవుడు ఒక మంచి కనికరముగల పాఠమును నాకు నేర్పించెను కాబట్టి తన ప్రేమ కొంచెము బైలుపర్చబడినది.

ఏలాగనగా. రోమే 5: 8. "అయితే దేవుడు తన ప్రేమను మనకు వెల్లడిచేయుచున్నాడు; ఏలాగనగా మనము ఇంక పాపులమైనప్పుడు క్రీస్తు మనకొరకు చనిపోయెను" అనునది మూలవాక్యముగా ఎత్తుకొని ఆ దిక్కుమాలిన పిల్లవలె నేను ఉన్నప్పుడు నన్ను ప్రేమించి, నన్ను అంగీకరించినలాగున నేను ఆ పిల్లను ప్రేమించవద్దా?

నేను మౌనముగా కొంచెముసేపు కూర్చుండి ఆ పిల్లను పిలిచి చేసైగతో రమ్మని చెప్పితిని. తత్క్షణమే ఆమె లేచి నా యొద్దకు పరుగెత్తివచ్చెను. ఆమెయొక్క నిరీక్షణలేని ముఖము నకు బదులు క్రొత్త జీవముగల ముఖముగుపడెను. ఆమె నాయొక్క కుటుంబములో తిరిగి చేరినందుకు నాకు చాలా తృప్తిగా నుండెను. ఈ గిర్జ అను పిల్ల బాగా చదువుచుండెను. మంచి మనస్సుకూడా కలిగెను.

1899 సంవత్సరమందు మార్చినెలలో పండిత రామభాయి ఈ దిగువయుండు రిపోర్టు ఇచ్చెను.



6. సహాయము చేయు ప్రియలైన విధవలలో నొకరు.

కొన్ని నెలలవరకు ఇక్కడక్కడ తిరుగుచు వాంతి భ్రాంతి పూనాలో నున్నందుచేత. మధ్య ఇండియానుండి వచ్చిన చిన్నపిల్లలను పూనానుండి ముప్పదినాలుగు మైళ్లలో నున్న కెడ్గాన్‌లోని శారదా సౌధములో వారిని ఉంచితిని. ఈ చిక్కిపోయిన చిన్నపిల్లలకు ఆ కాయల తొందరగా వచ్చునని భయపడి నలభైయెనిమిది గంటలలోపల పూనానుంచి వారిని తీసివేయవలయునని సర్కారువారు ఆజ్ఞయిచ్చిరి.

నాలుగు సంవత్సరములక్రిందట కెడ్గాన్‌స్టేషన్‌దగ్గర నున్న నూరుకానిల భూమిని కొనవలయునను తలంపు దేవుడు ఇచ్చినందుకు నేను గ్రహించక కొన్నాను. ఈ పనికిరాని స్థలమునుంచి దేవుడు ఈ గొప్ప ఫలితమును తేగలడని యామె యనుకొనలేదు. ఈ భూమి బలపర్చుట నిష్ప్రయోజనమని మనుష్యులబుద్ధికి తోచెను. ఆ భూమి బలపర్చుటకు ఎంతమాత్రము నీళ్లులేవు. ఒక చిన్న పచ్చనిచెట్టుగాని పువ్వుగాని అక్కడగాని యా భూమి సమీపమునగాని లేకుండెను. మూడుసంవత్సరములు కరవుకలిగి యిండియాదేశమందున్న బాధలన్నియు అక్కడికే వచ్చెను. అయినను మన ప్రభువు మనలను మరువలేదు. ఈ దున్నని భూమిమీద మూడు బావులను కట్టుటకై అమెరికాదేశమునుంచి తెలియని పైకమువచ్చెను. వీటిలో రెండు బావులకు ఊటలుండెను. చాలామంది ముసలిపురుషులును విధవస్త్రీలును ప్రతిరోజు బ్రతికిరి. అక్కడికి ఆ దిక్కుమాలిన పిల్లలను తెచ్చినప్పుడు వారికి మండుచున్న గొప్ప యెండనుండి తప్పించుకొనునట్లు ఒక చెట్టుగాని, నీడగాని, ఏమియు లేదు. అందువల్ల ఎండదెబ్బయు, జ్వరమును, ఎర్రని

కన్నులును విస్తారముగా కలిగెను. పాకలు, గుఱ్ఱములకొరకు తగినవి కావుగాని, పిల్లలు వీటియందే కాపురముండుట అగత్యమై యుండెను. రాత్రి పండుకొనునప్పుడు, పాములు వారి దేహములమీద ప్రాకెను. లెక్కలేని తేళ్లు, కాళ్లజెఱ్ఱులు, సాలెపురుగులు ఇటువంటి విషజంతువులు పిల్లల బట్టలందు చాల సార్లు కనుపడినవి. కొంతమంది పిల్లలను అవి కుట్టుచుండెను. తల్లిదండ్రులయొక్క సహాయములేని పిల్లయొక్క పరమతండ్రి యొక్కువ హానిరాకుండునట్లు వారిని లక్ష్యపెట్టెను.

తొందరగా ఇండ్లు కట్టబడినవి. దేవుని సేవకు ఆ క్రొత్తయిల్లు 1898 సంవత్సరము 24-వ తేది సెప్టంబరు నెలన సమర్పించితిమి. ఆ యింటిపేరు ముక్తి అనగా రక్షణ. యెషయా 60: 18. "నీ దేశము బలత్కారము. నీ పొలిమేరల మధ్యను పాడైనను నాశనమైనను వినబడదు. అప్పుడు నీవు నీ గోడలకు రక్షణ అనియు నీ ద్వారబంధములకు స్తోత్రమనియు పేళ్లుపెట్టుదువు." అప్పుడు గోడలయొక్క వాకిలిముందుగా దేవునికి స్తోత్రము వ్రాయబడియున్నది యెందుకనగా స్తోత్రింపదగినదే.

ఇదేజాబునందు పండిత రామభాయి వ్రాసినదేమన, రావలసినపైకము ఎక్కడనుంచి వచ్చుచున్నదో తెలియనందున, దేవుడు చేయుమని చెప్పినందుకు ఈ కరవుకాలమందు తల్లిదండ్రులులేని చిన్న పిల్లలకొరకు ఈ బడి స్థాపించబడియున్నది. బాకిచేయకను, ఆకలిగొనకనున్నందుకు దేవునికి స్తోత్రము చెల్లించి తన స్నేహముకొరకు స్తోత్రించవలెను. ముక్తి బడిలోని లెక్కలన్ని యీ రోజుకు క్షమించబడియున్నవి. పడకగదులు నానావిధములైన పనులుచేర్చు ఇల్లు. దేవుడు మన యక్కర

లనుగూర్చి మరిచిపోవడములేదు. భోజనము చాలదుగాని ముతక పిండిమాత్రమే. ఆడపిల్ల గోధుమగింజలను, బియ్యమును కొనుటకు చాలినంత పైకము లేదు. పైకము మా దగ్గర లేనందున, చాలా తక్కువభోజనము తినినందువల్ల మాకు బాకీలు కాకపోయెను. అప్పుడప్పుడు పిల్లలు ఇట్లు కష్టముతో బ్రతికినందున, వారికది శిక్షగానుండెను. మేము మా శరీరయక్కరలు మాత్రముకాక మా యాత్మీయమయిన అక్కరలును అనుగ్రహించిరి. ఇటువంటి కష్టకాలము వచ్చినందులకు దేవునికి వందనములు చెల్లించుచున్నాము. "ప్రతిరోజు మా దినాహారము దయచేయుము"ని దేవుని అడుగుటయు ఆయనయొక్క ప్రియమైన చేతినుండి పొందుటయు వివరించుటకు శక్యముకాదు. ఈ లోకములోని ద్రవ్యమంతటికి బదులుగా ఎవరైనను వారి విశ్వాస బ్రదుకును ఇవ్వరు.

దేవుడు పైకము పంపనప్పుడు వడ్లవారిని శిల్పికారులను అప్పుడప్పుడు నిలుపుట అగత్యమాయెను. దేవుడు తప్ప మరి యెవ్వరియొద్దనుంచియైనను సహాయమును పొందలేమని తెలుసుకొని దేవుని సహాయముకొరకు వందనములు ప్రతిదినము చెల్లించుచున్నాము. తల్లిదండ్రులు విడిచిపెట్టిరని విని జవాబులు ఇచ్చు జీవముగల దేవుడు మనకు నిజముగా నున్నాడని మన యిండ్లను కట్టుచుండు అన్యులకు సహా తెలియచేయబడినది.

జనువరి 189[illegible] సంవత్సరము పండిత రామభాయి అమెరికాదేశమును దర్శించుటకై యిండియాదేశమునుండి పోయినది. ఆమె పోయినతరువాత అమెరికాదేశస్త్రీల హెబ్రో మిశమ్మ

ఆమెకు బదులుగా ముక్తి బడియందు తల్లిగానుండెను. మిస్ హోవార్ శారదా సాధము అను బడిమీద అధికారిగానుండెను. ముక్తిపనికి దేవుడు నన్ను ఎట్లు నడిపించెనో హెబ్రో మిశమ్మ ఈ దిగువరీతిగా చెప్పినది. 1897 సంవత్సరముయందు పండిత రామభాయి పనిచేసినవారికొరకు ముఖ్య ప్రార్థనచేసెను. సీమదేశములో బ్రిష్టన్ పట్టణమందు జార్జి ముల్లెర్ తన తల్లిదండ్రులులేని పిల్లలకొరకు విశ్వాసముచేతనే తన పనిని ఆరంభించినప్పుడు సీమదేశ క్రైస్తవులే ఆయనకు చాలా సహాయమిచ్చిరిగాని, పండిత రామభాయి తల్లిదండ్రులులేని పిల్లలకొరకు స్థాపించినప్పుడు అట్లు సహాయముచేయువారు ఈ దేశమందు లేకపోయినను పైకముకొరకు చాలాసార్లు ప్రార్థనతోను ఉపవాసముతోను ఉండెను. ఇంకా తల్లిదండ్రులులేని పిల్లలను సంపాదించుటకు చాలాసార్లు ఆమె దూరముగా పోవలెను. పనిచేసినవారు ఆమెయొద్ద లేక 24 గురు విధవలను నా దగ్గరకు పంపెను. వారు బడి ఆరంభించి వర్తకము, కుట్టుపని, నేతపనిని నేర్చుకొనిరి. నేను బైబిల్ స్త్రీని, లేక మిషనెరి మిశమ్మను వానకాలమందు నా దగ్గరయున్నవారితో బైబిల్ చదువుటకు ప్రార్థించుటకు పిలిచితిని. అక్టోబర్ మొదటితేదిన దినమంతయు ప్రార్థనచేయుటకు తీర్మానించితిమి. నాలుగుగంటలు మేలుకొని గెద్దయకు పోవలెనని తలంపు దేవుడు నాకిచ్చినాడని నమ్మితిని. మనలోపలనున్న చిన్న ఆత్మ శబ్దమునకు లోబడకపోతే దేవుడు నన్ను బాగా ఉపయోగించడని కెడ్గానుకు పోతిని. నేను అక్కడ చేరినప్పుడు పరిశుద్ధాత్మవల్ల నడిపింపబడి అలహాబాదునకు పోయెను. 500 మైళ్ల దూరము ప్రయాణముమీద పోయెను. 15 మొదలు 20-ది

సంవత్సరముల వయస్సుగల స్త్రీలు చిన్నచాపల యిండ్లయందుండిరి. చాలామందికి యింకా ఇండ్లు కట్టబడియుండలేదు. వీరిలో ముగ్గురుమాత్రమే క్రైస్తవులు. యేసుయందు నమ్మకముంచుటనగా ఏమిటో పసిపిల్లలయినవారికి తెలియదు. చాలామట్టుకు పండిత రామభాయి పనులమీద పోవలసివచ్చినందున సహాయము చేయువారులేక నన్ను పంపియున్నాడని గట్టిగా నమ్మియున్నాను.

ఆదివారము ప్రొద్దున నేను లేచినప్పుడు నా గది దేవుని సన్నిధితో నింపబడియున్నందున నేను మానముగా నుండవలసియున్నాను. నా రక్షకుడు మనువులుచేయు కన్నులుచూచి కెడ్గానులో కాపరిలేని గొర్రెలను మేపుతావా అని అడిగినట్లు నేను నా మిషనెరికూటమును ప్రస్తుతమునయుండు పనిని ప్రేమించుచున్నప్పటికి దేవుడైన రక్షకుని నెదిరించలేకయున్నను పండిత రామభాయి నాకొరకు కనిపెట్టుచున్నదని నాకు ఎంతమాత్రము తెలియదు. సోమవారము అక్కడ చేరినప్పుడు హోవార్ మిశమ్మగారితో చెప్పితిని. ఆమె కన్నీరు చెంపలమీద కారుచు చాలా నెలలనుంచి నీవు మాయొద్దకు రావలయునని నేనున్ను రామభాయియు దేవుని ప్రార్థనచేసితిమి. ఒకసారి నీవు కెడ్గానుకు రావలయునని తలంచితిమిగాని దేవుడు ఈ పనికి నిన్ను పిలిచితే పొరపాటు ఉండదనుకొని నిన్ను అడుగలేదని ఆమె చెప్పినది. రామభాయి తిరిగీ వచ్చి నీవు ఎప్పుడు కెడ్గానుకు వస్తావని సంతోషముఖముతో నన్ను అడిగినది. నేను నా చిన్న విధవలబడితో అక్టోబరు 15-వ తేదిన పోతిని. దేవుడు నా యక్కరలన్నియు తీర్చినాడు. ఆ రోజుననే ఆ తేదిననే మరి

యొకపనిచేయు మనిషిని సిద్ధపర్చెను. ఆ సమయము మొదలు కొని ఆమె ముక్తిలో జరుగు పనులన్నిటికిని తల్లిగానుండెను. పండిత రామభాయి అలహాబాదు పోయిన సమయమందే గార్డిన్ దొరగారు ఆమెతోకూడా పోయి పొగబండి మార్చవలసిన స్థలము చేరినప్పుడు ఆ స్టేషన్‌లో నొక బ్లూర్ మిశమ్మను ఎదురుకొంటిమి. గార్డర్ గారిని చూచి నీవు ఎప్పుడు దేవునియందు నమ్ముతావని ఆయనను అడిగెను. అప్పుడు పొగబండి వచ్చినందుచేత ఆమె యెక్కిపోయెను. పిమ్మట పండిత రామభాయి పోవలసిన బండికూడ వచ్చినందున ఆమెకూడా ఎక్కిపోయెను. వారు పోయినతరువాత ఆ గార్డర్ గారు ఆ స్టేషన్‌లో అటు ఇటు తిరుగుచు ఈ సంగతిని ఆలోచించుచుండెను. పిమ్మట కెడ్గానుకు వచ్చెను. ఆయన యెదుట తన జీవములోచేసిన పాపములన్నియు ఆయనకు కనుబడుచుండెను. రామభాయియొక్క నేర్పులు ఆమె చరితమున్ను ఆమెయొక్క జాబులకు వచ్చు ఆశ్చర్యకరమగు జవాబులు ఆమె ప్రార్థనలకు దేవుడిచ్చు జవాబులు అనగా కరువుకాలమందు కావలసిన పైకమున్ను, క్రైస్తవదేశమునుండి వచ్చు జాబులు. వీటన్నిటి తలంచినప్పుడు యేసుక్రీస్తువల్లమాత్రమే రక్షణయున్నదని నమ్మవలెను. ఈయన మధ్యరాత్రి రాకమునుపు తనకు ఆఖరిసమయమిదే యనుకొని యేసుక్రీస్తును ఒప్పుకొని నమ్మెను. ఈయన కెడ్గానుకు చేరకమునుపే టెలిగ్రాము పంపెను. టెలిగ్రాముయొక్క మాటలు ఏమనగా సెప్టంబరు ఆఖరు తేదిన అన్యులస్థితి పోయినది. నేను ఇక మీదట క్రైస్తవుడను అని పంపెను. చాలామంది ఆయనను బహుగా హింసించుచుండిరి. ఈ దినమువరకు చాలా భక్తిగల

క్రైస్తవుడు పండిత రామభాయికి చాలా సహాయమును యిచ్చువాడైయుండెను.

షోరా చెక్కర్‌బట్టి మిశమ్మ యం. ఏ. ఒక పెద్దబడియందుండెను. ఆమె యుపాధ్యాయురాలుగానుండెను. ఆమెకు పెద్ద జీతమాయెను. ఈ పనిని జీతమును విడిచిపెట్టి దేవుడు చూపించిన పనికివచ్చి స్థిరమైన జీతములేక దేవునిమీదనే నమ్మి దేవుడు నన్ను ఆ పనికి పిలుచుచున్నాడు గనుక నేను ఆ పనికి రావలయునని ఆమెను అడుగుటకు పండిత రామభాయి అలహాబాదునకు పోయెను. ఏమి పనియున్నదో పండిత రామభాయికి తెలియదు. అయితే చెక్కర్‌బట్టి మిశమ్మతల్లి కరువుయున్నందుకు ఆమెతో తల్లిదండ్రులులేని పిల్లలబడి స్థాపించవలెనని దేవునియొక్క శబ్దము ఆమెతో పలికినదట. అందువల్ల ఆమె కుమార్తెకూడా ఆమెయు ఏకమనస్సుతో ఆ బడికి సహాయము ఇవ్వవలయునని ప్రార్థించిరి. అంతదూరము పండిత రామభాయి ఆమెను చూచుటకు వచ్చినప్పుడు చక్కర్‌బట్టి మిశమ్మ దేవుడు ఈ పనికే మమ్మును పిలుచుచున్నాడని నమ్మెను. ఒక నెల అయినతరువాత ఈ పని విడిచిపెట్టినది. ఆమెకుకూడా దేవుడు తగినటువంటి పైకము పంపెను. పండిత రామభాయి ఈ గొప్ప విశ్వాసమును చూపి అలహాబాదుకు పోయి ఆమెకు తెలియచేసినందువలన మరియొకబడి ఆ కష్టకాలమందు తల్లిదండ్రులులేని పిల్లలకొరకు స్థాపించబడినది. తెలివిగల యిండియా క్రైస్తవస్త్రీలను దేవుడు బాగా ఉపయోగించుటకు కనిపెట్టుచున్నాడు.

పండిత రామభాయి ప్రార్థనయొక్క ముఖ్యమైన భారమేమనగా, ఆమె పిల్లలను స్త్రీలను దేవుడు రక్షించవలయును. అక్టోబర్ నెలలో రెవరెండు డబ్ల్యు. బ్రుదోరవారును సభ జరిగించుటకు వచ్చెను. నేను మతోజ్జీవముకొరకు కెడ్గానునందు ప్రార్థన జరిగించుటకు వచ్చినప్పుడు రెవరెండు డబ్ల్యు. బ్రుదోరవారు 20-ది రోజుల తరువాత వచ్చి సభ జరిగించెను. అక్టోబరు ఇరువది ఆరవ తేదిన 73 మంది బాప్తిస్మము పొందిరి. వీరిలో గార్డిగారు ఒకడు. అప్పుడు కెడ్గానులో తనపనిని ముగించినప్పుడు 109 మంది బాప్తిస్మము పొందిరి. కెడ్గాను స్త్రీలు ఎప్పుడు అయినా గుడికి వచ్చువారుకారు. మమ్మునుగాక మరి యే క్రైస్తవులను చూడలేదు. క్రైస్తవులకు చదువుటకు మాత్రము కాదుగాని మోకాళ్లూనుటకు, చదువుటకు, పాడుటకు, వారికి నేర్పించబడెను. ఆ నిర్ణయ విషయములందు పరిశుద్ధాత్మ వారిని నడిపించెను. దేవుని నెట్లు స్తోత్రించవలసినది వారికి తెలియదు. ఒకరివెంబడి మరియొకరు లేచి కండ్లుమూసుకొని ప్రార్థించిరి. వీరిలో ఒక తెలివిలేని పెద్ద మూర్ఖమైన స్త్రీ లేచి ప్రార్థించెను. ఆమె రెండుచేతులు జోడించి మోటుతనముగా ప్రార్థించునప్పుడు చిన్నపిల్లలు చూచి నవ్విరి. ఆమె ఆ యెగతాళి విని నిలుపక యింకా ప్రార్థనచేసి, ఆమెచేసిన పాపములన్నియు నొప్పుకొని స్తోత్రముచేయుచుండెను. నేను వినిన ప్రార్థనలన్నిటికంటె ఆమె మంచి ప్రార్థనచేసెను. పిమ్మట నవ్విన ఆ చిన్నపిల్లలందరు ఏడ్చుచు లేచి దేవుని ప్రార్థించిరి. ఆమె తరువాత ఒక బ్రాహ్మణవిధవయు ఆమె చేతితో కౌగిలించుకొని యున్న పిల్లయు చెప్పినదేమన, నా బంధువులు కరవుకాల

మందు చనిపోయిరి. ఎవ్వరు లేకపోయినను నేను దేవునికి స్తోత్రము చేయుచున్నాను. నేను దేవుని నెరిగి, నా పాపములన్నియు పోయినవని తెలుసుకొని నిండుచీకటికి పెద్దవెలుగు వచ్చినట్లున్నదనెను. ఒక మనిషి వెంబడి మరియొక మనిషి లేచి కాశిభాయి మంచి ప్రార్థన చేసినందున, అందరు ఆమెకు నిజముగా నెమ్మదికలిగెనని నమ్ముచు, ఒకరితరువాత ఇంకొకరు లేచి సంతోషముగా ప్రార్థించిరి. నా జీవితకాలమంతటికంటె నవంబరు 6-వ తేది గొప్పరోజు. ఎందుకంటే ఆ దినము 17 బండ్లతో నేను ఈ పిల్లలకు బాప్తిస్మమిచ్చితిని. అక్కడ కలసికొని దేవునియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామమందు బాప్తిస్మము పొందితిమి. క్రిస్‌మిస్ జరిగించెను. ఇదెందుకు జరిగించెనని వారు అడిగినప్పుడు ఆమె వారికి వివరించెను. ఇది పండిత రామభాయి జరిగించిన మొదటి క్రిస్‌మిస్. అప్పుడు ఆదివారము. డబ్ల్యు. బ్రుక్ దొరగారు నేను బాప్తిస్మము పొందిన పెద్ద పిల్లలు, పెద్ద స్త్రీలు, పరిచారకులుగా నుండిరి. బైబిల్‌గాక మాకు మరి యింకేమి ప్రమాణములేదు. ఆ రోజుకూడా సబ్బాతుబడి జరిగించబడెను. అప్పుడు ఇది యీ గొప్పపనియొక్క ఆరంభము. అప్పటినుండి యీ పని చేయువారలకు నేర్పినాము. అక్కడ నుండుటకు మాత్రమేగాక, యింకా వేరే మిషన్‌లకు పంపితిమి. ఈ కరవుకాలమందు పిల్లలు ఇండియా దేశమునుంచి వచ్చిరి. వీరిలో కొంతమందిని బడిలో పెట్టుటకు వీలులేదు. వీరినిమిత్తమును దుర్మార్గము చేయువారికొరకు ప్రత్యేకముగా నొక యిల్లుండవలయును. అప్పుడు అమెరికా దేశమునుండి మనము తలంచని

సహాయముగా హెడ్. మిస్సు. మిశమ్మగారు వచ్చెను. ఈ విష
యమునుగురించి ముఖ్యముగా పండిత రామభాయి ప్రార్థనచే
సెను. ఈ కరవుకాలమందు చెడ్డస్త్రీలకొరకు దేవుని ప్రార్థించి,
వారికొరకు నడిపించుమనిషి యొకరు కావలయునని ప్రార్థన
చేసెను. గనుక అకస్మాత్తుగా ఈ హెడ్. మిస్సు. మిశమ్మగారిని
పంపిరి. ఈ మిశమ్మగారు వచ్చినతరువాత పదముగ్గురితో ఆరం
భించిరి. దేవుడు ఈ క్రొత్తపనిని దీవించునని నమ్ముచున్నాము.
ఇది ముక్తిలోనిభాగము కాదుగాని, ప్రత్యేకముగా దానికొరకు
ఒక భూమిని నెలక్రిందట కొనినను ఇప్పుడే వారు కాపురము
చేయుచున్నారు. చుట్టు కంచెయుండెను. ఆ కూటియిల్లుయొక్క
పునాదివేయకమునుపు, పైకముకొరకు కనిపెట్టవలయునని యుం
టిమి. ఆ నా అవిశ్వాసమునుంచి దేవుడు నన్ను గద్దించెను.
ఆ పని దేవుని చేతిలో యున్నదని నమ్మి కూలివారికి ఇచ్చుటకు
నాచేతిలో నొక పైసా సహా యిచ్చుటకు లేకపోయినను ఈ
పని దేవుని మహిమార్థము. ఇదివరకు కట్టినగుడికి సహా
యముచేసినట్లు, దీనికికూడా సహాయముచేయునని నమ్మి, పునా
దిమాత్రము వేసితిమి. పిమ్మట కట్టుటకు పైకములేకపోయెను.
ఎట్లయినను దేవుడు ఆరంభించుమని చెప్పెను గనుక ఆయన
దయచేయునని నిజముగా నమ్ముచున్నాను.

XI. అధ్యాయము.

పనియొక్క అభివృద్ధి.

నీ గుడారస్థలము విశాలపరుచుము. నీ నివాసస్థలముల
తెరలు నిరాటంకముగా సాగనిమ్ము. నీ త్రాళ్లను పొడుగుచే
యుము. నీ మేకులను దిగగొట్టుము. యెషయా 54: 2. ఈ
ఆఖరి మూడు సంవత్సరములలో బొంబాయి రాజధాని
అంతట కాలము కష్టమాయెను. అందుకు పండిత రామ
భాయి పిల్లలను స్త్రీలను చేర్చుకొనినది. ఇదియుగాక యింకా
నూర్లకొలది పిల్లలను వేరే మిషనులకు తల్లిదండ్రులులేని పిల్లల
బదులకు పంపెను. దీనినిగురించి పండిత రామభాయి రిపోర్టు
వ్రాసినపుడు ఈ సంవత్సరము వానలేదు. మొదటి పైర్లు
అన్నియు చెడిపోయినవి. కెడ్గాము జిల్లామాత్రమేకాకుండా,
బొంబాయి అంతయు అట్లనేయున్నది. చాలా నెలలనుండి
చేలు పండి వారుమాత్రము సగము భోజనముమీద బ్రతుకు
చుండిరి. మూడు సంవత్సరములక్రిందట కరవుకాలమందు
జరిగిన పనులవల్ల చాలామంది బ్రతికిరి. ఇప్పుడు నీళ్లకు
కష్టము. మన బావులన్నియు ఎండిపోయినవి. ప్రొద్దున తొమ్మిది
గంటలకు నీళ్లులేవు. ఈ బావులదగ్గరయుండు కూరగాయల
చెట్లును పండ్లచెట్లును అన్నియు ఎండిపోవుచున్నవి. ఆఖరి
ఆరునెలలనుండి మన పిల్లలకు కూరగాయలు లేవు. గింజలు
మిక్కిలి ప్రియము గనుక బియ్యము, గోధుమపిండి మొదలగు
ప్రియమైన భోజనము విడిచిపెట్టి ముతకైన చౌకగావచ్చు జొన్న

లుమాత్రమే తింటిమి. జొన్నలను సయితము వర్తకులు ప్రియముగా అమ్మిరి.

మన ఆవులున్ను బఱ్ఱెలున్ను కొంచెమే పాలు ఇచ్చెను. ఎందుకంటే వాటికి పచ్చిగడ్డి లేదు. ముప్పది పసిపిల్లలుగాక అందరు పాలులేక యుండవలయును. అందరు ఆకలిచేత చావగల స్థితియందుండిరి. చాలామంది ముక్తికివచ్చి భోజనము అడుగుచున్నారు. పోయిన బుధవారము 200 మంది ఆకలిగొని పనివెదకి పనికొరకు నా యింటికి వచ్చిరి. నేను పండ్లుగల చెట్ల యొద్దకు వెళ్లినప్పుడు వారిని చూచితిని. నన్ను పట్టుకొని పని యివ్వవలసినదని బ్రతిమాలుకొనిరి. వారి స్థితిచూచి వారిని ఓదార్చుటకు కొన్ని మాటలుమాత్రము చెప్పితిని. వారు నాతో కూడా కలిసికొని గుడికిపోయి నిజమైన రక్షకుని కనుగొని వర్షముకొరకు ప్రార్థనచేయుమని మనవిచెప్పితిని. వారు నా వెంబడి వచ్చి నా యెదుట భక్తితోను, మర్యాదతోను, దేవుని సువార్తను వినునట్లు కూర్చుండిరి. వారి దుఃఖములను లక్ష్యపెట్టు దేవుడు కృపగలదేవుడు. ప్రార్థన విని జవాబులు పంపెడు దేవుడని దేవునిగూర్చి విన్నారు. ఇప్పుడు సభ అయినతరువాత సెలవు తీసుకొని మరుసటిదినము రావలయునని చెప్పితిని. ఈ దినము 60 మందికిమాత్రమే పనియిచ్చితిని. తక్కినవారికి లేదని చెప్పితిని. కొందరు మాకు పని దొరుకువరకు పోమనిరి. 9 గంటలకు నేను మళ్లీ వెలపలికి పోవునప్పుడు నన్ను బతిమాలుచుండిరి. చిన్న పిల్లలు భోజనమునిమిత్తము ఏడ్చిరి. వచ్చువారము పనియిస్తానని వారి పేళ్లు నా పుస్తకమందు వ్రాసుకొనునంతవరకు వారు అక్కడనే కనిపెట్టుకొనియుండిరి. వచ్చేవారము పనికలదని చెప్పినప్పుడు

వారు పోయిరి. ఇక్కడ ప్రార్థనయందు ఎట్లు నమ్మకముగా నుండవలయునో యొక దృష్టాంతము కలదు. లూకా 1౮: 7. దేవుడు తన్నేర్పరుచుకొనినవారు దివారాత్రములు తన్నుగూర్చి మొరబెట్టుచుండగా వారికి న్యాయము తీర్పడా?

నేను అన్యాయస్థునివలె నుంటిని. అట్లా నన్నుగూర్చి బతిమాలుకొనుచున్నారు. ఆలాగుననే పరమతండ్రిని మనమందరము కలసికొని ప్రార్థనయందు ఆయనను అడిగిన మా పరమతండ్రి అతిత్వరగా మన ప్రార్థన వినును.

ఈ యాకలిగొనిన స్త్రీలలో కొంతమందికిమాత్రమే సహాయము చేయగలము. ముక్తిబడి కట్టుటకై దేవుడు ఆశపుట్టించినందున కొంత పైకము సహాయముగా వచ్చినది. ఒక హిందూ మనిషి యేసుక్రీస్తునందు నమ్ముదునని చెప్పినందున మరుసటి దినము 200 మంది ముందర అతనికి బాప్తిస్మమిచ్చెను. వెలపటివారిలో నమ్మిన మొదటివాడైయున్నాడు. ఆ కరవుకాలమందు దేవుడు తన పిల్లలను ఎట్లా పోషించినాడో యీ పుస్తకమును చదువువారికి రుచిగల సంగతులై యుండవచ్చును. 1900–ల సంవత్సరముయొక్క రిపోర్టుయందు పండిత రామభాయి వ్రాసినదేమంటే, మాకుండిన రెండు పెద్దబావుల నీళ్లు ఎండిపోయినవి. ఇంకా రెండు చిన్నబావులలో కొంచెము నీరు మిగిలియున్నది. కూరగాయలతోట దున్నుటకు నీళ్లు లేవు. అయినను జనుల యుపయోగముకొరకు నీళ్లు సరిపోయెను. 1900–ల మంది జనులున్ను 100 జంతువులున్ను మా యిల్లు కట్టుటకున్ను చాలా నీళ్లు అగత్యమైయుండెను. కొంచెము నీరుండు ఈ చిన్నబావుల నీళ్లు ప్రతిరోజు అంత యుపయోగిం

చితిమి. ప్రతి సాయంత్రము బావుల అడుగుభాగము అగుపడు
చుండెను. ఈ పనులకొరకు నీళ్లు ఎక్కడనుండి అడుగుదుము.
అయినను ప్రతిరోజు క్రొత్తనీళ్లు బావియందుండును. అవి
రోజు అంతటికి సరిపోవును. రోజురోజు ఈ ఆకలిగల మనుష్యు
లకు తగినట్లు దేవుడు దయచేసెను. పరలోకపు తండ్రియొక్క
దయ కృపయు చూచినందుకు ఆశ్చర్యపడుచున్నాము. మన
జీవితదినములన్నియు ఆయనకు స్తోత్రముచేయుచున్నాము. ఈ
గొప్పపనికి తగిన గురుతు వచ్చినను ఇంకా వెతుకుచు దగ్గర
యున్న తగిన పనివారిని వేరే స్థలములకు పంపెను. 1896 సం
వత్సరములోని కరవుకాలమందు రక్షించబడిన 8 మంది వీరిలో
యుండిరి. వారు దేవునియందు నమ్మి దేవునికి సహాయము
నిచ్చుటకు వారికి మిక్కిలి ఆశయున్నందున వారినికూడా పం
పెను. ఇంకా కొంతమందిని చేర్చుకొన్న వారిని ఎట్లా పోషించ
గలను అని తలంచినచో పండిత రామభాయి వ్రాసినదేమంటే
మేము ఇంకా చేర్చుకొనుచున్నాము. దేవుడు నిలుపుచేయువరకు
మేము ఈ పనిని నిలుపము. కొన్ని రోజులక్రిందట ఈ పని
నిలిపితే మంచిదని యొక స్నేహితురాలు చెప్పెను. 5 వందలుగాని
6 వందలుగాని చిన్నపిల్లలను ఆపుటకు నాకు తృప్తి. ఏమంటే
నాకు ఏమైన పైకమును లేదు. ఇది నిజమైన మాట. ఏమైనను
వచ్చుబడియులేదు. నాయొక్క బైబిలును బట్టలును తప్ప
మరేమయిన ఆస్తిలేదు. అందుకు నేను ఎట్లయిన ఈ వందలాది
పిల్లలను పోషించగలను. చాలామంది స్నేహితులు ఈ ప్రశ్న
నడిగినందుకు నాకు ఆశ్చర్యములేదు. వారడిగిన ప్రశ్నలకు నా
స్వంత మనస్సుతో జవాబు ఇచ్చుటకు నాకేమియు కష్ట

ములేదు. సర్వేశ్వరుడా నేను దీనుడను, దరిద్రుడను, చెవియొగ్గి
నాకుత్తరమిమ్ము. కీర్తన 86: 1. నా యక్కరలన్నియు నాకు ఇస్తా
నని వాగ్దానము చేసినాడు. 1 రాజులు 20: 3. వెండి నాది,
బంగారము నాది అని యెహోవా చెప్పెను గనుక దేవుడు
నాకు తగినరీతిగా పంపును. ఆయన కృపయు దయయుగలవాడు.
1 కొరింతు 3: 5. మావలన ఏదైన నైనట్టుగా నాలోచించుటకు
సమర్థులము కాము. మా సామర్థ్యము దేవునియందేయున్నది.

చాలామంది పిల్లలయొక్క భారము మోయుటకు బడి
యందు వారిని పోషించుటకును పైకమువల్ల వారిని పోషించు
టకుకాక వారి శరీరసంబంధమైన, ఆత్మసంబంధమైన విద్యను
వారిని కాపాడునట్లు ఇల్లు కట్టవలయును. వారి చెడ్డప్రోత్సా
హమునుంచి వారిని కాపాడుటకు కాయలాపడినవారికొరకు
కష్టపడుటకు వారి బట్టలను దేహములను శుభ్రముగానుం
చుటకును వారికి దినదినము కావలసిన భోజనము నిచ్చుట
కును బట్టలు కొని సిద్ధపర్చుటకును, ఇంకా చాలా పనులను
చేయుదురు. పై వాగ్దానములు నా బలహీనతలను సందే
హించు మనస్సును బలపర్చినవి. ప్రతిదినము జ్ఞానముకొరకు
అక్కరకొరకు పద్ధతులకొరకు మా పరమతండ్రియొద్దకు పోవు
టకు మాకు చాలా ఓర్పు కలదు. అయినను మేము మోపిన
భారము ఆయన యివ్వగలడు. ఇట్లు చేసినయెడల మా
ప్రాణము సంతోషకరమైనదిగాను జీవించుటకు అనుకూలమైనది
గానున్నది. మా ప్రతిరోజుయొక్క అక్కరలను దేవుడు దయ
తో పంపెను. భోజనము బట్టలు ఇచ్చుచు ఇకమీదట
మాకు సిగ్గుకలుగనీయడని నాకు బాగా తెలియును.

1896 సం॥ శారదాసాధము ఉపాధ్యాయులు కరవుకాలములో తెప్పించిన తల్లిదండ్రులులేని పిల్లలను వారికి బలమును ఆరోగ్యమును వచ్చువరకువారిని బాగా కాపాడిరి. ఇప్పుడేవీరితో కలసి మధ్య ఇండియానుండి 1896 సంవత్సరము క్రొత్తగా వచ్చినవారు పనిచేయుటకు తగినటువంటి సహాయముకొరకు వారు నా బడిలో పెంచబడిరి. ప్రస్తుతము కరవుకాలమందు రక్షించబడిన పిల్లలను కాపాడుటకు వారిని సిద్ధపడునట్లు దేవుడు ఈ స్త్రీలను పంపినాడని నమ్ముచున్నాము. గుజరాతి స్త్రీలకొరకు రాత్రింబగళ్లు పనిచేయు 150 మంది ఘనముగల స్త్రీలు మధ్య ఇండియానుండి నాకు పంపినందుకు నేను కృతజ్ఞురాలనైయున్నాను. వారిలో 45 గురు పెద్దవారును 35 గురు పడుచు స్త్రీలుండిరి. ఈ పెద్దవారు వారికి నిజమైన తల్లులుగానుండిరి. ఈ పడుచుస్త్రీలను బాగా కాపాడుచుండిరి. కాయలాపడిన వారిని కాపాడు ఆ యమ్మలు వారి పని అంతయు దేవునికొరకే చేయుచున్నారు.

ఈ కరవుకాలము తటస్థించినప్పుడు ఇంకొకపని ఆరంభించినాము. అనగా మేరిబాయి మొదట పరిచర్యచేయు మొదటిస్త్రీ. ఆమెకు చాలా అనుభవములుండెను. ఆస్పత్రియందు పనిచేయుటకు ఒక యుపాధ్యాయునికి నేర్పించుచుండిరి. వారు చాలా మంచిపనులను చేయుచున్నారు. మొదటి సంవత్సరము ఈ ఆస్పత్రిపని చాలా కష్టము. ఎందుకంటే కరవుకాలమందు చేర్చుకొన్న పిల్లలకు సరియయిన భోజనములేక కాయిలాచేత ఆస్పత్రికి పోవలెను. ఒక కథ యీ తరగతియొక్క పెద్ద సాకోడబాయియొక్క చరిత్ర మిక్కిలి సంతోషకరమైనది. ఆమె



7. ప్రస్తుతము ఉపాధ్యాయురాలై యున్న బ్రాహ్మణ విధవ.

కుటుంబము ఘనముగ లది. ఆమెకు కరవుకాలము లేదు. ఆమెకు ముగ్గురు కుమార్లు గనుక ఆమె స్థితి మిక్కిలి సౌఖ్యము. ఆమె ఆస్థిగల స్థితిలోనుండెననుకొన్నారు. వాంతిభేది ఆ యూరికి వచ్చినది. ఒక నెలలోపల 40 మంది బంధువులు చనిపోయిరి. ఈ నలుబదిమందిలో ఆమె పెనిమిటియు ఈయన తల్లిదండ్రు లును ఆమె తల్లిదండ్రులును ఆమెయొక్క ముగ్గురు కుమారులును చనిపోయిరి. ఆమె ఈ విధవయయిన సాకోడభాయి ఒక్కతెమాత్రము ఆ యింటిలో మిగిలియుండెను. ఆమె యిద్దరు సహోదరులు దూరపు ఊరియందు కాపురము చేసిరి. అప్పుడు వారు వచ్చి ఆమెను తీసుకొనిపోయిరి. ఆమె వదిన సాకోడభాయిని చూచి శపించెను. ఆమెను క్రూరము గా దూషించెను. నీవు 40 మందిని చంపి యిప్పుడు నా కుటుంబముమీద శాపము తెప్పించవద్దనిరి. సాకోడభాయికి అక్కడ ఉండుటకు ఇష్టములేక యిటు అటు దుఃఖించుచు భిక్షమెత్తుచు పండిత రామభాయియొద్దకు చేరెను. పండిత రామభాయియొద్దనున్న విధవలను వారియొక్క పనులను చూచుట వల్ల ఆమెకు ఎక్కువ ఆశకలిగెను. షేరిలో ఆమె మొట్ట మొదట యేసుక్రీస్తుయందు నమ్మెను. ఆమె శ్వేరలో చుట్టు నున్న యూరులకు సువార్త ప్రకటించుటకు పోయెను. సాకోడ భాయికికూడా ప్రార్థన చాలా సహాయమైయుండెను. ఆమె చాలా రోగులను కాపాడినందుకు ఆస్పత్రియొక్క తల్లినిగా ఆమెను చేసిరి. ఆ క్రొత్తగావచ్చిన పిల్లలకు బలము తిరిగీ వచ్చునప్పుడు విద్యకొరకు ఉపాయముచేయుచుండిరి. 1900 సంవత్సరము ఆఖరినెల పండిత రామభాయి వ్రాసినది యేమనగ,

1350 మంది చదువలేని పిల్లలు నాయొద్ద నుండినందున అయ్యవార్లకొరకు ప్రార్థనచేయవలసియుండెను గనుక కొన్ని రోజులు ఉపవాసముతోను ప్రార్థనతోను కనిపెట్టియుంటిమి. వీరిలో 50 మంది పెద్దపిల్లలను ఏర్పరుచుకొని బాలబోధచెప్పు పాఠశాల స్థాపించవలెనని దేవుడు నన్ను నడిపించెను. ప్రతి ప్రొద్దున 9-10 వరకు దేవుడు మనపట్ల ఏమి నెరవేర్చునో దానిని వారు నేర్చుకొనుచున్నారు. ప్రతిరోజు రెండు గంటలు బైబిలును దైవవిద్యగా వారు నేర్చుకొనిరి. ఇంకొక తరహా బడి కిండర్గార్ట్న్ చిన్న పిల్లలకొరకు ఆరంభించగా పనిచేయుటకు అయ్యవారలుగా 50 మంది చేరుకొనిరి. ఈ గుజరాతి బడిలోని 1350 మంది పిల్లలలో 7 సంవత్సరములు మొదలు 14 సంవత్సరములవరకు 500 మంది యుండిరి; 14 మొదలు 20 సంవత్సరములవరకు 600 వందలమంది యుండిరి. మిగిలిన నూరుమందికి 30 సంవత్సరములు కాలేదు. అందుకికి 50 తరగతులు బడిలో స్థాపించుటకు ప్రయత్నముచేయుచున్నారు. వీరందరు అక్షరాలు నేర్పుచుండిరి. పెద్దపిల్లలు చిన్నపిల్లలకు ప్రతిరోజు మూడుగంటలు నేర్పించవలెను. తక్కిన సమయము వారి పాఠములకొరకు ఉపయోగించిరి. కిండర్గార్టన్ బడిలో 400 మంది చిన్నపిల్లలుండిరి. అందులో తరిబీతుపొందే పెద్దవారికి చాలా నేర్పు ప్రతిరోజు కలదు. ప్రైమరీ గెలిచినయెడల హైస్కూలు పోతారు. అక్కడ గెలువనియెడల ఇతరపనులు అనగా నానావిధములైన పనులు నేర్పు ఒక బడికి పోదురు. ఆ యుపాధ్యాయులు అరదినము పని నేర్చుకొందురు.

తోటమాలిపని; పొలముపని; ఆముదము వండి అమ్ముట; పాలు, పెరుగు, వెన్న చేయుట; వంటపని; చాకలిపని; రవికెలు, పావడలు, కుట్టుట; బొత్తాసులు, తాళ్లు, చీపురులు, గంపలు, బొచ్చుతో, దూదితో వడుకుట; కంబళ్లు, కోకలు, ఇంకా నానావిధములైన బట్టలు, దారముతో చేయు పనులు; బండిమీద గింజలుపెట్టుట; ఎండబెట్టుట; వంటయిల్లు చెడిపోతే బాగుచేయుట; బట్టలకు రంగువేయుట; ఇట్టి చాలా పనులచేత స్త్రీలందరు పనిచేయుచురు.

1902 ఆగష్టు మొదటితేది కెడ్గానుయందు మొగపిల్లలకొరకు ఒక బడిని ఆడపిల్లలకొరకు ఒక బడినిగూర్చి పండిత రామభాయి దినదినము వ్రాయు సంగతులు ఆమె పుస్తకమునందు కలవు. 4½ గంటలకు సిద్ధపడి ప్రార్థనసభకు పోయి, అయ్యవార్లకు ఒక గంటసమయము బైబిల్పాఠము నేర్పించుచుండును. 6 గంటల 15¼ అయిన తరువాత అయ్యవార్లందరు భోజనమునకు పోయి బడికొరకు సిద్ధపడుదురు. ఉపాధ్యాయులు అయిదు గంటలకు లేతురు. చిన్నపిల్లలు లేచినప్పుడు వారి పడకగదులను వూడ్చుటకు బట్టలను సిద్ధపర్చుటకు ఆ చిన్నపిల్లలకు సమయమిచ్చిరి. అప్పుడు చిన్నపిల్లలకు స్నానమిచ్చుటకు నీళ్లు తేవలెను. అక్కడ ముగ్గురు మొగవారుండి తోడిపోసితే వారు తెత్తురు. కూరగాయలచెట్లకు నానావిధములైన స్థలములకు ఆ నీళ్లు 4 ఎద్దులవల్ల మోట తోలబడును. ఈ చెట్లకొరకు కోనేరులు అక్కడ ఉండును. శనివారము వాటియందు చాకలిపని చేయుదురు. ఎద్దులు ఆ నీళ్లు తెచ్చి నింపినప్పుడు ప్రతి ప్రొద్దున చాలా మందిపిల్లలు బట్టలు 11 గంటలవరకు ఉతికి పిమ్మట బడికిపో

దును. క్రొత్తగావచ్చిన పిల్లలు లేచుటకు 7 గంటలకు గంట కొట్టును. అప్పుడు వారు భోజనముచేసి ప్రార్థనకు వెళ్లుదురు. 8 గంటలవరకు పనిచేసినవెనుక కొంతమంది వారి పాఠములు చదువవత్తురు; 10 గంటలవరకు చదివి వారుకూడా బడికి వత్తురు. ఒక పెద్ద ఆమె బడిపిల్లలలో ప్రతిప్రొద్దున కంపౌండు అంతయు పోయి చూచి, అందరు బాగా శుభ్రముచేసినారో లేదో చూచి, వారి పడకగదులయందుకూడా సరిగానున్నదో లేదో చూడవలెను. ఈ ప్రొద్దున నేను కంపౌండు అంతయు తిరిగి చూచినాను. అంత సరిగాను శుభ్రముగానుండెను. ఒక మనిషితో నింకొక క్రొత్తగది కట్టవలయునని చెప్పి తోట మాలితో ఇంకా కూరగాయలుగల చెట్లువేయవలయునని చెప్పితిని. బంగళాదగ్గెరయున్న చెట్లు కొన్ని తీసి తోటలో కొన్ని స్థలములందు నాటమని చెప్పితిని. పిమ్మట ఆస్పత్రికి పోతిని. 10 గంటలు పెద్దపిల్లలు ప్రొద్దున పాఠములు చదివిరి. వారు బడి గదినుండి పోయినవెంటనే, యింకా కొంతమంది వచ్చి, వారికి బదులుగా పాఠములను నేర్చుకొంటారు. వారికి క్రొత్తగా పలకలు పెన్సలు యివ్వబడినవి. అయ్యవార్లు క్రొత్తపాఠములు నేర్పింతురు. చిన్నపిల్లలకు కూడా నేర్పించుదురు. అయ్యవార్లు చాలామంది లేనందున, ఆలాగు చేయుదురు. అందరు ఒకసారి బడికి పోవుటలేదు.

క్రొత్తపిల్లలు వచ్చినప్పుడు కిండర్‌గార్టన్ పనిచేయుపెద్ద కోపపడి ఆమె యింటికిపోయెను గనుక పండిత రామభాయి ఆ రోజు అక్కడయుండి వారికి ఆ పని నేర్పించెను. ఆ గంట అయిన తరువాత పిండి విసరి రొట్టెలుచేయు పిల్లలయొద్దకు వెళ్లితిని. అరు

వది తిరుగళ్లు ఒక యింటియందుండెను. మూడు గంటలు చిన్న పిల్లలు పెద్దపిల్లలు అయ్యవార్లు అందరు వచ్చి పాటలను మీటింగుయందు నేర్చుకొందురు. 4 గంటలకు ఈ పాటలు అయిన తరువాత అందరు బావియొద్దకు పోయి, కాళ్లు, చేతులు, ముఖము కడిగి చెంబులతో నీళ్లు తీసుకొని భోజనమునకు పోదురు. వారందరు అక్కడ చేరినప్పుడు చేతులుకట్టి, ఆమె దీవెన అడుగువరకు నిలిచియుందురు. పిమ్మట భోజనముచేసి ఆరుగంటలు అయిన తరువాత నిద్రపోవుటకు ఆడుటకు తిరుగుటకు సమయముండును. వారి యిష్టప్రకారము చేయవచ్చును. వారక్కడకు మొదట వచ్చినప్పుడు పువ్వులు, ఆకులు, కొమ్మలు తుంచివేయకుండా కంపౌండంతయు సొగసుగానుండుటకై వారిని బాగా కాపాడుదురు. పిమ్మట చీకటి కలుగగానే యికను అందరు తోటలోనుంచి యింటికి వెళ్లి పండుకొనుటకై యొక గంట కొట్టుదురు. ప్రతి మనిషికొరకు ఒక చాప యొక కంబడి రెండు దుప్పట్లున్నవి. పండుకొనక ముందు ప్రతి పిల్లయు మోకాళ్లూని ప్రార్థనచేయును. ప్రతి చిన్నపిల్లయు ఆమెతో ప్రార్థనచేయవలయును. వారు క్రొత్తగా యేసుక్రీస్తునుగూర్చి నేర్చుకొనిరి గనుక ప్రార్థన అనగా ఏమిటో వారికి బాగా తెలియదు గనుక వారు ప్రార్థనయందు కొన్ని ఆశ్చర్యకరమగు మాటలు వాడుకొందురు. వారు తమ బొమ్మలకు ఎట్లు ప్రార్థనచేయుదురో అట్లానే చేయుదురు. ఏలాగంటే ఓ మా పరమతండ్రీ మాలో జ్వరము కొందరికి తగిలినందున నీకు స్తోత్రములు అని చెప్పుదురు. మరియొక మనిషి యో మా పరమతండ్రీ మాలో నొక మనిషికి కండ్లుకలిగినవి వాటిని కేవలము పోనియ్యుమని చెప్పును. మరియొకమనిషి,

మా పండిత రామభాయమ్మకు ఎక్కువ పనియుండునుగాక అని చేయుచుండిరి. వారి అభిప్రాయము మంచిదిగాని వారికి గ్రహింపుచాలదు.

చిన్నమాటలు నేర్చుకొను చిన్నపిల్లలు తిరిగి తిరిగి 23-వ కీర్తనలో ఒకే వచనమును చెప్పుదురు. "దేవుడు నా కాపరి నాకు లేమి కలుగదు" అని చెప్పుచుందురు. ఆఖరి రెండు మాటలు మళ్లీ చిన్నగా చెప్పి దేవుడు బాగా గ్రహించునట్లు మిక్కిలి స్పష్టముగా చెప్పినట్లు చెప్పుదురు. లేమిలేనప్పుడు పాపము వారికి తెలిసినసంగతి గనుక ఆశతో ప్రార్థించిరి. పిల్లకాయలు పడకమీదనున్నప్పుడు గంట మరల ఎనిమిది కొట్టినది. అక్కడక్కడయున్న జగడములాడే పిల్లల శబ్దములు ఒకరొకరితో మాట్లాడిన శబ్దముగాక అంతట నిశ్శబ్దముగా నుండును. వారు చెడ్డ మాటలాడుకొన్నందుకు, వారిపేర్లు ఒక కాగితముమీద వ్రాయబడినది. మరుసటిరోజు ప్రత్యేకముగా వారొక గదియందు ఉంచబడిరి. ఒక గది యీ పనికొరకే యుంచుట అవసరమాయెను. ఇది పెద్ద ఆరోగ్యమైన గదియయియున్నది. దీనిలో చాలా కిటికీలున్నవిగాని, వాటి యెదుట అడ్డముగా గోడ కట్టబడినది, లేనియెడల చాలామందికి శిక్షగానుండదు సోమరులవలె ఊరికనే అక్కడుందురు. వారికి బుద్ధి వచ్చుదినమువరకు అక్కడనే యుండవలయును. వారు దినమంతయు కుట్టుపనిచేయవలెను. ఈ కుట్టుకువచ్చే పైకమువల్లనే వారు బ్రతుకవలయును. కొంతమంది రెండు లేక మూడు వారములవరకు యిక్కడనే యుందురు.

సాధారణముగా బిడ్డలకు బుద్ధితొందరగా కలుగుచున్నది. వారి నాలుకలు శుభ్రముగానుండిన తరువాత వారిని మరల మా మధ్య చేర్చుకొందుము. వారు క్షమాపణ అడిగినప్పుడు మాలో పాలుపొందువారై యున్నారు. దినచర్య వ్రాయు పుస్తకమందున్న యింకొక స్థలమందు పండిత రామభాయి వ్రాసినదేమనగా నేను గుడికి బైటికి వచ్చినప్పుడు ఒక జాబు నాచేతికి ఇవ్వబడినది. అది మరియొక జిల్లాలోయుండిన మిషనెరిదగ్గర నుంచి వచ్చినది. ఆమెగారు వ్రాసినదేమనగా, ఒక మరాటిస్త్రీని నీయొద్దకు పంపుచున్నాను. అక్కడ నీయొద్ద కొంచెము మేలు కలుగునేమో. ఆమె యిక్కడ ఉన్నప్పుడు పాపముచేసినది. అయితే ఆయన క్రూరముగా ఆమెనుదూషించిపోయెను. ఆమె స్వంతవారియొద్దకు పోవుటలేదు. నిన్నటిరాత్రి నేను ఆమెను మొదటిసారి చూచితిని. అయితే చాలా రోజులనుంచి యీ స్థలమందునే నివసించియున్నదట. ఆమెను కాపాడగలవని నిరీక్షించుచున్నానని వ్రాసెను, ఆమెనుగురించి దుఃఖకరమైన కథ యిదే. అటువంటివారు నా దగ్గరకు వచ్చుచున్నారు. ఆ స్త్రీయు ఆమె పిల్లవాడును తల్లుల యింటిలోకి చేర్చబడెను. కృపావాదము అను యింటిలో 220 మంది యుండిరి. వీరిలో చాలామంది 15 సంవత్సరములకు లోపుగానుండిరి. ప్రతిరోజున యేసుక్రీస్తును గూర్చి వారికి నేర్పించినందున వారు పెద్దవారైనప్పుడు వారు కూడా ఇతరులకు ఆత్మను దేహమును రక్షించు శక్తిగల దేవుని గూర్చి తెలియచేయుచున్నారు. ప్రతిమనిషి తగినరీతిగా పని చేయుచున్నారు. ఇటు అటు తిరుగుచు చూచిన తరువాత నేను నా గదిలో పనిచేయుటకు పోయినాను. ఒకటిన్నరఘంట

దేవుని వాక్యమును చదివి నా పని ఆరంభించినాను. బడిలోని పాఠములను ఇంకా బాగా చెప్పించుటకై యొక అయ్యవారు నాయొద్దకు వచ్చెను. ఆమెతో దీనిగూర్చి మాట్లాడిన తరువాత అమర్యాదగా నొక కూలిస్త్రీతో మాట్లాడినదో లేదో విచారణ చేయుట అవసరము. దీనికి అవునండీ అని చెప్పినదిగాని, క్షమాపణ ఆమె అడుగవలయునని గ్రహించినప్పుడు, కోపపడి వెలపటికిపోయి అర్ధఘంట అయినతరువాత తిరిగి వచ్చి ఆమెచేతిలో సామానుగదియొక్క తాళమున్నందున అది యిచ్చి పెద్ద శబ్దము చేయుచు సెలవుతీసికొనెను. ఈ శిక్షకు లోబడుటకు ఆమెకు తగిన మనసులేనందున, ఇద్దరు అయ్యవార్లుకూడా సెలవుకావలెనని చెప్పిపోయిరి. వీరు తగినటువంటి గద్దింపుకు ఒప్పకొనకుండా పోయినందుకు నాకు చాలా దుఃఖము కలిగినది. ఎందుకంటే వారు మేలుకు ఒప్పకోకపోయిరి. ఈ బడియొక్క చట్టములకు ఎవరైన సర్వసాధారణముగా లోబడకపోయినందున మనము బడినుంచి వెలపటికి అంపివేయుదుము; ఒక ప్రత్యేకమైన స్థలమందు వారిని కాపాడుట అవసరమైయున్నది. వడ్లపనియొక్క పైవిచారణాధిపతి నాయొద్దకు వచ్చి వడ్లవాడు నన్ను మోసముచేసెను. రేపటికి గింజలు మిగులలేదని చెప్పి పంపెను. అప్పుడు టపామనిషి జాబులు తెచ్చెను. తోటనుండి కొంతమంది మేత్రీలువారు తమయొద్ద పిల్లలను తగినరీతిగా కాపాడుట లేదు. కొంతమంది చిన్నపిల్లలు క్రూరముగా ఆ తోటకు వచ్చి కూరగాయలచెట్లను నాశనముచేసిరి. అక్కడ ఇంకొక మేత్రీము వచ్చి తనయొద్దయుండిన యొక చిన్నపిల్ల చాలాసార్లు దొంగపనిచేసి, పండిత రామభాయిని చాలా చెడ్డమాటలు మా

ట్లాడినది. వారికి ఆ కంపౌండులోని యొక బజారుయున్నది. అమ్మువాడు వచ్చి వారియొద్ద కొన్ని పండ్లు తీసికొనెను. గింజలుగాని, కంబళ్లుగాని తెప్పించుటకు నాయొద్ద ఎంతమాత్రము పైకము లేదని తెలియును. ఈ చిన్న పనులన్నియుగాక యింకా చాలా మనవులను విననలయును. సాయంత్రము త్వరగా వచ్చినది చేయవలసినపని ప్రతిరోజు చాలా తక్కువాయెను. చేయవలసినది చాలా మిగిలియుండెను. ఈ కంపౌండులోని పనియొక్క భారము ఇంకా చాలా ఎక్కువగా నవుచున్నది. పురుషులుగాని స్త్రీలుగాని అందరు నాయొద్దకు వచ్చి వారి మనవులన్నియు తెలియచేయుదురు. నాయొద్దకు వచ్చిన ఆఖరిమనవి యేమనగా ఒక చిన్నపిల్ల నాయొద్దకు వచ్చి నా తలవెంట్రుకలకు తగిన ఆముదము లేదనెను. నేను ఆమెతో కొన్ని మాటలు చెప్పి నా శక్తి కొలది ఆమెను సమ్మతిపర్చినాను. ఇంకా తలుపులయొద్ద నుండిన వారిని నెమ్మదిగా పంపివేసినాను. నా కాలు తల నొప్పిగానున్నది. నేను ౮$\frac{1}{2}$ గంటలకు పండుకొనకమునుపు, నా బైబిల్ విప్పి చదువ నారంభించితిని. యెషయా 9: 6. "ఆయన భుజముమీద రాజ్యభారముండెను. ఆశ్చర్యపరుడును, ఆలోచనకర్త శక్తిమంతుడైన దేవుడు, సమాధానకర్త నిత్య యుగముల తండ్రి" అను ఈ వాక్యమును చదివి ఆ భారము నామీద లేదు అని తెలిసికొనినందువల్ల ఎంతో నెమ్మది విశ్రాంతి నాకు కలిగెను. అప్పుడు పరిశుద్ధాత్మ నాతో మార్కు 11: 24. "అందుచేతను మీరు ప్రార్థించి అడుగుకొనువాటినెల్లను మీరు పొందుదురని చెప్పబడెను." అప్పుడు దేవునికి ప్రార్థించితిని. ఎన్నో అక్కరలు నాకుండెను. ఆత్మకొరకును దేహముకొరకును మనస్సుకొరకును ప్రార్థించితిని.

ఆడపిల్లలయెడల యేసుకు కలిగిన ప్రేమా మనస్సుండవలయును. వారందరి భోజనములు బట్టలు జీతము చెల్లించుటకు పైకము కట్టుటకు చాలా పైకమును, ఇటికలు, చెక్కలు, సున్నము మొదలయినవాటికొరకు పైకమును నాకు విరోధముగా కలుగు యుక్తులకొరకు మిక్కిలి శక్తి ధైర్యము కలుగునట్లు చాలా ఆశతో ప్రార్థించితిని. కొంతమంది చిన్నపిల్లలను ప్రత్యేకముగా నొక గదియందు పెట్టినాను. వారికొరకు నేనేమిచేయవలెను. వారిలో నొక పిల్లకు చాలా దొంగస్వభావమున్నది. ఇంకా ఆరుగురు మేము ఎప్పుడైనను క్షమాపణ అడగనే అడుగమనిరి. ఆ స్త్రీకి సెలవిచ్చుటకు నాకు ఆశయున్నది. ఎందుకంటే ఆమె మంచిదేగాని మంచిక్రియలు మంచిమనస్సు ఆమెకు లేదు. ఆడపిల్లలమధ్య ఆలాటి మనిషియుంటే వారికి మంచిమనసు కలుగదు. అటువంటివారిలో ఇంకా మోసముండకుండుటకు, నాకు జ్ఞానము, ఓపిక, ప్రేమ యుండునట్లు దయచేయుము. ఎల్లప్పుడు అసూయమాటలు మాట్లాడు పిల్లలుండిరి. వారితో మాట్లాడుటకు నాకు శక్తిలేకపోయెను. నామీదనుంచిన భారము తప్పించగోరుచున్నాను. కొంతమంది పిల్లలకు కాయలవచ్చినది చాలామంది చావుస్థితిలోనుండిరి. వారికొరకు ఆరోగ్యము ఓదార్పు కావలెను. పనిచేసినవారికొరకును బడిపిల్లలందరికొరకును ఆత్మీయమైన భోజనము నాకు కావలెను. తుదకు నా హృదయములోని భారము దేవునిమీద పెట్టబడియున్నదని ప్రభువునందు సంతోషించితిని. 4 కీర్త. 8 వ. "అధికసంతోషము నా హృదయములో పుట్టించితివి. నేను పండుకొని నిద్రింతును. ఏలాగనగా యెహోవా నీవు నన్ను సురక్షితముగా చేయుదువు."

ఈ అధ్యాయము ముగించకముందు 1901 సం॥ డిసంబరు నెలయందు రెవరెండు డబ్లియు. బి. బాగ్సుదొరవారు తాను చూచిన పనినిగూర్చి యేమి వ్రాసెనో చెప్పగోరుదును. "నేను చాలాసార్లు చాలా సంగతులు వినినానుగాని చూచినతరువాత సగము తెలియజేయబడినది. సమాధానము ఎక్కువ పవిత్రత క్షేమముగలిగిన యింటిలో రెండువేలమంది యుండిరి. అందరిని సౌఖ్యముగా కాపాడుటకు మంచి గాలికొరకు కిటికీలుగల గదులు కట్టబడినవి. వాటిలో భోజనముగది 425 అడుగుల పొడువు ముప్పది అడుగుల వెడల్పు. స్టోనుగది, రొట్టెలుచేయు స్థలము, ఆస్పత్రిగదులు, నానావిధమైన పనులుచేయు గదులు, పండిత రామభాయి యుండుటకు గదులు, దర్శించువారికొరకు గదులు, ఒక పెద్దయిల్లు, ప్రార్థనగుడి యుండెను. అన్ని పెంకులతో కట్టబడినవి. ఈ కంపౌండులో అయిదు మంచిబావులున్నవి. వాటిని త్రవ్వినప్పుడు వచ్చిన రాళ్లతోనే కట్టబడినవి. రాళ్లు కొనుటకు అక్కరలేదు. చాలా నీడచెట్లు పండ్లచెట్లును తోటనిండా కూరగాయలున్నవి. 5 సం॥ క్రిందట ఇది కేవల భూమిగాక మరేమి లేదాయెను."

పండిత రామభాయియొక్క కుమార్తెయయిన మనోరమభాయి 1900-ల సంవత్సరము అమెరికాదేశమునుండి వచ్చెను. శారదాసౌధమందు మూడు ముఖ్యస్థలములున్నవి. ముక్తి, షెడామ్షన్. మరియొక స్థలము ఇంకొకరి అధికారము క్రింద యుండెను.

ఆమెకు నేర్పించు శక్తి చాల నున్నందున ఆమె తల్లిని చాలా సహాయపడినది. ఆమెకు చాలా శక్తియు ఆశయుయున్నది.

1901 సంవత్సరము మరాటిభాష నెరిగిన చాలా భక్తిగలిగిన మిశమ్మ, ఆమె వదిన మనో కనకభాయి, మిష్టర్ గార్డ్నర్ గారు, మిస్. ఆస్పన్ అమెరికాదేశమునుండి వచ్చిరి. మేరి భాయియు యింకా చాలామందియు ఈ పనియందు సహాయపడిరి. మరియు ఈ గుడి చాలా సొగసులేదుగాని పెద్దగుడి 5000 మంది దానియందు కూర్చుండు స్థలము. ఇది 2030 అడుగుల వెడల్పు లోపల కొలత. ఇంటి దూలము 107 అడుగుల పొడవు. ఈ భూమి టేకుకర్రతో కట్టబడినది. అది నిండా సొగసుగానుండెను. అప్పుడు పునాదియొక్క మూలరాతి యందు ఇట్లా వ్రాయబడినది.

"దేవుని స్తోత్రించుము."

"శక్తిచేతనైనను బలముచేతనైనను కాదుగాని నా యాత్మచేత నగును."

"ఆ బండ క్రీస్తే."

"ఈ బండమీద నా సంఘము కట్టుదును."

"క్రీస్తుయేసే మూలకు తలరాయియైయుండగా, కట్టబడునది యావత్తు ఆయనలో సంయుక్తపరచబడి, ప్రభువులో పరిశుద్ధమైన దేవాలయమగుటకు అభివృద్ధిపొందుచున్నది. అందులో మీరుకూడ ఆత్మయందు, దేవునికి నివాసస్థలముగా కట్టబడుచున్నారు."

"మా కుమారులు తమ యౌవనకాలమందు ఎదిగిన లేత మొక్కవలె నుండగా, మా కుమార్తెలు నగరు ప్రతిమలవలె చెక్కిన మూలకంబములవలె నుండగా,"

"1899 సంవత్సరము సెప్టంబరు 20 తేదిన"

"ఈ కట్టడముయొక్క పునాదిరాయి క్రీస్తుపేర వేయబడెను."

కొన్ని గమనింపదగిన సంగతులు చూచువారికి ఆశ్చర్యముగా నుండును.

1. ఈ స్థలమందుండు సంతోషము. — ఈ చిన్నపిల్లలు సంతోషముతోను ఆనందముతోను ఉండిరి. స్త్రీలందరి ముఖములు క్రూరత్వమునుండి తప్పింపబడి విడుదలపొందినవారి ముఖములవలె నుండెను.

2. మర్యాదక్రమము.—అన్నియు మర్యాదగా జరిగించబడుచుండెను. కఠినమయిన ఆజ్ఞలుగాని శబ్దములుగాని లేక అన్నియు ఒక గడియారములోని మరలవలె క్రమముగా నుండెను.

3. ఈ స్థలమందలి జనులభక్తి. — ప్రతి పనివారి దేవునిపని యని చెప్పకపోయినప్పటికి ఇతరులు చూచి తెలిసికొనగలరు. ఆయన సమస్తమందు మొదటివాడైయున్నాడు. వారు చేసినది యావత్తు ఆయన సేవకొరకు ఆయన మహిమకొరకున్ను అయియున్నది.

గొప్ప నమ్మకమైన అపరిమితపని జరిగించునదెవరంటే ఈ యిండియాదేశముయొక్క కుమార్తె. ఇది మిషనెరి సొసయిటీ పనికాదు; యూరోపుదేశ సొసైటీవల్లకాదు. హిందూదేశపు విధవయొక్కపని. ఇది దేవుని శక్తియయియున్నది. ఆమెవలె నింకా చాలామంది హిందూస్త్రీలు వారి స్వంతదేశముకొరకు కష్టపడి, స్వంతముగా పనిచేయుట చూచినట్లయితే దేవునిపని బాగా జరుగును.

XII. అధ్యాయము.

ఆత్మీయ నేర్పు.

"ఇది శక్తిచేతనైనా బలముచేతనైనా కాదుగాని నా యాత్మచేత నవునని సైన్యముల యెహోవా ఆనతిచ్చెను." జెకర్యా 4: 6.

"నీ బిడ్డలందరు యెహోవా సేవకులగుదురు; వారి నెమ్మది అధికముగానుండును." యెషయా 54: 13.

పండిత రామభాయి "విధవల అధ్యాయమ"ని పలుమారు పిలుచు అధ్యాయములో మొదట తన పుత్రికకును తరువాత పదియవ అధ్యాయములోని పదునైదునుంది క్రైస్తవబాలికల ప్రతివారికొరకును తాను వాదించిన వాగ్దత్తమే యీ వచనమై యున్నది. క్రైస్తవ బిడ్డలందరు సమానముగ నుండుటకై చేసిన ప్రార్థనను ప్రభువంగీకరించినవెనుక యీ వాగ్దత్తమునుగూర్చి మనవిజేసెను. మరియు వారి సంఖ్య రెండువేలవరకు హెచ్చగా ప్రతి నూతన విశ్వాసియు దేవునివల్ల నేర్పును తర్బీతును పొందుటకై ఆయన కృపాసనము యెదుటికి తేబడి అప్పగింపబడిరి. 1896 సంవత్సరమున ప్రాతఃకాల ప్రార్థనాకూటము స్థాపింపబడి ఆరునెలలవరకు జరిగింపబడుచుండెను. అప్పుడా కూటమునకు హాజరగువారందరు విస్తార ఆత్మీయ మేలులొందిరి. ప్రభువు తరువాత నడిపించిన విశ్వాసమూలమైన పనికి యిదే మూలమని పండిత రామభాయి నమ్ముచున్నది. శారదాసాధమునకు సంబంధించిన క్రైస్తవబాలికలు ఆకటిబాధచే పీడింపబడువారిని

చేర్చుకొని జాగ్రతగా కాపాడి సకల రోగములవలన కలుగు బాధలనుండి విడిపించ శక్తిమంతుడైన పరమవైద్యునిగూర్చి వారికి తెలుపుటయు ఆశ్చర్యముగానుండును. రోగులు స్వస్థతకొరకు యేసుక్రీస్తుని అడుగుచు శ్రమనివారణనొందిరి. వారు దేహారోగ్యముకొరకు దేవునివైపు చూచుటవల్ల ఆత్మరక్షణకొరకు ప్రయాసపడుట సులభమార్గమాయెను. ఎనిమిదేండ్ల వయస్సుగల టిజియాయను బాలిక కరువుకాలమందు కలుగు పాండురోగముచేత బాధపడుచుండెను. ముఖము వాచి కండ్లు తెరువలేక నిండు జ్వరముతోనుండెను. ప్రార్థనవల్ల అనేకులు బాగుపడుచున్నారని తెలిసి తనకొరకు ప్రార్థించుమని పండిత రామభాయిగారికి వర్తమానమంపిరి. ఆమె వెంటనే తన పనివిడచి తన గదికి కొంచుపోయి ప్రార్థించి తరువాత భోజనమిప్పించి బాగుపడుటకై యేసు నడుగమంటిని. ఆలాగు మూడుదినములు చేసినవెనుక బాగుపడి పరుగులెత్త శక్తిగలిగెను. అప్పటినుండి ఆరోగ్యముగల మంచి క్రైస్తవ బిడ్డయాయెను. కరువుకాలమందు మిక్కిలి కష్టపడిన ముప్పది సంవత్సరముల యీడుగల కాశీభాయి అను నామె క్షయరోగమువల్ల బాధపడుచు పడకమీదనే పండుకొనియుండెను. ఒక దినమందు ఒక మిశమ్మగారు తన వాడుకచొప్పున బైబిల్ క్లాసు నడుపుచు యేసు పక్షవాయువుగలవాని స్వస్థపరచిన సంగతి నేర్పించుచుండెను. "నీ పాపములు క్షమింపబడినవని చెప్పుట సులభమా, లేచి నడువుమని చెప్పుట సులభమా?" అను వాక్యములను విశదపరచుచు కాశీభాయి గది తట్టు తిరిగి కాశీభాయి క్షయరోగమువల్ల కృశించియున్నది. మీలో నెవరైన నామెను స్వస్థపరచగలరా, ఆమె పాపములను

క్షమించగలరా? యనెను. అందుకా బాలికలు అవి మా శక్తికి మించినవనిరి. అప్పుడా మిశమ్మ కాశీభాయియొక్క రోగమును కుదుర్చి పాపములు క్షమింప శక్తిగల రక్షకునిగూర్చి చెప్పెను. అప్పుడు పడకమీదనుండి లేవలేనని తలంచియుండిన కాశీభాయి ఆశ్చర్యముగా గదిలోకి ప్రాకెను. ఆ మాటలను వినుచు పరిశుద్ధాత్మ ప్రేరేపణవల్ల రక్షింపబడుటకు కోరెను. ఆమె ఆకస్మికముగా లేచి తానెంత గొప్పపాపినైనది, ఎంతటి పరితాపము నొందుచున్నది, తన బలహీనస్థితిలో వారికి వణకుచు జెప్పి తన పాపములు క్షమింపబడునట్లు ప్రార్థింప వేడెను. పాపము లొప్పుకొనిన వెనుక అందరు మానులైయుండిరి. ప్రార్థనకాలమందు ఆత్మ వారి హృదయములను తట్టినట్లగుపడెను. ఒకడు లేచి ఆ సభలో ప్రార్థించు సమయమున అందరు మంత్రాధీనులైనట్లు కనుబడిరి. కాశీభాయి దేవుడు తన నంగీకరించినాడని కనుగొని తన గదికి వెళ్లెను. ప్రభువు తనను స్వస్థపరచగలడని నమ్మెను. తన సకల బాధలనుండి విడిపించబడుటకై ప్రభువు తనను పిలుచునట్లు ఆతురతతో ప్రార్థింపనారంభించెను. కొన్ని దినములైనపిమ్మట ఆమె ప్రార్థన ఆలకించబడెను గనుక పండిత రామభాయియొద్ద తన చిన్నబిడ్డను విడచి నెమ్మదిగా పరలోకగతురాలాయెను. మా సమాధుల తోట కరువుకాలమందు చనిపోయినవారిచేత నింపబడియున్నది; అయితే అనేకులు కాశీభాయివలె నిద్రించియుండుట ఎరిగి ఓదార్చబడితిమి. మధ్య యిండియాలోని బాలికలనేకులు యదార్థముగా మారుమనస్సుపొంది భక్తిగల క్రైస్తవులైరి. అయినను వారు క్రీస్తుయందు పసివారే. ఎట్లనగా గుజరాతిదేశము

నుండివచ్చిన బాలికలవలంభించుచుండిన మూఢభక్తి విగ్రహారాధనాభ్యాసములు వీరిని వశపరచుకొనెను. చాలామంది హిందూబాలికలు తాము దురాత్మలమై యున్నామని బహిరంగముగా నొప్పుకొనిరి. సకల రోగములకు తొందరలకు అవియే కారణభూతములని యొప్పుకొనిరి. బడిలోనివారెవరు మరణించినను దయ్యము ప్రేరేపణవల్లనే జరిగినదని తలంతురు. తుదకా మిశమ్మగారు క్రైస్తవబాలికలనందరి నొకచోట జేర్చి దురాత్మల భీతినుండి వారెట్లు విడిపించుకొనగలిగినది కనుబరచెను. యేసు క్రీస్తు సైతాను రాజ్యమును లయపరచ వచ్చియుండెనని బైబిలునుండి వారికి తెలిపెను. ఇట్టి బోధయందు వారు నూతన వెలుగుపొంది త్వరలో పాతవాడుకలను జయించి క్రొత్త స్నేహితులును వాటినుండి జయమొందునట్లు నేర్పుచుండిరి. పండిత రామభాయిగారు తమ క్రైస్తవబాలికలకు బైబిలువిషయములో కించిద్జ్ఞాన మక్కరైయున్నదని యెరిగి బైబిలును యావత్తు క్రమముగా నేర్పించుట ముఖ్యముగా అవసరమని తలంచెను. ఆరుమాసములలో బైబిలు యావత్తు ముగింపజేయుటకై దినమున కేడేసి అధ్యాయములు చదువ నిర్ణయించెను. ప్రతిదినము క్లుప్తమైన బోధ కొంతమట్టుకు నేర్పబడును. ఇందువల్ల బైబిల్ కథలు బాగా నెరిగినవెనుక ఆలోచనపూర్వకముగా జదువుట యుక్తమని తలంచెను. శారదాసాధమందలి బాలికలకు ప్రార్థనకూటమెంత ఉపయోగమో అట్లు మధ్య ఇండియానుండివచ్చిన బాలికలకును ఉపయోగమని యెంచి అట్టి కూటమొకటి యేర్పరచెను. వారిలో ననేకులు సంసారములు గలవారైనందునను, రోగులను పరామర్శించువారైనందునను,

ఉపాధ్యాయురాండ్రయినందునను వారి కక్కరైన కృపాబలముకొరకు ఒక గంట ప్రార్థనలతో గడుపసాగిరి. ఇదియు బైబిలుక్లాసును వారిని క్రైస్తవసేవనిమిత్తము సిద్ధపరచునదైయుండెను. మధ్య ఇండియానుండివచ్చిన బాలికలలో దాదాపు 75 గురు క్రైస్తవసేవకొరకు ప్రత్యేక బోధనాభ్యాసము కావలెనని కోరిరి. ఆలాగు వారు సత్యవేదాంతబోధనాభ్యాస పాఠశాలలో జేరిరి. ఈ తరగతికి సంబంధించినవారు తమకంటె కొంచెము పెద్దవారితో కలసి కెడ్గాం యూరిచుట్టునుండు గ్రామాదులకు అప్పుడప్పుడు వెళ్లి హిందూజనులకు సువార్త ప్రకటించువారు.

1899 సంవత్సరమున ముక్తిలోనున్న సంఘకాపరియగు రెవ. డబల్యూ. డబల్యూ. బ్రూయెరు దొరగారు అమెరికాకు సెలవుమీద వెళ్లిరి. వారి స్థానము తీసికొనువారెవరు లేకుండెను. పండిత రామభాయిగారు రెవ. డబల్యూ. ఇ. రాబిన్సు దొరగారు తగినవారని తోచినను ఆయన యుండు స్థల మిక్కడికి చాలా దూరమైనందున కెడ్గానుకు వచ్చుటకు అసాధ్యమని తోచెను. అయినను పండిత రామభాయిగారు రాబిన్సు దొరగారి పైవిచారణకర్తయగు ఆస్బర్న్ దొరగారికి ఉత్తరము వ్రాసి వారిని పునహాకు మార్చునట్లు కోరెనుగాని యాలాగు చేయుటకు వీలు కాకపోయెను. ముక్తిసంఘమునకు అధ్యక్షులులేని సంగతి ఆస్బర్న్ దొరగారికి భారముగానుండి యొకనాటిరాత్రి నిద్రపట్టకపోయెను. తుదకాయన తన భార్యతో "నాకు కెడ్గానులో జరుగు పనియందు చాల ఇష్టము కలదు. రాబిన్సు దొరగారిని పునహాకు పంపవలెనని" చెప్పెను. వారీవిషయమునుగూర్చి ప్రార్థిం

చిరి. అప్పుడే రాబిన్సు దొరగారు కెడ్గానుకు వచ్చిరి. మాతో నేమాత్రము ఏకీభవించని వేరే తెగవారు డబ్బు ఖర్చులేకుండా ముక్తిసంఘమునకు ఒక అధ్యక్షుని పంపునట్లు ప్రభువు వారిని ప్రేరేపించెను. ఇందునుగూర్చి రామభాయిగారు దేవునికి స్తోత్రములు చెల్లించెను.

1900 సంవత్సరము జూలైనెలలో కరువుకాలమందుండిన బాలికలలో నుజ్జీవమారంభమాయెను. మరియు నిది ప్రార్థనకూటమువలనను, బైబిల్ నేర్పించుటవలనను, బడి యుపాధ్యాయుల బలమువల్లను, పండిత రామభాయియు ఆమె సహా సేవకుల యుపవాస ప్రార్థనలచేతను కలిగిన ఫలమైయుండెను. ఒక సబ్బాతున అయిదుగురు బాలికలు రక్షించబడుటకు మనసు జూపిరి. ఈ సంఖ్య నానాటికి హెచ్చి నన్నూరుమందియైరి. వారు బైబిలు తరగతులలో చేర్చుకొనబడిరి. కెడ్గానులోనున్న బాలికలమధ్య ఈ ఉజ్జీవఫలితమైన ప్రత్యేక ఆరాధనలు డిశంబరువరకు జరుగుచునేవచ్చెను. రెవ. ఎం. బి. ఫుల్లరు దొరగారు మధ్య ఇండియానుండివచ్చిన బాలికలకు బోధింపగా వారు చాలా మేలులొందిరి. ఆ సమయమందే గుజరాతిదేశమందు పనిచేయుచున్న రెవ. ఉడ్వార్డు దొరగారు ఆ దేశబాలికల సభలలో వారి స్వభాషయందు ప్రసంగించిరి. అనేకులు క్రీస్తుతట్టుకు త్రిప్పబడిరి. ఆయన వారిని విడచి వెళ్లినవెనుక అసాఖ్యపడి వారితో మాట్లాడిన రక్షకునియొద్దికి కొంచుపోబడిన సంగతి పండిత రామభాయిగారు తెలిపినప్పు డా బాలికలలో ననేకులు కన్నీరు విడచిరి.

1901 సంవత్సరపు దినచర్య వ్రాయు పుస్తకమందు పండిత
రామభాయిగారు ఇట్లు వ్రాసియుంచిరి. ఈ క్రైస్తవబాలి
కలందరు దేవునివాక్యమును విశ్వాసపూర్వకముగా నవలంభిం
చుటకు నేర్పబడిరి. వీరి యుపదేశముకొరకు సబ్బాతుబడులు,
బైబిలు తరగతులు కలవు. క్రైస్తవులుకాని వేరే బాలికలను
నిర్లక్ష్యపెట్టుటలేదు. వారుకూడ బైబిలు తరగతులకు హాజరై
కీర్తనల గ్రంథములోని కొన్ని కీర్తనలు, పది యాజ్ఞలు, ప్రభువు
నేర్పిన ప్రార్థన, కొండమీది ప్రసంగములోని కొన్ని యంశ
ములు పెక్కు క్రైస్తవపాటలు కంఠపాఠముగా నేర్చుకొనిరి. వారి
లో ననేకులు చదవ నారంభించుచున్నారు. వారు బాగుగ చద
వగలుగగానే బైబిలును తామే చదువుకొందురు. క్రొత్తగా
చేరిన బాలికలలో ముప్పదిమంది వారి బంధువులవలన తిరిగి తీసి
కొనిపోబడిరి. వారు తమతోకూడ దేవునివాక్యమును తీసి
కొనివెళ్లిరి. దేవుని వాక్యములోని కొన్ని భాగములు, కొన్ని
పాటలు కంఠపాఠముగా వారికి వచ్చును. ఇది స్వల్పముగా
నగుపడినను దాని ఫలితమెవరికి తెలియును? "కార్యములు
అల్పముగా నున్నకాలము తృణీకరించువాడెవడు?" (జెఖర్యా
4: 10.) దేవుని బిడ్డలైన యీ చిన్నవారిలో ననేకులు ఆయన
శుభవర్తమానమును తమ స్వజనులకు చెప్పగలిగిన శక్తిమంతు
లైరి. రక్షణకును వివేకమునకును ఆధారమైయున్న నిజదేవుని
యొద్దికిని, ఆయన కుమారుడైన యేసునాథునియొద్దికిని వారిని
తీసికొని వచ్చెదరు. దాదాపు రెండువందలమంది యీ స్థాప
నకు సంబంధించిన కట్టడపు పనులమీదను, ఇతర పనులమీ
దను నియమింపబడియున్నారు. వారు తమపని నారంభింపక

ముందు గుడికివచ్చి ప్రార్థనకూటమునకు హాజరై బైబిల్ బోధ
లను విందురు. ఇంతకు పూర్వము నీచమైన పాటలుపాడు వీరు
రాళ్లను కూర్చునప్పుడుగాని యిండ్లు కట్టునప్పుడుగాని వేరే
భారమైన పనులు చేయునప్పుడుగాని మనోహరమగు క్రైస్తవ
పాటలు పాడుదురు. ఈలాగు వారు తమ కష్టముల నెంచక
హృదయానందభరితులైయుందురు. మా బడి బాలికలు
చక్కగా పాడనేర్పించినందున తమ భర్తలతో గలసి ప్రార్థనకూ
టములకు వచ్చు నితర స్త్రీలు పాటలను చక్కగా పాడ నభ్యాస
పడుచున్నారు. వారు పురుషులతో గలసి పాడి నిజదేవుని స్తోత్రిం
చుటను చూచుట యెంతో యానందమైయున్నది. గ్రామాదు
లలో దేవుని వాక్యమును వినినవారిలో ననేకులు విగ్రహారా
ధనను విడిచి హృదయములందు క్రీస్తు నంగీకరించిరి. కొందరు
తమ విశ్వాసమును బహిరంగముగా నొప్పుకొనిరి. వారు
సబ్బాతు ఉదయమున ఆరాధనలకు వచ్చి సబ్బాతు బడి
పాఠములు నేర్చుకొందురు. కూటము జరుగుకాలమందు అమ
ర్యాదగా ప్రవర్తించినవారిని బయటికి పొమ్మని చెప్పించుకొనుట
చిన్నతనమని గ్రహించిరి. స్త్రీలను ఘనపర్చుటకును వారు
నేర్చుకొనిరి. దేవునివాక్యము వారి హృదయములందు సమ్మ
కముగాను క్రమముగాను నాటబడినందున నొక కాలమున నది
అపరిమితముగా ఫలించును. విస్తార పంటకోయుటకు పనిచేయు
చు ఆశించుచు ప్రార్థించుచు నిరీక్షించుచున్నాము. ముక్తి
లోని బాలికలమధ్య జరిగిన మొదటి విదేశపు మిషనెరీల కూట
ముయొక్క వృత్తాంతము మనస్సును ఎక్కువగా కదలింప
జేయునదైయున్నది. అబ్రహామ్సు మిశమ్మగారు 1899 సంవ

త్సర ఆరోహణ ఆదివారమున పండిత రామభాయిగారికి నేడు లోకములోని జనులెల్లరు మిషనెరికూటము జరిగింతురని జ్ఞాపకముజేసి ముక్తిలోగూడ ఇట్టికూట మున్నయెడల బాగా నుండునని సలహాయిచ్చెను. తగిన యేర్పాటులు చేయబడి చీనామధ్యభాగమున జరుగు మిషనుపనినిగూర్చి యొక కూటముండునని యుదయారాధనలో తెలిపిరి. చందా పోగుచేయుటకై బాలికలకు ఒకరు ఇతరులకు మరియొకరు ఏర్పడి వాటినిగూర్చి సాయంకాలము నాలుగుగంటలకు వాటిని కూటమునకు తెచ్చుటకు నిర్ణయించిరి. అన్యులయొద్ద చందాపుచ్చుకొన నుద్దేశింపబడకున్నను వారియొద్దకు వెళ్లినప్పుడు అనేకులు పరదేశములకు సువార్త పోజేయుటకై యెక్కువ చందాలిచ్చిరి. ఇట్టి పైకము ఎచ్చటికి ఏ పనికొరకు పంపించునది వారు వచ్చి వినుటకై మనవిజేయబడిరి. రెవ. జే. హడ్సన్ టెయిలరు అను దొరగారినిగూర్చియు ఆయన పనినిగూర్చియు వారికి జెప్పినతరువాత పండిత రామభాయి కానుక నర్పించిన విధవ పటమును జూపి ఆమెనుగూర్చి తెలియజేసిరి. అప్పుడు రామభాయిగారు తన బాలికలవైపు చూచి "మనము ఎక్కువ పుచ్చుకొనినవారము గనుక ఎక్కువ నిచ్చువారమై యుండవలెను" అని చెప్పెను. ఆ యుదయమందే నేను కొంతపైక మియ్యగోరితినిగాని నా చేతిలో ఏమియు లేకపోయెను. మధ్యాహ్నవేళలో మిగుల అలసి గాఢనిద్రపోతిని. మేల్కొనినప్పుడు ఒక క్రైస్తవ సహోదరుని యొద్దనుండివచ్చిన 30 రూ. నోటుగల జాబు నా తలగడమీద కనుగొంటిని. దానియందు "ఇదిగో నీకు 30 రూ. పంపుచున్నాను. దీనిని నీ స్వంత అక్కరలకొరకును లేక నీ యిష్టము

వచ్చిన మరిదేనికొరకైనను వాడుకొనవచ్చునని" వ్రాయబడియుండెను. కాబట్టి బాలికలారా, దీనిని మీకు బహుమతిగా ఇచ్చెదను. మిఠాయికొరకైనను, గొప్ప విందుజేసికొనుటకైనను, మీ యిష్టమువచ్చిన మరిదేనికైనను ఉపయోగించుకొనవచ్చునంటిని. వెంటనే నూర్లకొలది ఆ బిడ్డలు "హిందూస్థానమునకు పంపుమని కేకలువేసిరి." అనగా మధ్య ఇండియాలోని తమ స్వజనులకు సువార్త ప్రకటింపబడునిమిత్తమని వారి యర్థము. అప్పుడు పండిత రామభాయిగారు సమయానుకూలముగా మీరు చెప్పినది "యొకడు చక్కెరచేసికొని తనకుతానే తినివేసినట్లున్నదని" చెప్పెను. బాలికలు దాని గ్రహించి వెంటనే అది చీనాదేశమునకు పంపబడవలెనని మనవిజేసిరి. అక్కడనున్న యొక స్త్రీ తన నెలజీతములో సగము నిచ్చివేసెను. మరియొకతె తనకు కలిగినదంతయు నిచ్చివేసెను. ఆ కూటమందు జమచేయబడినది యావత్తు 55 రూ. మలాఖీ 3: 18 వ. ప్రకారము పండిత రామభాయిగారు దేవుని బిడ్డలంపించు పైకమంతటిలో పదియవభాగము తీసికొని ముక్తి సంరక్షణకొరకుపయోగింప తీర్మానించుకొనెను. పైకముగలిగిన యామె సహాయకురాండ్రందరు ఆలాగు చేసిరి. ఇట్లు వచ్చు పైకమును ఏలాగు ఉపయోగింపవలెనో తీర్మానించుటకై కొందరు పెద్దవారిని ఒక కమిటిగా 1900 సం॥ ఆగస్టునెలలో నేర్పరచిరి. కొంత పైకము దేవాలయపు మూలధనముగా నియ్యబడెను. తాము ప్రేమించిన హిందూస్థానములోని కొన్ని భాగములకు కొంత పైకమంప బాలికలు సెలవుపొందిరి. బాక్సరులచేతులలో బాధింపబడువారు విడుదలనొందుటకై చీనాదేశమునకు బంపవలెనని రాబి

న్ను దొరగారిచేతికి అయిదువేల రూపాయలియ్యబడెను. ఈ మొత్తములోనే 1500 రూ. సి. ఐ. యం. వారికియ్యబడెను. సి. యం. ఎస్. వారికి 500 రూ. లియ్యబడెను. వెయ్యి రూపాయలు అమెరికా బోర్డువారికిని మరియొక వెయ్యి మరియొక సభవారికిని, ఇంకొక వెయ్యి మెతడిస్టువారికిని, 260 రూ. మెతడిస్టు న్యూకనెక్షను వారికి నియ్యబడెను. అమెరికాలో కొందరు ఆ బాలికలలో కొందరిని దత్తుగా పెంచుచున్నారు గనుక వారు క్రమక్రమముగా ధాతృత్వముయొక్క విలువను నేర్చుకొందురని" పండిత రామభాయి వ్రాయుచున్నారు. అట్లు చేయువారు ఆదివారమునాడు ఒక పూట భోజనము మానివేయుదురు. ఇట్లు ఎత్తిపెట్టబడిన సొమ్ము మా చుట్టుప్రక్కల నుండు బీదవారికిని లేమిగలవారికిని అన్నవస్త్రములకొరకు పంపబడును. దేవుని పనికొరకు తమకు కలిగిన దేదియైనను నిచ్చుచుండుటచేత ప్రభువు వారికి ఏ కొదువ రానియ్యలేదు.

1901 సంవత్సరము సెప్టంబరు నెలలో ఇండియాదేశపు క్రైస్తవులమీదికిని ముఖ్యముగా ముక్తిలోనున్న సభమీదికిని పరిశుద్ధాత్మ కుమ్మరింపుకొరకు పండిత రామభాయిగారు పట్టుదలతో ప్రార్థించెను. సభవారి మధ్యను, క్రైస్తవబాలికల మధ్యను ఐకమత్యముకొరకు కూటము స్థాపింపబడెను. దేవుడు వారి ప్రార్థనలను మిక్కిలి ఆశ్చర్యముతో నాలకించెను. అందరు గొప్ప ఆశీర్వాదముల ననుభవించిరి. అప్పుడే 1200 మంది క్రీస్తునామములోకి ముంచబడిరి. అయినను సహాయకులందరు పని సఫలకరముగా జరిగింపబడుటకై బలముకొరకు మొరబెట్టిరి. అనేకులు క్రైస్తవులు నిజముగా తాము పాపబ్రతుకులో

నున్నామని గ్రహింపలేదు. తుదకనేకులు పాపమనగా నేమిటో దాని నెరుగలేదు. దేవుడు మాత్రమే వారికి తెలియజేయగలడు. దినములు గడువను మేలుకు ప్రతిగా కీడు కనుబడుచుండెను. అప్పుడు అకస్మాత్తుగా ఫలము కనుబడెను. జూలై 16-వ తేదిన పండిత రామభాయి యథాప్రకారము ఆరుగంటల ప్రాతఃకాల ప్రార్థనకూటమునకు వెళ్లినప్పుడు అక్కడ ఇన్నూరుమంది యుండిరి. అయితే రామభాయి దుఃఖితురాలైయుండెను. ఎందుకనగా ఆ ముందటిరోజున వారు అసత్యముగా ప్రవర్తించిరి. కాబట్టి ఆమెగారు యథాప్రకారము కూటము ముగింపక బైబిలు తెరచి ఆ బాలికల హృదయములు గ్రుచ్చుకొనునట్లు ఉపన్యసించిరి. అది ముగియగానే యిష్టమైనవారు వెళ్లవచ్చునని చెప్పెను. అయితే వారు ప్రభువును ధ్యానించుటకు ఇష్టపడి యిక్కడ నుంటే ఇతరపనులనుండి క్షమింపబడుదురని చెప్పెను. కొంతమంది బాలికలు భోజనపు వేళకు వెళ్లిపోయిరిగాని యనేకులు ప్రార్థనయందు గడిపిరి. దాదాపు రెండు గంటలవరకు ఒకరితో నొకరము మాట్లాడక మానముగా నుంటిమి. కూడియున్నవారు దేవుడు తమ హృదయములో మాట్లాడుచున్నట్లు అనుభవనీయముగా గ్రహించిరి. తుదకు వారిలో నొక క్రైస్తవస్త్రీ లేచి తానక్కడ కూర్చుండియుండగా దేవుడు తానెంత గొప్పపాపినో తెలిపినాడనెను. తాను చేసిన అనేక అక్రమకార్యములను ఒప్పుకొనెను. పండిత రామభాయియొద్దకు వచ్చి తానామెయెడల అమర్యాదగా నడుచుకొనినందుకు క్షమింప వేడుమనెను. స్నేహితురాండ్రలో నొకతెవైపు దారిచేసికొనిపోయి "పోయినదినము

నీతో కలహమాడితిని. నా తప్పు క్షమించెదవా?" యని అడిగెను. తన్నుచూచి పరిహసించువారిని లక్ష్యపెట్టక మరి యయిదుగురు బాలికలయొద్దకు వెళ్లి క్షమాపణను కోరెను. తిరిగి తన స్థలమునకు వచ్చి మోకాళ్లూని దేవుని క్షమింప వేడెను. అందరివల్ల మంచి క్రైస్తవురాలని యెంచబడుచున్న మరియొకామె నెమ్మదిగా గది వదలి వెళ్లెను. కొన్ని నిమిషములైన వెనుక ఆమె యొక పుస్తకము పట్టుకొని తిరిగివచ్చి ఆ జనులతట్టు తిరిగి "మనము మన పుస్తకశాలలోని పుస్తకములను వరుసగా పెట్టుచున్నప్పుడు దీని నాశించి తీసికొంటి"ననెను. ఆ పుస్తకమును తిరిగి దానిస్వంతకర్తకిచ్చుచు కన్నీటితో క్షమింపగోరెను. ఈ పడుచుస్త్రీలు తమ యిండ్లలో నెన్నడైనను దొంగిలించుట అబద్ధమాడుట పాపమని నేర్పించబడలేదు. వారు బడిలోకి వచ్చినవెనుక పలుమారు బోధించినను పరిశుద్ధాత్మ దేవుడు స్వయముగా వారికి బోధించుపర్యంతము గ్రహింపలేదు. ఆ సమయమందనేకులు ఒప్పుకొనిరి. చాలాకాలము ఆయెను కూటము సుమారు 2½ గంటలకు ముగింపబడెను. గడచిన రాత్రి మొదలు అప్పటివరకు వారేమియు తినలేదనే సంగతి వారికి జ్ఞాపకములేకపోయెను. తాను ఆత్మభోజనము నంత ఎక్కువగా పొందినందున ఆకటిబాధను మరచిరి. సుమారు మూడు వారములవరకు కూటము నానాటికి వృద్ధియగుచు ఆరువందలమంది యీ మహా భాగ్యములో పాలుపొందువరకు జరుగుచుండెను. ఒక పడుచుస్త్రీ దినదినము దేవుడు తన కగుపరచిన దాని కూటములో నొప్పుకొనుచు నేయుండెను. చివరకామె "నేనీలాగు ఒప్పుకొనుట యెప్పటికి ముగింపగలనో తెలియదు. ఏదో యొకదానిని ఒప్పుకొనినపిదప మరియొ

కటి స్మరణకు వచ్చుచున్నది" యని చెప్పెను. ఇట్లు అనేకులు ప్రభువునుగూర్చిన యీ గొప్ప సంతోషములోకి నడిపింపబడిరి.

మధ్య ఇండియాలోని బాలికలు తమ పాపములను ఒప్పుకొనినపిమ్మట నూతనముగా చేర్చబడిన ఆడపిల్లలుకూడ తమ తప్పుల నొప్పుకొనసాగిరి. వారుకూడ అనేక పర్యాయములు హృదయములందు గుచ్చబడిరి. దేవునిపని నాపివేయుటకు సైతాను బహు పట్టుదలతో ప్రయత్నించినదని చెప్పనవసరములేదు. అన్నివిధములైన కష్టములను గెలుచుచునే వచ్చుచుంటిమిగాని కడపట మేము రోమే 8: 37. "అంతేకాదు మనలను ప్రేమించినవానిద్వార మనము వీటి అన్నిటితోను అత్యధికవిజయము పొందుచున్నాము." 1 కొరిం. 15: 57. "అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయమిచ్చు దేవునికి స్తోత్రము కలుగుగాక."

XIII. అధ్యాయము.

ప్రోత్సాహ నిరీక్షణలు.

చాలామంది చిన్నపిల్లలతో పండిత రామభాయి యేమిచేయగలదని లోకములోని ప్రతిస్థలమందు ఒకరు మరి యొకరిని అడుగుచున్నారు. పండిత రామభాయి గదిలోని ఆడపిల్లలను గూర్చిన జాబులుగల గంపలో తొంగిచూస్తే ఈ ప్రశ్నకు తగిన జవాబులను చూచెదరు. బైబిల్ స్త్రీలకొరకును క్రైస్తవము వ్యాపించుటకొరకును చాలామంది మిషనెరీలు వారిని అడుగు

చున్నారు. ప్రైమెరిగాని హైస్కూలుగాని చిన్నపిల్లలకు నేర్పించేదిగాని యటువంటి యయ్యవారలు కాగలవారిని బడి సూపరింటెండెంట్లు వెతుకుచున్నారు. క్రైస్తవస్త్రీలను సహాయకురాండ్రనుగా అడుగు మనవిగల జాబులనేకములుండినవి. పడుచువారుగాని ముసలివారుగాని మంచివారుగాని చెడ్డవారుగాని పెండ్లిచేసికొనగోరు పురుషులు, వారిని బతిమాలుకొనుచున్న జాబులున్నవి. ఇంక నటువంటిజాబులు వందలకొలది యున్నవి. ఇందుకు ఇతరులను మిషనెరివారియొద్దకు చాలామందిని పంపుటకు పండిత రామభాయికి చేతకాదు. ఎందుకంటే ఆమెదగ్గర మిక్కిలి పనియున్నది. శారదాసాధములో పెంచబడిన చాలామంది స్త్రీలు నానావిధములైన మంచిపనులు చేయగలరు. క్రింద వ్రాయబడినవానిలో కొన్ని చెప్పబడినవి. రామభాయి మారు అన్నభార్యయగు మనికర్నికభాయికి ఆయన రెండవ భార్యచేత చాలా బాధకలిగినది. 1890 సంవత్సరమందు ఆమె పెనిమిటి చచ్చినపుడు ఆమె పండిత రామభాయితో శారదాసాధమునకు తిరిగి వచ్చెను. చిన్నసుబద్ర 7 సంవత్సరముల పిల్ల. ఆమె స్వంత తల్లిదండ్రులచేత వెళ్లగొట్టబడినది. ఎందుకంటే ఆమె ముఖము వికారముగలది. పండిత రామభాయి ఆమెను పెంచి ఆమెకు కావలసినవన్నిటిని ఇచ్చినది. ఆమె వదినె మనికర్నికభాయి తీసుకొనివచ్చెను. మనికర్నికభాయి పండిత రామభాయి కుడిచేతితో సమానము. దేవుడు ఆమెకిచ్చిన సహాయము ఆమె ముక్తిలో పై అధికారముగలది. ఆమె భోజనసామాను కాపాడవలెను. ఖర్చుపెట్టవలెను. బట్టలను సిద్ధముచేయవలెను. జగడములు చక్కపర్చవలెను. కాయలాపడినవారిని పరామర్శించ

వలెను. బలహీనులకు తగినభోజనము చేయవలెను. చిన్నపిల్లలకు బైబిల్ కథలు ప్రార్థనచేయుట నేర్పించవలెను. ప్రతిపని ఆమెచేత అవుచున్నది. ఆమెనుగూర్చి లోకస్థులందరిలో మావలె అనుసాక్ష్యమిచ్చినది. ఈ సుబద్రభాయి 19 సంవత్సరముల పిల్ల. ఆమె తల్లివంటి గుణములు గలది. ఆమె మెట్రిక్యులేషన్ గెలిచినది. తరగతిలో మొదటిది. మంచి నడతగలది. ఆమెను చూచి యందరు యేసును ప్రేమించినారు. శారదాసాధములోను రుక్మిణిభాయి యీ బడియందు పెంచబడినది. ఆమెయొక్క క్రూరమైన అత్త చాలాసార్లు ఆమెను మిరపకాయల పొగగల గదియందు పెట్టినది. ఒక దూలమునకు రెండు చేతులు తాటితో కట్టి వ్రేలాడవేసినది. ఆమె యెంత యేడ్చినను వినేది లేదు. అప్పుడప్పుడు ఆమె చేతులు జారును గనుక ఆమె పడునట్లు ఆమెక్రింద నాగజెముడు ఉంచి పెట్టియుంచును. అప్పుడు ఆమె దానిమీద పడినట్లుచేసెను. ఈ క్రూరత తప్పించుకొనుటకు పండిత రామభాయిదగ్గరకు వచ్చెను. ఆ క్రూరతవల్ల ఆమెకు బలము రాలేదు. అయినను ఆమె మంచి క్రైస్తవపిల్ల. తుంగభాయి జీవభాయి సగుణభాయి అను ఈ ముగ్గురు అయ్యవార్లు మంచి క్రైస్తవులు. సౌధామణిభాయి గంగభాయి యీ యిద్దరిని దేవుడు యేర్పర్చుకొని హిందువులమధ్యకు పోయి తల్లిదండ్రులు లేని పిల్లలను, బాధపడు పిల్లలను తెచ్చుటకు వారిని పంప నేర్పర్చుకొనెను. వారు అక్కడికి పోయినందుకు ఆరువందల పిల్లలను విధవలను వారు అక్కడికి తెచ్చిరి. ఈ విధవలందరిని ఇక్కడకు తెచ్చినందుకు అంగీకరించినాముగాని ఆ చిన్నపిల్లలను వేరే మిషన్కు తల్లిదండ్రులులేని పిల్లలుండు బడులకు పంపించినాము.

ఈ ఆఖరి రెండు సంవత్సరములలో వేయిమంది చిన్నపిల్లలను వేరే మిషన్లలో తల్లిదండ్రులులేని బడియందు చాకినారు. ఈ సువార్త వ్యాపించు రక్షణకొరకు ప్రయాసపడు స్త్రీలందరు ముక్తియందే పెంచబడిరి. వారందరు కరవుకాలమందు రక్షించబడిన స్త్రీలు. ఎందుకు ఈ చాలామంది విధవలను చిన్నపిల్లలను కాపాడుతారని యొక రాజస్థానమందలి అధికారి ప్రశ్నించెను. ఇంక ఎంతమంది క్రైస్తవకులములేని మనుష్యులను విధవలు చిన్నపిల్లలు నీకు కావలెనని యెగతాళిచేసెను. ఈ పని యెప్పుడు నిలుపగోరుచున్నావు? కులములేని క్రైస్తవులు నిలుపుచేయు వరకా, ఈ స్త్రీలలో నొకరు ఆయనకు ఈ జవాబిచ్చెను. అయ్యా వీరిలో ఎంతమంది క్రైస్తవులౌతారో తెలియదుగాని లోకమంతట వెళ్లి శిష్యులనుగా చేయుమని మా రక్షకు డాజ్ఞ యిచ్చెను. ఎట్లనైనను చాలామందిని యేసు చెప్పినట్లు చేయవలెనని చెప్పెను. మా దగ్గరనుంచి చాలామంది పనిచేసి యిండియా దేశముయొక్క నానాదిక్కుల వేరువేరు మిషనులయందు దేవునిపేరట పనిచేయుచున్నారు. మిశమ్మగారిదగ్గర బైటికిరాని చాలామంది యిండియాదేశ స్త్రీలకొరకు కష్టపడుచున్నారు. రామభాయి దగ్గరనుంచి వచ్చిన స్త్రీలకొరకు మిశమ్మగారు చాలామట్టుకు ఆశించుచున్నారు. ఎందుకంటే వారి దగ్గరవున్న క్రైస్తవస్త్రీలను కులభేదముచేత రానివ్వరు. నలుగురు ఇండియా మధ్యప్రాంతమునుంచివచ్చిన పిల్లలు కరవుకాలములో బైబిల్‌స్త్రీల పరీక్ష గెల్చినతరువాత వీరిలో నలుగురు ఎలర్కాడ్ అను ఊరికి పోయినారు. రెవరెండు ఓడ్ దొరగారిదగ్గర పనిచేయుచున్నారు. ఇంక ఇద్దరు ఇండియా యుత్తర ప్రాంత్యములోను, చాలా

మంది బొంబే ప్రెసిడెన్సుకు ఇంకా కొంతమంది యిండియా దక్షిణ ప్రాంత్యమునకు పంపించినారు. చెన్నపట్టణములో న్యూస్‌పేపర్ పనిచేసే ఆయనతో పెండ్లిచేసినారు. ఆమె యుపన్యాసమాదిరిగా న్యూస్‌పేపర్లయందు వ్రాయించుచున్నారు. దానిని చూచిన చాలామంది క్రీస్తునుగురించి బాగా వినుచున్నారు. ఎక్కడనుంచి వచ్చినప్పటికి వారి స్వంతభాష వారికి నేర్పించుచున్నది. ఎందుకంటే నేర్చుకొనినతరువాత వారి స్వంతదేశమునకు బోయి వారి స్వంతదేశ స్త్రీలకొరకు కష్టపడుతారని రామభాయికి ఆశయున్నది. కొంతమంది అక్కడనే పెండ్లిచేసికొని రామభాయిదగ్గర భార్యభర్తలిద్దరున్ను అయ్యవారు పని చేయుచున్నారు. వారు పెండ్లిచేసిన పోనిత్తురు. లేక మిశమ్మ దగ్గరకు పోనిస్తారుగాని లేకుంటే వారి పేరు చెడిపోవునని పోనివ్వరు. 15 సం॥ముల వయస్సుగల పిల్లయొక్క తల్లిదండ్రులు కరవుకాలములో చనిపోయినారు. అప్పుడు ఒక మనిషి ఆమెను ఎదురుకొని యింటికి తీసికొనిపోయెను. రెండుమూడు రోజులు భోజనము పెట్టిరి. తన భార్య బట్టలుకూడ ఆమెకిచ్చెను. ఆయన ఆమెను ఎదురుకొన్నప్పుడు ఇంటిపనులయందు నా భార్యకు తగిన సహాయము ఇచ్చిన ఆమెకు భోజనము బట్టల నిస్తానని చెప్పినాడు. రెండుమూడు రోజులయిన తరువాత ఆయన ఆమెతో పాపముచేయుటకుద్దేశించెను. అప్పుడు ఆమె వద్దని చెప్పగా అప్పుడు ఆయన ఆమె బట్టలు తీసివేసి ఆమెకు చినిగిన బట్టలనిచ్చెను. అప్పుడు ఆమె యేడ్చుచువుండగా పండిత రామభాయిదగ్గర పనిచేసిన యొక స్త్రీ ఆమెను ఎదురుకొని పండిత రామభాయిని గురించి చెప్పి ఆ పిల్లను అక్క

డికి తీసికొని పోయెను. ఈలాగుననే యిండియాదేశములోని పెద్ద పట్టణములయందు ఒక స్త్రీ పండిత రామభాయిని గురించి చెప్పుచు ఇటువంటి దిక్కులేని పిల్లలకొరకు వెతుకుచున్నది. పండిత రామభాయి యింత గొప్పపని చేసినందుకును జీవించినందుకును ఈ రీతిగా విశ్వాసమువల్ల జీవించినందుకును ఏమిప్రయోజనము. అనేక ఫలితములున్న విగాని కొన్ని మాత్రమే వ్రాసెదము.

1. బ్రాహ్మణ విధవలు తిరిగి పెండ్లిచేయవలెనని ప్రతి పెద్ద పట్టణములోను బ్రాహ్మణులు సహా ఒప్పుకొందురు. ఆమె యీ విధవలను రక్షించి వారికి నేర్పించకమునుపు వారికి ఎక్కడనైనను పెండ్లిచేయనియ్యలేదు.

2. ఇండియాదేశమంతట ఆమె పెంచిన విధవలను మొదటి భార్య చనిపోయినవారు వీరిని రెండవ భార్యగా తీసికొనుటకు వచ్చెదరు.

3. స్త్రీలు మగవారితో సమానముగా చదవగలరని హిందువులు నమ్ముచున్నారు. ఆమె పనినిచూచి నమ్ముచున్నారు.

4. బ్రాహ్మణులకు చదవలేని భార్యలుంటే దానిని గురించి సిగ్గుపడి వారి భార్యలకొరకు అయ్యవారలను అడుగుచున్నారు. ప్రతి పట్టణములోను వారి కుమార్తెలను కులస్థులబడికి పంపుచున్నారు. వారి కుమారులు చదవగలిగిన పిల్లలతో పెండ్లిచేసికొనుచున్నారు. చదవలేని బ్రాహ్మణపిల్లకు పెండ్లిచేయుటకు కష్టముగా నున్నది.

5. బొంబేప్రాంత్యములో నుండువారందరు తమ భార్యలను విధవలను కొట్టరు. కొట్టితే వారు పండిత రామభాయిదగ్గరకు పోవుదురని భయపడుదురు.



8. బడిపిల్లలను కాపాడు స్త్రీ.



9. సంరక్షింపబడిన విధవ.



10. బైబిలు స్త్రీ పనిచేయుచున్న ఒక విధవ.

6. పండిత రామభాయియొక్క విశ్వాసమునుచూచి ఆమె గొప్పపనిని గురించి చాలా గొప్ప అభివృద్ధి యిండియా దేశము యొక్క క్రైస్తవులకు కలిగినది.

7. బొంబేపట్టణమందు ఒక బడి విధవలకొరకును, పెండ్లి లేని పిల్లలకొరకును స్థాపించబడినది. పునహాలో నొక విధవల యిల్లు స్థాపించబడినది. అలహాబాదులో తల్లిదండ్రులు లేని పిల్లలకొరకు ఒక బడి స్థాపించబడినది. ఈ మూడుపనులు ఆమె పెంచిన స్త్రీలు జరిగించుచున్నారు.

ఈ పనులుగాక చాలామంది ఆమె దగ్గరకు వచ్చి విశ్వాసమువల్ల ఎట్లా జరిగించుచున్నావు అని అడుగుచున్నారు. ఆమె అందరికి సహాయము నియ్యవలెను. ఇండియాలోని జనులందరిని చూస్తే చాలా కొద్దిమందిమాత్రమే స్త్రీలకు అభివృద్ధివచ్చునని నమ్ముచున్నారు. స్త్రీలకు విద్యయుండిన చాలామట్టుకు నిష్ప్రయోజనమని చాలామంది రూఢిగా నమ్ముచున్నారు. గనుక ఇంకా చాలాపని చేయవలసియున్నది. 10, 20, 40 సం॥ ఒకే విధవ నిలిచి చాలామట్టుకు కష్టపడినను అది చాలదు. ఆమెతో కలిసి యెక్కువమంది పనిచేసిన అప్పుడు ఎక్కువ ప్రయోజనము వుండును. పండిత రామభాయికంటే ఎవరైన భక్తిగల పనిచేయ లేదుగాని ఆమెకు సహాయకురాలు కావలెను. దేవునికొరకు కష్టపడి ఆయనయందు విశ్వాసముంచి ఆయనతో ప్రార్థనల యందు స్నేహముచేసి ఆయనయందు నమ్మి ఆయన జీతములేక పోషించునని నిజమైన నమ్మకముండవలెననే పిలుపు సంఘమునకు పంపుచున్నది. పండిత రామభాయి బహిరంగముగా పైకముకొరకు అడుగదుగాని ఆమె రహస్యముగా దేవుని అడుగు

చున్నది. అప్పుడు దేవుడు ఆమె యెరుగని మనుష్యుల హృదయములలో ఆశపుట్టించుచున్నాడు. ఆమె దగ్గరవున్న 5000 మంది విధవలును పిల్లలును ఎప్పుడైన ఆకలిగొనలేదు. ఇటువంటి గొప్ప విశ్వాసము క్రైస్తవసంఘమునకు కలిగినయెడల ఎక్కడైనను ఏదేశమందైనను విగ్రహారాధన యుండదు. పండిత రామభాయి స్నానము పొందినప్పుడు (నహూము 1: 13, 14.) 13 వ. "ఇప్పుడు అతడు పెట్టిన కాడికర్రను నీమీదనుంచి తీసి విరిచి నీ కట్లను తెంపివేతును. 14 వ. అయితే నిన్నుగురించి యెహోవా నిర్ణయించెను. నీ నామమునకు సంతులేక పోవును. నీ దేవాలయములోనుంచి చెక్కిన విగ్రహములను పోతవిగ్రహములను తెగవేతును. నీవు ఏహ్యమైనవాడవు గనుక నీకొరకు సమాధిని సిద్ధపర్తును" అను ఈ రెండు వచనములు ఈమె స్నానము పొందినప్పుడు వాగ్దానముగా నివ్వబడెను. నీ నామమునకు సంతులేకపోవును అని యిక్కడ గట్టిగా చెప్పినందుకు నా పేరునందు నేను చేసినానని చెప్పకుండ దేవుడు చేసినాడని ఆ రోజు మొదలుకొని ప్రతి పనియందు దేవుని ఘనపర్చినాను. నేను దేవుని మహిమ పరచినయెడల దేవుడు తన వాగ్దానప్రకారము నీ కాడికర్రను నీమీదనుంచి విరిచి నీ కట్లను తెంపివేసినాడు. నేను నమ్మకముగా దేవుని మహిమపర్చినందుకు చాలామంది దేవుని పనిచేత రక్షించబడినారు. నా పేరునందు ఎంతమాత్రము సంతు జరిగించనియ్యను. దేవునిపేరట పనులన్ని జరిపించబడినవి. అపొస్తలుల కాలమందుండు సంఘము ఏలాగున్నదో ఆలాగుననే యీ మిషను కూడా నుండవలెనని యీ స్త్రీ మిక్కిలిగా ఆశించు

చున్నది. ఈ పనియందు ఈమెయొక్క యుద్దేశము ఏమంటే ఇక్కడ నుండే స్త్రీలు వారి స్వంత దేశస్థులయొక్క స్థితినిగూర్చి వారి అభివృద్ధిని లక్ష్యపెట్టి చాలా కష్టపడవలెను. చిన్నపిల్లలు పెద్దవారిని వారి తల్లిదండ్రులను నడిపించవలెననియు కులము లేనివారు గొప్పవారిని నడిపించవలెననియు స్త్రీలు విధవలు సహా మగవారిని జ్ఞానులను నడిపించవలెననియు ఆదినుండి అది దేవుని యేర్పాటైయున్నది. 1 కొరిం. 1: 27—29. "ఏ శరీరియు దేవుని యెదుట అతిశయపడకుండునిమిత్తము జ్ఞానులను సిగ్గుపర్చుటకు లోకములోని వెర్రివాటిని దేవుడు ఏర్పర్చుకొన్నాడు. బలమైనవాటిని సిగ్గుపర్చుటకు లోకములోని బలహీనమైనవాటిని దేవుడు ఏర్పర్చుకొన్నాడు. ఉన్నవాటిని వ్యర్థముచేసుటకు లోకములోని కులహీనమైనవాటిని తృణీకరించబడినవాటిని లేనివాటినిని దేవుడు ఏర్పర్చుకొన్నాడు." విధవలను ప్రేమించిన దేవుడీదేశములోని విధవలను రక్షించుటకై చాలా మంది సహాయకులను రప్పించునని నిజముగా నమ్ముచున్నాను. వారివలన దేవునికి మహిమ కలుగును. నా పుస్తకమును చదివెడు వారికి నా ఆఖరి మాటలేవనగా పరిశుద్ధాత్మచేత గొప్ప భారము నామీద వేయబడినది. ఆ భారము ముఖ్యముగా ఈ దేశస్థులలో క్రైస్తవులమీద నుండునది. వారిచేతనే హిందూ స్త్రీలు యేసునుగురించి వినవలెనని యున్నారు. దూరదేశము నుంచివచ్చిన క్రైస్తవులు నూరు సంవత్సరములనుంచి నమ్మకమైన పనిచేసినారు. వారు చేసినపనిని దేవుడు దీవించినాడు. ఏలాగనగా ఈ దేశమంతట ఇక్కడక్కడ కొంతమంది క్రైస్తవులున్నారు. ప్రతి కులముగలవారి యింటికి నన్ను ఇక్క

డక్కడ రానిచ్చెదరు. వారి నమ్మకమైన పనిచేత కోతకాలమైనది గాని నమ్మకమైన పనిచేసెడువారు తగినంతమంది లేరు. క్రైస్తవ కుమారులు కుమార్తెలమైన మనమీభారము మోసికొనవలెను. పౌలు చెప్పినప్రకారము "అయ్యో సువార్తను ప్రకటించకపోయిన నాకు శ్రమ" గనుక మనకుకూడా ఇదే యుద్దేశముండవలెను. రహస్యముగా మేము ప్రార్థనచేసి బైబిల్ బాగా చదివితేనేగాని యీలాటి మనసు మనకెప్పుడైనను రానేరాదు. ఇతరులకు లేక మన స్వంతదేశస్థులకియ్యవలెనని పరిశుద్ధాత్మ బయిలుపర్చుడు.

1,450,000 మంది క్రైస్తవులు మన యిండియాదేశమంతట కలరు. వారు తమ స్వదేశస్థులు నమ్ముటకు స్వప్రయత్నము చేయలేరు. వీరు నిజమైన క్రైస్తవులుగానుండి వారిమీద పరిశుద్ధాత్మ కుమ్మరింపబడవలెనని ప్రతిరోజు ప్రార్థించితిని యేసునుగురించిన యీ జీవపుసువార్త పరదేశులు తెలియచేయవలెనని యున్నారు. ఆత్మీయమైన మేలుకొల్పు క్రైస్తవసంఘమునకెప్పుడు కలుగును? సంఘమునకు జీవమున్నదనుకొనుచున్నదిగాని యిండియా సంఘమునకు ఆత్మీయమైన మరణమే. వారు క్రైస్తవులు కారు. వారు మేలుకొని దేవునికి ప్రార్థనచేసి పశ్చాత్తాపము పొందునట్లుగా నితరదేశముల క్రైస్తవులు ప్రార్థనచేయునవసరమని మనవి చేయుచున్నాము. 1,000,000 మంది బైబిల్ స్త్రీలు నాకియ్యవలెనని దేవునికి ప్రార్థనచేసినప్పుడు ఎందుకు అంతమంది మగవారికొరకు అడుగలేదని పరిశుద్ధాత్మ నన్ను అడిగినది. 2 లక్షల సహాయకులను మాకనుగ్రహించుట దేవునికి ఎంత సులభమైన పని. ఆదినుంచి యీ దినమువరకు

దేవునియందు మార్పులేదని నమ్ముచున్నాముగాని ఆయన 2 వేల సంవత్సరముల క్రిం[illegible] చేసిన అద్భుతములలాగున ఆయన యీ కాలమున చేయగలడని మనము నమ్మినపక్షమున దేవుని ఘనపర్తుము. ఇండియా స్త్రీలకొరకును విధవలకొరకును క్రైస్తవ రాజ్యము స్థాపించవలెనని మన ముఖ్యమైన ఆశయేగదా. సువార్త యీ లోకమంతట వ్యాపించునని నేను నెరిగినందున మాకొరకు మీరు దేవుని సింహాసనమునెదుట ప్రార్థనచేయవలెనని మిమ్మును వేడుకొనుచున్నాను. యూదా 24, 25 వ. తుదకు పడకుండ మిమ్మును కాపాడుటకును తన మహిమయెదుట నధిక సంతోషముతో మిమ్మును నిర్దోషులుగా నిలువబెట్టుటకును శక్తిగల యాయనకు అనగా మన ప్రభువైన యేసు క్రీస్తుద్వార మన రక్షకుడైన యద్వితీయదేవునికి మహిమ మాహాత్మ్యము పరాక్రమము అధికారము పూర్వమును ఇప్పుడును సర్వయుగములును కలుగుగాక. ఆమేన్.

S. P. C. K. PRESS, VEPERY, MADRAS—1910.

క్రీస్తు సన్మార్గ పుస్తకములు.

	అ.	పై.
అనుదిన [illegible]	2	0
అరుణోదయధ్యానములు, అస్తమానధ్యానము	3	0
ఇంగ్లీషురాగములతో [illegible] సంగీతములు	4	0
సంగీతములు by డాక్టర్ చేంబర్లెన్ & వి. లూకస్	3	0
కుటుంబ ప్రార్థనలు	0	9
క్రైస్తవ నీతిప్రకాశము I	1	0
యేసునాయక శతకము II	0	3
యేసుక్రీస్తుప్రభు శతకము III	0	6
క్రైస్తవునికి మరణముమీద కలుగు జయము	1	0
గంపలోని బిడ్డలు	1	0
గొఱ్ఱెల మంచి కాపరి	2	6
చంద్రలీల చరిత్రము	1	3
సత్యవేద నిఘంటు	8	0
సత్యవేద సారసంగ్రహము	0	3
సైతాను కల్పన, తన్నివారణోపాయములు	2	0
జ్ఞానబోధ	1	0
తెలుగు కీర్తనలు	4	0
తెలుగు కీర్తన సంగ్రహము	1	0
దొరసాని, ఆయాలకథ	1	0
నిస్సార దివ్యాకరము	1	0
పరిశుద్ధ గ్రంథము యొక్క విషయసూచిక	12	0
పన్నెండుపుస్తకములు	1	0
ప్రభుభోజనము	1	6
పౌలు చరిత్ర	4	0
బైబిలు పిల్లలు	2	0
బైబిల్ భూగోళశాస్త్రసంక్షేపము	6	0
మతపరీక్ష	0	8
యువ్వని యొక్క మొదటి ప్రార్థన	1	6
యేసుక్రీస్తుయొక్క స్నేహితులు	1	0
యేసుక్రీస్తుయొక్క జీవితచరిత్ర సంక్షేపము	2	0
రోమామతము నిజమా?	1	0
శ్రీదాసు అంతరవేదిగారి చరిత్రము	1	6
హృదయ దర్పణము	1	0

రిలిజియస్ ట్రాక్టు అండ్ బుక్ సొసైటీ,
పోస్టు బాక్సు నెం. 3, మదరాసు.

END OF
TITLE